# రహస్య విశ్వం



తెలుగు అనువాదం

శాఖమూరు రామగోపాల్

# రహస్య విశ్వం



తెలుగు అనువాదం

**శాఖమూరు రామగోపాల్**

**అభిజాత్య కన్నడ-తెలుగు భాషా (అనువాద) సంశోధన కేంద్రం**

ఇం.నెం. 5-10, రోడ్ నెం. 21, దీప్తిశ్రీనగర్, మియాపూర్ పోస్ట్

హైదరాబాద్ - 500 049. ఫోన్ : 040-65520286

# రహస్య విశ్వం

తెలుగు అనువాదం

**శాఖమూరు రామగోపాల్**

**అభిజాత్య కన్నడ-తెలుగు భాషా (అనువాద) సంశోధన కేంద్రం (రిజిష్టర్డ్)**
ఇం.నెం. 5-10, రోడ్ నెం. 21, దీప్తిశ్రీనగర్, మియాపూర్ పోస్ట్
హైదరాబాద్ - 500 049. ఫోన్ : 040-65520286

**రహస్య విశ్వం**
మూలం : **దివంగత పూర్ణచంద్ర తేజస్వి**/Other kannada writers
అనువాదం : **శాఖమూరు రామగోపాల్**
ఇం.నెం. 5-10, రోడ్ నెం. 21,
దీప్తిశ్రీనగర్, మియాపూర్ పోస్ట్
**హైదరాబాద్ - 500 049.**
ఫోన్ : 040-65520286, మొబైల్: 9052563666

© All Original Kannada Writers & Translator

ధర : రూ. 100/-

ముద్రణ
××××××××

డి.టి.పి.
చేగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి
సెల్: 9989253506

ప్రింటర్స్
**×××××××**
××××××××

ప్రతులకు:
**శాఖమూరు రామగోపాల్**
ఇం.నెం. 5-10, రోడ్ నెం. 21, దీప్తిశ్రీనగర్,
మియాపూర్ పోస్ట్, హైదరాబాద్ - 49.
ఫోన్: 040-65520286, మొబైల్:9052563666

ప్రచురణ/పంపిణీదారులు:
**అభిజాత్య కన్నడ - తెలుగు భాషా (అనువాద) సంశోధన కేంద్రం (రిజిష్టర్డ్)**
ఇం.నెం. 5-10, రోడ్ నెం. 21, దీప్తిశ్రీనగర్, మియాపూర్ పోస్ట్
హైదరాబాద్ - 500 049. ఫోన్: 040-65520286, సెల్: 9052563666

# విషయ సూచి

1. రహస్య విశ్వం ........ 001
2. ఆరు అణాలు - మూడు దమ్మిడీలు ........ 013
3. చేతిని ఊపింది శవం ........ 025
4. శుక్రాచార్యుడు ........ 037
5. దిష్టి అవ్వ - బెణుకు అవ్వ ........ 046
6. నాయనకు చెందిన పెట్టె ........ 057
7. డాక్టర్ శ్రీదొరకప్పగారు ........ 070
8. ఉపశమనం (రిలీఫ్) ........ 079
9. అంతేచాలు ........ 086
10. పౌర్ణమిలోని నల్లటి నీడ(ఛాయ) ........ 096
11. వానాకాలంలో ఒకరాత్రి ........ 102
12. సిద్ధత ........ 107
13. ఆశ్చర్యాలే లేని ఊరిలో ........ 115
14. బయలాట (యక్షగానం) ........ 123
15. జీవనం ........ 130
16. చెదలు ........ 154
17. కంటినిండా అదే కల ........ 164
18. సంగనగౌడ మరియు సబర్మతి ........ 174
19. ఎర్రటి నీళ్ళు ........ 182

# రహస్య విశ్వం



అదొక రోజున ఎండ ఎంతగానో చురుక్‌మంటుంది.

శివమొగ్గ (షిమోగా; కర్నాటకలోని ఒక జిల్లా  ముఖ్య పట్టణం) ఇప్పుడున్నట్లుగా అప్పట్లో లేదులే. ఎక్కడో ఒకట్రెండు కార్లు, మరియు ఎన్నో జట్కాబండ్లు.  మొత్తం శివమొగ్గకు చంద్రం అన్నకున్న ఒకే ఒక బి.ఎస్.ఎ. మోటారు సైకిల్. శివమొగ్గలో జనసాంద్రత  అనేది లేనేలేదు నా బాల్యంలో.

తుంగా తీరం నుంచి ఇసుకను మోసే గాడిద మందలు, వాటికి మీరినట్లుగా విశ్రాంతితో నిధానంగా అడ్డదిడ్డంగా తిరిగే జనం. రస్తాలో (రోడ్‌లో) గజిబిజి అనేది ఉండేదే లేదు. అడవి జంతువులు శివమొగ్గ టౌన్ లోపలే తిరుగుతుండేవి అని అంటే మీరే ఊహించుకోండి! మా అమ్మమ్మ (అవ్వ) గారి ఇంట్లోని కోళ్ళగూడులో, లోపల ఉన్న కోళ్ళను కాజేసేందుకు చిరతపులి వచ్చిందని అంటే ఇప్పటికాలంలోని శివమొగ్గలోని పురజనులు నమ్మేది సాధ్యమేనా?

అంతటి వెనకటి కాలంలోని ఒకరోజు ఉదయాన నేను, ప్రపుల్ల, పురుషోత్తమ... ముగ్గురు పిల్లలమూ బై- సైకిల్‌ను త్రొక్కటాన్ని నేర్చుకొనేందుకని, ఇంటిముందున్న విశాలమైన స్థలం వైపుకు సైకిల్‌ను నెట్టుకుంటూ  బయటకు వచ్చాం.

అప్పట్లో వేసవిసెలవులు వస్తే మేము శివమొగ్గలోని మా అమ్మమ్మగారి ఇంటికి వెళ్ళేవాళ్ళం. ఆటల్ని ఆడేందుకు,చేష్టల్ని చేసేందుకు మాకు అక్కడ విపుల అవకాశాలు ఉంటుండేవి. జతగా వేసవి సెలవలైనందున మా మాతామహుడికున్న అసంఖ్యాకమైన మనమసంతానంలోని కొంతమందైనా మా జతకు దొరుకుతుండేవారు. మా తాతకు

ముగ్గురు భార్యలట. అంటే ముగ్గుర్ని మా తాతగారు ఒకేసారి పెండ్లాడలేదటలే. ఒకరొకరు తీరికొన్నమీదటే ఇంకొకరన్నట్లుగా వివాహ మాడారట. అందుచేత మా తాతగారికి అగణిత (లెక్కపెట్టలేనట్లుగా) సంతానం మరియు అసంఖ్యాకమైన మనమ సంతానం ఉన్నారట. వారిలో కొంతమందైనా ఈ వేసవి సెలవులలో ఆటపాటలకు దొరుకుతుండేవారు నాకు.

ఒకసారి శివమొగ్గకు (తాతగారింటికి) వెళ్ళినప్పుడు, ఒక చిన్న సైకిల్ అక్కడుంది. మా తాతగారి మనమ సంతానంలో నాకన్నా పెద్దోళ్ళైన ఎంతోమంది ఆ సైకిల్‌ను త్రొక్కేదాన్ని అక్కడే నేర్చారు. ఇప్పుడిప్పుడే మేము చడ్డీని తొడుక్కొనేంతగా పెద్దవాళ్ళం అయ్యాము. అంతకు మునుపు వరకూ దాబెట్టుకోవాల్సిన గుప్త అంగాంగాలు మాకున్నవనే జ్ఞానమే లేనటువంటి ముగ్ధలుగా ఉండేటోళ్ళం. మేము శివమొగ్గకు వెళ్ళినప్పుడల్లా, పైనెక్కడో అటకమీద (మచ్చుమీద) పడుంటే సైకిల్ ఈసారి ఎట్లాగో క్రిందనే ఉంది. నేను శివమొగ్గకు వెళ్ళే మొదలే ప్రపుల్ల, పురుషోత్తమ... ఆ సైకిల్ మీద పడ్తూ, లేస్తూ ఎలాగోలా చేసి కొంచం దూరం బ్యాలెన్స్‌ను చేసేదాన్ని నేర్చుకొనియున్నారు నాకన్నా ముందే. అందుచేత వారిద్దరికన్నా చిన్నోడ్డైననాకు సైకిల్‌ను త్రొక్కేదాన్ని నేర్పేందుకని ఇంటిబయటున్న ఖాళీ మైదానం వైపుకు సైకిల్‌ను దొబ్బుకుంటూ బయటకు వచ్చారు నాతో.

ఒకరు సైకిల్‌కున్న హ్యాండెల్‌ను పట్టుకోగా, ఇంకొకరు సైకిల్ సీటును పట్టుకొని నన్ను సీటుమీద కూర్చోబెట్టి, నాకు పెడెల్‌ను త్రొక్కేదాన్ని చెపుతూ, కొన్నిరౌండ్లను ఆ మైదానంలో తిప్పారు నన్ను, సైకిల్‌ను. నేను పడిపోగలనని వారే సైకిల్‌ను అటుఇటు వాలకుండా భద్రంగా పట్టుకొన్నందున, వాళ్ళు నన్ను ఎన్నోసార్లు రౌండ్‌రౌండ్లగా త్రిప్పినా, నేను అడ్డపల్లకిలో కూర్చున్న జగద్గురువు (మఠాధిపతి) లాగ గట్టిగా కూర్చున్నానే త్రప్పితే సైకిల్ బ్యాలెన్స్ కొంచమూ గుర్తుకాలేదు నాకు. వాళ్ళిద్దరూ సైకిల్‌నుంచి తమ చేతుల్ని వదిలేస్తే చాలు, నేను సైకిల్ సమేతంగా పల్టి కొట్టేవాడ్ని. వారిద్దరూ అనేకసార్లు సైకిల్‌నుంచి నన్ను దింపేసి, తామే సైకిల్‌ను కొంచం కొంచం దూరం త్రొక్కి నాకు చూపెట్టినా అదేమి ప్రయోజనానికి రాలేదు. అంతేగాకుండా మేము త్రొక్కేదాన్ని ఎలాగున అని చేసి చూపెట్టినా, వీడు తెల్సుకోవటం లేదు అనే నా మూర్ఖతనం మీద వాళ్ళిద్దరిలో అసహనం ఎక్కువగా అవుతూ పోసాగింది.

చివరికి వాళ్ళిద్దరూ (తమలో తామే) సమాలోచనను చేసుకొని తామిద్దరం పట్టుకొంటే ఇతను (నేను) నేర్చేదిలేదని ఒక్కరే వెంటుండి ఆసైకిల్‌ను పట్టుకొని ఉంటే తనకి (నాకు) సైకిల్ బ్యాలెన్స్ అయినా నేర్పుదామని తీర్మానించుకొన్నారు. అది కూడా అంతగా ఏమి ప్రయోజనకారి కాలేదు. ఎందుకంటే సైకిల్‌ను ఎవరైనా నెట్టుతుంటే, అది పడిపోకుండా



ఎలాగోలా బ్యాలెన్స్‌ను చేసేది గుర్తైనా,నేను పెడెల్‌ను త్రొక్కుతూసైకిల్‌ను చలించేటట్లుగా చేసేది మొదలుపెట్టిన తక్షణమే అది పల్టికొట్టుండేది. కుడిప్రక్కన పెడెల్‌ను త్రొక్కితే కుడివైపుకు వాలిపోతుండేది. సరిసరి.... ఎడంవైపున త్రొక్కితే ఎడంప్రక్కకు వాలిపోయి పడిపోతుండేది. అందుచేత వాళ్ళిద్దరిలో ఎవరైనా ఒకడు దొబ్బాల్సేయుండేది. ఒకరు పట్టుకొనేది, మరొకరు దొబ్బేదాన్ని ఎంతగానో చేస్తుండటం వలన, ఆ పరుగుల మూలాన దమ్ము వస్తుండేది.

మేము ముగ్గురం అలుపును నివారించుకొనేందుకని సీతాఫలం చెట్టుకు సైకిల్‌ను వాలించి కొంచెం సేపు ఆయాసంను, అలసటను నివారించుకొన్నాం.

"పెడెల్‌ను మంచిగా త్రొక్కమంటే...సైకిల్‌నే పడేస్తున్నాడు కదా" అంటూ అలసిన ప్రపుల్ల గొణిగాడు.

"నాకైతే వీడివెనకే సైకిల్‌ను దొబ్బుకొంటూ పరిగెత్తి పరిగెత్తి అలుపొచ్చింది" అన్నాడు పురుషోత్తమ. వాళ్ళిద్దరిలో నాకు సైకిల్‌ను నేర్పించే ఊపు, ఉత్సాహం ఇంకిపోసాగింది ఇప్పుడు.

నేను ఉత్తిగనే గొర్రెలాగ తలను వాల్చుకొని నా పాటికి నేను నిల్చియున్నాను. ఆ సమస్యలన్నీ వాళ్ళకే కదా! సైకిల్‌ను నేర్పుతామని వాళ్ళేకదా నన్ను వెంటేసుకొని వచ్చింది! వాళ్ళనే నేర్పనీ! అని అనుకొన్నాను.

అంతలో ప్రపుల్లకు ఒక మంచి ఉపాయం మెరిసింది. మేమున్న ఈ బయలు మైదానం నుంచి పోస్టాఫీస్ వరకూ దారి పల్లంగానే ఉంది.

"వీడ్ని సైకిల్ మీద కూర్చోబెట్టి ఆ డౌన్ (పల్లపు) దారిలో వదిలేద్దాం. సైకిల్ తనంత తనే వెళ్తది. ఎవరమూ దొబ్బేది వద్దు. వీడు పెడెల్‌ను త్రొక్కకున్నా అది (ఆ సైకిల్) వెళ్ళేది ఉంటదిలే" అని అన్నాడు.

"ఔనౌను! స్పీడ్‌గా, జోరుగా వెళ్ళకుండా ఉండేదాన్ని ఇతను చూసుకొంటే చాలు" అన్నాడు పురుషోత్తమ.

వీళ్ళ కొత్త ప్లాన్‌లోని సాధక బాధకాల్ని, నేను చెట్టునీడలో నిల్చి యోచించా. ఇక్కడివరకూ సైకిల్ వెనుక నా ఆప్తమిత్రులను వెంటేసుకొనే సైకిల్‌ను త్రొక్కాను. "సైకిల్‌ను ఇటువైపుకు త్రిప్పు, అటుప్రక్కకు త్రిప్పు, బ్రేక్‌ను వేయ్..." ఇత్యాది సూచనల్ని వెనుకనుంచి వారు చెపుతున్నందున ఒక విధమైన ధైర్యం ఉంటుండేది. ఇప్పుడేమో సైకిల్‌మీద నన్ను కూర్చోబెట్టి, ఒక్కసారే దొబ్బుతామని (నెట్టుతామని) చెపుతున్నారు కదా! ఈ ప్లాన్ నాకు

కొద్దిగా అపాయకరంగా (డేంజర్‌గా) కనబడింది. నేనొక్కడ్నే సైకిల్‌మీద సవారి చేసేందుకు వెళ్తే అది ఆగేది ఎక్కడ? దార్లో ఎక్కడైనా కష్టం కలిగితే, ఏమి చేయాలనే సూచనల్ని ఇచ్చేవాళ్ళు ఎవరు? సైకిల్...నా మాటను వినకకనే ఉంటే? ఇప్పటిదాకా ఈ దరిద్ర సైకిల్, దానికి స్వంతబుద్ధి ఉన్నట్లుగా ప్రవర్తించింది కదా! ఎంతగా చేసినా, త్రొక్కినా దానికి అవసరపడే వైపుకే తిరుగుతుంది త్రిప్పితే, నేను చెప్పినట్లుగా వినేది లేదు కదా!

"నేనొక్కడ్నే సైకిల్‌ను త్రొక్కాలా?" భయంతో, అడిగా...

"ఒక్కడివే ఎందుకు? మేమిక్కడే ఉంటాము కదా!" అన్నాడు ప్రఫుల్ల భరోసాతో.

"మీరు ఇక్కడే ఉంటారు. సైకిల్ మీద నేనొక్కడ్నే వెళ్ళేది ఉంటది కదా"

"ఛు.... ఛూ పిరికోడా! మేమంతా ఒక్కరిగానే సైకిల్‌ను త్రొక్కేదాన్ని నీవు చూసావు కదా! ఆ కొంచం దూరం బ్యాలెన్స్‌ను చేస్తే నీ ప్రాణం ఏమన్నా పోతదా..."

"ఊ... హూ.. నేనొక్కడ్నే త్రొక్కేది లేదురా" అంటూ వాళ్ళ ప్లాన్‌కు సంపూర్ణంగా అసమ్మతిని తెలిపా.

పురుషోత్తమ, ప్రఫుల్ల... ఇద్దరూ కొంచెంసేపు మౌనంగా నిల్చారు. నాలాంటి పిరికోడికి ఎలాగున ధైర్యాన్ని నింపేది అనేదాన్ని చెప్పేందుకు ఆలోచిస్తున్నట్లుగా నాకు కనబడింది. చివరికి పురుషోత్తమే "కూర్చో... మేము నీ వెనుకే పరిగెత్తుకొంటూ వస్తాము.. సరేనా" అని అన్నాడు.

"సరి, సరి...పల్లంలో (డౌనులో) వెళ్ళేదైతే వెళ్ళొచ్చు. మరలా వాపస్సై వచ్చేటప్పుడు అంత దూరం నుంచి సైకిల్‌ను దొబ్బుకొంటూ నానుంచి అవుతదా?" అన్నాను నేను.

"మేమున్నాం కదా! మేము నీ వెనకాలే పరిగెత్తుకొంటూ వెంబడిస్తాం కదా?...." అంటూ ప్రఫుల్ల ధైర్యాన్ని చెప్పాడు.

ఇకేమి క్రొత్త ఆక్షేపణ నా తలలో మెరవలేదు. అందుచేత నేను, నా మిత్రుల ప్లాన్‌కు బలిపశువుగా మారాల్సి వచ్చింది.

నాకు బాహ్యాకాశంలోని గగనయాత్రికుడి తరహాగా అన్పించి భయభీతితో వణుకుతూ సైకిల్ మీద కూర్చున్నా. కూర్చున్నప్పుడు, నా వెనుకే వాళ్ళిద్దరూ పరిగెత్తుకొని రావాల్సిందేనని గట్టిగా అభయాన్ని తీసుకొన్నా. ఎందుకంటే వాళ్ళిద్దరూ అదెంతగానో విశ్వాసార్హమైన దోస్తులు (ఫ్రెండ్స్) గారని నాలో ఎక్కడో సంశయం ఉండే ఉంది.



నన్ను సైకిల్ మీద కూర్చోబెట్టారు. వారికి దాన్ని నెట్టే ప్రమేయమే రాలేదు. వాళ్ళు నన్ను దానిమీద కూర్చోబెట్టి చేతుల్ని వదిలేస్తుంటే, సైకిల్ సులలితంగానే ఆ పల్లపు దారిలో జారి పయనించసాగింది.

ఆ రస్తా నిర్జనంగా ఉంది. ప్రఫుల్ల, పురుషోత్తమ సైకిల్ జతగా కొంచం దూరం వరకూ వచ్చారు. అయితే నిధానంగా సైకిల్ తన వేగాన్ని వృద్ధి చేసుకొంటుంటే, వారిద్దరికీ పరిగెత్తేది కష్టమై ఆయాసాన్ని పొందసాగారు. మొత్తానికి నాకు ధైర్యాన్ని చెపుతూ వెంబడిస్తున్న నా మిత్రులకు నాకు అంతరం ఎక్కువైపోయింది.

"బ్రేక్ వేసి, సైకిల్‌ను నిధానంగా చేసుకో" అని దూరంలో ఎక్కడో క్షీణంగా ప్రఫుల్ల కేకల్ని పెట్టుంది నాకు వారి నుంచి వచ్చిన చివరి సంకేతం అది. ఏది బ్రేకో... ఏమి కథో...నాకైతే ఒకటీ గుర్తు కాలేదు. నా లక్ష్యమంతా రెండు చక్రాలు పడిపోనట్లుగా, సైకిల్ ముందుకే దూసుకుపోయేదాని మీదే కేంద్రీకృతమై, చుట్టుప్రక్కల బాహ్య జగత్తంతా నా నుంచి నశించిపోయింది. సైకిల్‌ను ఎలాగున త్రిప్పాలనేది కూడా గుర్తులేని నాకు, ఉత్తిగనే సైకిల్ దారిమీద ఆ అంచు ఈ అంచు వైపుకు క్రిందపడకుండా పోయేదాన్ని గమనించాను.

సైకిల్ 'సుయ్' అంటూ స్పీడ్ పెట్టుంది. సైకిల్ పరుగులు పెట్టేది ప్రారంభం చేసినప్పుడు, నా వెనకాల పరిగెత్తుకొంటూ వస్తున్న మిత్రులు, దారి ప్రక్కనున్న చెట్లు, దూరంలో మేస్తున్న గాడిదలు, నెత్తిమీద మండుతున్న సూర్యుడు.... వీటన్నిటి 'ప్రజ్ఞ' నాలో ఉంది. అయితే దానివేగం నిధానంగా పెరుగుతుంటే, దారి అంచునున్న అటుఇటు చెట్లు, పరిసరాలు అన్నీ అంతర్ధానమై, నేను ఎక్కడున్నాను ఏమి చేస్తున్నాను అనేది సైతం బ్యాలెన్స్ చేసే నా ఏకాగ్రతలో అవన్నిట్నీ మరిచేపోయాను. నా వ్యక్తిత్వం నిధానంగా సైకిల్‌లోనే విలీనం కాసాగింది.

సైకిల్‌కు ఎందుకో నా మీద ప్రీతి, విశ్వాసం ఉందని అన్పించింది. ఎందుకంటే ఆ దార్లో అటుఇటు ఎగరకనే తిరగకనే నేరుగా దారిమధ్యనే పోసాగింది. మొదట్లో నేను చేతిని హ్యాండెల్ మీద వేసిన తక్షణమే పిచ్చిగుర్రం లాగ క్రిందకు పడేసేదాని లాగ ప్రవర్తిస్తుండే ఈ సైకిల్, ఇప్పుడు నీటుగా దారి అంకు డొంకుల్ని తనే తెల్సుకొన్నదానిలాగ, ఆ దారికి అనుగుణంగానే మోసుకెళ్ళుతుంది నన్ను ఇప్పుడు. ఎక్కడో, దేనికో ఢీగొట్టి పడేయాలని అది మనస్సు చేసుకొంటే, దారి అంచున సరైనంతగా సీతాఫలచెట్లు ఎన్నో ఉన్నవి కదా! జంగయ్యగారి చెఱువు సైతం ఆ దారి అంచునే ఉంది. అయితే నా సైకిల్ అప్పటికప్పుడే నా మీద విశ్వాసంలోని నిలువును తెచ్చుకొంది.

నాలో ఉన్నవి రెండే రెండు విషయాలు. సైకిల్ నన్ను ఎక్కడెక్కడికో మోసుకొని వెళ్తే అక్కడ్నుంచి అమ్మమ్మగారి ఇంటి దార్ని వెతుక్కొని తిరిగి చేరేది ఎలాగున? పెడెల్‌ను త్రొక్కుతూ వాపస్సుగా నెట్టుకొంటూ ఆ మెరక దార్లో వెళ్ళేదంటూ నా నుంచి సాధ్యమే కాదు కదా...!

సైకిల్‌మీద ఏ కష్టమూ లేకుండా కొన్ని నిమిషాలు గడిపినందున నాలో కొంచం ఆత్మవిశ్వాసం వచ్చింది. అటుఇటు తల త్రిప్పి చూస్తూ సైకిల్‌నుంచి వస్తున్న వేగాన్ని అనుభవించసాగాను. దూరంలో రెండు పనసచెట్లు కనబడినవి. దారి నుంచి అవి దూరంలో అక్కడెక్కడో ఎంతో దూరాన ఉన్నందున ఏమి దిగులు పుట్టలేదు. పరిగెడ్తున్న సైకిల్ వేగానికి ఆ రెండు చెట్లూ మెల్లగా ఒకదానికొకటి పెనవేసుకొన్నట్లుగా కనబడింది. పనసచెట్లనీడ కర్రిగా ఏదో బూడిదను (మసిని) చల్లినట్లుగా కనబడింది. ఆ నల్లటినీడలో ఎవరో చలిస్తున్నట్లుగా కనబడింది. చూస్తుండగా ఆ ఆకృతి నడుస్తూ ఆ చెట్ల నీడనుంచి వెలుపలికి వచ్చింది.

ఎంతగానో బృహత్ కాయంతో ఉన్న స్త్రీ ఒకతి! ఆమెపేరు రంగమ్మ అట. ఆమె అనేకసార్లు మా అవ్వ ఇంటిప్రక్కన ఉండే దారిలో వెళ్తుండగా, మా అమ్మమ్మగారి ఇంట్లో ఉండే మహిళలంతా గుసగుసలతో ఆమె గురించి ఏమేమో మాట్లాడుకొంటుండేవారు. ఆ గుసగుసల తుణుకుమిణుకులనే విన్పించుకొన్న మేము కూడా (పిల్లలం కూడా) ఆమె వేశ్య అనే పదానికున్న అర్థం తెల్సుకోకపోయినా ఆ విధంగానే చెడుగా మాట్లాడుకొనేవాళ్ళం. మొత్తానికి ఆమె ఒక బంజరు స్త్రీ అని, వేశ్య అని, దుష్టమహిళ అని ఏమేమో అస్పష్ట కల్పనలతో ఉంటుండేవాళ్ళం.

ఇప్పుడు సైకిల్‌మీదున్న నాకేమి ఆమెను చూసి భయం కాలేదు. దారిలో ఎంతో దూరానున్న బయలుప్రాంతంలో ఆమె ఉంది. నేనేమో చక్కగానే సైకిల్‌మీద హాయిగా కూర్చొని వేగంగా పోతున్నాను. ఈ స్థూలకాయపు రంగమ్మ నాకేమైనా చేసేది ఉన్నా, సైకిల్‌కు ఉన్న స్పీడ్‌ను ఆమె అందుకొనేది లేదు. ఆమె బిగుతుగా ముడేసికొన్న చుక్కల కుబుసం (జాకెట్) లోపలనుంచి ఉబికి బయట పడుతున్న వక్షోజాలు, కుండలలాగ (అంతగాత్రంలో ఉండే) ఆ పిరుదులు... వాటితో గజగామినిగా ఉన్న రంగమ్మ నా సైకిల్ వెనకే వెంబడించి నన్ను పట్టుకొనేది ఉంటదా!

అయితే ఆమె నా కళ్ళలో పడిన కొన్ని క్షణాల లోనే నా సైకిల్‌కూ ఆమె కనబడియుండొచ్చేమో! ఆ గజగామినిని చూస్తే దీనికెంత (సైకిల్‌కు) ఆకర్షణ ఉండొచ్చేమో... చెప్పేందుకు కుదరట్లేదు నాకు? అప్పటికప్పుడే నా సైకిల్ తనమీద కూర్చున్న నన్ను మరిచేపోయింది. నేను అనావశ్యకంగా (అనవసరంగా) ఆమె వైపుకు చూసిందానికి మాత్రమే ఇది ఆమె వద్దకే వెళ్ళాల్సిందే అని తెల్సుకోందో ఏమో! నేనెంతగా ప్రతిఘటించినా, దాని హ్యాండెల్‌ను తిరిగించినా, దాని ముందు చక్రం మెల్లగా ఆమె వస్తున్న దిక్కుకు ఎదురుగానే తిరిగింది కదా! కొండలాగ నడుచుకొంటూ వస్తున్న రంగమ్మ నా సైకిల్‌చక్రం ఆమె వైపుకు తిరిగినదాన్ని గమనించింది ఆమెనే చూస్తున్న నాకు గుర్తైంది.



నాకు ముందేమి చేయాలనేది తోచలేదు. ఈ విధంగా స్వంతబుద్ధి ఉన్న సైకిల్‌మీద కూర్చున్నదే నా మొదటి తప్పు. జతగా నేను ఆ గజగామిని వైపుకుచూసింది రెండో తప్పు. నేను ఆమెను చూసినందునే ఈ సైకిల్‌కు ఇంత దుర్బుద్ధి వచ్చింది కదా!

సైకిల్ సరైనంత దూరంలో ఉన్నా, ముందుచక్రం నిధానంగా దిక్కును బదలించు (మార్చు)కొన్నదాన్ని చూసిన రంగమ్మ తనకెందుకో ఈ రోజున బయల్దేరిన వేళలోని శకునం సరిగా లేదేమోనని ఎడం ప్రక్కకు సర్దుకొంది. ఆ వేళకే నా సైకిల్ దారిని వదిలేసి మైదానంకు ప్రవేశించింది. ఆమె ఎడం వైపుకు సర్దుకొన్న తక్షణమే నా సైకిల్ సైతం ఎడం ప్రక్కకు తిరిగింది కదా!

ఇప్పుడు రంగమ్మ ముఖంలో కొద్దిగా ఆందోళన కనబడింది. అయినా సైకిల్ సరైనంతగా దూరంలోనే ఉంది! సైకిల్‌నుంచి తప్పించుకొనేందుకు కావాల్సినంతగా కాలావకాశం ఉంది. అందుచేత ఆమె ఎక్కువగా భయాన్ని చెందకనే కొద్దిగా కుడిప్రక్కకు తొలగి సైకిల్‌కు సరైనంత దారినే ఇచ్చింది.

అయితే దుష్టదైన నా సైకిల్ ఎంత రీతిగా మాన మర్యాదలను వదులుకొందో చెప్పేది లేదులే. సంవత్సరాల తరబడి అటకమీద (మచ్చుమీద) వనవాసం చేసినందున దానికి మనఃస్థిమితం లేదిప్పుడు. నేనే కావాలనే ఆమె వైపుకు ఉద్దేశపూర్వకంగానే త్రిప్పినట్లుగా, దాని ముందు చక్రం కుడిప్రక్కకే తిరిగింది. అప్పటికప్పుడే నా సైకిల్‌కు ఇంత దుష్టబుద్ధి ఎందుకు వచ్చిందో! రంగమ్మ ముఖంలో ఇప్పుడు కోపం తాండవిస్తుంది. అంత బలమైన బృహత్ కాయంతో ఉన్న ఆ మహిళను ఢీకొట్టేందుకు ఒక సైకిల్ ఆ బయలు ప్రాంతంలో దూసుకొస్తుంటే ఎవరికి కోపం రాకుండా ఉంటదో చెప్పండి! నేను కాయా, వాచా, మనసా ఆమె నుంచి అదెంతో దూరానే ఉండాలని శ్రమిస్తుంది ఆమెకేమి గుర్తు? నాకంటూ ఒక మహిళ మీద సైకిల్‌ను ఢీ కొట్టించాలని ఉద్దేశపూర్వకంగా కోరుకొన్నా, ఆ అకార్యం నా నుంచి అయ్యేది లేదులే.

అటు ఇటు తిరిగి జరిగి నాకు గందరగోళాన్ని చేయకూడదనో ఏమో రంగమ్మ మరలా తను మొదలే వస్తున్న కాలిబాటలోనే నట్టనడుమ నిల్చింది. నా శని సైకిల్ ఏమిచేసిందని చెప్పేది లేదు ఇప్పుడు.

నేను చివరిసారి చూసినప్పుడు రంగమ్మ నా ముక్కుపుటాల ఎదురులోనే నిల్చియుంది. సైకిల్‌చక్రం ఆమె రెండుకాళ్ళ (గజస్థంభాల) నడుమే గురిని పెట్టుకొని తిరుగుతూ ఉంది. సైకిల్ ఇక్కడివరకూ నన్ను మోసుకొని తిరిగిన దాని వెనకున్న చీకటి రహస్య (మర్మ) ఉద్దేశం ఇప్పుడిక నాకు స్పష్టం కాసాగింది.

సైకిల్‌కున్న ముందుచక్రం నేరుగా వెళ్ళి, ఆమె రెండు కాళ్ళ నడుమ ఇరుక్కొని, హ్యాండెల్ ఆమె గర్భానికే (పొట్టకే) గుద్దుకొంది. పనసచెట్టు మొదలులాగ కదలకనే గట్టిగానే నిల్చిన ఆమెకు సైకిల్ ఢీకొట్టుకొన్న తక్షణమే పెడెల్ సైతం నా కాలికి అందక సీటు మీద తేలికగా కూర్చున్న నేను ఎలుకపిల్ల తరహాగా ఎగిరి పెద్ద తలదిండులాగ ఉన్న ఆమె వక్షోజాలకు ఢీగొట్టుకొని క్రింద పడ్డాను. అపఘాతాలంటే (యాక్సిడెంట్) చావేగతి అని పుస్తకాలలో రాసిన దాన్ని గుర్తుకు తెచ్చుకొన్న నేను, నా జీవితం ఇక ఇక్కడికే ముగిసిందని తెల్సుకొన్నా. ప్రపంచం అంతా తల్లక్రిందులైనట్లుగా, అంతటా గాఢమైన కర్రి మబ్బులే కమ్మినట్లుగా నా కళ్ళకు తోచింది.

మరుక్షణాన గాడాంధకారం. నేను చచ్చానని నాకు అన్పించింది. ఇప్పుడేమి చేసేది? చనిపోయుంటే నేను చేయాల్సిన జవాబ్దారి పనులు ఏవీలేవు అని అనుకొన్నా. ముందేమౌతదో చూద్దాంలే అని యోచించా. అంతలో "ధూత్.. పాడు సచ్చినోడా, చీర లోపలికే జొరబడ్డావు కదరా!" అనే మాటలు రంగమ్మ నుంచి వస్తున్నవి. "అరె! నేను చచ్చితే, ఈమెందుకు ఇక్కడికి వచ్చింది? బహుశః ఇద్దరం కల్సే చచ్చామేమో!"

క్రిందకు జారిపడి ఆమె చీర లోపలే తలను ఎత్తుతున్న నన్ను, పురుగును విదిల్చినట్లుగా చీరను విదిలిస్తూ కాలినుంచి ప్రక్కకు నెట్టింది. నేను పరలోకంలో ఉన్నానని తెల్సుకొంది ఆమె పదహారు మూరల నేతచీర చెరగులలోని లోపలిభాగంలోనే అనేది అప్పుడు నాకు తెలిసి వచ్చింది. చచ్చిన ఎలుక తోకను పట్టుకొని ఎత్తినట్లుగా రంగమ్మ నన్ను పట్టుకొని ఎత్తి, నేను నిలబడిన తక్షణమే నా జుట్టును వదిలేసి, నెత్తిమీద నాలుగు మొట్టికాయల్ని వేసింది.

చావుకన్నా భయంకరమైన ఇహలోకం ఒకదానిలో కళ్ళను తెరిచాను. రంగమ్మ రాక్షసిలాగ ఎడం చేతినుంచి సైకిల్ హ్యాండెల్‌ను పట్టుకొని నిలబడింది. బృహదాకారంలోని ఆమె చేతిలో సైకిల్ క్షుద్రమైన (అల్పమైన) ఆటవస్తువులాగ ఆమెకు కన్పించింది.

"వదుల్తా.... వదుల్తా, ఎక్కడికిరో సైకిల్‌ను త్రొక్కుతున్నావు? వెదవ సచ్చినోడా....!



"థు... నీ బుంగమూతి భలేగుందిరో!" అని ఊస్తూ మరలా నాలుగు మొట్టికాయల్ని నెత్తిమీద వేసింది.

"హి హి" అన్నాను.

అప్పటికప్పుడే ఢీగొట్టినందున రంగమ్మకు కొంచం దిగ్భ్రమం అయ్యిందో ఏమో! కొంచెం సుధారించుకొన్న మీదట ఆమెలో కోపం పునఃప్రారంభమైంది.

"చీర లోపలికి దూరుకొన్నావు కదరా.... పోక్రి ముండాకొడుకా.... నీలాంటోళ్ళు పదిమంది అక్కడ దాగికొనియున్నారులే... నా మిండడా" అని చీరను ఎత్తి చూపిస్తూ ఊసింది. ఆమె నుంచి వస్తున్న కొత్త తిట్లలోని వరసను విన్న నాకు విపరీతమైన కళవళం ఆరంభమైంది.

ఆమె చీరలోన,

నాలాంటోళ్ళు పదిమంది పడ్డారా!

దేవుడా ఈ రంగమ్మ మనిషి జాతికి చెందింది కాదా?

అన్నిటికన్నా సద్గృహస్తుడి (మా నాయన మైసూరు విశ్వవిద్యాలయంలో కన్నడభాషకు ప్రాచార్యుడిగా) ఇంట్లో జనించి, కేవలం ఐదారు సంవత్సరాలను మీరని నాకు మహిళలు ఈ తరహాగా మాట్లాడొచ్చు అనేదే గుర్తులేదు. రంగమ్మ ఇప్పుడు నాకంటికి భీకరమైన దుఃశకునం లాగ కనబడింది.

ఎండవేడిమి తలను (నెత్తిని) కాల్చుతుంది. గాలి వీచనందున సీతాఫల చెట్లలోని ఒక ఆకూ కదలాడటం లేదు. దూరాన ఒక గుర్రం మూడు గాడిదలు ఇక్కడ నడుస్తున్న దురంతంలోని జాడే లేనట్లుగా తోకల్ని ఆడించుకొంటూ మేస్తున్నవి. నాకు సైకిల్‌ను నేర్పుతున్న గురువులిద్దరూ, నా సైకిల్ రంగమ్మవైపుకు తిరిగిన తక్షణమే నన్ను వెంబడిస్తున్న దానికన్నా ఎంతో వేగంగా ఆ స్థలాన్ని వదిలేసి పారిపోయారు. వాళ్ళిద్దరూ పారిపోయింది నాకైతే మంచిగానే అన్పించింది. ఎందుకంటే రంగమ్మ చీర లోనికి నేను చిక్కుకొంది (దూరుకొంది), ఆమె నుంచి మొట్టికాయల్ని వేయించుకొంది ఇవన్నీ నా గురువులు (దోస్తులు) చూసియుంటే అమ్మమ్మగారి ఇంట్లోని చిన్నమ్మలు, అత్తలముందు నాకైన సన్మానాన్ని చెప్పి, నా మర్యాదను వేలంకు పెట్టియుండేవారేమో కదా!

నేను ఆమె తిట్లకు ఏమి ప్రతిక్రియను చూపించకనే అటు ఇటు చూస్తూ మూర్ఖుడిలాగ కంగారుతో నించొన్నదాన్ని చూసిన రంగమ్మకు ఇంకాస్తగా కోపం ఎక్కువైంది.

"అటు ఇటు ఏమి చూస్తున్నావురో పిచ్చి సచ్చినోడా?నీ ముఖం మీద ఉచ్చను (మూత్రాన్ని) పోయాల్సిందే.... పాడు పిల్లోడా, చిలిపి పిల్లోడా" అంటూ ఉరిమి ఉరిమి మరలా నెత్తిమీద రెండు మొట్టికాయల్ని వేసింది. కోపాన్ని తీర్చుకొనేందుకు క్రొత్త క్రొత్త విధానాలను రంగమ్మ యోచించుచున్నదానికి నాకైతే దిగులు ఇంకాస్తగా పెరగసాగింది. ఇంత భారీ శరీరంతో ఉన్న మహిళ, ఈ మైదానంలో సార్వజనికంగా మరొకడి ముఖం మీద మూత్ర విసర్జనాన్ని చేసేది ఉంటదా అనే సంశయం నాలో ఉంది. ఆమె కోపావేశం నుంచి వస్తున్న ఉద్గారాలన్నిట్నీ (తిట్లను) ఖచితంతో కూడిన సంభాషణల పర్వంగా నేను ఊహించుకొంటూ చెమట్లను పొందా. అయితే నేను వయస్సులో ఎంతో పసివాడినైనందున, ఆమె నుంచి జాలువారుతున్న తిట్లు ఆమె నిరీక్షించినట్లుగా నామీద ఏమీ బాహ్యా పరిణామాల్ని కల్గించట్లేదు.

"చీర చినిగిపోయింది కదరా... చీరను నీ అయ్య కొనిస్తాడా?" అంది రంగమ్మ. చీరను చూస్తే, ఎక్కడా చిరిగినట్లు కనబడలేదు నా కళ్ళకైతే.

"ఏంట్రోయ్? ఏమి చూస్తున్నావు.... చూడు ఇటు" అంటూ చీర చెరగుల్ని పైకెత్తి, జాకెట్ వరకూ ఆ చెరగుల్ని లాక్కొని ఒక చోటెక్కడో ఇంతకుమునుపే చిరిగియున్న దాన్ని చూపించింది.

దాన్ని నేను చించలేదని చెపుదాం అనుకొన్నా భయ భీతితో నోరే పెగలటం లేదు నాకు.

"నడువ్... నిన్ను టేషన్‌లో వేయిస్తాను" అంది నిర్దయగా. నాలో ఉన్న ఝుంగా బలమే ఉడిగిపోయింది (నశించింది). దొంగల్ని, హంతకుల్ని బంధించే మందిరం అదని పుస్తకాలలో అరకొరగా తెల్సికొనియున్న నాకు ప్రాణం మీద ఆసే ఎగిరిపోయింది.

కొంతసమయం గడిచిన మీదట రంగమ్మ తన మనస్సును బదలాయింపు చేసుకొంది అన్నట్లుగా నాకు తోచింది. ఈ పసోడ్ని ఎంతగా తిట్టినా వీడి మర్మస్థానంకు తగలట్లేదని ఆమెకు గుర్తై "నడువ్.. మీ అమ్మమ్మ ఇంటికి. చీరను చింపేసావు కదా! కొత్త చీరను ఇచ్చి సైకిల్‌ను తీసుకో" అంటూ నా గొంతు పట్టుకొని దొబ్బుకొంటూ నేను వచ్చిన దిక్కువైపుకే నా సైకిల్‌ను పుల్లలాగ ఈడ్చుకొంటూ బయల్దేరింది.

ఇకేమి చేసేది తెల్వక నేను ఆమె జతగానే అవ్వ ఇంటి వైపుకు బయల్దేరా.

"ఇంతగా అయినా కంటిలో ఒక చుక్క (కళ్ళనీళ్ళు) రాలేదు కదా పోక్రి సచ్చినోడినుంచి" అంటూ మరలా ఊసింది రంగమ్మ. నేను ఆమెకైన భయంకర



అన్యాయానికి విషాదాన్ని చూపెట్టి, ఏడ్వట్లేదని ఆమెకు రోషంగా ఉంది. నాకేమో భయభీతి మరియు భీమ గాత్రంలోని ఆమె రూపం... వీటి నడుమ ఏడ్చేది నానుంచి కలగట్లేదు. రంగమ్మ నన్ను అవ్వ ఇంటికని గుంజుకెళ్ళుతుంటే నాలోని దిగులు ఇంకాస్త ఎక్కువైంది. ఇంట్లోవారంతా గుసగుసలతో మాట్లాడుకొనే ఈ రాక్షసి చేతికి నేను చిక్కుకుపోయి, మొట్టికాయల్ని వేయించుకొన్నదాన్ని తెల్సుకొంటే, నాకేమౌతదో ఊహించి గడగడ వణకసాగాను.

శివమొగ్గలోని ఇళ్ళు దగ్గరపడుతున్నప్పుడు "ఎక్కడుందిరో నీ దరిద్రపు కొంప?" అని అడిగింది. నేను దూరానున్న భవ్యమైన మా అమ్మమ్మగారి భవంతిని చూపెట్టా. నేను ఆ ఇంటిని చూపెట్టిన తక్షణమే రంగమ్మలోని థోరిణి నాటకీయంగా మార్పుల్ని చెందింది.

"నీకేంటి సైకిల్‌ను త్రొక్కేది రాదా... ముద్దుకృష్ణా?"

"మంచిగా రాదులే"

"మరెందుకు దానిమీద ఎక్కావు?"

"ప్రపుల్ల , పురుషోత్తమ.. కూర్చోబెట్టారు"

"ఎవరా పోరలు? ఎక్కడుంటారు?"

"మా అవ్వ ఇంట్లోనే ఒక ప్రక్కన బాడుగకు ఉండే కుటుంబాలలోని పోరలు"

అంతలో అమ్మమ్మగారి ఇల్లు దగ్గర పడింది. ద్వారం వద్ద నిలిచిన మా అవ్వను చూసి "ఇలాగున చేయొచ్చాండి? ఈ పసోడ్ని కూర్చోబెట్టి పల్లపు దారిలో సైకిల్ని నెట్టి, ఒకడ్నే వదిలేసి పోయేది మంచిదా" అంటూ రంగమ్మ తన మాటల తీరును మార్చింది.

"ఏమైంది...ఏమైంది? నా ముద్దుల మనవడికి?" అంటూ అవ్వ ప్రశ్నించసాగింది.

"అదంతగా ఏమి కాలేదులే. ఈ ముద్దుల పసోడు లయ తప్పి (బ్యాలెన్స్ తప్పి) పడిపోయాడు. అందుకే నేను రక్షించి తీసుకొచ్చాను"

"ఎక్కడికి పోయారు ఆ మిగిలిన ఇద్దరు పోరలు?" అంటూ అవ్వ నన్ను అడిగింది.

దానికి జవాబుగా "ఈ పసోడ్ని సైకిల్‌మీద కూర్చోబెట్టి, నెట్టూ, ఆ తర్వాత ఎటో పారిపోయారట" అంది రంగమ్మ.

"ఔనానా? ఏమి కుచేష్టలో ఈ పసిపిల్లలనుంచి" అంటూ అవ్వ నిట్టూర్చింది.

రంగమ్మే సైకిల్‌ను గేటుకు వాల్చి సర్వసాధారణమైన సభ్య మహిళలాగ అవ్వతో మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక స్థితిగతుల మీద ముచ్చట్లను చేసి, ఆ మీదట చిక్కటి కాఫీత్రాగి సగౌరవంగా వెళ్ళిపోయింది. జరిగినదాన్ని పూర్తిగా వివరించలేదు. చీరనూ అడగలేదు.

ఆమె వెళ్తుంటే, ఇంట్లోంచి శారదక్క, జయక్క, లీలక్క... అందరూ బయటకు వచ్చి కుతూహలంతో ఏమి జరిగిందని అవ్వను అడిగారు. అవ్వ రంగమ్మ చెప్పినదాన్నే పొల్లుబోకుండా చెప్పింది. నాకైన ఘన ఘోర అవమానంగాని, మొట్టికాయలుగాని ఆ మాటలలో లేవు. ముఖాన్ని ముడ్చుకొని దిగులు, భయంతో దిగ్భ్రాంధుడిలాగ నిలిచిన నన్నుచూసి "ఏమైంది? ఎక్కడ తగిలినవి దెబ్బలు?" అంటూ అడిగారు. నేను ఉత్తిగనే నిలిచేయున్నా. ఎవరికీ చెప్పలేని, నాకు నేనే చెప్పుకోవాల్సిన 'రహస్య విశ్వం' ఒకటి అప్పటినుంచి నాలోపల రూపు దాల్చింది.

(కన్నడభాషలో "రహస్యవిశ్వ" అనే పేరుతో కు.వెం.పు గారి కుమారుడైన పూర్ణచంద్ర తేజస్విగారు రచించిన ఈ కథను తెలుగులోకి అనువదించటమైనది. 26/01/09)

# ఆరు అణాలు - మూడు దమ్మిడీలు

1

గోపాలయ్య, మాధవరావ్, నేను... ముగ్గురం ఇంటి వరండాలో కూర్చుని మాట్లాడుకొంటున్నాము. కాలిఫోర్నియాలోని విద్యాభ్యాస పద్ధతి, అమెరికాలోని ఐశ్వర్యం, భారతీయుల బీదరికం, పాశ్చాత్యుల నాగరికత, క్రమశిక్షణ... మొదలైన విచారాలు ఒకదాని వెనుక ఇంకొకటిగా క్రమ పద్ధతిలో వస్తూ వాటంతటవే వెళ్ళిపోసాగావి... నీటి మీద బుడగలన్నట్లుగా.

అప్పటికప్పుడే "మరలా చెప్పండి ఆ కతను!" అన్నాడు గోపాలయ్య మాధవరావ్‌తో. "అదేనండి ఆ ఆరు అణాలు - మూడు దమ్మిడీల కత, ఆ రోజున మీరు చెప్పారు కదా నాకు" అంటూ నా వైపుకు చేతిని చూపిస్తూ "వీరు మీ నోటినుంచే వినాలంటున్నారండి దాన్ని; చెప్పండి. ఎంతైనా వారు సాహితివేత్తకదా! ఒక కతకు సరైనంతలో సామాగ్రి దొరకొచ్చు వారికి" అన్నాడు గట్టిగా గోపాలయ్య.

మాధవరావ్ అంటే మాకందరికీ ఎంతో ఇష్టం. మాకు మాత్రమే కాదండి, వారంటే అందరికీ ప్రీతే. వారు ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నత స్థానంలో ఉన్నారు. అయినా ఎంతగానో సరళ స్వభావం వారిది. ఎంతగా చిటపట ముఖంతో ఉన్నోడైనా వారితో చేరితే పొట్ట చెక్కలైయ్యేదాక నవ్వకనే ఉండేదిలేదు. ఈ ఆరు అణాలు - మూడు దమ్మిడీల కత వారి జీవనంలో ప్రత్యక్షంగా జరిగినదేనట. ఆశ్చర్యకరమైన ఆ సంగతి జరిగిన మీదట మన అధీనంలో లేని దైవేచ్ఛ మీద మాధవరావ్‌కు ఎంతో నమ్మకం పుట్టినదట. ఆ కతను చెప్తూ ఎన్నో విచారాలను మాకు చెప్పారు. ఎన్నో నీతి సూత్రాలను మనస్సులోని గుట్టులను బయటకు వదిలారు. అయితే అవన్నీ ఎంతో అమూల్యమైనవిగా ఉన్నా ప్రస్తుతంలోని ఈ కతకు అనవసరమే అని మనం అనుకోవచ్చు. మాధవరావ్ నోటినుంచి జాలువారిన ఆ కతనే మీ ముందు ఉంచుతున్నాను నేను ఇప్పుడు:

2

ఈ కతకు పునాది సిపాయిల తిరుగుబాటు (ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం)లోని కాలం అట. నాకు సరిగా గుర్తులేదు. అయినా ముఖ్య విషయాలన్నింటినీ వదలకనే

చెపుతాను. మా తాత నిజామ్ సంస్థానాధీశుడికి సంబంధీకుడైన కర్నూల్ నవాబు గారిక్రింద పరిపాలనాధికారిగా ఉండేవాడట. నవాబుగారి జాగీరులో ఎంతో భూమిని పొందియున్నాడట మా తాత. మా వంశానికి నవాబుగారి వంశానికీ అన్యోన్య సంబంధాలు ఉండేవట. నవాబుగారు జాతి పద్ధతిలో పూర్తిగా మహమ్మదీయుడి (ముసల్మాను) గా ఉండేవాడు కాదట. హిందూ మహమ్మదీయ మతాలకు వారధిగా ఉండేవాడట తత్వ విచారాలతో. వారికి క్షత్రియ ఆధారితమైన 'సింగ్' (జంగ్) అనేది వారసత్వంగా వచ్చిన బిరుదట.

నవాబుగారి వంశానికి కర్నూల్‌లోని అనేకమంది శ్రీమంతులు తాము ప్రోగుచేసుకొన్న ధనాన్ని అప్పుగా ఇచ్చారట. మా నాయన కూడ వారికి డబ్బును అప్పుగా ఇచ్చారట. ఎంత డబ్బు ఇచ్చారు అనేదానికి సరైన దాఖలాలు నా వద్దలేవు. అయినా సుమారుగా నలభైవేల రూపాయలు అన్నట్లుగా ఒక వదంతి ఉండేది అప్పట్లో.

నాకు పదకొండు సంవత్సరాలు ఉన్నప్పుడు మా నాయన చనిపోయారు. వారు గతించిన పిమ్మట మా ఇంటికి ఎన్నో కష్టాలు ఆవరించుకొన్నవి. నేను ఎట్లా విద్యాభ్యాసాన్ని చేసానో, ఎలాగున ఈ ఉన్నత స్థానానికి చేరానో, ఆ విషయాలు ఇప్పుడు వద్దు. ఈ కతకు అవి అవశ్యకము కాలేవు కదా!

అప్పుడు భరత ఖండంలో మార్పుల గలిబిలిలు జరిగినవి. ఈస్ట్ ఇండియా కంపెనీ తనకున్న అధికారాన్ని బ్రిటీష్ సర్కారు (రాణికి)కు సమస్త హక్కులను అప్పగించింది. అప్పుడు నిజాము సంస్థానానికి చెందిన కొన్ని ప్రాంతాలు (జిల్లాలు) బ్రిటిష్ సర్కారుకు దత్త మండలాలు అనే మూలకంగా చేరిపోయినవి. దత్తమండలాలని పిలవబడే ఆ రాయలసీమలో కర్నూలు ఒక భాగంగా ఉంది. అలాగున కర్నూలు నవాబుగారి జాగీరు (జిల్లా) ఇంగ్లీషోళ్ళ పరిపాలనకు వశం అయ్యింది.

ఇప్పుడిక ఈ కత నడిచేందుకు సహాయపడిన ఒక సంగతి జరిగింది ఇలాగున. బ్రిటీషోళ్ళు కర్నూలులో జిల్లా కలెక్టర్ ఆఫీస్ కోసం కొంత స్థలాన్ని నవాబ్‌గారి స్వంత జమీన్ నుంచి కోరటం జరిగింది. పట్టణంలోని హృదయభాగంలో ఉండే ఆ స్థలాన్ని ఎలాగైనా పొందాలని కర్నూలులో అనేక మందికి కుతూహలం ఉండేది. ఇంగ్లీషోళ్ళ పరంగా (తరుపున) లీగల్ ఎడ్వైజర్‌గా కార్యాన్ని నిర్వహిస్తున్న ఒక వకీలు దురాలోచన (దూరాలోచన)తో నవాబు నుంచి ఆ స్థలాన్ని బేరానికి అడిగాడు. బుద్ధిలో అదంతగా చురుకైనోడు కాదు మన నవాబు అని తెల్సుకొన్న ఆ వకీలు ఆ భూమిని రెండు మూడు వేల రూపాయలకే ఎగరేసుకొనిపోయేందుకు పొంచియున్నాడు. అయితే ఇంగ్లీషోళ్ళు ఆ



భూమిని పదిహేను వేల రూపాయలకు అడిగారు. నవాబు ఆ రేటుకు ఒప్పుకొన్నాడు. అందుచేత వకీలుకు నవాబు మీద ద్వేషం పుట్టింది.

నవాబుగారి భూమిని ఇంగ్లీషోళ్ళు తీసుకొనేందుకు విక్రయ పత్రం జరగాల్సియుంది. అందుకని నవాబుగారి జాగీర్‌దారు ఋజు పత్రాల్ని ఇంగ్లీషోళ్ళు తీసుకొని కానూను ప్రకారం సరైన ఒప్పంద పత్రాన్ని తయారు చేసేందుకు నవాబుకు ద్వేషైన వకీలు చేతికి ఆ కార్యాన్ని అప్పగించారు. ఆ వకీలు ఆ దాఖలు పత్రాన్ని పరిశీలిస్తున్నప్పుడు ప్రస్తుత నవాబు తన తండ్రికి చెందిన ధర్మపత్నికి చెందిన పుత్రుడు కాదని తెల్సుకొన్నాడు. ప్రియురాలికి (ఉంపుడుకత్తెకు) పుట్టినోడని ఆ వకీలు తెల్సుకొన్నాడు. తనకు ప్రతీకారం తీర్చుకొనేందుకు తగిన అవకాశం దొరికిందని అతను, "ప్రస్తుత వారసుదారుడు జాగీరుకు భోక్తకాదు" అని గవర్నమెంట్‌కు తెలిపాడు. తక్షణమే ఇంగ్లీషోళ్ళు సమస్త జాగీరును దానితోపాటే ఐశ్వర్యాన్ని నవాబు నుంచి గుంజుకొన్నారు. ఏవైనా ఆక్షేపణలుంటే వారసుదారుడు (నవాబు) పోగొట్టుకొన్న జాగీరును, బిరుదును, ఐశ్వర్యాన్ని కోర్ట్ మూలంగా తిరిగి పొందొచ్చు అని తీర్మానం చేసి నోటీసును నవాబు చేతిలో పెట్టారు. లక్షాధికారైన నవాబు కంటి రెప్పను కొట్టి ముగించేలోపులే భిక్షాధికారి అయ్యాడు.

నవాబు విదేశం నుంచి తెప్పించిన మోటారు శకటంలోనో, నాలుగు గుర్రాలచే త్రోలబడే గుర్రం బండిలోనో కూర్చుని ప్రయాణిస్తుండే ఆ వైభోగాన్ని నేనే కళ్ళారా చూచియున్నా...! అతను ఐశ్వర్యంలో మునిగి తేలుతున్నదాన్ని చూచి విస్మయాన్ని చెందేవాడ్ని. అంతటి నవాబుకు ఇప్పుడు సదా ఘోషాలో ఉండే బేగం(భార్య)తో, పిల్లాపాపలతో వీధిపాలయ్యే కాలం వచ్చింది. అతడి స్నేహితులందరూ సంపద జారిపోయినదాన్ని చూసి అతడ్నుంచి దూరమైయ్యారు. తానే పరిపాలిస్తుండే కర్నూలులో అతనికి గంజి కూడా దొరికేది కష్టమైంది. ఉండేందుకు సరైన తావులేదు. కప్పుకొనేందుకు సరైన దుస్తులు లేవు. ఎంతటి దురవస్థ!

జాగీరులో జమీన్దారులందరూ ఇంగ్లీషోళ్ళకు అర్జీలను పెట్టుకొని తమ తమ హక్కులను స్థిరపరచుకొన్నారు. అయితే జాగీరుదారుడైన నవాబుకు మాత్రం దాని మీద హక్కు తప్పిపోయింది. ఇక ఇప్పుడు మా నాయన అతనికి ఇచ్చిన అప్పును తిరిగి వసూలు చేసుకొనేది ఎలాగున? నేనంటూ పసి బాలుడ్నే. నాకేమి గుర్తు? ఇంట్లోని వారు ఆ ఋణం డబ్బు తిరిగి వసూలయ్యే ఆశెను వదులుకొన్నారు. లెక్క పత్రాలు సరిగా ఉన్నోళ్ళకు ఆ నవాబు చేసిన అప్పుకు బ్రిటీషోళ్ళు తమ నెత్తిన ఆ అప్పుల్ని తీర్చేందుకు బాధ్యత వహించారు.

ఇలాగున నడుస్తుండగా ఆ నవాబుకు స్నేహితుడైన ఒక వకీలు సహాయపడేందుకు ఒప్పుకొని ఆ జాగీరుదారుడి పరంగా ఇంగ్లీషోళ్ళకు ఒక అర్జీనివేసాడు. అది కోర్టులో రుజువుగాక నవాబ్‌కు విరుద్ధంగా తీర్పు వచ్చింది. మరలా హైకోర్ట్‌కు అపీలు చేసారు. ఇలాగున కోర్ట్ నుంచి కోర్ట్‌కు తిరగసాగారు.

3

పది పన్నెండు సంవత్సరాలు గడిచినవి. నేను మదరాసు నగరంలో ఎం.ఎ పరీక్షలో డిస్టింక్షన్‌తో పాసై, బెంగళూరుకు వచ్చా. అక్కడే ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో నెలకు నూరు రూపాయల నౌకరి దొరికింది. నేను కుటుంబ భారాన్ని మోసే సంసారినయ్యాను.

అక్కడ్నుంచి ఈ కథకు ఒక క్రొత్త అధ్యాయం ప్రారంభమౌతది. నేను పనుండి ఒక రోజున కర్నూలుకు వెళ్ళాను. అక్కడ ఒక లాయర్ చెంత ఏదో పని ఉంది. నేను వారి ఆఫీస్‌లో సుఖాసీనుడ్నై యున్నాను. ఆ సమయంలో ఒక భిక్షకుడులోనికి వచ్చాడు. అతను తొడిగిన చీలికపేలికలుగా ఉన్న బట్టలనుంచే గాకుండా మరిక ఏదానిలోనూ అతను నాగరికుడన్నట్లుగా నాకైతే కనబడుటలేదు. మొదటగా నేను అతడ్ని అడుక్కొనేందుకు వచ్చినోడేమోనని ఆలోచించాను. అయితే అతను అక్కడే నా ప్రక్కనే కూర్చున్నదాన్ని చూసిన మీదట వకీలుకు ఈ భిక్షుకుడికి మరేమి సంబంధం ఉందో అని విస్మయాన్ని పొందాను. మరిక బిక్షుకుడైతేనేమి... అతనికీ కోర్ట్‌కు చెందిన పనులు ఉండొచ్చేమోలే అని నాలో నేనే అనుకోసాగాను.

శంకరరావ్ (వకీలుగారి పేరు) నాతో మాట్లాడుతూ ఆ భిక్షుకుడ్ని చూపి "వారెవరు? మీకు గుర్తేనా?" అని అడిగారు.

"గుర్తులేదు" అన్నాను. లోలోన నాకెందుకు ఆ భిక్షుకుడి పరిచయం అని అనుకొన్నాను.

"కర్నూలు జాగీరుదారు.... నవాబ్ సింగ్ గారండి" అన్నారు లాయరుగారు.

నేను భిక్షుకుడ్నే చూస్తూ మూగోడిలాగ కూర్చున్నా. వెనకటి కాలంలో జరిగినదంతా మనస్సులో మరలా మెరిసింది. అతనిలోని ప్రస్తుత ఈ దుర్గతిలోని వేషాన్ని చూడలేక పోయాను.

శంకరరావ్ గారు మరలా "చూడండి... వీరి పరంగా నేను ఎన్నో కోర్టులలో కొట్లాడినాను (వాదించాను). ఇక ప్రీవి కౌన్సిల్ ఒకటే మిగిలియుంది. లండన్‌కూ అపీల్ చేసి చూద్దాం అనేది వారి ఆశ. అయితే దానికి ఎనిమిది వందల ఏభై రూపాయల ఖర్చు అవుతది. కాగితాలన్నిట్నీ రాతకోతలనుంచి అచ్చు వేయించి పంపించాల్సి ఉంటది. వారికి సహాయపడేందుకు ఎవరూ రావట్లేదు ముందుకు. ఏమి చేయాలనేది నాకు తోచట్లేదు" అని నాతో అన్నారు.



నేనేమి స్వాభావికంగా దాన ధర్మాల్ని చేసేటోడ్ని కాదులే. నా హృదయం ఎంతో మృదువు అనే ఖ్యాతి నాకు ఒప్పదు. అందుచేత శంకరరావ్‌గారు చెప్పినదాన్నంతా విని "అయ్యోపాపం!" అన్నానే తప్పితే, సహాయపడుదాం అనే ఆలోచనే కలగలేదు.

శంకరరావ్‌గారు చెప్పిముగించేలోపే భిక్షుకుడైన నవాబ్ "స్వామి, మీ వంశానికి మా వంశానికి ఎంతో స్నేహం ఉండేది. మీరు బాలుడిగా ఉన్నప్పుడు నన్ను అల్లాహు ఉత్తమ స్థితిలో ఉంచాడు. మీరు నన్ను ప్రస్తుతం మరిచిపోయియుండొచ్చు. నేను కాసులు (డబ్బులు) లేనోడిగా ఇప్పుడున్నాను. అయినా నాకింకా మీ వంశావళి గుర్తుగానే ఉంది. నా భార్యాబిడ్డలికి కట్టేందుకు సరైన బట్ట, తినేందుకు తిండి, పడుకొనేందుకు తావు లేవుకదా... భిక్షాటన నుంచే కాలాన్ని గడుపుతున్నా. మీరు నివసించే నగరానికైనా పిల్చుకొని వెళ్ళండి. మీరు చెప్పిన పనులను చేస్తాం. మా పొట్టలకు పిడికెడు అన్నం వేస్తే చాలు..."

నా అవస్థను మీరే ఊహించుకోండి. ఎవరి చేతి క్రింద మా తండ్రి, తాత ఊడిగం చేసి అధికారాన్ని నడిపించారో, వారే (నవాబుగారే) నా ముందు ఇలాగున వేడుకొంటున్నారు అంటే మనస్సుకు ఎలాగుంటదో మీరే ఊహించండి. శంకరరావ్‌గాని, నవాబు సింగ్‌గాని నన్ను ధన సహాయంకని అడగలేదు. ఎందుకోమరి.... నా జేబునుంచి చెక్‌బుక్‌ను తీసుకొని నవాబుతో "ప్రీవి కౌన్సిల్ (లండన్)కు అపీల్ చేయటానికి ఎంత డబ్బుకావాలి"? అని అడిగా.

"ఎనిమిది వందల ఏభై రూపాయలు" అన్నారు నవాబు సింగ్.

తక్షణమే నేను మదరాసులో ఉండే ఇంపీరియల్ బ్యాంక్ (ఇప్పటికాలంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) లోని నా ఎకౌంట్ (ఖాతా) నుంచి ఎనిమిదివందల ఏభై రూపాయలకు చెక్ ఒకదాన్ని వ్రాసి నవాబుసింగ్ చేతిలో పెట్టాను. ఎందుకు అలాగున చేసానో నాకు వేరే విధంగా తెలియదు. నిజంగా నా స్వంత పరార్థబుద్ధి (పరోపకార బుద్ధి) నుంచి మాత్రం చేసింది కాదు అది. అతను కర్నూలులో ఒక దమ్మిడి కూడ దొరకని దిమ్మరోడు. నేనైతే నూరు రూపాయల జీతగాడ్ని (నౌకరోడ్ని) మాత్రమే సుమా! మదరాసులోని ఆ బ్యాంక్‌లో నా సేవింగ్స్ ఎమౌంట్ మొత్తం నూట ఏభై రూపాయలే.

ఎలాగో గీసేసాను (రాసాను) ఆ చెక్ ఎమౌంట్‌ను. అలాగున ఆ దాన కార్యక్రమం ముగిసిపోయింది.

నవాబుసింగ్ మరుసటి రోజునే మదరాసుకు వెళ్ళి ప్రీవి కౌన్సిల్‌కు అపీలు చేస్తానని చెప్పి వెళ్ళిపోయాడు మా నుంచి.

ఆ సుద్ధి (న్యూస్) కర్నూలు అంతటా వ్యాపించింది. అందరూ నన్ను పిచ్చోడ్నని అనుకోసాగారు. కొందరైతే "మీ నాయన ఆ నవాబుకు నలభై వేలు అప్పిచ్చి డబ్బు పోగొట్టుకొన్నాడు. చేతిలో దమ్మిడీ లేని ఆ దేశదిమ్మెరికి ఎవరైనా ఎనిమిదివందల ఏభై రూపాయలు ఏక్‌ధమ్ వెనుకాముందూ చూడకనే ఇచ్చేది ఉంటదా? అదైనా, అసలు మొత్తమైనా తిరిగి వచ్చేది ఉంటదా?" అని తూలనాడారు. పట్టణంలోని పెద్దలైతే "నేను మొత్తానికి అనుభవం లేని యువకుడ్నని, ఇప్పుడు నవాబుసింగ్ భిక్షుకుడిగా ఉండగా రేపు అతని జతగా నేనూ భిక్షుకుడిగా అయ్యేది కచ్చితమని" నోటికి వచ్చినట్లుగా అంటున్నారులే. నాకూ వాళ్ళు అంటున్నది సరేనేమో అని నిధానంగా తోచసాగింది. "అయ్యయ్యో... నేనెందుకు చెక్ ఇచ్చాను?" అనే పశ్చాత్తాపమూ కలగసాగింది. నేనేమైనా పెద్ద ధనవంతుడినా? అది అలాగున అటుండనీయండి. నేను శ్రమించేది నా సంసారానికి సరిపోదు కదా! మరిక ఇచ్చిన డబ్బును వాపస్సుగా పొందేందుకు వీలుగా నోటు పత్రం ఏమీ లేకుండానే అడుక్కొనేవాడికి డబ్బు ఇచ్చింది సమంజసమేనా? నా మనస్సులో ఇప్పుడు నెమ్మది, శాంతి నానుంచి దూరమైంది. నేను చేసింది అకార్యం (పిచ్చిపని) అని చింతించసాగాను. ఒకసారి ఇప్పటికిప్పుడే పునః (మరలా) నవాబ్ వద్దకు వెళ్ళి చెక్‌ను వాపస్సుగా ఇవ్వు అని అడిగి వద్దామని మనస్సులో కల్గింది. అంతలోపలే బ్యాంక్‌లో నా బ్యాలెన్స్ ఎమౌంట్ నూట ఏభై రూపాయలే కదా.... అందుచేత ఆ చెక్ నిష్ప్రయోజనమే అనే సమాధానం నాలో మెరిసింది.

మరుసటి రోజు నేను బెంగళూరుకు ప్రయాణమైయ్యాను. నవాబుసింగ్ మదరాసుకు వెళ్ళేందుకు రెడి అయ్యాడు. మేమిద్దరం గుంతకల్ వరకూ ఒకే రైలులో ప్రయాణించాము. నిజ స్థితిని చెప్పాలంటే, ఇచ్చిన చెక్‌ను తిరిగి అడగలేదు నేను. అతను మదరాసుకు, నేను బెంగళూరుకు గుంతకల్ జంక్షన్‌లో చెరో దారి పట్టాము.

బోగీలో నేనొక్కడ్నే కూర్చున్నప్పుడు నా మనస్సులో మేధోమథనం జరగసాగింది. జతగా భీతి పుట్టింది. ఎందుకంటే, బ్యాంక్‌లో సరైనంత డబ్బు లేకనే నేను చెక్ ఇచ్చాను. దాని వలన నేనెక్కడ అపరాధిగా అవుతానో? ఏమి శిక్ష పడుతదో? నా గవర్నమెంట్



నౌకరీకి దాన్నుంచి ఎంత కష్టం వస్తదో? నాకెక్కడ మానభంగం అగుతదో? అనేది రకరకాలుగా భయభీతిని కలుగజేస్తూ బలంగా నాటసాగినవి నా హృదయానికి.

రైలు బెంగళూరుకు ముట్టింది. నేను ముమ్మందు రాబోయే కష్టాల్ని నివారించుకొనేందుకని ఒక సహకార సొసైటి నుంచి ఏడు వందల్ని అప్పుగా తీసుకొని మదరాసులోని ఆ బ్యాంక్‌కు పంపించాను. అది కూడా నా స్వంత మర్యాదను కాపాడుకొనేందుకని చేసిన పని. నవాబుసింగ్‌కు చెందిన శుభ అశుభ విచారమే నా మనస్సులో ఇప్పుడు లేదు. ఇంతగా నేను ఆ చెక్‌కు సరైన ఎమౌంట్‌ను చేర్చిన మీదట ఇప్పుడు నాకు కొత్త విచారంగా ఆ ఇచ్చిన అప్పును వసూలు చేసుకొనే దిగులు పట్టుకొంది. ఏమి చేస్తే ఆ డబ్బు తిరిగి వస్తది అనే ఆలోచనను చేసా... ఆ వకీలు, నవాబుసింగ్ ఇద్దరూ చేరి నన్ను ఏమార్చి (మాయ చేసి) ఎనిమిది వందల యాభై రూపాయల చెక్‌ను వ్రాయించుకొన్నారని కేసును వేద్దామా అని ఆలోచించా. అయితే సాక్షులెవరూ లేరు కదా. అందుకే మెత్తబడిపోయాను. ఎలాగెలాగో నాలో నేనే ఏవేవో వివిధ విధాలైన సమాధానాలను కల్పించుకొని మనస్సులోని బాధను నిలువరించాను. మనస్సులోని బాధకు జతగా ఇంట్లోని సంబంధీకుల కర్కశమైన మాటల బాధ కలగలిసినవి. ఎలాగో కాలం గడిచింది.

## 4

రెండు సంవత్సరాల తర్వాత నాకు మైసూరుకు ట్రాన్స్‌ఫర్ అయ్యింది. నా జీతమూ పెరిగింది. నేను భాగ్యవంతుల గుంపుకు (గెజిటెడ్ హోదా) చేరినోడినైయ్యాను. ఒక రోజున ఏదో విషయానికి ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ పరంగా నేను మద్రాసుకు వెళ్ళాల్సివచ్చింది. నేను రాయలసీమ మూలకంగా ప్రయాణించే రైలును ఎక్కాను. అది గుంతకల్ జంక్షన్ మార్గంగా మద్రాసుకు వెళ్తది. రైలు గుంతకల్ జంక్షన్‌లో ఆగింది. సెకెండ్ క్లాస్ బోగీలో బూట్లు, ప్యాంట్ - షర్ట్, కోటు, నెక్ టై, మైసూరు తలపాగాతో ప్రకాశిస్తూ ప్రయాణిస్తున్నందున నాలో ఒక విధమైన ఠీవి కలిగింది. ఎక్కువసేపు గుంతకల్‌లో బండి ఆగి ఉండేది ఉన్నందున టైమ్‌పాస్ కని ఠీవిగా ప్లాట్‌ఫామ్ మీద తిరుగుతున్నాను. అడుక్కొనేవాడొకడు వచ్చి సలాం చేసాడు. పరీక్షగా చూస్తే అతను నవాబుసింగే కదా!

నాకు గతంలో నడిచిన సంగతులన్నీ ఎక్కడికో దూరానికి వెళ్ళిపోయినవి. అతను నాకు బాకీదారుడు అనే యోచనే రాలేదు ఇప్పుడు. నాకు అతని నవాబుతనమే కాకుండా

అడుక్కొనే దైన్యస్థితి జ్ఞాపకానికి రావట్లేదు. అందుచేత ఎంతో ప్రీతితో "ఏమిటి నవాబు సింగ్... కేసు ఏమైంది" అని అడిగా.

అతను ఎంతో దీన స్వరంతో, "దాని ఆశే నాకు లేదిప్పుడు. ఎంతో ఆకలిగా ఉంది ఇప్పుడు నాకు!" అన్నాడతను. నేను అతనితో సరిసమానుడన్నట్లుగా మాట్లాడుతుంటే అతనేమో దైన్యంతో అడుక్కొనేవాడి లాగనే మాట్లాడాడు! నాకు ఎంతగానో సంకోచమైంది. అతడ్ని పిల్చుకొని వెళ్ళి స్టేషన్‌లోని హోటెల్‌లో ఆరు అణాలు ఇచ్చి మంచిగా భోజనం పెట్టించాను. అది కూడా, నేను శ్రీమంతుల గుంపుకు చేరినోడిననే దర్పంతో భోజనం పెట్టించాను తప్పితే, అతను నకనకలాడుతున్నాడు తిండికి అనే కనికరం నుంచి కాదులే. మనందరం పరోపకారంను చేసేది తొంభై తొమ్మిది శాతం మన వైయక్తిక (పర్సనల్) తృప్తి కోసం తప్పితే నిజంగా పరుల ఉపకారంకని మాత్రం కాదులే సుమా...!

భోజనంను ముగించిన మీదట అతను (నవాబు) తన స్థితినంతా చెప్పుకొన్నాడు. దూరంలో అతని ఐదుగురు సంతానం, ఘోషా వేసుకొన్న అతని భార్య నిలబడియున్నారు. ఇదంతట్నీ చూసిన నాకు సరి అని అన్పించలేదు. ఎటువంటి వంశానికి ఎంతటి దుర్గతి పట్టింది అని అనుకొన్నానులే.

ఇంకేంటి రైలు బయల్దేర్తది. నవాబుసింగ్ నేను కూర్చున్న భోగి వరకూ వచ్చి "స్వామి, మూడు దమ్మిడీలు ఇవ్వండి... నా పరివారంకు వేరుశెనగ (పల్లీలు) బీజాల్ని (గింజల్ని) తినిపిస్తాను" అంటూ ఎంతో బారుగా ఉండే దేహాన్ని మూరెడుగా చేసుకొని వేడుకొన్నాడు.

"అయ్యయ్యో... దానికెందులకు ఇంతగా అడుగుతున్నావు? తీసుకో..." అంటూ నేను మూడు దమ్మిడీలను జేబునుంచి తీసి ఇచ్చాను. ఇచ్చేటప్పుడు భిక్షుకుడికి దాని (దానం చేసేటోడు) ఇచ్చేటట్లుగా అప్పుడు మాత్రం నేను ఆ దమ్మిడీలను ఇవ్వలేదులే.

రైలు గుంతకల్‌ను వదిలి ముందుకు సాగింది. నవాబుసింగ్‌ను కనబడేవరకూ చూసాను. రైలు దూరదూరంగా సాగిపోగా నవాబుసింగ్ కనుమరుగౌతూ ఆరు అణాలు – మూడు దమ్మీడీలుగా మారిపోయాడు నా స్మృతి పటలంలో...

5

కొన్ని నెలల క్రితం ఒక రోజున ఇంట్లో సంసారంతో మాట్లాడుతూ సుఖంగా కూర్చునియున్నాను. రత్న, కృష్ణ... మిగిలిన పిల్లలు అక్కడే కూర్చుని చదరంగం ఆడుతున్నారు. నేను ఇచ్చిన ఎనిమిది వందల ఏభై రూపాయలు, ఆరు అణాలు మూడు



దమ్మిడీలు నన్నేమి బీదరికానికి నెట్టలేదు. దానికి బదులుగా నా భాగ్యమూ పెరుగుతూనే పోయింది. అంత సంపదను నేను పొందింది పరోపకార పుణ్యానే అని భగవంతుడి ఎదురులో నేను చెప్పలేను. ఉత్తిగనే ఆత్మ వంచనను చేసుకోవటం చేత దేవుడ్ని వంచించేందుకు అవుతదా? నేను మొదటగా ఎనిమిది వందల ఏభై రూపాయలను ఇచ్చింది నిజంగా నా ఇచ్చనుంచి మాత్రం కాదులే. ఆరు అణాల భోజనంను పెట్టించింది నా ఠీవి వైభోగం నుంచి మాత్రమే. మూడు దమ్మిడీలను ఇచ్చింది అతడ్ని నా నుంచి తొలగించుకొనేందుకే. ఇచ్చింది మరలా వస్తది అనే ఆశే లేనందువలనే అప్పుడే నేను చేసిన దానం నా (నా మనస్సు) నుంచి దూరమైంది.

బయట ఎవరో వచ్చినట్లుంది.

"కృష్ణా.... తలుపు తెరువు!" అన్నాను నేను.

కృష్ణ లేచి తలుపుల్ని తెరిచాడు. పోస్ట్ మ్యాన్ ఒక టెలిగ్రామ్ లోని కవర్‌ను చేతికి ఇచ్చాడు. చించి చూస్తే ఈ రీతిగా ఉంది.

"జయం... ప్రీవి కౌన్సిల్... మీరు ఇచ్చిన డబ్బంతా వాపసై వస్తది మీకు... నవాబ్‌సింగ్". అది సంక్షిప్తంగా ఉన్న ఇంగ్లీష్ భాషలోని వాక్యం. దాన్ని చదవగా నాకు జుగుప్స పుట్టింది.ఎక్కడో పన్నెండు అణాలు దొరికి, ఉత్తిగనే టెలిగ్రామ్‌ను ఇచ్చియుంటాడు. పిచ్చోడని అనుకొన్నాను. అయితే ఏదో ఒక దూరంలో ఉన్న ఆశ మనస్సులో ఇకనూ కటిక చీకట్లో ఎంతో దూరాన మండుతున్న ప్రమిదలోని జ్యోతి లాగ మిణుగుతుంది.

మరుదినాన "హిందు" పత్రిక నుంచి నిజాంశం గుర్తైంది. ఇరవై సంవత్సరాల నుంచి భిక్షాటనను చేస్తున్న వ్యక్తి పునః (మరలా) లక్షాధికారిగా అయ్యాడని నాకు సంతోషమైంది. ఎందుకో నాలో కీడు భావన జనించసాగింది. నవాబు బతుకుకు వెలుతురు వచ్చింది కదా... అతని భార్యా బిడ్డలు ఉద్ధారం (బాగుపడ్డారు) అయ్యారు కదా అనేది మాత్రం నేను చెప్పలేను. బహుశః నేను ఇచ్చిన డబ్బు మరలా నాకు వస్తదో రాదో అనే దురాశ, ద్వంద భావాలనుంచే ఉండొచ్చేమో ఆ కీడు భావన.

వెమ్మటే నాకు ఉత్తరాలు హితైషులనుంచి (కర్నూలు నుంచి) రాసాగినవి. నవాబ్ మీద దావా వేయమని, మా పూర్వీకులు ఇచ్చిన డబ్బునంతా మరలా పొందాల్సిందేనని ఉపదేశాలు రాసాగినవి. నేను మాత్రం తొందరపడకనే, వ్యాకులం చెందకనే ఎదురు చూస్తున్నా విధి లీలను.

సరళ హృదయుడైన నవాబుసింగ్ నాకు టెలిగ్రామ్‌ను ఇచ్చింది వకీల్ శంకరరావ్ గారికి తెల్సింది. ఆ వకీలు నవాబుగార్ని ఎంతగానో తిట్టి భయపెట్టాడు. తనను

సంప్రదించకనే ఆ టెలిగ్రామ్‌ను ఇచ్చింది తప్పు అని ఆ వకీలు బెదిరించాడు. అమాయక చక్రవర్తైన నవాబు ఆ తర్వాత శంకరరావు బెదిరింపుల మూలాన నాకు సమాచారాన్నే తెలపలేదు. నాకు రావాల్సిన డబ్బు వస్తదో రాదో అని ఏదో ఒక సందేహం నాలో కల్గింది. అయితే ఎందుకో ఏమో నేను ఆ డబ్బును పొందేందుకు ప్రయత్నించకనే స్థబ్దుడైయ్యాను.

కొన్ని నెలల తర్వాత నవాబునుంచి మరలా నాకొక ఉత్తరం వచ్చింది. దాన్లో నన్ను కర్నూలుకు రావల్సిందిగా వ్రాసియుంది. నేను వెళ్ళాను. నన్ను ఎంతో మర్యాదతో ఆహ్వానించి, నా భోజనానికి అవసరపడే వంటసామాగ్రిని, దినుసులను ఒదిగించాడు. అంతా అయిన మీదట నవాబు నా ముందు ఎనిమిది వందల ఏభై రూపాయలను ఆరు అణాలు – మూడు దమ్మిడీలను నాణాల రూపంలో తెచ్చి నా చేతిలో పోసి “మీ నుంచి నా ఇల్లు నిలబడింది. ఎనిమిది వందల ఏభై రూపాయలను అపీల్‌కని ఆ ఖర్చు నిమిత్తం ఇచ్చారు కదా! దయతో ఈ డబ్బును స్వీకరించండి” అని అన్నాడు.

నాకు ఏమి చేయాలో తోచక ఉత్తిగనే చూస్తూ కూర్చున్నాను. ఆ రూపాయలు నాకు అక్కర్లేదని అనలేదు. ఇంకా ఏమేమో ఆలోచనలు నా మదిలోకి రాసాగినవి.

నాకు ఇవ్వాల్సిన డబ్బునంతట్నీ ఈ మొత్తంనుంచే ఇచ్చి చేతుల్ని దులిపేసు కొంటాడేమో? మా నాయన నుంచి తీసుకొన్న అప్పు గురించి అడిగేదా? వదిలేయనా? నేను ఈ మొత్తాన్నే తీసుకొంటే నా శ్రేయోభిలాషులు ఏమనుకొంటారో? మొదలైన ప్రశ్నెలు ఒకదాని మీద మరొకటిగా రాసాగినవి. అయితే నేను ఏ మాటను పలకలేదు. ఎవరో నా నోటిని మూసినట్లుగా ఉంది. చివరికి ఎనిమిది వందల ఏభై రూపాయలను లెక్కించి తీసుకొన్నాను.

మిగిలిన చిల్లర మొత్తమైన ఆరు అణాలు మూడు దమ్మిడీలను చూసి ఈ చిల్లర ఏమిటి అని అడిగా. “తమరు గుంతకల్ స్టేషన్‌లో నేను ఆకలితో అల్లాడుతున్నప్పుడు భోజనంను పెట్టించిన బాబతు ఆరు అణాలు ఆ పిమ్మట నా పరివారంకని చిరుతిండి కోసం తమరిచ్చిన మూడు దమ్మిడీలు’ అని నవాబుసింగ్ పాత విషయాన్ని ప్రస్తాపించాడు.

నేను దార్లో పోతున్నప్పుడు భిక్షను వేసిన లెక్కను గుర్తించుకొనేది నాకు అగుతదా? పలు రకాల భావనలతో నా మనస్సు అల్లోకల్లోలమైంది. మరో మాటను పలకకనే ఆరు అణాలను మూడు దమ్మిడీలను తీసుకొన్నాను.

ఆ వేళకు శంకరరావ్ అక్కడికి వచ్చాడు. నవాబు, అతనూ ఏవో గుట్టులను మాట్లేడేందుకని లోపలికి వెళ్ళారు. నా హృదయం మాత్రం చిన్న పిల్లోడిలాగ అయ్యింది.



ఈ చిత్ర విచిత్ర మలుపుల్ని అంతా ఎవరో చేయించే కార్యం అని అనుకొన్నాను. మహత్తరమైనదాన్ని, అత్యంత సుందరమైనదాన్ని, పవిత్రమైనదాన్ని చూసినట్లుగా అనిర్వచనీయమైన భావం నుంచి ప్రేరణ వచ్చి నా హృదయాంతరాళంలో ఉప్పొంగి, చెప్పేటందుకు వీలుకాని ఒక దివ్యానుభవం నా జీవంలోని సర్వస్వాన్ని నింపి పెట్టింది.

కొద్దిసేపైన మీదట నవాబుసింగ్ బయటకు వచ్చి ఒక కరారు పత్రాన్ని నా చేతిలో పెట్టి “స్వామి... ఎంతో కాలం నుంచి మా వంశానికి మీ వంశానికి లావాదేవీలు నడుస్తుండేవి. అయితే ఇప్పుడు ఏ దాఖలాలు లేవు మన మధ్యన. తమకు నేనెంత ఇవ్వాలో ఏమో తెలియదు. ఈ పత్రం (డాక్యుమెంట్)లో మీకు పన్నెండు వేల రూపాయలను ఇస్తానని రాసాను. అదేగాకుండా శేకడా (శాతం) నాలుగు అణాల వడ్డీతో కల్పి అసలు మొత్తాన్ని చెల్లిస్తానని రాసాను. నాకింకా లండన్ నుంచి చేతికి పైకం (డబ్బు) చేరలేదు. వచ్చే శ్రావణ మాసంలో కొన్ని బంగళాలను అమ్మాలనుకొంటున్నాను...” అని చెప్పాడు. అతని నుంచి జాలు వారిన భాషణ శంకరరావ్ నుంచి సిద్ధం చేసిందని నాకు చక్కగా గుర్తైంది. అయితే నాకు ఏమి చెప్పాలనేందుకు నోరు పెగలలేదు. నడుస్తున్న సంగతులన్నీ నాకు మహదాశ్చర్యంగా మారి కనబడసాగినవి. నేను విస్మయంతో మూగోడినైయ్యాను.

ఇప్పుడు నెలనెలా సరిగ్గా వడ్డీ వస్తుంది నవాబుగారి నుంచి. ఏ ఇచ్ఛ నన్ను మొదటగా ప్రేరేపించిందో దానిమీదే భారాన్ని మోపి హాయిగా నిశ్చింతుడిగా ఉన్నాను. నా స్నేహితుడొకడు ఈ కథను విని “అయ్యయ్యో... మీరు చేసిన పని తప్పు. ఇంకా కొద్దిగా ప్రయత్నించియుంటే అతడ్నుంచి నలభైవేలు వసూలు చేసుకొనిఉండొచ్చు” అని అన్నాడు. మరలా కొంతమంది నవాబు ఠక్కరోడని మోసగాడని ఎనిమిది వందల ఏభైరూపాయలు మాత్రమే నగదుగా ఇచ్చి నన్ను ఏమార్చాడని అంటున్నారులే. వారందరూ నా ఆప్త కూటమిలోని వారే కదా!

మాధవరావ్ ఈ కతను చెప్పి ముగించిన మీదట మేమంతా నిట్టూర్చాము. ఇచ్చినంతకే పుచ్చుకొన్న మాధవరావ్‌ను పొగడాలో, పాత కష్టాన్నంతా గుర్తించుకొనియున్న నవాబును పొగడాలో మాకు గుర్తుకాలేదు. మాధవరావ్ తాను చేసినదంతా స్వార్థానికనే చెపుతున్నాడు. నవాబు ఏమో ఏమి తెలియని సరళ హృదయుడైనా శంకరరావ్‌లాంటి వ్యక్తులుకు యుక్తిని బోధించితే అంతటి దాన్నే చేసేందుకు వెనుకాడేదిలేదు. చివరికి సమస్యను భేదించేది మానుంచి కాలేదు.

“కొన్ని కార్యాలను మనమే చేసినా, వాట్ని చేసేది మన ఇచ్ఛ మంచి కాదులే” అన్నాడు మాధవరావ్. అంత ప్రొద్దుకు భోజనసమయం ఆసన్నమైంది. మాధవరావ్ తను ఆఫీస్‌కు వెళ్ళేందుకు టైమ్ అవుతుందని చెప్పి వెళ్ళిపోయారు మా నుంచి.

(కన్నడంలో 'ఆరాణె – మూరుకాసు' అనే పేరుతో ఈ కథను రచించినవారు కు.వెం.పు గారు. వీరు మైసూరు విశ్వవిద్యాలయంలో కన్నడ భాషకు అధ్యాపకుడిగా, ఆచార్యుడిగా, శాఖాధ్యక్షుడిగా ఆ మీదట మైసూరు విశ్వవిద్యాలయంకు వైస్ – చాన్సలర్‌గా పని చేస్తూ కన్నడ భాషకు ఎనలేని సేవ చేసారు. మొదట్లో ఇంగ్లీష్‌లో కవిగా గుర్తించుకోబడి ఆ తదుపరి కన్నడభాషలో సనాతనరచనల నుంచి ఆధునిక రచనల వరకూ వీరి కృషి సాగినది. వీరు రచించిన 'శ్రీరామాయణ దర్శనం' అనే గ్రంథానికి జ్ఞానపీఠ పురస్కారం లభించింది. వీరు కర్నాటక రాష్ట్రంలో 'రసఋషి' గా గుర్తించుకోబడి విశిష్ట గురు స్థానమైన ఆ రాష్ట్ర కవిగా జీవిత పర్యంతం నెలకొన్నారు. మనకు తెలుగులో 'మా తెలుగు తల్లికి మల్లె పూదండ' అనే రాష్ట్ర గీతం ఉన్నట్లుగానే కన్నడంలో వీరిచే రచించబడిన రాష్ట్ర గీతం జనుల నోళ్ళలో నెలయూరి ఉంది.

మన నగరాలలో గాంధినగర్, ఇందిరానగర్, రాజీవ్‌నగర్‌లు ఉన్నట్లుగానే వీరి పేరుతో మహానగరాలలోనే గాకుండా జిల్లా పట్టణాలలో కూడా కు.వెం.పు నగర్‌లు ఎన్నో వెలిసినవి.

కు.వెం.పు గారు అతి తక్కువగానే (సరి సుమారు ఇరవై కన్నా తక్కువగానే) కథలను రచించారు. వారు కవి శ్రేష్ఠుడిగానే ఎంతగానో గుర్తించుకోబడినారు. ఈ కతను రచించిన కాలం సరి సుమారుగా ఆరు దశాబ్దాలు అయి ఉండొచ్చేమోననేది అనువాదకుడ్నైన నాకు అభిప్రాయంగా ఉంది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని గ్రంథాలయంలో ఈ కథను కనుగొని తెలుగులోకి అనువదించాను.

(కర్నాటకలో స్వాతంత్ర్య దినోత్సవం, రాష్ట్రావతరణం, గణతంత్ర ఉత్సవం.... ఈ మూడు పండుగలలో మూడుగీతాల్ని ఆలపించేది ఉంటది. జనగణమన గీతంతో జతగా కర్నాటక రాష్ట్రగీతంను (తెలుగులో మాతల్లికి మల్లెపూదండ లాగ) మరియు వ్యవస్థను సాయదంతే మాడువ కృషికర మేలె గేయాన్ని (వ్యవస్థను చావనీయకుండా చేసే కృషికారులమీద ఆలపించే గేయాన్ని) విధిగా పాడుతుండేది ఆ రాష్ట్రంలో ఉంటది.

రాష్ట్ర గేయాన్ని, వ్యవసాయదారులమీద ఉండే గేయాన్ని రచించినవారు. కు.వెం.పు.గారే.

కైమోడ్పులతో

శాఖమూరు రామగోపాల్

తేది : 11.7.2009

❁ ❁ ❁

# చేతిని ఊపింది శవం

చేతిని ఊపింది శవం...అదేదో ఒక సంవత్సరంలో, ఏదో ఒక మాసంలో అదెంతటిదో ఒక దినాన... పగలు జారిపోయి, రాత్రి కమ్ముకొన్నప్పుడు, శీతల వేళలో... ఆదోనికి పదమూడు మైళ్ళదూరంలో ఉండేటి 'బదనేహాళు' గ్రామంలోని ఒక ఇంట్లో, ఒక శవం... చేతిని ఊపింది...!

మతాబులే వెలుగుతున్నట్లుగా, అగ్నివృష్టే కురుస్తున్నట్లుగా భగభగ మండుతున్న వేసవిలోని మటమట మధ్యాహ్నంలో ....ఆ ఊరుకంతా అత్యంత వయస్కురాలు, అతి ఐశ్వర్యవంతురాలు, మీదు మిక్కిలి అనేక సంవత్సరాల నుంచి ఒంటరిగానే జీవించి, జీర్ణ విదీర్ణురాలై, మంచాన బడిన, ఆ ముసల్ది... అంత పె....ద్ద కొంపలో సప్పుడే లేకుండా, ఎదురు రొప్పులను విడుస్తూ, కంటిపాపలను అటునుంచి ఇటు, ఇటునుంచి అటు త్రిప్పుతూ, పన్నెండు అంకణాల ఆ దొడ్డ ఇంటిలో ఎంతో బాధను తనలోనే నింపుకొని, సమస్త బాధనూ ఒక్కసారిగా నిశ్చింత దృక్కులతో తన కంటిపాపలలోనే నింపుకొని, ఇక జగత్తును పునఃపునః (మరలా .... మరలా) చూసేది చేయకుండా కంటిరెప్పలను మూయకనే ప్రాణాన్ని విసర్జించింది.

చనిపోయింది ఆ ముసల్ది.... అనే విషయం చుట్టుప్రక్కలోళ్ళకు ఎవరికీ ఎంతో సమయంవరకూ తెలియనే లేదు. పగలు పొద్దు జారిపోయి, రాత్రిలోని చీకటి పేరుకుపోతుంది అని అనుకొనేటప్పుడు.... ఊర్లోని ప్రతి ఇంట్లో ఆముదం నూనెదీపాలు మిణుకు మిణుక్ అంటూ వెలుగుతున్నప్పుడు....

ఆ పన్నెండు అంకణాల ఆ దొడ్డ (పెద్ద) కొంపలో ఒక దీపం నుంచైనా వెల్తురు కిరణం చిమ్మనే లేదు.

బయటున్న చిమ్మచీకటి (కృష్ణపక్షం)– ఆ కొంపలోకి కారుచీకటిగా జొరబడి శతపథంగా తిరుగుతూ, చివరిగా ఘనీకృతమై భయంకరంగా కనబడసాగింది.

ఆ పెద్ద కొంపకు ప్రక్కనే ఉండే ఇంటికి చెందిన ఒక వృద్ధురాలు ఊరి చివరున్న బసవణ్ణ గుడి నుంచి వెనుతిరిగి వస్తూ, పన్నెండు అంకణాల ఆ ఇంటి ప్రహరి మార్గంగా .... నడుంకు ఆసరాగా చేతిని పెట్టుకొని మెల్లగా సాగిపోతూ – నాల్గైదు దినాలనుంచి

ఏదో రోగం – రొప్పు అంటూ పడుకొన్న ఆ ముసల్దాని ఇంటివైపు యథాలాపంగా, అభ్యాసంకు అనుగుణంగా మెడను తిప్పి చూసింది.

ప్రాంగణంలో కటిక చీకటి, ఆ పెద్ద కొంపను కాటికి (వల్లకాటికి) మెత్తుకొన్న కర్రిగా ఉన్న బూడిదలాగ పెనవేసుకొని నిలబడియుంది.

"ఐయ్... ఇదేంటిది? ఈ శరభమ్మకు ఒక దీపాన్నైనా అంటించేందుకు (వెలిగించేందుకు) చేతగానంత బీదరికం ఉందా...?" అని గొణిగింది ఈ వృద్ధురాలు.... శవమై పడియున్న ఆ ముసల్దాని ప్రాంగణంలో నిలబడి!

అలా గొణుక్కుంటూనే ,

"నేనైనా ఒక దీపాన్ని వెలిగించి వస్తానమ్మా".... అని స్వగతంలో చెప్పుకొంటూ, కాళ్ళను ఈడ్చుకొంటూ, సింహద్వారాన్ని దాటి, ఎడంవైపునున్న నడుం మట్టం వరకూ ఎత్తులో ఉన్న అరుగుమీద ఎడంచేతిని ఆన్చి... "శరభమ్మా.... ఏయ్, శరభమ్మా..." అంటూ తనలోని శక్తినంతట్నీ ఒకటిగా చేసుకొని గట్టిగా అరిచింది... ఈ వృద్ధురాలు.

ప్రతిధ్వనిగానీ, ప్రతిస్పందన జాడగాని రానిదాన్ని చూసి, ఏమేమో మనస్సులో పెట్టుకొని, మరేంటోదాన్ని గొణుక్కొంటూ, ఈ ముసల్ది మరింతగా లోనికి జొరబడి... నిధానంగా అడుగుమీద అడుగువేస్తూ, ఎర్రచీమలాగ ఆ పెద్ద కొంపలోకి జొరబడింది.

❀ ❀ ❀

ఊరి మఠానికి చెందిన పొంపయ్య, ఉండేకార్ తిప్పణ్ణ, ఊరి పటేలైన మల్లగౌడ,, మరికొద్దిమందైన వయోవృద్ధులు జమై, ఆ పెద్ద ఇంటి అరుగుమీద కూర్చొని చర్చలలో నిమగ్నమైయ్యారు....

"ఏమి చేద్దాం ఇప్పుడు?"

"ఏమి చేద్దాం అంటే? ఇంకేమి చేసేదుంది? మట్టిలో కలిపేది! అంతేకదా!"

"అయ్, ఉత్తిగ ఉత్తిగనే మట్టిలో కలిపేది చేస్తే అవుతదా?"

"ఇంకేమి చేయాలంట? అడగండిరా వాడిని...!"

"ఈ ముసల్దానికి ఒక మనమరాలు ఉన్నదనేది మర్చినట్లున్నాడు మన ఊరి పటేల్!"

"హో... ఆహో.. ఉంటే? అదేదో దూరపు పట్నంలో ఉంది కదా! ఇక ఆమె వచ్చే పొద్దుకు ఈ శవం కుళ్ళిపోయి పాడైపోతది కదా!"



"ఇంతగా రంపాట (గొడవ) ఎందుకయ్యా? మొదలు చేసే పనులేంటో నలుగురు పెద్ద మనుషులు నిర్ణయించండి... ఉత్తిగనే ఎంత పొద్దు ఇలాగున మోకాళ్ళను ముడుచుకొని కూర్చుండేది అవుతదా....!"

సరి... సరి... తీర్మానించారు ఆ పెద్దలు.

అంతకాలం బతుకు బండిని లాగిన (ఊర్లోని వృద్ధుల లెక్కాచార ప్రకారం) నూట మూడు సంవత్సరాలు ఊపిర్ని పీల్చిన ఆ ముసల్దాని చావును, ఈ దినం ముసల్దాని వారసుదారురాలైన ఒక్కతే ఒక్కతైన ఆ మనమరాలు ఉండేటి చాలాదూరంలోని ఆ పట్నంకు టెలిగ్రాంను ఇచ్చి వచ్చేందుకు, 'బదనేహాళు' ఊరికి నాలుగు మైళ్ళ దూరంలో ఉండే 'కప్పగల్లు రైల్వేస్టేషన్'కు చిటికె వేసేలోపే పరిగెత్తికెళ్ళి టెలిగ్రాంను ఇచ్చి వచ్చారు ఆ ఊర్లోని యువకజనం.

టెలిగ్రాంను ఇచ్చేందుకు ఒకరిద్దరు అటు పరిగెత్తుకొని వెళ్తుంటే ఇక్కడ.... "ఇంకేముంది? శవానికి సింగారాన్ని (అలంకరణ) చేసి, గుట్టలో పెట్టి సమాధి చేద్దాం... ఇంకేమైనా ఉందా?" ... అంటూ ఒకడు సలహాను ఇచ్చాడు. ఆ సలహాకు అనుగుణంగా...

ఆ అరుగుమీద చిరుగులు పడిన బొంతమీద ఒక మూలలో ... కరెంట్‌షాక్ కొట్టే క్రిందకు పడిన కాకిలాగ, ముష్టిఘాతాన్ని ముడుచుకొనే నిశ్చలంగా పడియున్న ఆ ముసల్దాని శవాన్ని ఇంటి ప్రాంగణంలోకి ఎత్తుకొని.... తీసుకొస్తున్నప్పుడు, ఎవరో వెలిగించుకొని తెచ్చిన బసవణ్ణ గుడికి చెందిన పెట్రోమ్యాక్స్ లైటు నుంచి బయటకు చిమ్ముతున్న ఆ ఉజ్వల(ప్రకాశ)మానమైన వెల్తురులో – ఐదారుగురు ముత్తైదువులు జమై శవానికి నీరు పోసి, చేయాల్సిన కార్యాలన్నిట్నీ చేసి, శవానికి ఇక అలంకారాల్ని చేయాలన్నప్పుడు – ఆ పెద్ద ఇంట్లోని మూలలో గుహలాగ ఇరుకుగా చీకట్లనే నింపుకొన్న ఆ దేముడి గృహంలోని మూలలో, ఒక గున్న ఏనుగు సైజులో ఉన్న భోషాణం పెట్టెకు వేసిన ఒక టెంకాయ గాత్రంలో ఉండేటి ఇత్తడి తాళం కప్పను (గ్రామంలోని పెద్దమనుషుల సమక్షంలో, సాక్షులతో) పలుగు, పార సహాయంతో పగులగొట్టి, ఆ భోషాణం మూతను తెరిచి, అడుగున దాపెట్టిన పట్టు పీతాంబరం అయిన చీరను అక్కడే ఉన్నటువంటి బంగారు ఆభరణాలన్నిట్నీ (బయటకు తీసిన ఆభరణాలన్నిట్నీ) పేరులతో సహా... వడ్డాణం, కాసులపేరూ, అరవంకీ ఇత్యాదివాట్ని గ్రామపెద్దలు (ఒక దట్టమైన మందపాటి పుస్తకంలో నమోదు చేయించి) బయటకు తెచ్చి, ఆ శవానికి సింగారానికని అలంకరించారు....

ఇంటి బయటున్న అరుగుమీద ....

'అక్కడెందుకయ్యా? అక్కడ వద్దు. పొద్దు మీరిపోతే చలి ప్రవేశిస్తది. మనమరాలు వచ్చేది రేపు సాయంత్రం నాలుగో, ఐదో గంటలకు కావొచ్చు! బయట అరుగుమీద వద్దే వద్దు. లోనే భవంతిలోనే గుట్టుగానే ఉంచుదాం!" అని హితాన్ని చెప్పిన ఆ పెద్దమనిషి కోరుకున్న (సలహా) ప్రకారమే ... ఆ ముసల్దాన్ని ఆ పన్నెండు అంకణాల భవనంలోని మధ్యభాగంలో, రెండు స్థంభాల నడుమ, గోడకు ఆనించి, కూర్చోబెట్టారు!

శవాన్ని,

కూర్చోబెట్టిన శవాన్ని,

బంగారపు ఆభరణాలతో అలంకరించిన శవాన్ని,

– ఒకే ఒక గంటలోపలే మొత్తం 'బదనేహాళు' గ్రామం అంతా వచ్చి చూసి పోయినా, ఆ శవం ఆ తర్వాత చేతిని ఊపిన అద్భుతాన్ని ఎవరూ చూడనేలేదు...!!

❁ ❁ ❁

'ఇంకేంటన్రా? లోన కూర్చోబెట్టాం కదా.... ఇక రాత్రంతా శవాన్ని కాపలా కాసేవాళ్ళు ఎవరున్నారయ్యా?"

"ఐ... నా వల్ల కాదయ్యా..... నేను కాసేది లేదు....!"

"ఆయ్.... వెదవల్లారా... కదలండన్రా కదలండి... మీరంతా వెచ్చగా అర్థాంగుల జతగా భోగపురుషులుగా పడుకొనేందుకు తయార్...! నేనే కాపలాకాస్తాను... పొండి... అటు" అంది ఈ వృద్ధురాలు.. వాళ్ళందరి డోలాయమానమైన మనస్సులలోని మాటలను విన్నమీదట. "అందరూ మంచిపనే చేస్తున్నావు!" అని బదులుచెప్పి ఎవరిళ్ళకు వాళ్ళు తరలిపోయారు.

ఊరి పటేలైన మల్లగౌడను ఇంటికి పంపేందుకని, తలారి (ఊరి కాపలాదారుడు) ఆ పెట్రోమ్యాక్స్ లైట్‌ను పట్టుకొని, మరలా శవం వద్దకు లైటును తీసుకువస్తానని చెప్పి, పటేల్‌ను వెంబడిస్తుంటే, ఆ లైట్ దారి మధ్యలోనే బుగ్గ్ అని –చివరిగా బుస్... స్స్' ... అంటూ ఆరిపోయింది.

❁ ❁ ❁



శవం ముందు రెండు పెద్ద నీలాంజనాలను (దీపాలను) వెలిగించి పెట్టారు.

ఒక్కొక్కరిగా అందరూ వెళ్ళిపోయారు.

శవం దగ్గర....

ఈ వృద్ధురాలు ఒక్కతే, కళ్ళలో వత్తులను పెట్టుకొని చూస్తూ కూర్చొనియుంది.

ఆ ప్రక్క, ఈ ప్రక్కన పెట్టిన ఆ నీలాంజనాలలోని నాల్గు వైపులలో ఉన్న వత్తులు, తేళ్ళకు ఉండేటి కొండీలులాగ ఆ దీపాల వత్తులు (అగ్నిశిఖలు) నాట్యాలను చేస్తున్నవి.

ఆ దీపాల నడుమ ఉన్న ఆ శవానికి ఎదురుగా... మెదడులో ఎక్కడో మనస్సులోని లోతులలో విన్పించీ విన్పించని యముడి పదాఘూతాల శబ్దాల్నే వింటూ కూర్చుండిపోయిన– ఈ వృద్ధురాలు, తన ఎదురులో ఉన్న శరభమ్మ శవాన్నే దిట్టంగా (తీక్షణంగా) చూస్తూ... శవంలోని వదనమండలాన్నే (ముఖారవిందాన్నే) కనురెప్పలు కొట్టగనే చూస్తున్నప్పుడు... ఇప్పుడు శవంగా కూర్చున్న ఆ శరభమ్మ జీవించిన కాలం బారుకూ అక్కడక్కడ మైలు రాళ్ళుగా ఉండేటి కొన్ని సంఘటనలు ... రాబోయే రోజులలో తనూ ఎప్పుడైనా శవంగానే అయిపోయే ఈ వృద్ధురాలి మనస్సులో తలెత్తసాగినవి.

"శరభమ్మా... వెళ్ళిపోయావు కదా... ఔను కదూ... చట్ అంటూ కళ్ళను శాశ్వతంగా మూసుకొనే వాళ్ళే పుణ్యాన్ని పొందినోళ్ళు... నా అంతటి ముసల్దానికి మంచి సావు వచ్చేది లేదు!" అని అనుకోసాగింది ఈ వృద్ధురాలు.

❁ ❁ ❁

శరభమ్మ...

ఈ పేరు ఆ శవం (బ్రతికున్నప్పటి) పేరు!

శరభమ్మ 'బదనేహాళు' గ్రామానికి తన పదోఏటే... ఈ పన్నెండు అంకణాల భవనంలోకి కోడలిగా చేరుకొంది. ఆ భవనంలో అప్పుడున్నది ఆమె భర్త ఒక్కడే. ఎందుకంటే ఆమె అత్త–మామలు ఈమె కోడలిగా రాక మునుపే ప్లేగ్ మహమ్మారికి బలైయ్యారు కదా!

శరభమ్మ కాలుగుణాన సంవత్సరం సంవత్సరానికి ఆ మెట్టినిల్లు వృద్ధిచెందుతూ, ఆమె భర్త మీసాల్ని మెలిబెడ్తూ గ్రామ పెద్దరికాన్ని పొందాడు.

"ఆ భాడకోవ్ సామాన్యుడా! కాలాంతకుడమ్మో కాలాంతకుడు! గొంతులకు మెడ త్రాళ్ళను బిగించి, చేతికి దొరికినోళ్ళను పాతాళానికి తొక్కి... చేయగూడని పనులన్నీ చేసి, చివరికి పెళ్ళాన్ని ముండమోపును చేసి వెళ్ళిపోయాడు... పాడు ముండాకొడుకు!" అంటూ ముఖంలో కోపాన్ని ప్రదర్శించి గొణుక్కోసాగింది ఈ వృద్ధురాలు.

అలాగున గొణుక్కొనేందుకు కారణాలు ఉన్నవిలే ఈమెకు.

ఈమె భర్త జీవించిన కాలమంతా, ఆ శరభమ్మ మొగుడు తన అప్పుకు అని, ఇంకేంటి రేపోమాపో చస్తాడు అనుకొనేలోపే, ఈమె కుటుంబానికున్న ఇల్లు, భూమి, పశువుల్ని తన ఖాతాకు రాయించుకొన్నాడు కదా!

శరభమ్మ ఇంటిమీద మరొక అంతస్తు ఉండేది. అలాగున అంతస్తుమీద ఇంకొక అంతస్తు ఉండే విధం లాగనే శరభమ్మ-మొగుడు అదే విధంగా సేరుకు సవ్వాసేరు అన్నట్లుగా ప్రజాకంటకుల్లాగ ఉండేవారు ఆ దంపతులు.

❀ ❀ ❀

ఒకే ఒక పాప పుట్టింది- (ఆ తర్వాత శరభమ్మకు పిల్లలే కలగలేదు) పెరిగింది. రజస్వరాలు కాకమునుపే ఆ బాలికకు వివాహం అయ్యింది. ఆమెకొక కూతురు పుట్టింది. కూతురికి జన్మనిచ్చి, ఆ సూతికా గృహంలోనే (బాలింత గదిలోనే) తనువును చాలించింది ఆ బాలింతరాలు. ఆ నవజాత శిశువు (శరభమ్మ మనమరాలు) అనాథ బాలికగా మారిన రోజునుంచే ఊర్లోని గొల్లభామ నుంచి చనుబ్రాలును తాగుతూ మూడు సంవత్సరాల పాపగా ఉన్నప్పుడు, ఒక రోజున - ఆ పాప తాత (శరభమ్మకు భర్త) పొలం నుంచి వచ్చిందే తడవుగా 'దాహం... దాహం' అని అడుగుతూనే ప్రాణాల్ని వదిలాడు. అప్పటినుంచి ఈ శరభమ్మకు ఆ పసిపాప మీద కోప - తాపాలు ఉండేవి.

"పాపం... ఏమి తెల్వని ఆ మూడు సంవత్సరాల పాపను పట్టుకొని - ఈ శనిముండ జన్మించిన తడవే నేను కూతుర్ని పోగొట్టుకొంది...మరలా ఇప్పుడు భర్తను పోగొట్టుకొంది..." అంటూ కస్ బుస్ చేస్తుండేది శరభక్క. "అయ్.. ఎక్కడైనా ఉందా ఈ విధంగా .... ఏమేమి పాపాలు చేసాడో ఏమో... ఆ సన్యాసోడు గుటుక్ అంటే... అది ఈ పసిపాప మూలానా?! పాపం! ఆ పసిపాపను అలాగున వేపించుకొని తినేది మంచిదా...?" అంటూ గతించిన స్మృతులను మరలా వెలుగులోకి తెచ్చుకొంది ఈ వృద్ధురాలు.

❀ ❀ ❀



"మనమరాలు పదో సంవత్సరంలో అడుగుపెట్టుందని భావించుకొన్న శరభమ్మ (కావాలనే, పాపం... లోకాన్నే సరిగా గమనించని ఆ పాలబుగ్గల బాలికకు పెండ్లిచేసి, తన రెండు చేతుల్ని దులిపేసుకొని) ఎంతో దూరంలో ఉండే చెన్నపట్నం పోరడితో వివాహంను చేయించింది. అప్పటినుంచి ఇప్పటివరకూ (చచ్చేవరకూ) రాణిలాగ తనకు తనే ఒంటరిగా దర్పంతోనే జీవనాన్ని నడిపించుకొని వచ్చింది... ఎంగిలి చేతినుంచి కాకికీ విసరలేదు మెతుకుల్ని. నాలుగుమందికి పెట్టి సంతోష సంభ్రమాల్ని పొందలేదు... తనూ బలవర్థకంగానైనా తినలేదు. తనోళ్ళనీ, నావోళ్ళనీ ఎవర్నీ పోషించలేదు... ఉత్తిగనే రొక్కం రొక్కం (డబ్బు డబ్బు) అంటూ మూట కట్టుకొంది, మూర్ఖురాలు...! ఇప్పుడేమైనా నీ నుంచి అనుభవించేది ఉందా మూఢమతి! పిచ్చి ముండా....!" అని ఈ వృద్ధురాలు గొణుక్కుంటూ లేచి, కాళ్ళను ఈడ్చుకొంటూ, సింహద్వారంను ఎంతో శక్తితో కదిలించి తలుపుకు ఉన్న గొళ్ళెం తీసి, గడప బయటకు, లోనికి చెరొక కాలును పెట్టి, కుడిచేతిలోని రెండు వేళ్ళను పెదాల మీద పెట్టుకొని, ఆ రెండు వేళ్ళ మధ్యలోనుంచి, తాంబూలంలోని ఎరుపు రసాన్ని పిచికారి అన్నట్లుగా పిచక్ అంటూ ఊసి, తలుపును భద్రంగా వేసి, మరలా గొణుక్కుంటూ వెళ్ళి యథాస్థానంలో కూర్చుని... మరలా శవాన్నే తదేకంగా చూస్తూ ఉంది.

❀ ❀ ❀

అక్కడున్న దీపాలలోని వత్తులమీదున్న దీపశిఖలు - వీస్తున్న గాలికి నాట్యాల్ని చేసేందుకు సిద్ధమైయ్యావి.

నీడ కదిలింది...

శవం నీడ గోడ మీద పడి నాట్యాన్ని చేస్తుంది....

శవం తెరుచుకొన్న కళ్ళను తెరుచుకొనే దిట్టించి చూస్తుంది...

(బయటున్న వీధి దగ్గర రెండు మూడు కుక్కలు అదెందుకో ఏమో అప్పటి కప్పుడే మొరగసాగావి)

బయట,

గాలి, తన శీతల హస్తం నుంచి ఊరంతట్నీ సవరించుతూ, ఈ పెద్ద కొంప గవాక్షం నుంచి లోనికి వచ్చింది.,

ఈ వృద్ధురాలి శరీరం జుమ్మంది. చెరగును లాక్కొని వేడికోసమని ఒళ్ళంతా కప్పుకొంది.

(అదే వీధిలో – శరభమ్మ ఇంటికి వెనుకున్న వీధిలో – నల్లకుక్క ఎందుకో చెవులకు చిల్లులు పడేంతగా ఒకసారి అరిచి, మరొకసారి దీర్ఘంగానే మొరిగి, ఆ తర్వాత మౌనం దాల్చింది)

గాలిలోని అలలు జోలపాటలను పాడసాగావి. ఆ గాలిలోని జోలపాట ధ్వనులు కిటికి మూలకంగా లోనికి వచ్చి, ఆ పెద్ద భవనంలోని కలప పనిముట్లను తాకి, తనలోని మధురధ్వనిని మరింతగా ద్విగుణీకృతం చేసింది ఆ మారుతం.

కంటిరెప్పలు భారం అయ్యి... అలసి సొలసిన నరనరాలలో నిద్ర ముంచుకొని వచ్చి ఆనకట్టను బ్రద్దలు చేసిన ప్రవాహం లాగ ఆమె శరీరంకు వ్యాపించింది. కడుపులో వేడి ఉండ (ఆకలిబాధ) ఒకటి దేవినట్లుగా వృద్ధురాలికి భాసమైంది.

ఎక్కడ్నుంచో, ఎంతో దూరం నుంచి గాలిలో దారే దొరకదన్నట్లుగా – ధప్... ధప్... అనే శబ్దాలు తేలుకొంటూ వచ్చి, ఈ వృద్ధురాలి చెవులలోకి జొరబడి, మగత నిద్రను కత్తిరించేసినట్లుగా అయ్యి...

"అయ్, ఏ జాము అయ్యిందో, ఏమో!.. ఎవరో ఏదో దాన్ని దంచుతున్నట్లుంది గదా..."

దంతాలే లేని నోటిని చప్పరించుకొంటూ, నిద్రకు జన్మస్థానం అనేటి రెండు కంటిగ్రుడ్లను అరచేతులతో ఒత్తుకొని, పులుముకొని, ఆవులించి, ఆవులింత ముగుస్తుంటే కంటి కొనలలో నిల్చిన నీటి బిందువుల్ని తుడిచేసుకొంటూ, రెండు పెదాల అంచుల నుంచి బయటకు జారబోతున్న తాంబూలంలోని ఎరుపురసాన్ని '.... స్.....' అంటూ లోనికి పీల్చుకొని, మరలా నిధానంగా ఈ వృద్ధురాలు, అదెందుకో మరొకసారి ఆ శవాన్ని చూసింది.

ఆ శవం తెరిచిన కళ్ళను తెరుచుకొనే ధిట్టించి చూసినట్లుంది కదా...!

'హ్వే.... మూఢమతి! ఎలా చూస్తుందో చూడు... చచ్చినా కూడా! అమ్మమ్మా! ఇదేమైనా దెయ్యం, గియ్యం అవుతదేమో! ఊం... ఇంకా ఎంతెంత అప్పులు వసూలు అవ్వాలో... ఏమో... ? హ్ను... ఆ ఈరిగాడికి (వీరయ్యకు) ఎంతో అప్పును ఇచ్చింది కదా! అదంతా వడ్డీ సమేతంగా తిరిగి వసూలైందో లేదో?"



"పాపం, ఆ ఈరిగాడు ఈ రాక్షసి చేతినుంచి ఎంతగా విలవిల తన్నుకు లాడాడో కదా! పాపం! అది ఎట్లాగున అంతగా వడ్డీ పెరగిపోతది... వాడి ఇంటినీ కబళించింది. వాడి భూమినీ మింగేసింది ఈ మహాపాతకి! ఇప్పుడు ఆ ఈరిగాడు కనబడినోళ్ళ ఇళ్ళలో రైతు స్థితి నుంచి జారి కూలినాలి చేసుకొని పడియున్నాడు కదా...!"

ఈ సుప్పనాతి శూర్పణఖ వాడ్ని ఎన్ని కష్టాలపాలు చేసిందో కదా...! వాడు కూడా సహించుకొన్నంతకాలం సహించుకొన్నాడు. చివరికి అతను కూడా గజ్జి పట్టిన కుక్కలాగ కవక్ అన్నాడు!.... "ఏదో గౌరవనీయురాలైన విధవరాలు అని భావించుకొంటుంటే, నీ నుంచి ఎంతో జబర్దస్త్ అయ్యింది కదా! నీ గడ్డి వాములకు ఎవరో నిప్పు పెట్టే, ఆ నిప్పును పెట్టినోడు ఈరిగాడే అని ఊరంతా ప్రచారం చేస్తున్నావు కదా!.. ముండా! చూడు, నిన్నేమి చేస్తానో తెలుసుకో....!"

"పోరా.... పోరా...నా బట్ట! తింటానికి గతి లేకపోయినా వీడి ధిమాకును చూడండి ఎట్లాగుందో..."

"ఛూత్, పిసినారి ముండా! ఎట్లా పుట్టావే మన కులంలో! నిన్ను చీల్చి ఉప్పుపాతర్లో వేస్తా... ఏమనుకొంటున్నావు... నన్ను!"

❁ ❁ ❁

దీపంలోని అగ్నిశిఖలు నాట్యాల్ని చేస్తున్నవి.

గోడమీద నీడ... శవం నీడ ఎగురుతుంది.

ధూప్... ధడ్... ధడ్...

"ఎవరో జొన్నల్నో, మరింకేటినో దంచుతున్నట్లుంది కదా!"

"ఐయ్, ఇదేంటమ్మా దంచే శబ్దం ఇక్కడే ఎక్కడ్నుంచో వస్తున్నట్లుంది?"

సరిగ్గా శవం తల మీదనుంచి రెండు పిచ్చుకలు హఠాత్తుగా కిచ్ అని అన్నవి.

ఈ వృద్ధురాలు తలెత్తి 'హుస్' అని చేతిని ఊపింది. గోడ సందుల లోపలినుంచి క్రిందకు పడ్తున్న మట్టిని చూసి.... పిచ్చుకలు నిధానించినవి.

(అయితే మట్టిపెళ్ళలు రాలేది మాత్రం నిలవలేదు. రాల్తూనే ఉంది. ధోప్, ధడ్, ధఢ్... వినిపిస్తూనే ఉన్నవి ఆ శబ్దాలు)

గాలేమో చల్లగా....

ఈ వృద్ధురాలి దేహం గడ్డకట్టుకుపోయేంతగా ఉండగా, చేతుల్ని ముడుచుకొని, తలను ఆనించి పశ్నార్థకమైన చిహ్నం ఆకారంలో పడుకొని, నిద్రించేందుకు ప్రయత్నించింది.

ఐతే నిద్రరాక...

"పాడు పీడ! ఎప్పుడు తెల్లార్తదో! ఈ శరభమ్మను బొందలో పెట్టేంతవరకూ ఈ ఊరిలో శాంతి ఉండేది లేదు కదా...!

ఈమె బతికున్నంత కాలమూ, మేమంతా అనుకొంటుండేవాళ్ళం... ఈ గుడ్లగూబ గుటుక్ అనేంతవరకూ ఈ ఊరికి శాంతి అనేది దొరకదని... ఇదేంటే తల్లీ! ప్రొద్దున్నే లేచింది మొదలు అప్పు తీసుకొన్నోళ్ళ జతగా ఒకటే గలాటా! పలకరాని మాటలు, వినగూడని మాటలు నీ నుంచి వచ్చేవి కదే.... శరభమ్మ! థు.... థు!"

"ఒకసారి ఆ ఈరిగాడితోటి, ఆ రోజున మాంచి కుస్తీ పైల్వాన్ లాగ, చీరను పైకి ఎత్తుకొని, గోచీని పెట్టుకొని, కుస్తీకి దిగింది కదా! ఛీ.. ఛీ! సిగ్గు ఎగ్గు లేనిది..."

"నేను అప్పుడప్పుడు అర్థరాత్రిలో లఘుశంకను (మూత్రవిసర్జనాన్ని) నివారించుకొనేందుకని ఇంటి బయటకు వస్తే,ఆ ఈరిగాడు ఒకట్రెండు సార్లు నాకంటికి కనిపించాడు. అదేమి చేద్దామనుకొన్నాడో, అంతా పైనున్నోడికే గుర్తు...!"

అప్పటికప్పుడే ఒక్కసారిగా పిచ్చుకలు అరవసాగావి.

థోప్... దుస్, ధస్ అంటూ చిన్న చిన్న మట్టిపెళ్ళలు రాలసాగావి. ధడ్ - ధడ్ - ధణ్ అంటూ సప్పుళ్ళు వస్తుంటే నిద్రమత్తు వదిలిపోయి - ధడాల్నే లేచి కూర్చుంది ఈ వృద్ధురాలు. ఒకే ఒక క్షణ మట్టంలో తీక్షణంగా చూసింది శరభమ్మను. వంటినిండా ఐదారు వీశెల ఆభరణాలు ధగ ధగ మెరుస్తున్నవి.

ఎక్కడో ఉన్న పొలం నుంచి గుడ్లగూబ గుగ్గు... గూ... అంటుంది!

ధస్... - అంటూ బత్తాకాయి సైజులో ఉన్న మట్టిపెళ్ళ సరిగ్గా శవం తలమీద పడి పుడి పుడి అయ్యింది.

"ఇంతగా ఉన్న ఐశ్వర్యమంతా ఇకముందు పరులపాలు అవుతది కదే శరభమ్మా... నీ మనమరాలు... " అంటూ గొణుగుతూ, శవం మీద పడిన మట్టిని తొలగించేందుకని



ఈ వృద్ధురాలు మోకాళ్ళపైనే వంగుతుంటే.... హఠాత్తుగా- శవం చేయి ఊగింది! రెండుప్రక్కల ఉన్న ఆ నీలాంజనాలకు (దీపపు ప్రమిదలకు)... ఆ చల్లబడిన శవం చేయి తాకి తాకగానే తక్షణమే అవి (ఆ దీపాలు) క్రిందకు పడి... ఆ చీకటిలో ఉన్న ఆ శవంలోని కంకాళం అప్పటికప్పుడే కంటి రెప్పల్ని మూసేసుకొంది.

ఈ వృద్ధురాలికి గట్టిగా ఒక కేకను పెట్టేందుకైనా... అది గొంతు నుంచి పెగలనే లేదు!

❁ ❁ ❁

శవం వెనకే, దాని కుడి చేయి వెనకే, సరిగా ఆ శవం చేతులున్న స్థళంకే - ఒకచేయి చొరబడేంత మాత్రమే ఎవరో కన్నాన్ని (కంతను) వేసారని, బంగారపు ఆభరణా లన్నింటినీ మూటగా కట్టుకొని పరారైనారని... అనంతరం మూర్ఛనుంచి తేరుకొన్న మీదటే ఈ వృద్ధురాలికి గుర్తైంది!

(మూలరచయిత : వీరభద్ర. వీరభద్ర గారు కర్నూలు జిల్లాలోని ఆదవాని (ఆదోని) పట్టణంలో 1937లో జన్మించి, ఎం.ఎ. (కన్నడం)ను అభ్యసించి, హుబ్బి, చిత్రదుర్గ, విశాఖపట్నం, ఆదోని, మైసూరులలో ఉద్యోగం చేసి 1994లో రిటైర్ అయ్యారట.

ధనంమీద ఆశతో గ్రామాన్ని వశం చేసుకొని, ప్రజాకంటకురాలిగా మిగిలినా, అంత్యదశలో అనాథశవంగానే వెళ్ళిపోయిన శరభమ్మ జీవితం మీద మరియు గ్రామ ఉమ్మడి బతుకులలోని శవ ధపనంలో గ్రామస్తులంతా ఏకతాటిమీద నిలిచి, తమ తమ బాధ్యతల్ని నిర్వహించుకొన్న విధంను వీరభద్రగారు ఎంతగొప్పగానో ఈ కథను మలిచారు. ఒక శతమానంలోని అత్యుత్తుమ 84కన్నడకథలలో ఈ కథ కూడా చేర్చబడియున్నందున, తెలుగులోకి ఈ కథను అనువదించాను. ఉస్మానియా విశ్వవిద్యాలయంకు చెందిన గొప్ప గ్రంథాలయంలోని కన్నడభాషా విభాగంలోని ఒక పుస్తకం నుంచి ఈ కథను చదివి అనువదించటమైనది. మూలంలో ఈ కథ పేరు 'కై బీసితు హెణ' (20-06-2008)

❁ ❁ ❁

# శుక్రాచార్యుడు

అశ్వత్థరామయ్య జీవితం ఎంతగానో విచిత్రమైనది. చిన్నతనంలోనే పసిబాలుడిగా ఉన్నప్పుడే కాంచీపురంకు వెళ్ళి సంస్కృతం మరియు వేద శాస్త్రాభ్యాసం చేయాలని హఠం చేసేవాడు. అతని తల్లిదండ్రులకు అతనొక్కడే సంతానం అయినందున, అతని కోరికకు ఇష్టపడటం లేదు వాళ్ళు. అదేగాకుండా వాళ్ళు మర్యాదస్తులైన ఇంటివారైనా, ఐశ్వర్యవంతులైతే కాదులే. పూర్తిగా బీదోళ్ళు. అందుచేత, తమ కొడుకు ఇంట్లోనే ఉండి కులవృత్తిలోనే ముందుకు సాగిపోవాలని అతని తల్లిదండ్రులు భావించుకొనేవారు. అయితే, ఆ బాలుడు మహా మొండిఘటం. అంతేగాకుండా ఇప్పుడు ఇంకొక కారణం ఉద్భవించింది ఆ గ్రామంలో.

గ్రామంలో ఎంతో ఆస్తిపాస్తులతో తులతూగుతుండే గ్రామపెద్దైన లక్ష్మీపతయ్య అశ్వత్థాముడి తండ్రిని పిలిపించుకొని తీవ్రంగా గర్జించాడు ఒక విషయంలో. “చూడండి., మీరూ మన జాతివారే...! సరి... సరి... మీ వంశమూ ప్రసిద్ధమైనదే... మర్యాదస్తులే... అయితే, మా అంతస్తు వేరు, మీ అంతస్తు వేరు. అజగజాంతర వ్యత్యాసం ఉంది కదా! మీ కుమారుడైన అశ్వత్థామకూ, మా పుత్రికైన సునీతకూ ఏదో ప్రీతి పురాణం నడుస్తుందట. సభ్య మహిళల నడుమ గుసుగుసు మాటలు బయటకు పొర్లుతున్నవి. ఈ విధంగా నడిచేది ముమ్ముందు మంచిదికాదు. మీరు మీ కొడుకుతో స్పష్టంగా జాగ్రత్తతో ఉండమని చెప్పండి. ఇకముందు అతను సునీత సమీపంకు వచ్చినా, చేరినా... నా చెవికి ఒక మాట తాకితే, అతడి పాదాల్నే నరికించి వేస్తాను... నన్ను ఎదిరించి ఈ ఊరిలో ఎవరూ బతికి బట్ట కట్టేదిలేదు... మీ దంపతుల ప్రాణాలకూ అపాయం ఎదురౌతది.... జాగ్రత్త సుమా!” అంటూ గర్జించాడు లక్ష్మీపతయ్య.

అశ్వత్థాముడి తల్లిదండ్రులకు భయం ముసురుకొంది. కొడుకును కాంచీపురానికి పంపేదే ఉత్తమం అని అన్పించింది.

అశ్వత్థామ కాంచీపురంలో విద్యాభ్యాసం ముగించి తిరిగి గ్రామంకు వచ్చినప్పుడు సునీతకుపెళ్ళైపోయింది.వరుడు ఆగర్భశ్రీమంతుడు. ఒకట్రెండుసార్లు జాతర సమయంలోనో ఏదో సమారంభంలోనో దూరం నుంచే సునీతను చూసినప్పుడు, ఉభయుల ముఖాలలో దుఃఖం- నిరాశల మేఘాలు అలముకొన్నవి. మొండిఘటం అయిన అశ్వత్థాముడి దేహం భగభగ మండింది. ఆ వేదనను తట్టుకోలేక అశ్వత్థామ పునః తన గ్రామాన్ని వదిలి కాశీకి ఇకనూ ఎంతగానో అధ్యయనానికని వెళ్ళాడు.

కాశీ నుంచి అధ్యయనం ముగించి, తిరిగి గ్రామానికి వచ్చిన మీదట అతని మనస్సు ఒక స్థిమితానికి వచ్చింది. ఆత్మ సంయమనం అతనిలో ఇప్పుడుంది.

కాశీనుంచి తిరిగి గ్రామానికి వచ్చిన మీదట, అన్ని సంవత్సరాల నుంచి అభ్యసించిన వ్యాకరణం, తర్కం, వేదశాస్త్రం, కుల సాంప్రదాయం... వీటన్నిట్నీ ఒక మూలనపెట్టి, వ్యాపారంను ఆరంభించాడు. అందరికీ ఆశ్చర్యం....పురోహితుడి గారి ఏకైకపుత్రుడు కులవృత్తిని వదిలి వర్తకుడిగా అవటమే? అదీ ఎటువంటి వ్యాపారం? కొండగుట్టలు, అడవి మూలకంగా రైతులు, గిరిజనులతో కూడి అటవీ ఉత్పత్తులైన... ఏలకులు, సుగంధ పత్రం, జామికాయి, పునుగు, నెమిలి పించాలు, ఏనుగు దంతాలు, జింక కొమ్ములు, కృష్ణాజినం, పులి చర్మం, ఔషధమూలికలు (కరక్కాయలు), వెదురు, తేనె మొదలైన వాటితో వ్యాపారం చేయసాగాడు. దంతాలు మరియు పునుగు వ్యాపారంలో ఎంతగానో లాభాన్ని పొంది కుబేరుడిగా మారాడు. రైతులకు, గిరిజనులకు అతనంటే పంచప్రాణం. సరైన ధరను వాళ్ళకు ఇచ్చి, వాళ్ళను సుఖవంతులుగా, ధనవంతులుగా మార్చాడు. కాంచీపురంలో, కాశీధామంలో వేదంతోపాటూ ఆయుర్వేదాన్ని నేర్చినందున ఆ జనపదుల రోగరుజినాలకు చికిత్సలను చేస్తుండేవాడు. అదేగాకుండా ముఖతః ఆ పల్లెవాసులతో గౌరవభావంతోనే నడుచుకొంటూ వాళ్ళ ప్రేమల్ని ఎంతగానో పొందాడు. ఊరిలోని (అగ్రహారంలోని) కొంతమంది విదూషకులు అశ్వత్థామను “అణగారిన జాతుల జనంకు శుక్రాచార్యుడు” అని అతని వీపువెనుక ఎగతాళి చేస్తుండేవారు. అయితే అతని ముఖం ఎదురులో అతడ్ని ఎగతాళి చేసేది మాత్రం లేదులే. ఎందుకంటే అతను మొండిఘటం అని బహిరంగంలో శాంతరూపుడైనా కోపించుకొంటే ఉగ్రభయంకరుడైన నరసింహుడని ఆ విప్ర జనంలో ఉంటుండేది. “ఈ కాంచీ, కాశీపండితుడు ఉగ్రుడైతే హత్యలు చేయటానికి వెనుకంజ వేయడు. మన సాధు పురోహితుల కులంలో ఇతను ఎలాగున అవతరించాడు (పుట్టాడు) అబ్బా! పులస్త్య ఋషి వంశంలో రావణాసురుడు పుట్టినట్లుగా... ఇతనూ ఉన్నాడు కదా! ఎలాగోలా సర్దుకుపోవాలి! నిద్రించే సర్పాన్ని మనమెందులకు రెచ్చగొట్టాలి” అని అనుకొంటూ అశ్వత్థామతో జాగరూకులై నడుచుకొనేవారు.

పాపం! సునీత అదృష్టంలో ఏదో కంటకం ఉంది. ఆమె తండ్రి లక్ష్మీపతయ్య చనిపోయారు. అంతేకాదు... పుండుమీద సున్నం లాగ ఆమె భర్త వ్యాధిగ్రస్తుడైనాడు.

రోగం రోజురోజుకూ గంభీరంగా మారింది. సునీతకు వైధవ్యమే గతి అని అందరూ భావించుకోసాగారు. ఆమె భర్తకు చెందిన తమ్ముళ్ళు, అన్న అవసానదశనే ఉత్కంఠభరితులై నిరీక్షిస్తూ, ఆ ఉమ్మడి కుటుంబంలోని ధనసంపత్తు ఆస్తిపాస్తుల సూక్ష్మ లెక్కలలోనే తదేకచిత్తులై మునిగిపోయారు.

ఇంకేంటి? అదృష్ట హీనురాలైన సునీత మంగళసూత్రాన్ని తెంపటం, చేతిగాజుల్ని పుడిపుడిచేయటం, శిరోముండనం చేయించటం, అనంతరం తోడికోడళ్ళ మరదుల తిరస్కారాల నడుమ మిగిలిపోయిన కూడును తినటం...

అంతలో క్షౌరికుడైన ముండప్ప గజగజ వణుకుతూ వచ్చి"అయ్యల్లారా, నేను బీదోడ్ని.. ఇంటినిండా పిల్లాపాపలు. నన్ను చావనీయకండి. ఆ మొండిఘటం బ్రాహ్మణ వ్యాపారి అశ్వత్థామయ్య నన్ను గదిరించి చెప్పాడు ఇలాగున....నువ్వుకాని, ఇంకెవరైనా క్షురకుడుగానీ... సునీతమ్మకు శిరోజాలను తొలగించారంటే, నేను మీ తలల్నే నరుకుతాను... ఇది నా శపథం అని అన్నారు. క్షౌరానికి లభించే డబ్బునూ నాకు ఉదారంగానే ఇచ్చేసారు. ఆ అశ్వత్థామయ్యను రేగించితే నా భార్యాబిడ్డలు అనాథలౌతారు. నన్ను చావనీయకండి. మీకు శతకోటి దండాలయ్యా" అంటూ తలను బాదుకొంటూ ఏడ్వసాగాడు.

అంతలో అశ్వత్థామయ్య రానే వచ్చాడు అక్కడికి. ఒక చేతిలో తాళపత్రాల గ్రంథం. ఇంకొక చేతిలో కరవాలం. అతని వెనకే రైతులు మరియు గిరిజనులు.

అశ్వత్థామయ్య అక్కడ జమైన జనాన్ని ఒకసారి నిశితంగా చూచాడు. ఆ పిమ్మట శాంతంగా చెప్పాడు ఇలాగున. "ఒక మనిషి తీవ్రంగా దుఃఖ – సంకష్టాలలో ఉన్నప్పుడు, ఆ జీవికి స్వాంతనాన్ని ఇచ్చేదే ధర్మం. ఆ జీవి దుఃఖంలో ఉండగా, ఇంకాస్తగా దుఃఖాన్ని –సంకష్టాన్ని మోపి అవమానించి పీడించేదే ఘోరమైన అధర్మంగా అవుతది. ధర్మశాస్త్రాలలో స్త్రీకి భర్త గతించితే, ఆమెకు శిరోముండనం చేయాలని చెప్పింది ఎక్కడా లేదు."

"శిరోముండన కార్యం ఉందిలే" సునీత మరిది అరిచాడు బిగ్గరగా.

"ఔనా! ఏ శాస్త్రంలో ఉంది? సంబంధించిన శ్లోకాలను వెల్లడించండి" అడిగాడు అశ్వత్థామయ్య.

నిరుత్తరం, నిశ్శబ్దం....



"సరి సరి, మీ నుంచి జవాబే లేదు. ఇప్పుడు శ్లోకాలను చదువుతాను వినండి. పరాశరుడు ఏమని చెప్పారు? అంగీరసుడు ఏమని విశదీకరించారు? జాబాలి ఋషి ఏమని చెప్పారు? వినండి" అంటూ అశ్వత్థామయ్య చదవటానికి ఉద్యుక్తుడౌతుంటే

"మాకు మీ శ్లోకాలు వద్దు. మీరు చెప్పే శాస్త్రాన్ని మేము మన్నించేది లేదు" సునీత మరిది గాండ్రించాడు.

"సరి, సరి" అశ్వత్థామయ్య నవ్వాడు. కళ్ళు అగ్నిగోళాలుగా మార్పుల్ని చెందసాగావి.

"మీరు నా శాస్త్రాన్ని మన్నించేది లేదు. అయితే దీన్ని అలక్షిస్తారా?" ఒరనుంచి (పదునైన) ఖడ్గం బయటకు వచ్చింది. ఆ ఖడ్గం నుంచి వచ్చిన శబ్దంకు అతని మిత్రబృందమైన రైతులు, గిరిజనులు అతని సమీపంకు వచ్చారు. రైతుల హస్తాలలో కత్తులు, గిరిజనుల చేతులలో విల్లంబులు– బాణాలు.

"మహా పాపం! ధర్మ సంస్కారాలలో విఘ్నం! మహా పాపం!"

"అది మీ అభిప్రాయం మాత్రమే. నా శాస్త్రంలో అలాగున చెప్పనేలేదు. ఆ తర్కవితర్కంను ఎలాగునో ఉండనీయండి. బ్రహ్మహత్య కూడా మహాపాపమే కదా? " అన్న అశ్వత్థామయ్య ముఖం కరుడుగట్టిన బండరాయిలాగ ఉంది. "మీరు నా పలుకుల (మాటల) విరుద్ధంగా నడిస్తే ఇప్పుడు బహుసంఖ్యేలోనే బ్రహ్మహత్య అవుతది... మీరు శాస్త్రాన్ని మన్నించేది లేదు... అలాగైతే శస్త్రాన్నైనా (కత్తినైనా) మన్నించుతారా?"

అంతలో సునీత అత్త, తోడికోడళ్ళు బయటకొచ్చి "నిండు కేశాలతో భర్తపోయి ముండమోసిన దాన్ని ఇంట్లో ఎలాగున ఉంచుకొనేము?" అంటూ వికృతంగా అరిచారు.

"సరి ... సరి ... మీ ఇష్టం! సునీతమ్మా.... మీరు బయటకు వచ్చేయండి... మీకు ఈ ఇంట్లో ఇక స్థానం లేదు."

అత్త – తోడికోడళ్ళ నోళ్ళనుంచి అశ్లీల శబ్దాలు వాంతి వచ్చేటట్లుగా రాలుతున్నవి. "మాకు గుర్తేలే పాతకథ. ఈ ముండమోసిన దానికీ, మీకు పాత సంబంధం మాకు గుర్తేలే. తెలిసి తెలిసీ ఈ కులటను ఇంట్లోకి తెచ్చుకొన్నాము. మాదే తప్పు. బంగారం లాంటి నా కొడుకును ఆమె నుదుటిరాతకు బలిపెట్టాము. నువ్విప్పుడు నీ మిండదాని సొగసును చూసేందుకు వచ్చావు కదా!"

"తల్లుల్లారా.... నోర్మూసుకోండి... బ్రహ్మహత్య జతగా, స్త్రీహత్యాపాపమూ నానుంచి నడిచేది జరగాల్సి ఉందేమో?"

తక్షణమే ఆ ఇద్దరి స్త్రీల కుత్సిత చీత్కారాలు ఆగిపోయినవి.

అయితే సునీత వెక్కి వెక్కి ఏడుస్తూ, "నా అదృష్టం ఇలాగున ఉంది. మీరెందుకు వచ్చారు? ఎట్లా జరగాల్సి ఉందో అట్లాగున జరగనీయండి. నాకు జీవితమే వద్దు. నా నుదుటిరాత నా భర్తను మింగింది. నేను సహగమనాన్ని చేస్తాను. ఈ పాడు బతుకును భస్మంగా మారనీయండి...." అంది.

"సునీతమ్మా.... నేను జీవించినంతవరకూ, నా చేతిలో ఖడ్గం ఉన్నంతవరకూ, మీరు చనిపోయేది లేదు. ఈ ఇంట్లో ఇకముందు మీ జీవనం ఎలాగున అనేది మీ అత్త, తోడికోడళ్ళ అమృతవాణి నుంచి స్పష్టమైంది కదా! ఈ మురికి కొంపలో ఒక రోజూ ఉండేది మంచిదికాదు. మీ తల్లిగారు ఒప్పుకొంటే పుట్టింట్లోనే ఉండండి. ఈ నీచపు కొంపలో, ఒక గుటక నీరును తాగినా అసహ్యమే.... రండి, నడవండి నాతో....!"

❀ ❀ ❀

కొన్ని సంవత్సరాలు గడిచినవి. ఒక రోజున

"ఎందుకు ఏడుస్తున్నావు? ఏమైంది" అశ్వత్థామయ్య అడిగారు. భార్యైన సునీత రోదన ఇంకాస్తగా ఎక్కువై, వెక్కి వెక్కి ఏడ్వసాగింది.

కన్నీరును కార్చుతూ, "నిన్నరాత్రి నాకు భయంకరమైన కల వచ్చింది. నా గుండెను చీల్చినట్లుగా ఉంది ఆ కల" అంది.

"అయ్యో పిచ్చి సునీతా... కలనుగాంచి భయపడేది ఉంటదా? ఎంతగా పిచ్చిమనిషివి నువ్వు? రాత్రి భోజనం ముగించిన అనంతరం తాంబూల సేవనం చేయకుండా పనసతొనలను ఆబగా తిన్న ఫలితమే ఇది. అజీర్ణం అయితే స్వప్నాలు రానే వస్తవి. అందుకే పూర్వీకులు అంటుంటారు... ఉదయాన ఆకలితో ఉన్నప్పుడు పనసతొనలను తింటే మంచిదని, రాత్రి వేళలో పాలు పెరుగు తిన్న తరువాయి ఆ పనసతొనలను తినకూడదని...."

"మీకంతా పరిహాసమే! నాకు భరించలేనంతగా చింత. వందల సంఖ్యలో తేళ్ళు కుట్టినట్లుగా ఉంది మనస్సు. స్వప్నంలో మా నాయన, అమ్మ కనబడ్డారు. అమ్మ కళ్ళలో నీటిధార. నాయన కళ్ళలో అగ్నిజ్వాల. 'మమ్మల్ని నరకానికి పంపించావు కదా పుత్రీ.... నీకు సునీత అని పేరు పెట్టినందులకు సార్థకమైందిలే. కునీతిగా అయ్యావు కదా



పాపిష్టిదానా...మంగలసూత్రాన్నే పెట్టుకొనేందుకు నీ కెంత అధికారం?' అంటూ తాళిని లాగేందుకు ప్రయత్నించారు. నేను వదల్లేదు తాళిని. పోరాటాన్ని చేసా... అది తుంపులైంది."

"హహ్హహ్హ! నేను చెప్పాను కదా! పనస తొనల భారానికి నీ ఉదరం (కడుపు) ఉబ్బి అటు ఇటు నిద్రలో పొర్లాడినప్పుడు అది (తాళి) తెగిపోయి ఉండవచ్చు. దానికేంటి? ఇప్పటికిప్పుడే మరలా జోడించవచ్చు నా చేతులతో. ఒక గడియపనే అది. అంతటిదానికి ఏడ్వటమా? పుణ్యస్త్రీ సూర్యోదయానికి ముందే లేచి, గోకులానికి నీరు త్రాపించి వాటికి పచ్చిమేత వేసి, తులసికోటకు ప్రదక్షణ చేసి, పాలును పితికి, రాత్రి తోడుబెట్టిన గడ్డపెరుగును చిలికి, నవనీతంను తీసి 'మందహాసంతో' జీవనాన్ని నెట్టుకు రావాలి. ఇదే మన సనాతన ధర్మంలోని సుగుణం."

"మీ మెదడులో పనసతొనల తిండే నిండియుంది. కలలో నాయన, అమ్మ చెప్పారు ఇలాగున.." 'పాపిష్టిదానా.... నువ్వు తులసిని ముట్టుకొంటున్నావు కదా! కులాన్నే నాశనం చేసావు. శాకిని డాకిని' అంటూ... "నేను పాపాత్మురాలును.. మీరెందుకు నా మోహంలో పడి జాతిని చెడుపుకొన్నారు? నా నుదుటి అనిష్టపురాత నా తొలి భర్తను మింగింది. మీ బ్రాహ్మణ్యానికి నిప్పును పెట్టింది. అయితే తప్పు మీదే. వేలసార్లు మ్రొక్కుకొన్నా... నేను మీ తొత్తుగా (బానిసగా) ఉంటానని, మీకు మిండిగా (ఉంపుడుగత్తెగా) ఉంటానని. అదే నాకు తృప్తిగా ఉంటుండేది. మరు వివాహం నాకొద్దని మ్రొక్కుకొన్నా మిమ్మల్ని. మీరు వింటే కదా? మీ అహంకారం ఐరావతం అంత పరిమాణంలో ఉంది. మీదే పంతం. మీదే పట్టుదల."

"సునీతా... నువ్వు నాకు ఉంపుడుగత్తెగానో, తొత్తులాగానో ఉండేందుకు సిద్ధమై ఉండొచ్చు నువ్వు. అయితే, నేను నీకు మిండెడుగా (కాముకుడిగా) ఉండేందుకు సిద్ధమైలేను. నాకుగా, నేను నీ చేతిని పట్టుకొని భర్తనే అవ్వాలనే హఠం ఉందిలే. నేను అహంకారినే కావొచ్చు. పట్టు సడలించని మల్లుడనే కావొచ్చు. అయితే, వంచకుడ్ని కాదులే. నాకు తొత్తు (బానిస) గానూ వద్దు... మిండి (ఉంపుడుగత్తె)గానూ వద్దు. నాకు కావాల్సింది నన్ను మెచ్చిన, నేను మెచ్చిన భార్య – ధర్మపత్ని. అలాగున అనే అగ్నిసాక్షిగా మన వివాహం నడిచింది."

"వివాహం అంటున్నారు! విధవరాలుతో ఎంతటి వివాహం? పురోహితుడే లేని వివాహం! బంధుబలగం అందరూ బహిష్కరించిన వివాహం."

అశ్వత్థామ నవ్వాడు. 'మన వివాహంకు నేనే పురోహితుడ్ని. కాంచీపురంలో, కాశీధామంలో వేదశాస్త్రాల్ని అభ్యసించిన పురోహితుడ్ని నేను,. సాక్షాత్ ధనుంజయుడే సాక్షిగా ఉన్నందున ఎవరు బహిష్కారంను చేస్తే ఏమిటట?"

'ధనుంజయుడా? ఎవరండి? ఏ ఊరోడు ధనంజయుడు?"

"హ హ్హా హ్హా! నీ తండ్రి ఇంత సూక్ష్మాన్ని నీకు నేర్పనే లేదు కదా! ఉత్తిగనే పనసతొనలలో దాక్కొని నీ నిద్రను చెడగొట్టుతున్నాడు. ధనంజయుడంటే అగ్ని.... నేను అహంకారినని నీవు కోప్పడుతున్నావు. అయితే, వేదశాస్త్రాలలో ఏమి రాసిందనేది ఎంతో కష్టపడి చదువుకొన్నాను... మరలా చనిపోయిన వాళ్ళతో ఎందుకు మన తర్కం? మనకేమి తక్కువైంది. గుణవంతురాలైన కూతురు విద్యావంతురాలు..."

"మగరాయుడు అని అనండి. ఆమెకూ మీదే ఐన హఠం, పట్టుదల. మొగోళ్ళ మాదిరిగా తిరుగుతది. గుర్రపుస్వారీ చేస్తది. రైతులమీదా అధికారాన్ని చూపెట్టుంది."

"సునీతా... ఉత్తిగనే ఎందుకు గోల పెట్తావు? నీకు గుర్తే కదా... రైతు బాంధవులకు ఆమె మీద విశ్వాసం గౌరవం ఉందికదా! చిన్న దొరసాని సూచనలను వింటే వ్యవసాయం (బాగుగా) ఛలోగా నడుస్తదనేది వారి అభిప్రాయం. గాదెలు, కొట్టాలు నిండి ధాన్యం తులతూగుతదనే నమ్మకంతో వాళ్ళే (రైతులే) నోరారా కొనియాడుతున్నారు గదా!"

"మీ బంగారు తల్లిని మీరూ పొగుడుతున్నారు.అయితే , ఆమెకు గాయిత్రి మంత్రాన్ని నేర్పింది ఎందుకు? ఎంతగా అధర్మం ఇది. స్త్రీలకు గాయిత్రి మంత్రమే? ఛీ!"

"నా బిడ్డకు నేను నేర్చుకొన్న జ్ఞానాన్ని బోధించితే తప్పా.... ? మరి విను ఇక: పూర్వంలో మన పూర్వీకులు స్త్రీలకూ బ్రహ్మోపదేశాన్ని చేసి యజ్ఞోపవీతాన్ని ఇస్తుండేవారు. కాలం చెడి, అజ్ఞానమే నిండిపోయి మనం ఆ సంస్కారాన్ని మరిచాము. అయితే ఇప్పటికీ ఆర్య జనాంగంలో అగ్నిపూజకం, జరతుష్టం (జొరాష్ట్రియన్స్ – పార్శీలలో) ధర్మంలో ఈ విధం మాసిపోలేదులే. స్త్రీ పురుష జనాంగంలోని ఇరువురికీ యజ్ఞోపవీత ధారణం ఉంది కదా... మరిక మనకి జననిందన అనే భయం ఎందుకు? నేను అగ్రహారాన్ని వదిలేసాను. నేనే చెమటధారలను స్రవించి బంగారపు పళ్ళెంలాగ చేసిన మడులు ఉన్నవి... తోటలూ ఉన్నవి, మనకు విశ్వాసపాత్రులైన రైతులూ ఉన్నారు. వారే మనకు ఇష్టులు, సఖులు, బంధు బాంధవ్యులు కదా....!"

"బంధు బాంధవ్యులుగా నీచ జాతి వాళ్ళను ఒప్పుకొందామా?"



"సునీతా... నీకు వేలసార్లు చెప్పాను. ఇక ముందైనా తెలుసుకో... ఎవరు నీచకృత్యాలను చేస్తారో... ఎవరి ప్రవర్తనం నీచమో..... వాళ్ళే నీచులు. ఎవరి ప్రవర్తన ఉచ్చంగా (ఉన్నతంగా) ఉంటదో వాళ్ళే ఉత్తములు. నీచజాతి అనే శబ్దకల్పనే నా సంస్కారానికి విరుద్ధం సుమీ..."

'మీ మొండు శాస్త్రాన్ని విని విని నేను చెవిటిదాన్ని (బధిరురాలును) అయ్యాను. అయితే, మీ బంగారు బొమ్మను..."

'ఆమెని బంగారపు బొమ్మని గేలిచేయకు. నిజానికి నా పుత్రి శాకంబరి ఉక్కుపిండం. ఆమెలో సాహసం ఉంది. వివేకం ఉంది. బుద్ధిశక్తి ఉంది. దేహశక్తి ఉంది కదా!"

"అదే నేనూ అంటున్నది. మగరాయుడిగా మారి హిడింబిగా అయ్యింది కదా. మనిద్దరం కులీన సమాజానికి వెన్ను చూపి అరణ్యవాసంలోనే మృతులౌతాము. అయితే, నా పుత్రిక గతేంటి? ఏ జీవి ఆమెను పరిణయమాడుతాడు. ఆమేమైనా జోగిని లాగ నిత్యకన్యగానే ఉండాలా? లేక నాలాగనే ముఖాన్ని కప్పుకొని... "

"బాగా విను సునీతా... మన శాకంభరి చింత (దిగులు) నీకు అనవసరం. ఆమెలో రాజకారిణిగా అయ్యే గుణం ఉంది, యోగ్యత ఉంది".

"గిరిజనుడి చేతిని పట్టుకొని మహారాణిగా అయ్యేదేనా మీ విచార లహిరి?"

"నీ పుత్రిక గుణాన్ని తెలుసుకొన్నా, ఎందుకు ఇలాగున వదురుతున్నావు? ఆమె గుణం నుంచి, ఆమె దక్షత నుంచి, ఆమె వివేకం నుంచి, ఆమెను వరించినోడు రాజుగా మార్పును చెందగలడు."

"ఏమి రాజో ఏమో? మీ మాటలకు అంత్యమే లేదు. నేను మిమ్మల్ని ఎందుకు ఆడిపోసుకోవాలి? నేను అదృష్టహీనురాలును. నా పాపం నుంచి మీరూ కులభ్రష్టులైయ్యారు. నేనూ కులం నుంచి వెలివేయబడ్డాను. అయితే, శాకంబరికి కొంచం బుద్ధిని చెప్పండి. మగరాయుడిగా అయ్యింది సరేలే... అయితే, దారి తప్పి గిరిజనుడైన నందుడితో పూసుకొని తిరిగేది సరైన చేష్టగా లేదు. రైతాంగ జనానికి ఇది అసహ్యంగా కనబడవచ్చు. మీతో నోళ్ళను విప్పి చెప్పేందుకు వాళ్ళకు ధైర్యం లేకపోవచ్చు. మీరు పట్టును సడలించని ఉడుంలాంటివారు. ఏదైనా మీకు చెప్పాలనుకొంటే పురాణ ఇతిహాస శాస్త్రాల వ్యాఖ్యానాలను జోడించి చెప్పగలరు. అయితే, నాకు గుసగుసల పిర్యాదులు చెవులకు తాపినవి. చిన్న దొరసాని గిరిజనుడైన నందునితో ఇంత సలీసుగా ఉండేది చందంగా (ఒప్పుగా) లేదు అనే పిర్యాదులు అవి."

"నంద? నంద ఎవరు? ఒహో నందుడా. గిరిజనుల రాజైన హుంబాసికుడి వంశంలోని పోరడే కదా!" అశ్వత్థామయ్య ముఖంలో విలక్షణమైన చిహ్నం పుట్టింది. మనస్సులో "దైవ సంకల్పం ఎవరికి తెల్సు? తెలియకనే మాట్లాడేవాళ్ళ నోళ్ళే విధివైచిత్ర్యంలోని సంకేతంగా కావొచ్చేమో? ఎవరు ఊహించగలరు. కదంబ రాజుగారి అల్లుడైన లోకాధిత్యుడు హుంబాసిక రాజును సంహరించకుండా ఉన్నట్లైతే, ఇప్పటికీ ఈ రాజ్యాన్ని (ఈ సీమను) హుంబాసికుడి వంశం వాళ్ళే పరిపాలించేవాళ్ళేమో...! భవిష్యత్‌ను ఎవరు చెప్పగలరు? కాలచక్రం ఎలాగున తిరుగుతదో ఎవరికి గుర్తు?" అనుకోసాగాడు అశ్వత్థామయ్య.

చివరిగా "సునీతా, నువ్వు వృథాగా వ్యథ చెందకు. మన శాకంభరి బుద్ధిమంతురాలు, జాణతనం కలిగిన పుత్రి. దేముడు ఇచ్చిన వివేకాన్ని వదులుకోదు. ఆమె భవిష్యత్ ఉజ్వలమని నాలో పరిపూర్ణ విశ్వాసం ఉంది. మరిక దైవేచ్ఛ" అని అన్నారు తన్మయభావంతో.

హుంబాసికుడి వంశంలోని యువకుడైన నందుడూ, అతని మిత్రుడైన బాహుదండుడూ చేరి కదంబరాజుతో యుద్ధంచేసి, జయాన్ని పొంది మరలా రాజ్యాన్ని స్థాపించాడు. నందుడే నందరాజుగా తౌళవదేశాన్ని (దక్షిణకన్నడజిల్లా) ఉత్తర దిక్కునుంచి మంజేశ్వరం వరకూ పరిపాలించాడు. శాకంబరి దేవి నందరాజుకు పట్టమహిషిగా అతనితో కూడి సింహాసనాన్ని అధిరోహించి బహుదక్షతతో రాజకార్యాలలో పాలు పంచుకొని కీర్తివంతురాలైంది. రాజధానిగా నందాపుర (ప్రస్తుత వాడుకలోని నందావర) ఒక వెలుగు వెలిగింది. అక్కడ భవ్యమైన నందీశ్వరుడి దేవళం నిర్మించబడింది. మహారాజైన నందరాజ నందీశ్వర దేవళంలోని గర్భగృహం బయటన అశ్వత్థామయ్యగారి ప్రతిమను (విగ్రహాన్ని) ప్రతిష్టించేందుకు ఉద్యుక్తుడైనప్పుడు శాకంభరి ఒప్పుకోలేదు. "మా నాయన తీర్థరూపుదు, కర్మయోగి... నా జనకుడికి బాహ్యాడంబరం అప్రియం" అని అంది.

నందరాజు సుదీర్ఘకాలం పరిపాలన చేసి శాకంభరితో స్వర్గస్థుడైయ్యాడు. అతని తర్వాత అతని కొడుకైన విజయానందుడు, విజయానందుడి తర్వాత అనంతనంద, అనంతనందుడి తర్వాత వామన నంద ఆ రాజ్యాన్ని పరిపాలించారు.

(కన్నడభాషలో ఈ కథను సృష్టించినవారు బాగలోడి దేవరాయగారు. 1927లో దక్షిణ కన్నడ జిల్లాలో జన్మించిన దేవరాయగారు మంగళూరు, మద్రాసు, కేంబ్రిడ్జలలో



విద్యాభ్యాసం చేసి, 1949లో ఇండియన్ ఫారెన్ సర్వీస్‌లో చేరి న్యూజిలాండ్, బల్గేరియా, ఫిలిఫ్ఫైన్ దేశాలలో భారతదేశపు రాయభారిగా సేవల్ని చేసారట. అంత గొప్ప పదవిలో ఉన్నా, సాహిత్య కృషిలో అనుపమాన సేవ చేసి 1985లో మరణించారట.

ఒక శతాబ్దంలోని (1897 నుంచి 1997) అత్యుత్తమ 84 కన్నడ కథల సేకరణలో వీరి కథ చేరబడియున్నందున ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని గొప్ప గ్రంథాలయంలో ఈ కథను నేను చూసి, పదేపదే చదివి, పులకితుడినై, ఈ కథను తెలుగులోకి అనువాదం చేసినాను.

మూలకథను రచించినవారు గొప్పవారైనందున (ఆయన విద్యాభ్యాసం గొప్పగా ఉన్నందున) ఆయన ఉపయోగించిన సంస్కృత పదాలు అమరంగా ఉన్నందున, అవే పదాలను నేను వాడుకొన్నాను. ఎంతో సొగసైన పదాలు ఈ కథలో నిబిడీకృతమైయున్నవి. ఒకటికి రెండుమార్లు కథను మొత్తమూ చదివితే భాషా సొబగు దానంతటదే మీకు కనబడుతది. 15-07-2008)

❁ ❁ ❁

# దిష్టి అవ్వ - బెణుకు అవ్వ

శివసాగరంలో మరిసంతాన అని అడిగితే ఎవరికీ తెలవదు. ఏదో కొత్తపేరు విన్నట్లుగా జనం ముఖం ముఖం చూసుకొంటారు. మరిసంతాన అనే బదులు దిష్టి అవ్వ అనో లేక బెణుకు అవ్వ అనో అని అడిగితేనే 'ఆ... ఆ... గుర్తండి' అని అంటారు.

మూడు నెలల క్రితం హొన్నావరం నుంచి వచ్చిన ఒకామె 'మరిసంతాన' ఇల్లు ఎక్కడ అని వెతుక్కుంటూ జోసఫ్‌నగర, ఫాతిమానగర అంతా వెతికి వేసారి "బాందేహళ్ళద హసిమద్లు కూతురు... ఇక్కడి వాడైన కైతాన్ సోజర్‌ను పెళ్ళాడిన ఆమె. పొట్టిగా ఎర్రగా, ఉంగరాల జుట్టావిడ" అని ఆ వచ్చినావిడ ఎంత మొత్తుకున్నా జనానికి ఆమె ఎవరు అని తెలవనే లేదు. చివరిగా "ఆవిడ మామ గ్రెగరి సోజరు బెణుకులకు నూనెరాసి మర్ధనం చేసేవారు" అని చెప్పగానే "ఓ... ఓ... మా దిష్టి అవ్వనా... బెణుకు అవ్వా" అని నిట్టూర్పులు వదిలి ఆవిడ ఇల్లును చూపించారు ఆ వచ్చినామెకు.

బారసాలప్పుడు ఫాదర్ పెట్టినపేరు మాసిపోయి వేరే పేరు మూలంగా 'మరిసంతాన' దిష్టి అవ్వగా జనప్రియం అయ్యింది.

"పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు, కొత్తగా పెళ్ళైన దంపతులకు, పదిమంది జనం నోళ్ళనుంచి పొగడ్తలు పొందేంత పనులు చేసిన వాళ్ళకు జనం దిష్టి తగుల్తది" అనేది ఈ ప్రాంతంలో ఒక నమ్మకంగా చెలామణి అయ్యింది. చేయి - కాలు సుస్తైంది, నడుం పట్టేసింది... అని అనగానే తక్షణమే దిష్టి అవ్వనుంచి దిష్టి తీయించుకొంటే లేదా నూనెమర్ధనం చేయించుకొంటే సరిపోతది అని జనం చెపుతారు. ఎవరైనా మెడ పట్టేసింది లేదా చేయి, కాలు, నడుం నెప్పుట్టుతున్నవి అని అనగానే దీనికి "అవ్వ దగ్గర రెండు రోజులు నూనెతో తోమించుకోండి, బాగవుతది. బెణుకుకు వేరే ఔషధం లేనే లేదు" అని అంటారు.

ఈ విషయం నుంచే శివసాగరంలోని ఫాతిమా నగర్, టౌనులోని మేన్‌బజారు, బ్రాహ్మణ వీది, లింగాయితుల బజారు, షెట్టి జనాంగం ఉండే వీధి, వినోబానగర్; జయప్రకాశ్ నగరం.... ఇంకా ఇతర చోటుల్నుంచి ఆ దిష్టి అవ్వను తీసుకొని వెళ్ళటానికి వస్తుంటారు బాధలతో ఉన్న జనం.



ఎవరు ఎక్కడి నుంచైనా రాని, ఏ సమయంలోనైనా రాని ఈ అవ్వ పిలిచిన వారి ఇళ్ళకు తప్పకుండా పోతది.

"ఉప్పు, ఎండుమిరపకాయలు, పసుపునీళ్ళు సిద్ధం చేసుకోండి. నేను వస్తున్నా! బెణుకు ఉంటే మర్ధనకు నేనే నూనె తెస్తా. నడవండి" అని హడాహుడిగా కాళ్ళకు రబ్బరు చెప్పులు తొడుక్కొని, చీర చెరగును నడుంకు చుట్టుకొని బయలు దేరుతది. ఇదండి ఈవిడ సేవ.

ఈవిడ నుంచి దిష్టి తీయించుకొనేవాళ్ళు, బెణుకు తోమించుకొనేవాళ్ళు అవ్వను ఉత్త చేతులతో పోనీయకుండా ఒకటో, రెండో పదిరూపాయల నోట్లను తమ శక్త్యానుసారం ఇస్తారు. వచ్చిన సమయం చూచి కాఫీ, టిఫిన్, భోజనం ఏర్పాట్లు చేస్తారు. మర్యాదతోనే ఇదంతా చేస్తారు.

దిష్టి అవ్వకు డెబ్బయి సంవత్సరాలు దాటింది. ఆమె యవ్వన కాలంలో చక్కగా లక్షణంగా ఉండేది అంటానికి సాక్ష్యంగా ఇప్పుడు కూడా ఆ పాతకాలం సొగసులు ఆమెనుంచి దూరం కాలేదు. ఆమెకు ఉత్సాహం, ఊపు ఇంకా తగ్గలేదు. దిష్టి తీయించుకోటానికి, బెణుకు తోమించుకోటానికి ఎవరు పిలవటానికి వచ్చినా ఆమె 25 సంవత్సరాల వయసును తిరిగి పొందేది. వీధిలో అవ్వ హడాహుడిగా పోతుంటే ఎవరైనా చూచి 'ఏమిటవ్వా బిజీబిజీగా ఉన్నావు' అని అడిగితే ఆ ప్లీడరుగారి అమ్మాయి మూడునెలల గర్భిణి అంట. ఆమెకు దిష్టి తీయటానికి వెళ్తున్నాను అని అంటూనో లేకపోతే షెట్టిగారి భార్య పడిపోయి నడుం బెణుక్కొట్టుకొంది. మూడు రోజులనుంచి నూనెతో తోమి వేడి నీరు కాపడం చేస్తున్నాను. వెళ్ళి వస్తా అంటూనే నిలబడకుండా చెప్తూ వెళ్ళేది.

ఈ అవ్వ ఇట్లాగే అవసరంగా వెళ్ళే జాగ ఇంకొకటి ఏమిటంటే ఊర్లోని చర్చి. ప్రతి ఆదివారం ఆమె మొదటి పూజ చూడటానికి చర్చికి వెళ్ళాల్సిందే. పెళ్లైనప్పుడు భర్త తెచ్చిన పట్టుచీరను ట్రంక్‌పెట్టె లోంచి సుతారంగా బయటకు తీస్తది. కలరా ఉండలు ఆ పెట్టెలో వేయటం చేత ఆ చీరకూ భలే మంచి సువాసనలతో అది పాడైపోకుండా ఉంది. ఆ చీరను తెల్లని వస్త్రంలో మడతలతో ఉంచటం వలన అది ఇప్పటికీ కొత్తచీరలాగనే ఉంది. అవ్వ ప్రేమతో ఆ చీరను కట్టుకొని కుచ్చిళ్ళు కాళ్ళదాక వచ్చినవా లేదా, కొంగు సరిగా ఉందా అని జాగ్రత్తగా కట్టుకొంటది. ఆ చీరను కట్టుకొని ఆమె చర్చికి వెళ్తుంటే కలరా ఉండల వాసన గుప్పుమంటూ గుభాళిస్తూ ఉండేవి. చేతిలో జపమాల పట్టుకొని పక్కింటి జూలియాను పిలిచి "నేను చర్చికి వెళ్తున్నా! ఎవరైనా వస్తే కూర్చోమని చెప్పు" అని బయలుదేరేది.

పూజను వినటం, పాప నివేదన, దివ్యప్రసాదం తీసుకోటం, ఈ మూడిటినుంచి ఆమె తప్పించుకోదు. పూజ ముగిసేదాక అవ్వ మనసు అక్కడే నిమగ్నమై ఉండేది. క్రీస్తు ప్రభువు మానవలోకంలోని పాపాల్ని పారద్రోలటానికి తానే శిలువ మీద ఇనుపమేకులకు వేళ్ళాడేదాన్ని మనస్సులో నింపుకొని ఆమె కూడ బాధను అనుభవించేది. పూజ అయిపోగానే వాళ్ళ వీళ్ళ మాదిరిగా చర్చిముందే లోకాభిరామాయణంకు పోకుండా "అవ్వా ఎట్లాగున ఉన్నారు" అని ఎవరైనా అడిగితే "ప్రభువు దయ వలన ఇట్లా ఉన్నా.... ఇంక చాలదా" అని జవాబు చెప్పేది. ఇంకెవరైనా ఆమెను మాట్లాడించాలి అని ప్రయత్నించితే "ఉండవే అమ్మా... అక్కడ ఇంటి దగ్గర నాకోసం ఎవరైనా ఎదురుచూస్తూ దారి కాస్తుంటారు. నేను వస్తా" అని హడాహుడి చేసేది. ఈమె దైవభక్తి చర్చిలోనే కాదు ఇంట్లో కూడ ప్రతి సాయంత్రం క్రొవ్వొత్తిని వెలిగించి ప్రార్థన చేస్తది. పడుకోబోయేముందు జపమాల మూలకంగా దేముడ్ని స్తుతించేది. చర్చి గంట మ్రోగగానే ఈవిడ చేతిలోని శిలువ వందనం చేస్తది.

దిష్టి తీసేటప్పుడు పరలోక మంత్రం చదువుతది. బెణుకుల మూలకంగా బాధపడే వాళ్ళకు నూనెరాసే మందును వేళ్ళకు అద్దుకొని బెణుకు ఎక్కడైతే ఉందో అక్కడ శిలువ గుర్తురాసి, ఆ తర్వాత తన పని ప్రారంభించేది.

ఇంతగా శిష్టాచారం వలన ఆమె ఊరందరికీ చిరపరిచితమైంది. ఎవరింట్లోనైనా చావు సంభవిస్తే అవ్వ అక్కడికి పోవాల్సిందే. ఏడుస్తూ కూర్చున్న మంది దగ్గర తనూ కూర్చుని "ఏడవకమ్మా.... ఏడవకు.. మనమూ శాశ్వతం కాదు" అని ధైర్యం చెప్పేది. ఎవరింట్లోనైనా కాన్పు అయ్యిందంటే అక్కడికి పరిగెత్తేది."ఓ.... ఓ .. ఎవర్రా ఈ కొత్త శిశువు? ఎందుకే బుజ్జికన్నా ఏడుపు? బిడ్డకు చనుపాలు పట్టమ్మా? ఆకలేస్తుందేమో? చనుపాలు ఇవ్వు తల్లి" అంటూ బాలింతకు చెప్పేది. బాలింత పక్కనే కూర్చుని పదినిమిషాలు తల నిమిరేది. ఈ మూలకంగా అవ్వకు ఎంత సంతోషమో. ఇటువంటి పనులు అవ్వకు అనేకం.

కొంతకాలం క్రితం తన వీధిలోని వెరోనికా భర్త చనిపోతే అవ్వ ఆ ఇంటిలో ఎనిమిది రోజులు అక్కడే ఉంది. వెరోనికాకు ఎనిమిది మంది సంతానం. వెరోనికా మొగుడు బండరాళ్ళను కొట్టే వృత్తిలో ఉండేవాడు. ప్రతిరోజూ కూలి తీసుకొని సారాయి కొట్టుకు వెళ్ళేవాడు. వెరోనికా అడవిలో కట్టెలు కొట్టి అవి అమ్మి బతుకు సాగించేది. సారాయి మూలంగా యుక్తవయస్సులోనే వెరోనికా భర్త చనిపోయాడు. వెరోనికా మొగుడి



శవం మీద పడి గుండెలవిసేలా ఏడ్చింది. "లేమ్మా... లే.. ఇట్లా ఏడుస్తుంటే చచ్చినోడు బతికి వస్తాడా. పిల్లలంతా బిక్కచచ్చియున్నారు" అని స్వాంతన పలుకులు పలికింది అవ్వ. సావుకి వచ్చినోళ్ళంతా వెళ్ళిపోగానే అవ్వ అక్కడే ఉండిపోయింది. పిల్లలందరికి గంజి కాచి తాగించింది. తర్వాత వంట చేసి పిల్లలకు స్నానాలు చేపించింది. పిల్లలు దొడ్డికి కూర్చుంటే వాళ్ళ శరీరాలను శుభ్రం చేసింది. పిల్లలకు వేళకు సరిగా అన్నం తినిపించింది. వెరోనికా ఇంట్లోనే ఉండి, బూబమ్మ బిడ్డకు దిష్టి తీసి వచ్చింది. బ్యాంక్ మేనేజర్ ఇద్రూస్ భుజం నొప్పికి నూనెరాసి బెణుకును తగ్గించింది. ఎనిమిదోరోజున వెరోనికా చేతిలో గొడ్డలి, తల చుట్ట ఇచ్చి "వెళ్ళు... నీ పని నువ్వు చేసుకో. నువ్వు కట్టెలు కొట్టి అడవినుంచి తీసుకురాకపోతే నీ పిల్లలు నీ మొగుడి దారే అవుతారు" అని జోరుచేసి తన ఇంటికి వాపస్సై వచ్చేసింది. ఇటువంటి సమాజసేవ పనులు ఆమె పాలికి ఒదిగిపోయినవి. దేముడు ఈ విధంగా తనను సేవలను చెయ్యి అని చెప్పినట్లుగా ఆమె భావించుకొనేది.

దిష్టి తీయటం,బెణుకు సరిచేయటం ఈవిడకు మొదటినుంచి అబ్బిన విద్యేమికాదు అది. దైవలీలగా ఆ రెండు పనులు వచ్చినవి.

ఆమె 'హొన్నావరం' హసిమద్దు లాజర్ కూతురు. ఆవిడ పుట్టింటివారు కొబ్బరి మట్టల్నుంచి ఈనెలు తీసి చీపుర్లను బొంబాయికి ఎగుమతి చేసేవారు.

అవ్వ నాయనమ్మ కూడా పిల్లలకి, పెద్దలకి దిష్టి తీసేది. అవ్వకూడ చిన్నపిల్లగా ఉన్నప్పుడు పొయ్యిదగ్గర కూర్చుని నాయనమ్మతో దిష్టి తీయించుకొనేది. ఇంట్లో వాళ్ళకు తప్పితే పరాయివాళ్ళకు అవ్వ నాయనమ్మ దిష్టి తీసేదికాదు. అవ్వ తన పుట్టింటి నుంచి మెట్టినింటికి వచ్చి 50-55 సంవత్సరాలు నిండుతున్నవేమో. అవ్వ ఈ ఊరుకు కోడలి పిల్లగా వచ్చినప్పుడు శివసాగరం ఇంత పెద్దదిగా లేదు.

అవ్వ భర్త కైతాన్ సోజరు మేస్త్రీగా ఊరిలోని జనం ముందు పేరు పొందారు. ఇప్పుడున్న శివసాగరంలోని పెద్ద పెద్ద ఇళ్ళన్నిటినీ కట్టించినోడు కైతాన్ సోజరుగారే. ప్రభుత్వాసుపత్రి, పోస్టాఫీసు, ధర్మసత్రం, పోలీస్‌స్టేషన్ , తాలూకాఫీసు మొదలైన బిల్డింగ్‌లు కైతాన్ సోజరుగారు గిరిజనులను పిలిపించుకొని వాళ్ళ సహాయంతో ఇప్పుడున్న సగం నగరాన్ని ఆయనే కట్టించాడు. మేస్త్రీ అయిన కైతాన్ సోజరు ఎర్రటి తలపాగ, మెడలో బంగారు గొలుసు, చేతికి దేముడిదారం, నోట్లో ఎప్పుడూ తాంబూలం, ఆజానుబాహుడైన గంభీరరూపంతో పని పని అంటూ గడసుధ్వనితో ఎంతో గొప్పగా తిరుగాడేవాడు.

మేస్త్రీ తల్లి-దండ్రులకు ఒక్కడే! తల్లి రోగంతో మంచాన పడటం వలన ఈయన అవ్వను పెళ్ళాడాడు. అవ్వ కోడలిగా ఆ ఇంట్లో కాలుపెట్టి అత్త -మామల అభిమానాన్ని తొందరగానే పొందింది. అవ్వ మామగారికి ఆకుల పసర్లు నుంచి, గింజల నుంచి నూనెతీయటం ఒక సరదా. నడుంనొప్పి, కాలునొప్పి, వెన్నునొప్పి అని బాధతో వచ్చేవాళ్ళకు అవ్వ మామగారు నూనెను ఉచితంగా ఇచ్చేవాడు. ఎవరైనా బెణుకు నొప్పితో రాలేక ఇబ్బంది పడుతుంటే తనే వెళ్ళి నూనెతో మర్ధన చేసేవాడు. కోడలు(అవ్వ) రాగానే ఆయనకు నూనె తయారు చేసేపని కొంత తగ్గింది. “అమ్మాయి... ఈ నూనెను కాయమ్మా” అంటూ మామగారు అడిగేవారు. కోడలు కూడ మామగారు చెప్పినట్లే చేసేది.

అవ్వ కోడలిగా వచ్చిన ఐదేళ్ళకు అత్తగారు కాలధర్మం చెందారు. అత్త పోయిన మరు సంవత్సరం ఊర్లో ప్లేగు వ్యాధి మూలంగా మామ కూడ చనిపోయారు. చర్చి వెనకాల బజారులోని ఆ పెద్ద ఇంటిలో అవ్వ మరియు కైతాన్ గారే ఆ ఇంట్లోని జనంగా ఉండేవారు.

ఆ దంపతులకు పిల్లలు కాలేదు. పిల్లలు కలగలేదు అని ఆలోచన చేసే టైమ్ లేదు కైతాన్‌గారికి. ఒక ఇల్లు కట్టటం అయిపోయిందిలే అనుకోగానే చుట్టుపక్కల ఊళ్ళలోని పెద్ద రైతులు, మోతుబరులు మేస్త్రీ దగ్గరకు వచ్చి “మేస్త్రీగారు మా ఇల్లు మీరే కట్టాలి. ఒక సంవత్సరం ఆగమన్నా ఆగుతాము. మీరే ఇల్లు కట్టి పెట్టాలి” అని అభ్యర్థించేవాళ్ళు. కొత్త ఇల్లు కట్టి ముగించటంలో మేస్త్రీకి భలే ఉత్సాహం ఉండటం చేత ఆయన సరె అని ఒప్పుకొనేవాడు. సూర్యోదయం నుంచి చీకటిపడేదాక పని చేయించటం, రాయి, సిమెంట్, ఇసుక తెప్పించటం, కూలీలకు డబ్బు ఇవ్వటం, కూలీల మీద పెత్తనం చెలాయించటం, కేకలు, తిరుగాట... ఇవన్నీ సోజరు గారికి సంతోషాన్ని ఇచ్చేవి. మేస్త్రీకి ఇళ్ళ నిర్మాణం పని తప్పితే ఇంకొక విషయం ఆయన తలలో దూరేదికాదు. ఇంతగా పనులు చేయగా, చేయగా మేస్త్రీ కొంతకాలానికి మెత్తబడ్డాడు. కొంతకాలానికి ఒకటే దగ్గు, జ్వరం అని బాధతో విలవిలలాడాడు. నాకేమి కాలేదు అని సమర్థించుకొనేవాడు. అట్లాగే పనిలో కూరుకుపోయాడు. రోగం ముదిరిపోయి సర్కారి ఆసుపత్రికి తీసుకెళ్ళేటప్పటికే కాలం మీరిపోయింది. దగ్గునుంచి రక్తం బయట పడటం మొదలైంది. “దేముడా ఇదేమి రోగం మా ఆయనకి” అని మరిసంతాన భయపడింది. ఊర్లోని ఫాదర్, చుట్టుపక్కలవాళ్ళు గాబరా పడ్డారు. వైద్యులు చూద్దాం, చేద్దాం అనేవాళ్ళు.

మరే ఊరికైనా తీసుకెళ్దాము అనేది శివసాగరంలో ఏరోగికి జరగలేదు. మేస్త్రీ కైతాన్ సోజరు ఊర్లోనే చనిపోయాడు. ఆ పెద్ద ఇంట్లో మరిసంతాన ఇప్పుడు ఏకాకి. పుట్టింటినుంచి



తోడబుట్టిన వాళ్ళు వచ్చారు. ఆమె కోసం కన్నీరు కార్చారు. “చెల్లీ.... ఈ ఊరి నీళ్ళ ఋణం తీరింది నీకు. ఇక్కడుండి ఏమి చేస్తావు పుట్టింటికి వచ్చేయి” అని అడిగారు. మరిసంతాన తోడబుట్టినవాళ్ళ మాటల్ని ఒప్పుకోలేదు. అక్కడికిపోయి వదిన, మరదళ్ళ నడుమ ఉండటానికి ఇష్టం కాలేదు. “ఇప్పుడు నేనున్నది నా ఇల్లే. ఈ మెట్టినూరు నాదే. నేనిక్కడే ఉంటా” అని దృఢంగా చెప్పింది.

అయితే విధి ఇంకోరకంగా అవ్వను ఆట ఆడించింది.

అవ్వ భర్త కైతాన్‌సోజరు తన కాంట్రాక్ట్ పనుల కోసం సిమెంట్, ఇసుక, రాళ్ళు, కలప, కూలీలకు అడ్వాన్స్ కోసం ఇంటిని తనఖా పెట్టి బ్యాంక్ నుంచి 5లక్షలు అప్పు తీసుకొన్నారు. పనులు నిరాటంకంగా సాగిపోతే ఈ అప్పు పెద్ద అప్పేమి కాదు మేస్త్రీకి. ఐతే మేస్త్రీ అనారోగ్యం మూలకంగా సగంలో నిలిచిపోయిన ఇళ్ళ నిర్మాణం మరియు మేస్త్రీ ఆరోగ్యం అంతంత మాత్రమే అని తెలుసుకొన్న ఇళ్ళ యజమానులు మేస్త్రీకి రావాల్సిన డబ్బును తొక్కి పట్టటం చేత అప్పు అప్పుగానే మిగిలిపోయింది. మరిసంతానకు భర్త లావాదేవీలు ఏమీ తెలియవు.

భర్త చనిపోగానే బ్యాంక్ వాళ్ళు ఉన్న ఇల్లును వేలం వేసారు. ఆమె కన్నీరుతో నిస్సహాయకంగా చూస్తూ నిలబడింది. ఆ పెద్దిల్లు 7 లక్షలకు వేలం అయ్యింది. బ్యాంక్ వాళ్ళు తమ బాకి పోను మిగిలిన 2 లక్షలు ఆవిడ చేతిలో పెట్టారు. ఈ వచ్చిన డబ్బుతో శివసాగరంలోనే చర్చికి ఇంకొంచం దూరంలో జూలియా ఇంటికి దగ్గరలో ఒక చిన్న ఇల్లు కొనుక్కుంది. ఉండటానికి ఒక ఇల్లైతే దొరికింది. మరి పూట గడవటానికి? తను కొన్న కొత్త ఇంటిలో చక్కగా చిన్నదైన కూరగాయల తోటను పెంచింది. మామగారు ఆ కాలంలో తయారుచేసిన నూనెకు ఇంకా గిరాకి ఉన్నట్లుగా ఆవిడ దగ్గరకు కొంతమంది నూనె కోసం వచ్చేవారు. ఈమె అదే నూనెను చేసి అమ్మటం మొదలుపెట్టింది.

ఇది ఇలా ఉండగా ఒకసారి సిస్టర్ హైస్కూల్‌లో మెట్లు దిగుతుండగా కాలు జారి క్రింద పడింది. ఒక అడుగూ ముందుకు పడకపోవటం వలన సిస్టర్‌ను మోసుకుపోయి పడుకోబెట్టారు. డాక్టర్ వచ్చి పరీక్షచేసి “కాలి నరం దెబ్బతింది. కాలు వాచింది” అని మాత్రలు, ఆయింట్‌మెంట్ ఇచ్చాడు. ఎనిమిదిరోజులు గడిచినా, సిస్టర్ కాలు నయం కాలేదు. ఈ విషయం తెల్సిన మరిసంతాన బెణుకు నూనె సీసాను పట్టుకొని కాన్వెంటుకు వెళ్ళింది. సిస్టర్ కాలును తన తొడమీద పెట్టుకొని సీసాలోని నూనెను తన వేళ్ళకొనలకి అంటించుకొని సిస్టర్ కాలుమీద శిలువ ఆకారాన్ని రాసింది. చేతిలో నూనె పోసుకొని

వాపున్న భాగాన్ని క్రిందకే తోమింది. సిస్టర్ హ... హా.... అని గోల పెట్టింది. అదే పనిని మూడురోజులూ నూనెతో తోమటం వేడినీళ్ళతో కాపటం చేసింది. నాలుగోరోజున కాలు బాగు అయ్యింది. "మేరీ మాతే నన్ను కాపాడింది. మీరు రాకుంటే ఇట్లాగే పడుకుని చచ్చేదాన్ని" అని సిస్టర్ అవ్వకు కృతజ్ఞతలు చెప్పింది. ఈ సుద్ది వాడవాడలా ప్రసారితమయ్యింది. మామగారు మూలాన చెట్టుఆకులు, బెరడ్లు, వేర్లు పరిచయం ఉండటాన వాటన్నిటిని ఆమె తెప్పించుకొని నూనె తయారుచేసుకొనేది. ఇప్పుడు ఆ నూనెకు భలే డిమాండ్. బెణుకు నూనెను తయారుచేయటం చేత ఒక పని చేతినిండా దొరికినట్లయింది.

ఇప్పుడు దిష్టి తీయటం గురించి అవ్వకు లభించిన వైనాన్ని తెలుసుకొందాము.

ఒకసారి పక్కింటి 'పింజావర లూసియా' కొడుకు ఒకటే ఏడుపు. నిద్రపోడు. ముద్దు ముద్దుగా ఉన్న పిల్లోడు ఎవరెవరో భుజాలు ఎక్కి రోజంతా వీధి వీధిలోని ఇళ్ళకు పోయి వచ్చాడు. రాత్రి నిద్రపోకుండా ఒకటే గోల, ఏడుపు. ఇది చూచిన అవ్వ "పిల్లోడికి దిష్టి తగిలింది. నేను దిష్టి తీస్తా" అని పిల్లోడ్ని ఎత్తుకొని పొయ్యి ముందు కూర్చొంది. అప్పుడు మరిసంతాన తను చిన్నదానిగా ఉన్నప్పుడు తన నాయనమ్మ తనకు దిష్టి తీసినదంతా గుర్తు పెట్టుకొని నాలుగు ఉప్పురాళ్ళు, రెండు ఎండుమిరపకాయల్ని చేతిలో పెట్టుకొని పిల్లోడిపైన వృత్తాకారంగా చేయిని తిప్పింది. పిల్లోడి నుదురుకు, పొయ్యి ముందున్న భూమికి వాటిని ముట్టించి, నోట్లోంచి గబగబా "పరలోకంలో ఉన్న తండ్రీ... నీ నామానికి స్తోత్రం...." అని పరలోక మంత్రాన్ని పఠించింది. అంతేకాకుండా "కాకి దిష్టి, గుడ్లగూబ దిష్టి, కుక్కదిష్టి, పిల్లిదిష్టి, వాళ్ళ దిష్టి, వీళ్ళదిష్టి.....అన్నీ పోనీ" అని పలికింది. పొయ్యిలో పడ్డ ఉప్పురాళ్ళు చిటపటా మోతలు పుట్టించినవి. మిరపకాయలు కాలి బూడిద అయినవి. అయితే ఘాటు వాసన రాలేదు. "చూచారా పిల్లోడికి దిష్టి తగిలింది" అని చెప్పి పొయ్యిలోని మసిని పిల్లోడి బుగ్గలమీద పూసింది.

భయం భయంగా చేసిన పని ఫలించింది. ఆ రాత్రి లూసియా కొడుకు చక్కగా నిద్రపోయాడు.

ఇదైన తర్వాత ఎవరెవరో వాళ్ళ వాళ్ళ పిల్లల్ని ఇంటికి తీసుకురావటం మొదలుపెట్టారు.

నవదంపతులకు, బాలింతలకూ, గర్భిణీలకు దిష్టితీయటం మూలాన మరిసంతానకు పనే పని. ఆమెకు విరామం లేకుండా ఉంది ఇప్పుడు.



ఇట్లా సంవత్సరాలు గడిచిపోతున్నవి. ఇట్లా చేస్తా చేస్తా ఆవిడ వయస్సు ఉడిగిపోయింది. జుట్టు తెల్లబడింది. ముఖం మీద ముడతలు ఏర్పడినవి. ఆమె వయస్సు వాళ్ళు తల్లులుగా, ఆ తరువాత అమ్మమ్మలుగా, నాయనమ్మలుగా పరివర్తనం చెందారు. మరిసంతానకు పిల్లలు కలగలేదు కదా. మరి అమ్మమ్మ అయ్యేదెప్పుడు. అయినా మరిసంతాన అవ్వ అయ్యింది. దిష్టి అవ్వ – బెణుకు అవ్వ అయ్యింది జనం హృదయాలలో. ఇట్లా సేవ చేయటం, వాళ్ళతో ప్రేమగా అవ్వ అని పిలిపించుకోవటంలో ఆమెకు సంతోషంగానే ఉండేది.

జనం ఆమెను వెతుక్కుంటూ వచ్చేవారు. చర్చికి వెళ్ళింది అని తెలిస్తే ఆమె వచ్చేదాక ఎదురు చూసేవారు. ఆటోనో, కారునో తెచ్చేవారు.

"అవ్వా పాప కిరికిరి చేస్తుంది. మీరు వచ్చి ఒకసారి దిష్టి తీస్తే అంతా మామూలు అవుతది"

"అవ్వా... మా వారు ప్రొద్దున్నే వాయువిహారానికి (వాకింగ్) వెళ్తుంటే బర్రె పేడమీద కాలు పెట్టి జారిపడ్డారు. కారు తెచ్చా! రండి"

అవ్వ బయలుదేరుతది తక్షణమే,.

ఇళ్ళకు పిలిపించుకొన్నవాళ్ళు "అవ్వ మనకి ఎంత ఉపకారం చేసింది" అని అనుకొనేవారు. అవ్వ చేతిలో వక్క, తాంబూలం, పదిరూపాయలనోట్లు ఐదు పెడితే వాటిల్లోంచి వక్క, తాంబూలం, ఒక పదిరూపాయల నోటు తీసుకొనేది. వాళ్ళు బలవంతం చేస్తే "చాలయ్యా... చాలు నాకు! నేను ఒక్కదాన్నే. నాకెంత కావాలి" అని వాళ్ళ ప్రేమకానుకలను తక్కువగానే తీసుకొనేది. ఈ విధంగా ఆమె జనసేవ సాగిపోయేది.

ఇట్లా ఉండగా ఆ ఊరికి ఒక కొత్త ఫాదర్ వచ్చాడు. ఆ యువ ఫాదర్‌కు క్రీస్తు అనుయాయులలో ఇంకా ధర్మజాగృతిని పెంచాలి అనే ఉత్సాహం అతనిలో ఉండేది. ఆ యువ ఫాదర్ పాదరీ పట్టా (THEOLOGY DEGREE) పొంది తీర్థరాజపురంలో సహాయక ఫాదర్‌గా ఉద్యోగం చేసి ప్రమోషన్ పొంది శివసాగరంలో స్వతంత్ర ఫాదర్‌గా అధికారంతో వచ్చాడు. పాత ఫాదర్ ఇక్కడ్నుంచి ట్రాన్స్‌ఫర్ అయ్యేటప్పుడు పట్టణంలోని క్రైస్తవులు ఎవరెవరు ఎంతెంతవారు అని తెలిపి వెళ్ళిపోయారు.

ఆ పాత ఫాదర్‌నుంచి ఎవరెవరు చర్చికి రెగ్యులర్‌గా రావటం లేదు? ఎవరు ఫాదర్ విరుద్ధంగా కమ్యూనిస్ట్ భావాలతో మాట్లాడుతారు? ఎవరు దైవభక్తులు? ఎవరు నాస్తికులు?

మొదలైన సమాచారం ఈ కొత్త ఫాదర్‌కు ఆ పాత ఫాదర్ ఇవ్వటం వలన కొత్త ఫాదర్ క్రైస్తవుల ఇంటింటికీ భేటీకి సిద్ధమయ్యాడు.

కొత్త ఫాదర్ దిష్టి అవ్వ ఇంటికి రాగానే అవ్వ అప్పుడు ఇంట్లోనే ఉంది. అంతకు ముందే వకీల్ శరణప్ప గారి మెదను తోమి ఇంటికి వచ్చింది.

"(నెసావం దిమా పద్రాబా) కొంకణి భాషలో ఆశీర్వదించండి ఫాదర్‌గారూ" అని అంటూ ఆ యువ ఫాదర్‌ను నమస్కారాలతో ఇంట్లోకి తీసుకొని వచ్చింది అవ్వ. ఉన్న ఒకే ఒక కుర్చీలో కూర్చుని ఫాదర్ చుట్టూరా చూచాడు. ఒకటే గది. గోడమీద దేముడి పీఠం. పీఠంలో దేముడి ప్రతిమ. దానిముందు ముంబత్తి స్ట్యాండ్. గోడమీద వేళాంకణీమాత. బాల ఏసు పటం. మేకులకి తగిలించిన జపసరమాల. ఇక చూడటానికి ఏమీలేదు.

ఫాదర్ తన చేతిలోని డైయిరీలో ఉన్న పేజీలను తిరగేస్తూ "మరిసంతాన మీరు పుణ్యవంతులు" అని పలికారు.

భయం భక్తితో 'అలాగా...అలాగా' అంది ఆమె. ఫాదర్‌గారు అంటే ఆమెకు అపారమైన భక్తి. వాళ్ళ మాటల మీద గౌరవం. వీళ్ళంతా దేముడి ప్రతిరూపాలే అనే నమ్మకం ఆమెలో ఉండేది. ధర్మరక్షణను చేసేవాళ్ళు వీళ్ళు. మార్గదర్శనం చూపేవాళ్ళు వీళ్ళు ఈ ఫాదర్లే. ఎర్రటి గుండ్రటి ముఖం, చిన్నగడ్డం, చక్కటి శరీరాకృతి, తీక్షణమైన చూపులు... "ఆ... ఆ... మరిసంతాన పాపికాదు" అని మళ్ళీ అనగానే అవ్వ నమస్కారంతో 'ఔనౌను ఫాదర్' అని అంది.

"అంతా సరే.... " ఫాదర్ ధ్వని ఎందుకో తీక్షణమైంది.

"అవ్వా ఈ దిష్టి తీసేది ఇకనుంచి ఆపేయాలి. నూనె రాయటం అవైజ్ఞానికమే. ఈ దిష్టి తీయటం ఒక మౌఢ్యం. మొదట దానిని నిలపండి. క్రైస్తవ ధర్మం ఇటువంటి నమ్మకాలను ఎప్పుడూ బలపరచదు."

అవ్వ నిధానంగా తలుపు దగ్గర కూలబడింది. ఇప్పటిదాకా ఎవరూ ఆమెకు చెప్పలేదు. ఆమెకు కూడా ఇది తప్పు అని అనిపించలేదు.

జనం వస్తున్నారు. పిలుస్తున్నారు. తనే వెళ్ళి తన శక్తిమీరి సేవ చేసి వస్తుంది. జనానికి మంచే జరుగుతుంది అని జనమే తనని కలుసుకొని చెప్పేవాళ్ళు. పక్కవాళ్ళకు ఉపకారం చేయటం కూడా జనసేవే అని క్రీస్తుప్రభువు చెప్పాడు కదా. ప్రభువు చెప్పినట్లే తాను చేసాను కదా అని అవ్వ ఇప్పటిదాకా అనుకొనేది.



అయితే ఇప్పుడు.... ఇవేంటి? కొత్తమాటలు. ఆమె నాలుక పిడచగట్టింది. ఒంట్లోని రక్తం నీరైంది. 'ఫాదర్....' అని నత్తి నత్తిగా పలికింది.

"జనం నా దగ్గరకు వస్తారు. వాళ్ళకు ఈ రీతిగా సేవ చేస్తా ఉన్నాను. వాళ్ళకు మంచే జరిగింది కదా" ఆమె చెపుతుంటే ఫాదర్ ఆమెను నిలువరించాడు. కొత్త ఫాదర్ డేనియల్‌గారు క్రైస్తవజనం మధ్యలోనే పెరిగి పెద్దైన ఈయన క్రైస్తవులు ధర్మసంప్రదాయం, విశ్వాసం మొదలైన వాటినుంచి దూరంగా ఉండటం చూచాడు. తమ చుట్టూరా ఉన్న బహుసంఖ్యాత జనం (హిందువుల) నీతి, రివాజులను అనుకరించటం మూలాన ఎక్కడో మనవాళ్ళు దారి తప్పారు అనేది ఈయన వాదన. ఫాదరే దారి తప్పేవాళ్ళను నిర్ధారించాలి. జనం ఆధ్యాత్మిక శక్తి, సామర్థ్యాలను పెంచాలి. వాళ్ళ ఆచార, విచారాల్ని తనే నిర్ధారించాలి కదా" అని భావించేవాడు. ప్రభువుకూ, జనానికి తను ఒక లింక్ అని భావించుకొనేవాడు. ఇట్లా అనేక ప్రణాళికలను ఆయన రూపొందించుకొన్నాడు. క్రైస్తవుల నడవడికను సూక్ష్మంగా పరిశీలిస్తుండేవాడు. క్రీస్తు జీవనం నుంచి ఎవరైనా దారి తప్పితే కఠిన శబ్దాలతో ధర్మం నుంచి వారిని దూరంగా జారిపోకుండా చూచుకొనేవాడు. పాతాయనతో "మీరు దారితప్పిన వాళ్ళను ఎందుకు సరిచేయలేకపోయారు" అని అడిగాడు. పాతాయన మృదు స్వభావం కలవాడు. "నేను కఠోరంగా వాళ్ళను నియంత్రించలేదు. మీరు సరిదిద్దండి వాళ్ళను" అని అనుమతి ఇచ్చాడు. దీనితో కొత్త ఫాదర్ హుషారులో ఉన్నాడు. ఊర్లోని క్రైస్తవులు ఊరి మధ్యలోని మారెమ్మ గుడికి పండ్లు, కొబ్బరికాయలు, జంతుబలిని అర్పించేవాళ్ళు. మంత్రతంత్రాలలో ఆసక్తి చూపించేవారు. బ్రాహ్మణ పూజారుల ఇళ్ళకూ వెళ్ళి, లక్ష్మీదేవి కటాక్షం కోసం గుట్టుగా సంప్రదించేవాళ్ళు. ఇవన్నీ బయటకి కనబడనీయకుండా గుట్టుగా చేసేవారు.

అయితే అవ్వ దిష్టితీయటం, నూనె రాయటం మూలంగా క్రైస్తవులు మరియూ ఇతర ధర్మాలలోని జనంలో తన వైద్యం మూలాన పేరు, ప్రఖ్యాతులు పొందింది. ఉప్పు, మిరపకాయలు, పసుపునీళ్ళ నుంచి దిష్టితీయటం, పసర్లు, వేర్లు, బెరడ్లు నుంచి నూనె తయారుచేసి బెణుకు పోగొట్టడం ఇదంతా ఏమిటి? అని ఎగిరిపడ్డాడు. మరిసంతాన దైవభక్తురాలె! అయితే అవిశ్వాసాలు, ధర్మ విరోధి ఆచరణ ఆవిడకు ఎట్లా అబ్బింది?

మరిసంతాన ఇంకేమో చెప్పబోతుంటే ఫాదర్ కోపంతో "అవ్వా నీ వాదన భ్రమ. సైతాన్ ప్రలోభం మూలకంగా డాక్టర్ చేయలేనిది నీవు చేసావు అంతే. సైతాన్ హస్తం నీమీద ప్రయోగం అయ్యింది అని నేను చెపుతున్నా" అని అవ్వతో అన్నాడు. "ఏసు

ప్రభువును మనం రక్షకుడు అని స్వీకరించిన పిమ్మట ఈ మూఢ నమ్మకాలకు మనం దాసోహం కాకూడదు. మూఢనమ్మకాలను మనం బలపరచరాదు. దారితప్పితే ఏసుప్రభువుకూ, దేవమాతకు ద్రోహం చేసినట్లే. మనం క్రైస్తవులం. హిందువుల ఆచారవ్యవహారాల నుంచి దూరంగా ఉండాలి. మనం ఏం చేసినా తర్కంతో చేయాలి. ఎవరో చూచారు తక్షణం దిష్టి తగిలింది అనటం, కొంచం నూనె రాయగానే వాపు, బెణుకు నొప్పి తగ్గింది అనేది ఆధారరహితమైనది. చుట్టుపక్కలవాళ్ళు నమ్ముతున్నారు కదా అని మనం కూడా నమ్మచ్చా! మనకి, వాళ్ళకి ఏమిటి తేడా? క్రీస్తు ప్రభువును నమ్ముతున్న మనం ఆ అవిశ్వాస జనం లాగా ప్రవర్తించటం సరికాదు."

దిష్టి అవ్వకు కూర్చున్న జాగే కదిలిపోతే బాగుండేది కదా అని భావించింది. ఇట్లా ఫాదర్ ఎంతోసేపు బోధన చేసి వెళ్ళిపోయాక చర్చినుంచి సాయంకాలం ప్రార్థనా గంట సప్పుడు చెవిలో పడింది. శిలువ వందనం చేస్తూ దేముడి ముందు కొవ్వొత్తిని వెలిగించింది. మరుసటి రోజు సూర్యోదయం కాగానే "అవ్వా మా పిల్లోడికి, అవ్వా నా కాలుకి..."

"లేదయ్యా నేను ఈ పనిని నిలిపేసాను. నాకు శక్తిలేదు. ఈ జీవానికి ఏమి అవసరం లేదు" అని చెప్పింది.

వచ్చినోళ్ళు ఎంతో మొత్తుకొన్నారు. అయినా అవ్వ గడప దాటలేదు.

ఆ తర్వాత అవ్వ క్రమేణ కృశించి, మాటలలో ఉత్సాహం, జీవనంలో కళను పోగొట్టుకొని ఒకరోజు 'మేరి మాయె మక్కరాక్ (కొంకణి భాష) మేరిమాతా నన్ను ఐక్యం చేసుకో' అని పలుకుతూనే ఊపిర్ని వదిలింది.

ఊర్లో జనానికి అవ్వ మరణవార్త చర్చి గంట మూలకంగా తెలిసింది.

(మూలం : కన్నడభాష కథ : "దృష్టి అజ్జి – ఉళుకు అజ్జి'

మూలరచయిత : నా.డి'సోజా కన్నడప్రభ 30/10/2005లో ఈ కథ ప్రచురితమైంది)

కాథలిక్ పంథాకు చెందిన నా.డి'సోజా గారు క్రైస్తవ జనాంగంలోని జీవితాలను ఎంతో విపులంగా ఎన్నో కథల ద్వారా కన్నడిగులకు తెలియజేసారు.

❀ ❀ ❀

# నాయనకు చెందిన పెట్టె

ఎందుకో... ఆ రాత్రి నా కంటికి నిద్రే రాలేదు. దేహాన్ని ఎడం మరియు కుడివైపులకు వాల్చినా నిద్ర జాడే లేదు. వెనకటి కన్నా ఎక్కువగా ఇల్లు, నాయన, అమ్మ, అక్కలు, అన్నలు, తమ్ముళ్ళు, చెల్లి... ఇలాగున అందరూ గుర్తుకు రాసాగారు.

రూంలో ఒంటరోడిగా పడుకొన్న నాకు ఇప్పటిదాకా ఏకాకి అని అన్పించనేలేదు. అయితే ఆ సమయంలో ఏకాకినే అనేది బలంగా అన్పించసాగింది.

రూంకు ఉన్న కిటికీ తెరిచాను. బయట కారు చీకటి. కంటి చూపులు పారేంతవరకూ కటిక చీకటే అవరించియుంది. అవ్యక్తమైన భయమూ ప్రారంభమైంది.

గడచిన తొమ్మిది సంవత్సరాలు నుంచి ఇల్లొదిలి రూంలో ఏకాకిగానే బతుకులోని రోజుల్ని నెట్టుకొని వస్తున్న నాకు అప్పటివరకూ భయం అనేది దగ్గరకు రాలేదు. అయితే, ఆ క్షణం కళ్ళనుంచి నిద్ర దూరంగా జారినప్పుడు ఏకాకి అనే భావనలోని అవ్యక్త భయం ఆవరించినప్పుడు బతుకు అంటే... ఇంతేనా, దీనికన్నా ఇంకేమి లేదా? నిజంగా ఈ దేహం అంటే ఏమిటి? దీనికి అదెంత శక్తి ఉంది? ఈ దేహంలోని మెదడుకు ఎంతటివో అయిన వాట్ని యోచించే బుద్ధి ఉంది కదా! మొదలైన ప్రశ్నలు ఎదురైనవి నాకు.

మొబైల్ చేతికి చిక్కిన మీదట ఇంటికి ఉత్తరమే వ్రాయలేదు. అపురూపంకు ఒకసారి తటపట అని నాలుగు మాటల్ని మాట్లాడేది అభ్యాసం అయ్యిందిలే. ఉత్తరాల్ని రాసే శైలి కూడా మరచిపోయాను ఈ మొబైల్ పుణ్యాన. ఏడో తరగతిలో ఉన్నప్పుడు గల్ఫ్‌లో ఉండే బావకు నాయన చెప్పినట్లుగానే ఉత్తరాన్ని రాస్తుండేది మరియు ఆ ఉత్తరంలోని సాళ్ళూ గుర్తుకు రాసాగావి ఇప్పుడు.

క్షణక్షణంకూ నాకిప్పుడు నాయన జ్ఞాపకానికి రాసాగారు. నిజంగా నాయనకు ఏమైందో? నేనెందులకు ఒకసారి వెళ్ళి వారిని చూడకూడదు? తప్పు నాయనదే అయినా, నేనే కాళ్ళు పట్టుకొని క్షమించండి అని అడగొచ్చు కదా! నోటినిండా 'నాయనా' అని పిలవొచ్చుకదా అని అన్పించసాగింది ఇప్పుడు నాలో.

నాయనకు ఏమో అయ్యుండొచ్చు. లేకపోతే, ఈ విధంగా వారి జ్ఞాపకం అయ్యేది సాధ్యమేకాదు. ఏమైనా అయ్యుంటే, ఇంట్లో వాళ్ళు ఎందుకు దాన్ని నాకు చెప్పలేదు. "నా శవాన్ని చూసేందుకు నీకు అవకాశమే లభించదు"అని చెప్తుండేవారు కదా నాయన! నామీద ఉన్న కోపం వారిలో ఇంకా ఆరిపోలేదా? ఆ కోపాన్ని ఇంట్లో వాళ్ళకు మరలా గుర్తుచేసి ఉన్నారా? ఊహకు నిలువని ప్రశ్నెలు ఎదురైనవి నాలో.

ఇక నిద్ర అనేది వచ్చేదిలేదు అనేది తెల్వగా లేచి కూర్చున్నా. అక్కడే కూజాలో ఉన్న నీరు త్రాగా. అయినా నోరు ఏదేదో కోరుతుంది. సిగిరెట్ త్రాగేది పాన్‌ను తినే చపలత్వాలు నాలో లేవు కదా! ఉత్తిగనే కొంత సమయం కూర్చున్నా! కిటికివైపు కళ్ళను ప్రసరింపజేస్తే కనబడుతున్న కటికచీకటి మరింత భయాన్ని పుట్టించింది. భయం దూరమైపోని అనుకుంటూ లైటు వేసా. ప్రక్కభాగంలోని నవదంపతుల సరస మైథునకేళి కలపాల సప్పుళ్లు విన్పించసాగాయి. కొన్ని క్షణాలు ఆ శబ్దాలమీద చెవుల్ని తాపించా. ఎందుకో నేను చేసేది తప్పు అనే నైతికప్రజ్ఞె నాలో ఉదయించింది. ఒంటరితనం చెడు కల్పనల వైపు మరుల్తది అనేది కలగగా, కథా సంకలనం అనే ఒకదాన్ని చేతికి అందుకొన్నా. నాలుగుపుటలను చదివేటప్పటికే మరలా నాయన జ్ఞాపకంలోకి వచ్చారు.

కాదు... కాదు.... నాయనకు ఏమో అయ్యుండొచ్చు. లేకపోతే నాకు ఈ విధంగా వారు గుర్తుకు వచ్చేది సాధ్యంకాదు. నాయనకు ఇప్పుడు ఎక్కువంటే 65 సంవత్సరాల వయస్సు ఉండొచ్చు. ఆరోగ్యం ఏమీ పాడవలేదు. అలాగైతే వారికి ఏమై ఉండొచ్చు? ప్రశ్నెలు నా తలను కొరకసాగావి.

ముంజాములో నాకు నిద్ర పట్టింది. ఎచ్చరికను పొందినప్పుడు సూర్యుడు కిటికీ నుంచి లోనికి తన కిరణాలను ప్రసరింపజేస్తున్నాడు. గబగబనే లేచి కాలకృత్యాల్ని ముగించా. కచేరికి వెళ్ళేందుకు మనస్సు ఒప్పటం లేదు. ఈరోజు సెలవ పెట్టి, రూంలోనే ఉంటా. ఏ కారణానికి బయటకు పోయేది లేదు. తిండిని కూడా లఘుప్రమాణంలోనే తీసుకోవాలి... ఇలాగున యోచిస్తుండగా మొబైల్ గణగణ మ్రోగసాగింది. తక్షణం చేతిలోకి తీసుకొన్నా. ఎంతో ఆశ్చర్యం. అది ఇంటినుంచి వచ్చిన కాల్. వెనకకాలంలో ఇంటినుంచి కాల్ వస్తే రిసీవ్ చేసుకోవాలో... వద్దో అని కొన్ని క్షణాలు యోచించేవాడ్ని. అయితే, ఈ క్షణం మాత్రం కాల్‌ను స్వీకరించి "హలో" అన్నాను.

"ఎవరు? షరీఫ్ అన్నయ్యేనా.... అర్జెంట్" అంటుంది చెల్లి.

"ఏమైంది? చెప్పు..... " నేను భయంతో అడిగా.



"వివరాల్ని అడగకు... అర్జెంట్‌గా రా..."

"ఏమైంది? వివరంగా చెప్పు... నసీమా"

"అర్జెంట్‌గా రమ్మంటున్నాను కదా..." నసీమా కోపమైంది.

మొబైల్ సంపర్కమూ ఆగిపోయింది.

నేను రూంనుంచి లేచి "కచేరికి రాలేను, ఊరికి వెళ్తున్నా" అని సహోద్యోగితో అన్నాను.

"ఏమయ్యా... వివాహ భోజనాన్ని పెట్టిస్తావా" అంటూ హాస్యమాడాడు.

"క్షమించు షఫీక్... ఇంటినుంచి అర్జెంట్ కాల్ వచ్చింది. వెళ్ళాల్సి ఉంది" అన్నాను. నా ధ్వనిని అర్థం చేసుకొన్నాడు.

ఒకట్రెండు జతల బట్టల్ని బ్యాగులో కుక్కుకొని, మెట్లను దిగి అడుగుల్ని వేయసాగా... భూమి నన్ను అణగద్రొక్కుతుంది అనే భావం కలగసాగింది. ఆకాశం 'గహగహ' నవ్వినట్లుగా భావన రాసాగింది. దేహం వణకసాగింది. కళ్ళలో నీళ్ళు.

"కాదు... కాదు ఇంట్లో నాయనకు ఏమో అయ్యింది. లేకపోతే నన్ను ఈ విధంగా హింసించేది లేదు" అని నాలో నేనే చెప్పుకోసాగా. బస్ ఎక్కి కూర్చున్నా నాకు నా అస్థిత్వమే లేనట్లుగా ఉంది. పైనుంచి పైనే పాత జ్ఞాపకాలు రాసాగినవి.

అమ్మ.... నాయన, ఇవి కేవలం రెండు మూడు అక్షరాల రెండు శబ్దాలే. అయితే నాకు మాత్రం నాయన, అమ్మ వగరు మనుష్యులుగానే కనబడేవారు. వాళ్ళు ఎప్పుడు పిల్లల్ని ప్రీతించేవారో, కోపించేవారో అనేది చెప్పేందుకు సాధ్యమే కాదు. మేమేమైనా మంచి పనిని చేస్తే వాళ్ళు కోపించుకొనేది ఉంటుండేది. అదే తప్పుల్ని చేసి, ఈ రోజు దెబ్బలు గ్యారంటీ అని భావించితే, మమ్మల్ని వాటేసుకొని "శభాష్ బిడ్డలూ" అని ప్రశంసించేది ఉంటుండేది.

"మేక ముట్టని ఆకే లేదు" అన్నట్లుగా నాయన ముట్టని, చేయని పనులే లేవు. నాయన ఇంకొకరి చేతుల క్రింద పనులను చేయటమే కాదు స్వతహాగా నూరారు మందికి పనులను కల్పించాడు. ఎక్కువగా విద్యాభ్యాసాన్ని పొందకపోయినా, తన చురుకుబుద్ధి నుంచే నిరీక్షకూ మీరిన ఆస్తి సంపాదించి పొలం –తోట అనే కృషిలోనూ జమైయ్యారు. బీడీల కంట్ర్యాక్టర్‌తనం, అంగడి, ఇటుక వ్యాపారం... ఇలాగున అనేక వ్యాపారాలలో చేతిని నిలిపారు. వ్యవసాయం వ్యాపారం వాటి జోరులో కూడా సంతానానికి శిక్షణ

ఇప్పించేందుకు ఆసక్తిని పొందియున్నారు. అయితే, నాకు తప్పితే మిగిలినోళ్ళకు చదువులు తలకెక్కలేదు.

చేతినిండా కాసులున్న కారణమో, నోరు ఒకింత జోరు అన్నందువలనో ఊర్లోని మసీదుకు అధ్యక్షుడై నాయన ఆ కార్యంలోనూ ఘనతనే పొందారు. అలాగున నాయన తన సమకాలీనులలో ఆశ్చర్యాన్ని కలిగించేవారు.

"మీ నాయన మన మసీదుకు అధ్యక్షుడిగా, వ్యవసాయం, యాపారంలో పేరు పొందుతాడు అని మేము ఊహించనేలేదు. ఎందుకంటే, మీ నాయన బాల్యంలో అతి భయస్తుడు"అని నాయన బాల్యస్నేహితుడు నాకు చెప్పింది గుర్తుకు రాసాగింది.

నాయనకు కోపం ముక్కుమీద ఉండేది. పిల్లలు ఆటల్ని ఆడుతూ కనబడితే ఆయనకు సహించదు. వాళ్ళు ఎవరి పిల్లలైనా కానీ నాయన వెనకాముందు చూడకనే నాలుగు దెబ్బల్ని వేస్తుండేవారు. "మా పిల్లల్ని మీరు ఎందుకు కొట్టున్నారు?" అని ఆ పిల్లల్ని సాకినోళ్ళు అడిగింది లేదు. వారంతా ఎందుకు అట్లా మౌనం వహించేవారు అనేది నాకు ఇప్పటికీ అర్థం అవ్వటం లేదు కదా!

అంతోటి ఘనమైన నాయన, కొన్నిసార్లు 'ఉళ్ళాల'లోని బీడీకంపెని బ్రాంచ్‌కి వెళ్ళి తిరిగివచ్చేటప్పుడు పలావ్ పార్సెళ్ళను తెచ్చి మాకు ఇస్తుండేవారు. మంచిగా తినండి అని చెపుతుండేవారు. మేము కడుపారా తిని త్రేపుతుండేవాళ్ళం. ప్రక్కింటి పోరగాళ్ళకు పలావ్ చూపిస్తూ, వాళ్ళలో ఆశెల్ని పుట్టించేవాళ్ళం. అది నాయన కళ్ళలో పడితే బెత్తం విరిగేటట్లుగా కొట్టటమే గాకుండా మరుసటి రోజు అటువంటి పలావ్ పాకెట్లనే తెచ్చి మాముందే ఆ పోరగాళ్ళను కూర్చోబెట్టి తినిపించేవారు. "బీద పోరగాళ్ళలో ఆశెల్ని పుట్టిస్తారా" అని అంటూ మమ్మల్ని గేలి పట్టించేవారు.మా తప్పుల్ని మేమే గ్రహించి దిద్దుకొనేటట్లుగా చేస్తుండేవారు నాయన.

నాయనకు కురాన్ చదివేది వచ్చేదికాదు. అయితే నమాజు చేస్తుండేవారు. ఉపవాసం చేస్తుండేవారు. మసీదుకు అధ్యక్షుడిగా ఉన్నందుచేత నమాజు, ఉపవాసంను చేస్తుండొచ్చని మేము భావిస్తుండేవాళ్ళం. అయితే, మసీదుకు అధ్యక్షపదవిని వదిలిన అనంతరం నమాజును ఉపవాసంను నాయన శ్రద్ధతోనే చేసేవారు. నాయనకు కురాన్ చదవటం రాకపోయినా, అమ్మ కురానును చదువుతుంటే శ్రద్ధగా వింటుండేవారు. మమ్మల్నీ కురానును పఠించండి అని వత్తిడి చేసేవారు. నమాజు అయిన తర్వాత మేమంతా అమ్మ దగ్గర కూర్చొని కురాను చదవాలి. లేకపోతే తిండిని పెట్టకుండా కట్టడ్ని చేసేవారు.



అయితే అమ్మ, నాయన కళ్ళను తప్పించి పళ్ళాలలో అన్నాన్ని వడ్డించి, దాచిపెట్టేది. మేము మధ్యరాత్రిలో మేల్కొని, దొంగలు లాగ తిండిని తింటుండేవాళ్ళం.

మేము అంటే, ఎనిమిది మంది పిల్లలం పెరిగి పెద్దైయ్యాము. అక్కలకు పెళ్ళిళ్ళు అయినవి. అన్నలు, తమ్ముళ్ళకు చదువులు అబ్బలేదు. అందుచేత నాయన ప్రారంభించిన వ్యాపారంను, వ్యవసాయంను ఒక్కొక్కళ్ళు తమలో తామే పంచుకొని, వాటి జవాబ్దారీలను నిర్వహిస్తుండేవారు. అయితే, అన్నిట్లోనూ అంతిమ విచారం నాయనదే అయ్యి ఉండేది.

నాయన చేసినంత జోరుదారును మేము చేసేది సాధ్యమా? అని నన్ను నేను ప్రశ్నించుకొనేటోడ్ని. ఒకటో, రెండో తరగతుల్ని చదివిన నాయన పెద్ద అంగడ్ని ప్రారంభించారు. కా గుణింతాలు, అక్షరాల సహాయంతో సామాన్ల పట్టీని తయారుచేసుకొని, లెక్కగిక్క రాస్తుండేవారు. క్యా... క అక్షరాలనుంచే కొనుక్కొని వెళ్ళినవారి అప్పుల పట్టీని పెద్ద చేదతాడుగా దుకాణంలో పెట్టేవారు. వాటన్నిట్నీ చూసినప్పుడు నా శరీరం కుతకుతలాడేది. నాయన ఎంత కష్టపడో ఈ ఆస్తిని సంపాదించారు. ఈ సామానుల్ని అప్పుగా కొనుక్కొని వెళ్ళినోళ్ళు ధర్మానికి అప్పు దొరుకుతుంది అన్నట్లుగా తింటున్నారు కదా! నిజంగా వాళ్ళలో డబ్బుల్ని ఇచ్చేందుకు లేవా? లేక వంచించే ఉద్దేశ్యమా అనేది తెల్వక నేను గందరగోళం పొందేటోడ్ని.

"పిల్లలందరూ సగంలోనే చదువుల్ని నిలిపేసారు... నువ్వైనా బ్యాంక్ మేనేజర్ లేకపోతే స్కూల్ మేష్టారు గానో అవుతావు కదా?" అంటూ నాయన అప్పుడప్పుడు నన్ను అడుగుతుండేవారు. ఆ అడిగేది ఒత్తిడిగానే ఉంటుండేది.అయితే, నాకు ఆ రెండు పదవులలో ఆసక్తి ఉండేది కాదు.

"ఏమిటి? గుర్తైందా?" అంటూ నాయన మరొకసారి అడిగేవారు. నేను "హ్హూం" అనేవాడ్ని. అలాగున "హ్హూం అంటే చాలదు. కురాన్ ముట్టుకొని చెప్పు" అంటూ నాయన ఒత్తిడ్ని చేసేవారు. నాకు మున్ముందు ఏమి అవ్వాలో అనే స్పష్ట కల్పన ఉండేదికాదు. అంతేగాకుండా బ్యాంక్ మరియు పాఠశాలలోని ఉద్యోగాల మీద ఆసక్తే ఉండేది కాదు.

పవిత్రమాసంలోని ఉపవాస దినాలలో వ్రత ఆచరణలో ఇతరుల కళ్ళను తప్పించి నీటిని తాగేవాడ్ని. దీన్ని ఎలాగునో తెల్సుకొన్న నాయన ఇకముందు అలాగునే చేస్తే, వాగులో ముంచి శవాన్ని చేస్తాను అని బెదిరించేవారు. నీళ్ళు అంటే నాకు చచ్చేభయం. చదువుకని వాగులో ఉన్న పుట్టి(పడవ) ఎక్కి, దాని అంచులు అటు ఇటు వాలినవి అని

భావిస్తే నాకాళ్ళు, చేతులూ గజగజ వణికేవి. నాకు బాల్యంలో నాయన మీద ఒకింత కోపం ఎక్కువ అయ్యింది ఈ జలగండం అనే భయంతోనే కారణమైయుండొచ్చు.

కొన్నిసార్లు మేము చేసే మంచి పనులు కూడా నాయనకు చెడుగా కనబడుతుండేవి. మొన్న మా ఊర్లోని బషీర్ బర్రెల్ని దొంగిలించి పట్టుబడ్డాడు. పేపర్లో కూడా ఫోటో వచ్చింది. ఇంకొకడైన మెహరూఫ్ అనేటోడు, ఎవర్నో కొట్టి జైలుపాలైయ్యాడు. మేము అటువంటి పాడుపనుల్ని చేసేటోళ్ళం కాదు. ఒకవేళ అటువంటి వాట్ని చేస్తే ఈ తండ్రి మమ్మల్ని ఏమి చేసేవాడో? ఇతరుల లాగ మేము డబ్బును దుందువెచ్చంగా (దుబారాగా) ఖర్చు చేసేది లేదు. అయితే, పెద్దవాళ్ళంగా మారుతుంటే నాయన మాకు మోటుమనిషిగా కనబడసాగారు. నాయన మమ్మల్ని ప్రీతిస్తున్నాడా లేక ద్వేషిస్తున్నాడా అనేది తెల్వక గందరగోళంతో ఉండేవాళ్ళం.

అన్నలకు పెళ్ళిళ్ళు అయినవి. పిల్లలూ కలిగారు. నేను కలాశాల విద్యను ముగించి ప్రైవేట్ సంస్థలో ఉద్యోగినైనాను. అదొక రోజు నేను ఊరికి వెళ్ళాను.

మొదటిసారి జీతం దొరికిన సంభ్రమంలో అమ్మకు బుర్ఖా, నాయనకు ఒక పైజమా, చెల్లికి చుడీదార్, అన్నల పిల్లలకని తీపి మరియు కారంతో చేసిన వాట్ని కొనుక్కొని వెళ్ళాను.

"ఎంత జీతం దొరుకుతది?"అంటూ నాయన అడిగారు.

నాకెందుకో జీతం మొత్తం చెప్పేందుకు మనస్సు ఒప్పుకోలేదు. అందుచేత మిన్నకుండిపోయాను.

నాయన మరలా అడిగారు. నేను మాట్లాడలేదు.

"ఏమిటి మాట్లాడుటలేదు... నౌకరి దొరికింది అనే అహంకారమా?"

"ఈ ప్రశ్నను మీరు అడగకుండా ఉండాల్సింది" మొదటిసారిగా నేను నాయనకు ఎదురు పలికాను.

"బద్మాష్... నిన్ను చదివించింది ఎదురు జవాబును ఇవ్వటానికనా? బ్యాంక్‌లోనో, స్కూల్‌లోనో నౌకరీకి చేరేబదులు ఏదో పాడుబడిన కచేరిలో చచ్చేందుకు పనికి కుదిరావు కదా?" అంటూ రంకెలు వేసారు.

నాకు బాధ, అవమానం జతజతగా అయినవి. నేను ఈ ఇంటికి వచ్చేది ఇష్టంగాకపోతే చెప్పండి అని అరిచా.



నాకు మరలా అక్కడ నిలిచేందుకు కుదరలేదు. తక్షణం ఆ ఇంటి నుంచి బయటకు వచ్చా. అమ్మ విలపిస్తూనే ఉంది. ఆమెను సమాధానపరిచే మనస్సును చేసుకోలేదు.

"పోనీ... ఎక్కడికి పోతాడు" నాయన అంటున్నది వినిపించింది.

మరలా నేను ఇంటివైపు కాలు పెట్టలేదు. నాయన, అమ్మ సహితం ఇంట్లోని వాళ్ళు ఎలాగున్నారని చూసే ప్రయత్నాన్ని చేయలేదు. నేను కోపగించుకొని వచ్చినందుకు అమ్మ ఒకదినం భోజనమే చేయలేదట. నేను కొనిచ్చిన బట్టను నాయన ధరించనే లేదట. మూడు సంవత్సరాల వరకూ నేను ఇంటితో సంబంధాన్ని పెట్టుకోలేదు. మొదట పనిచేసే సంస్థను వదిలి వేరే సంస్థలో చేరిన మీదట ఇంట్లోవాళ్ళకు నన్ను చూసి, మాట్లాడేది అవలేదు. ఎందుకో చెల్లెలైన నసీమా జ్ఞాపకం నన్ను తొలచసాగింది. ప్రక్కనున్న ఇంటికి ఫోన్‌చేసి, చెల్లితో మాట్లాడసాగా. కొన్నిరోజుల తర్వాత అమ్మకూడా మాటలకు దొరుకుతుండేది. అయితే నాయన, అన్నలు, అక్కలు, తమ్ముళ్ళ కళ్ళనుండి నేను దూరంగానే ఉన్నాను. అయినా, నా తోడబుట్టినోళ్ళు అప్పుడప్పుడు నన్ను జ్ఞాపకం చేసుకొంటున్నారట. ఇప్పుడు నాయన కూడా జ్ఞాపకం చేసుకొంటున్నారట. "ఎక్కడికి పోయాడో... ఏమైయ్యాడో...." అని కలవరిస్తున్నారట. అయితే, ఏ కారణంకైనా నేను సంపర్కంలో ఉన్నదాన్ని నసీమా నాయనతో చెప్పలేదు. ఒకవేళ నేను ఇక్కడున్న సంగతి గుర్తైతే మరలా నీతో మాట్లాడేది లేదు అని నేను మొదటే తాకీతు చేసా. అందువలన అమ్మ, చెల్లి అంతటి బాధనూ మౌనంగానే మింగారు.

వెళ్తున్న బస్ ఒక్కసారిగా నిలిచింది. డ్రైవర్ గభాల్నే బ్రేక్ వేసాడు. బస్‌కు అడ్డంగా వచ్చిన బర్రె బస్ క్రింద పడింది. బస్ డ్రైవర్ ముస్లిం. అక్కడే ఉన్న యువకుల గుంపు, నువ్వు కావాలనే అలాగున చేసావు అనే ఆరోపాల్ని మోపి డ్రైవర్ను కొట్టసాగారు. ప్రయాణికులైన మాలో ఎవరికీ ఏమి చేయాలో అనేది తోచలేదు. దూరంలో నిలిచిన పోలీస్ అంతా ముగిసిన మీదట వచ్చి చక్కదిద్దేదాన్ని చేయసాగాడు.

నేను వాస్తవంలోకి వచ్చా. ఘటన నడిచిన స్థలం గురుతును తెల్సుకొనేందుకు ప్రయత్నించా. మూడు,నాలుగు అంగడ్ల బోర్డుల మీద దృష్టిని పెట్టా. ఎప్పుడో చూసిన, చదివిన గుర్తులు మరలా నాకు జ్ఞాపకంలోకి రాసాగాయి. 'ఓహ్.... ఇక్కడ్నుంచి ఒకట్రెండు స్టాప్‌ల తర్వాత నా ఊరు వస్తది అనేది తెలిసి బస్ నుంచి దిగేందుకు సిద్దమైయ్యాను.

"మలార్... మలార్... ఎవరైనా దిగాలంటే దిగండి" అంటూ కండక్టర్ కేక పెట్టుంటే నేను దిగా. బస్ దుమ్ము రేపుతూ వెళ్ళింది. చుట్టూ చూసా.... ఒకట్రెండు కాంక్రీట్ కట్టడాలు కనబడినవి. అంగడ్ల సంఖ్య కూడా పెరిగినట్లుంది.

పరిచయస్తులు ఉన్నారా అని అటు ఇటు చూసా. ఎవరూ కనబడలేదు. బిరబిరా అడుగుల్ని వేయసాగా. ఇంటికి చేరుతుంటే ప్రాంగణంలో జనం గుంపుగా కనబడసాగారు. అగర్‌బత్తి, సాంబ్రాణిల నుంచి వస్తున్న పరిమళం ముక్కు పుటాలకు తగిలింది. అప్పటికే నేను, నాయన స్థితిమీద ఖచ్చితం చేసుకొన్నా. నేను ప్రాంగణంలోకి వెళ్తుంటే ఎంతోమంది నన్ను గుర్తుపట్టనేలేదు. అపరాధి స్థానంలో ఉన్నోడిలాగ నేను తల తగ్గించుకొని, ఇంట్లోకి అడుగుల్ని వేసేందుకు ప్రయత్నించా. అంతలో ఎవరో ఒకడు "అదెవరు షరీఫ్ కదా?" అంటూ చెపుతుంది విన్పించింది. నేను మెడ త్రిప్పాను. ఆ వ్యక్తి గుర్తే దొరకలేదు. అయినా అతను నా దగ్గరకు వచ్చాడు. "రా... రా..." అంటూ దారి చేస్తూ నన్ను లోనికి తీసుకెళ్ళాడు.

పుట్టి, ఆడి, పరిగెడ్తూ పెరిగిన మాదే అయిన ఇంట్లో నేను పరాయివాడ్ని అనే భావం కలగసాగింది. భూమి తన నోటిని తెరిచి నన్ను మింగకూడదా అనేది అన్పించసాగింది. నేను ఈ ఇంట్లో ఒక సదస్యుడ్ని. ఇక్కడే పుట్టి పెరిగాను. ఇక్కడే ఆడాను, పడ్డాను. అమ్మకున్న కాలి అందెలకు చేతుల్ని వేసి నేను పెద్దోడ్నైతే ఇటువంటివే వెండికడియాల్ని కొని కానుకగా ఇస్తాను అన్న మాటలు గుర్తుకు రాసాగావి. అయితే, ఈ ఇంట్లో నేను పెరిగాను అని చెప్పుకొనేందుకు నాకు ఏమి గుర్తులూ దొరకట్లేదు ఇప్పుడు. ఒకే ఒక గుడ్డ పీలిక సహితం నాది అనేది ఇక్కడ ఇప్పుడు ఏమి లేవు కదా!

నాయన నిత్రాణంగా నిద్రిస్తున్నారు. అమ్మ, అక్కలు, చెల్లి, అన్నలు, తమ్ముళ్ళు, సంబంధీకులు, ఆప్తులు ఇలాగున మయ్యత్ (పార్థివ శరీరం) దగ్గర కూర్చుని రోదిస్తున్నారు. కొంతమంది అల్లాహును స్మరిస్తున్నారు.

నాయన శవమైయ్యారు అని భావించేందుకు నాకు సాధ్యం గావట్లేదు. నేను వారి ముఖాన్ని తదేక చిత్తంతో ధిట్టించి చూడసాగా. ఎనిమిది తొమ్మిది సంవత్సరాల ఆ కోపం అక్కడ కనబడలేదు. ముఖం ప్రఫుల్లతతో ఉంది. ఒకసారి లేచి నాతో మాట్లాడకూడదా? వారి చేతుల్ని, కాళ్ళను పట్టుకొని క్షమాదానం కోరుకొంటాను కదా? అనేదాన్ని ఆశించసాగాను నేను.

నేను శవం కాళ్ళ అంచులకు వచ్చి కూర్చున్నాను. అప్పటివరకూ మౌనంగా ఉన్న అమ్మ, అక్కలు, అన్నలు మెల్లగా నా దగ్గరకొచ్చి భుజాన్ని ముట్టారు. నా కన్నీళ్ళను తుడిచారు.



"నాయన తరుపున నువ్వైనా క్షమించు అమ్మా... నా అంతటి పాపి వేరే ఎవరూ లేరు. నాయన నాకు నాయనే.... మా హితం కోసం వారు ఎంతటి త్యాగాల్ని చేసారో. వారి కోపం, నా హఠం నుంచి తొమ్మిది సంవత్సరాలు వారి ముఖాన్నే చూడలేదు. నాయనా అంటూ పిలవనే లేదు కదా..." నేను ఏడుస్తూనే ఉన్నా.

ఎవరో ఒకతను వచ్చి "నువ్వే ఇలాగున శోకిస్తే ఎలా? అటుచూడు, ఉస్తాద్ వచ్చాడు" అంటూ నా ఏడుపుకు బ్రేక్ వేసాడు.

జనం గుంపు గుంపుగా వచ్చి శవాన్ని చూసి వెళ్తున్నారు. గుణగానం చేస్తున్నారు. "షరీఫ్ అనే ఒక కొడుకు వీరికి ఉన్నారు కదా... అతనొచ్చాడా?" అంటూ ఎవరో ఒకాయన అడుగుతున్నాడు. బహుశః ప్రక్కఊరి వాడైయుండొచ్చు అని గ్రహించి ఊరకుండిపోయాను.

మసీదుకు చెందిన కబరస్తాన్‌కు శవపెట్టెను తీసుకెళ్ళి ధపనం చేసారు. నేను నా కళ్ళనే నమ్మలేకున్నా. ధపన కార్యం ముగిసిన మీదట, అక్కడ చేరినోళ్ళంతా చెదిరారు. నేను అక్కడే ఉత్తిగనే కూర్చున్నా. మనసారా అరిచా. క్షమించు తండ్రీ అంటూ అరిచా. నా బాల్య స్నేహితుడైన నౌషాద్ ఒకింత దూరంలోనే కూర్చుని నన్నే చూస్తున్నాడు. ఏడ్చి.... ఏడ్చి... కళ్లు ఎర్రబడిన వాట్ని చూసి నా దగ్గరకు వచ్చి "షరీఫ్ నువ్వే ఇట్లా చేస్తే ఎలా? పుట్టుక ఆకస్మికం. చావు నిశ్చితం అనేది నీకు తెల్వదా? ఏదో ఒకరోజున మనమంతా మయ్యత్ అవుతాము కదా... దాన్ని తప్పించేది ఎవరికీ సాధ్యం కాదు" అంటూ చెప్పసాగాడు.

నేను లేచి ఇంటిముఖం పట్టాను. నౌషాద్ కూడా నన్నే వెంబడిస్తున్నాడు. అమ్మ అప్పటికే దేవుడి గదిలో కూర్చొని ఉంది. కన్నీరు కార్చుతూ కురాన్‌ను పఠించేది వినిపించసాగింది.

నేను స్వతహాగా అనేకమంది మృత్యువుల్ని ఎంతో దగ్గర్నుంచి చూచా. కొన్నిసార్లు ఏడ్చా. అయితే, మృత్యువు ఇంత గాఢంగా బాధను ఇచ్చేది, ఈ దేహమే మనది కానిది అని అన్పించింది నాయన చనిపోయిన పిదప మాత్రమే. నాయనే లేని ఆ ఇల్లు నాకు శూన్యంగా కన్పించసాగింది. ఆయన వాడిన వస్తువులు, తొడిగిన బట్టలు మమ్మల్ని చూసి అణుచుతున్నట్లుగా ఉంది. మా ఇంట్లో సంభవించిన మొదటి మరణం కూడా నాయనదే అయ్యింది. అదెంతగా కష్టపడి కట్టించిన ఆ ఇల్లు, ఎంతో కష్టంతో సాకిన పెళ్ళాం- బిడ్డల్నీ వదిలి నాయన కానరాని లోకానికి వెళ్ళిపోయారు కదా!

మూడు రోజులు జారినవి. ఎంతటి బాధను కూడా అల్లాహు మూడు దినాలు తర్వాత దూరం చేస్తారట. మా ఇంట్లోని వాతావరణంలో కొంచం మార్పు కనబడింది. అక్కలు వాళ్ళ వాళ్ళ ఇళ్ళకు వెళ్ళారు. అన్నలు, తమ్ముళ్ళు నాయన అప్పగించిన జవాబ్దారీలను మరలా నిర్వహించుకోసాగారు. చెల్లి అమ్మకు శుశ్రూషను చేయటంలో లీనమైంది.

నాకు ఏమి చేయాలి అనేది తెల్వలేదు. నన్ను తప్పితే మిగిలినోళ్ళందరికి నాయన ఒకొక జవాబ్దారీలను పంచారు. నన్ను నా పాటికే వదిలారు. ఇప్పుడు నాకు ఏకాకి అనుభవం, శూన్యతనం బాధించసాగింది. సహోద్యోగిని దూరవాణి మూలకంగా సంపర్కించా. ఇంట్లోని వస్తుస్థితిని వివరించి ఒకట్రెండు రోజుల తర్వాత పనిలో హాజరౌతాను అని చెప్పి మనస్సును తేలిక చేసుకొన్నా.

మరలా శూన్యభావం కొరకసాగింది. ఏదో ఒక పనిని చేయాలనిపించింది. చదివేందుకు ప్రయత్నించా. అయితే, కుదరటం లేదు. చెల్లి ఇంటిని శుభ్రపరుస్తుంది. నేను చెల్లితో జతకట్టా.

మొదలు గదిలో పైనున్న మచ్చును శుభ్రం చేద్దామని మచ్చు ఎక్కాను. ఇంట్లో నాలుగు మూలలలో జడల కుప్పలు ఉన్నవి. అక్కడక్కడ అదేంటో కురాన్‌లో వ్రాసిన రాగిరేకులు కనిపించాయి. వాటినన్నిట్నీ అలాగునే ఉంచి, మిగతా భాగాన్ని శుభ్రం చేయసాగా. కట్టెల్ని, కుండల్ని, పాతసామానును ఒక ప్రక్కన రాశిగా పడేసాను.

గోనెసంచుల రాశిలో ఒక ట్రంక్‌పెట్టె కన్పించింది. ఈ పెట్టెలో ఏమి ఉండొచ్చో అనే కుతూహలం తక్షణం నాలో కలిగింది. నాయన జ్ఞాపకాలు ఈ పెట్టెలో ఉండొచ్చు అనే భ్రమ నాలో కలిగింది.

"దీని తాళం ఎవరి దగ్గరుంది?"

"తాళాల గుత్తి అమ్మ దగ్గరే ఉంది..." చెల్లి జవాబిచ్చింది.

"అడిగి తీసుకురా"

"అదంతా రాత్రివేళ చేద్దాంలే... అన్నలు లేరుకదా" చెల్లికి నా మీద సంశయం వచ్చి ఉండొచ్చు.

అయితే, మా మాటలు అమ్మ చెవిలో పడినట్లైంది. "ఇదిగో తాళాల గుత్తి. పెట్టెను తెరిచేందుకు అన్నలు, తమ్ముళ్ళు ఎందుకు?" అంటూ చెల్లిని పిలిచి తాళాలగుత్తిని ఇచ్చింది.



"అన్నా... ఈ పెట్టెను తర్వాత తెరుద్దాము. లేకపోతే శుభ్రం చేసేపని బాకి పడుతది" అని నసీమా చెపుతుంటే, సరేలే అంటూ నేను శుభ్రం చేసే పనిలో సహకరించసాగాను.

సుమారుగా నాలుగు గంటల కన్నా అధికంగానే ఇంటిని శుభ్ర పరిచాము.

"భోజనం చేద్దాం... తర్వాత పెట్టెను తెరుద్దాం" నసీమా అనసాగింది.

"కుదర్దు... నేను ఇప్పుడే పెట్టెను తెరవాలి" అని దృఢంగా చెప్పాను.

అలాగనే పైనున్న మచ్చు నుంచి పెట్టెను దించి, తాళం తీసా. ఒకొక వస్తువును తీస్తూ, బయటకు వేయసాగా. పాతకాలంలోని దాఖలా పత్రాలు ఎన్నో ఉన్నవి. చేతితో ముట్టుకొనేటప్పటికే పుడి పుడి అయి రాలిపోసాగాయి. ఎంతోకాలంనాటి అగ్గిపెట్టె, తపాలా బిళ్ళలు, గుండు సూదులు, గోలీలు, ఆడుకొనే బొమ్మలు, పాతకాలంలోని తాళాల చైను, ప్లాస్టిక్ ముక్కలు ఇత్యాది వస్తువుల నడుమ చనిపోయిన క్రిమికీటకాల అస్తిపంజరాలు కనబడసాగాయి.

ఈ పెట్టెను తెరిచి ఎన్ని సంవత్సరాలు అయినవో? దీన్లో ఉన్న వస్తువుల లెక్కలే దొరకట్లేదు. తనకు దొరికిన వాటన్నిట్నీ నాయన ఈ పెట్టెలో కుక్కాడేమోనని భావిస్తూ, మరింతగా వస్తువుల్ని వెలికితీస్తుంటే, నాయనకు చెందిన ఒకపాత ఫోటో కన్పించింది.

ఛీ....నేనెంత మూర్ఖుడ్ని. నాకే చెందిన పలు భంగిమలలో ఫోటోలను తీయించుకొని భద్రంగా ఉంచుకోగా, జ్ఞాపకం కోసమైనా నాయనకు చెందిన ఒకే ఒక ఫోటోను తీయించుకోకుండానే ఉన్న మూర్ఖత్వం నాలో కలిగి బాధ చెందాను.

ఆ పెట్టెలో బయటపడిన నాయన ఫోటో పూర్తిగా మసకబారి పోయింది. చేతిలో పెట్టుకొనేదే కష్టమైంది. ఫోటో వెనుక నమూదించిన కాల ప్రకారం సరిసుమారు 35 సంవత్సరాల వెనకే ఈ ఫోటో తీయబడినట్లుంది.

నాయన జ్ఞాపకం కోసం నాకున్నది ఈ ఫోటో మాత్రమే. అందుచేత ఈ ఫోటోను జాగ్రత్తగా కాపాడేందుకు నిశ్చయించుకొన్నా. అయినా, ఇంట్లో వాళ్ళకు చూపించకుండా ఉండేందుకు సాధ్యం కాలేదు. అందరూ జాగ్రత్తలతోనే చూసారు. వారి కళ్ళ నుంచి నీరు రాసాగింది.

ఊరును వదిలి వచ్చేటప్పుడు మనస్సు బరువైంది. నెలకొకసారైనా రా... తండ్రీ అంటూ అమ్మ విన్నవించుకొంది. పక్షం కొకసారి వస్తాను అమ్మా.... అనే భరోసాను చేసి, చెల్లి చేతిలో నాయనకు చెందిన పెట్టె తాళం గుత్తిని ఇచ్చి నగరానికి ముట్టాను.

నగరంకు చేరిన వెంటనే ఫోటో ల్యాబ్‌కు వెళ్ళి నాయన పాత ఫోటోను ఇచ్చి ఎన్‌లార్జ్ చేపించా. ఐదారు కాపీలను తీయించా. ఒకదానికి ప్రేమ్ కట్టించా.

మరుసటిరోజు ఒకట్రెండు దినపత్రికలలో తండ్రి పేరుతో ఫోటోను "మృతస్మరణార్థం సమాజుకు విన్నపం" అనే శీర్షికను ఇచ్చి, భార్యా మరియు సంతానం అనే ఉల్లేఖనంతో నాయన విధివశం అయిన దాన్ని పదిమందికి తెలియజేసేందుకు ప్రయత్నాన్ని చేసా. ఆ ప్రకటనను చూసి ఎంతమంది చదివారో అనేది నాకైతే తెల్వదు.

"షరీఫ్.... ఆత్మకు చావులేదు. మరణానంతరం జీవం ఇంకొకరీతిలో ఉంటదని అంటారు కదా. అందుకు ఈ ఫోటోనే సాక్షి. చూడు, ఈ పత్రికలో ఎంతమంది విధివశమైంది అనే సమాచారం ఉంది కదా... వీళ్ళు జీవించియున్నప్పుడు, వీరికి ఒక ఫోటోను వేయించి ఖుషీపడే జాణతనం, ఆ వ్యక్తి భార్యకుగాని, సంతానంకుగాని, సంబంధీకులకు గాని లేదు కదా? ఇప్పుడు చూడు, నేముందు కాదు నేనేముందు... అన్నట్లుగా ఫోటోను వేసి ఖుషి పడుతున్నారు కదా! అయితే, మృత్యువుకు వశమైన ఆ జీవికి" అనే మాటను సగంలోనే నిలిపేసి నన్నే పిలిపిలి కళ్ళతో చూసిన స్నేహితుడైన షఫీక్ గుర్తు కొచ్చాడు.

"అవును కదా.... నాయన జీవించియున్నప్పుడే జన్మదినం అనే గుర్తుతో ఈ ఫోటోను వేయించియుంటే, నాయన అదెంతగా ఖుషీ పొంది యుండేవారో? అయితే, నాయన జన్మదినం ఖచ్చితంగా ఆయనకే గుర్తులేనందుచేత నాకు గుర్తు ఎట్లాగున అవుతది. అంతకూ నాయన వద్ద ఇటువంటి పెట్టె ఒకటుంది అనేది నాకైనా ఎట్లాగున గుర్తు అయ్యేది?" నేను యోచనలోనే మునిగా.

రెండువారాల తర్వాత ఇంటికెళ్ళా. నాయన లేని ఇల్లు మరలా శూన్యంగానే కనబడసాగింది. మొదటి జీతం నుండి కొన్న పైజామా అలాగునే ఉంది. నాయన దాన్ని ఒకసారైనా తొడిగియుంటే నేనెంతగా ఖుషిపడేవాడినో కదా!

నేను ఇంటికి వచ్చినందుకు అమ్మ సంతోషపడింది. "మీ నాయన ఉన్నప్పుడు, ఇలాగున వస్తుంటే.... " అనే మాటల్ని మాట్లాడసాగింది.

"అమ్మా... అంతటిదాన్ని గుర్తుకు తెచ్చి మరలా బాధను కలిగించేది వద్దు. చూడు, నాయన ఫోటోను పెద్దదిగా చేయించి, ఎంతో అందంగా ఫ్రేమ్ కట్టించి తెచ్చాను. మొన్న పత్రికలో కూడా ప్రకటనను వేయించి సమాజ్‌కని విన్నపాన్ని చేసింది చెప్తూ పత్రికను



చూపించా. అమ్మ ఆ ఫోటోను తదేకచిత్తంతో చూడసాగింది. నేను అమ్మ ముఖంలోని ప్రసన్న భావాల్ని చదవసాగా. అక్కలు, అన్నలూ, తమ్ముళ్ళ కళ్ళలో నీరు ఆటను ఆడసాగింది. ఒక ఫోటోను చెల్లి చేతిలో పెట్టి, నాయన ట్రంకు పెట్టెలో భద్రంగా ఉండనీ అని సూచించా.

బయట మేఘాలు ముసిరినవి. క్షణాలు జారుతుంటే, చల్లగా వర్షం కురవసాగింది. నాకు నాయన జ్ఞాపకాలు గుర్తుకొచ్చి మనస్సు ధరణీమాత చల్లబడినట్లుగా భాసమైంది.

(మూలభాష : కన్నడభాష

రచన చేసినవారు : హంఝ మలార్‌గారు

లిపేలేని బ్యారి భాషకు చెందిన వారు హంఝ మలార్‌గారు. తుళు, కన్నడ మరియు ఉర్దు భాషలనుంచి పుట్టినదే బ్యారి భాష. ఈ బ్యారి భాషను మాట్లాడేవారు దక్షిణ కన్నడ జిల్లాలోని మహమ్మదీయ మతంకు చెందినవారుగా పరిగణించబడుతున్నారు. 12/08/ 2007.)

❁ ❁ ❁

# డాక్టర్ శ్రీదొరకప్పగారు

**తం**గళూరు బస్టాండులో ఎవరైనా దిగితే డాక్టర్: శ్రీదొరకప్పగారి ఇంటి అడ్రస్ ఈ రకంగా దొరుకుతది. ఇంటి నెంబరు 419+1; జ్ఞానవిల్లా; ఎడబిడంగిపుర; మైన్‌రోడ్డు, తంగళూరు అని ఈ అడ్రస్సును చూపించే మార్గసూచికలు కనబడుతవి. రోడ్డు బారుకు అక్కడక్కడ ఉంచిన బాణం చిహ్నాలు మిమ్మల్ని దొరకప్పగారి ఇంటికి తీసుకెళ్తవి.

ఈ దొరకప్పగారు ఏరకం మనిషి? ఆయన ఉద్యోగం ఎటువంటిది అనేది చుట్టుపక్కలోళ్ళకు ఖచ్చితంగా తెల్వదు. ఆయనపేరు ముందు డాక్టర్ అని ఉండటం వలన డాక్టర్ అనో, ఆదివారం నల్లకోటును వేసుకొని తిరగటం వలన లాయర్ అనో, 'గ్రామసింహ' అనే నాలుగు పేజీల పేపర్‌ను ఆయనకు ఇష్టం అయినప్పుడు ప్రింట్ చేయించి, చేతిలో పెట్టుకొని తిరుగుతుండటం చేత పత్రికా యజమాననో లేక ఎడిటర్ అనో, ఒకసారి శ్రమతా పార్టీ అధ్యక్ష దబ్బేగౌడ దగ్గర, ఇంకొకసారి జె.బి.పి. నాయక మన్మథకుమార్, మరొకసారి రెడిరామయ్య జతగా, ఇంకొకసారి రోబాట్ కృష్ణ దగ్గర ఫైల్ భద్రంగా పట్టుకొని తిరగటం చూసినోళ్ళు ఈయన్ని పవర్ బ్రోకరేమోనని నానా విధాలుగా అనుమానంతో భావించుకొనేవాళ్ళు. ఇతనికి కన్నడం సరిగా రాదు. అందుచేత 'గ్రామసింహ' (కుక్క) అంటే సింహమేనని తప్పుగా అర్థం చేసుకొని సింహ ముఖాన్నే పేపర్ ముఖపుట మీద లోగోగా వేసుకొన్నాడు.

బాల్యం నుండి ఆయనలో తక్కువతనం (inferiority complex), అసూయ, అనుమానం, అసహాయకత వీటన్నిటిని నింపుకొని పెరగటం చేత విలక్షణ వ్యక్తిగా రూపుదాల్చాడు. అవన్నీ ఆయనలో ఉన్నాసరే వ్యవహారంలో మాత్రం మంచి ఘటికుడు. దబ్బేగౌడ దొరికినప్పుడు రైతురాజ్యం రావాలి అనేవాడు. రెడిరామయ్య దొరికితే మీరు రాష్ట్రంలోని జనసంఖ్య ఆధారంగా మూడోశక్తిగా ఉన్న కులానికి చెందినవారు. మీ నాయకత్వం లోనే రాష్ట్రపాలన జరగాలి అని ఆయన్ని మాటలతో పైకెత్తేవాడు. మీ నాయకత్వం మూలాన బి.సి.జనం ముందు ముందుకు ఎగబ్రాకుతారు అని ఆకాశానికి ఎత్తి ఆయన్ని ఉబ్బించి తబ్బిబ్బు చేసేవాడు. మన్మథకుమార్ ఒక్కరే ఉన్నప్పుడు, నేనూ సంఘంలోనే ఉండేవాడ్ని అని హృదయానికి అడ్డంగా చెయ్యిపెట్టి "నమస్తే వందే భారతి"



అంటూ పాటకు రాగం శ్రుతి చేసేవాడు. దానితోనే ఆపకుండా "ఎమర్జెన్సీ"లో నేను కూడా జైల్లో ఉన్నాను అని కొసరు రాగం చేసేవాడు. నిజం చెప్పాలి అంటే ఈయన ఏదో దారిలో నడుచుకొంటూ వెళ్తున్నప్పుడు రెండు జాతిగుర్రాలు మైథునక్రీడలో మునిగి ఉండటం, వాటి సుఖసంతోషాన్ని సహించుకోటానికి ఈయనగారి మనస్సు ఒప్పుకోకపోవటం వలన వాటి మర్మాంగాల్ని కొడవలితో గాయం చేయటం, అది చూసిన ప్రాణి దయాసంఘ కార్యకర్తలు ప్రతిఘటన చేయటం వలన పోలీసోళ్ళు ఇతడ్ని 1975 జూన్ 27వ తారీఖున బంధించారు. ఎమర్జెన్సీని వ్యతిరేకించిన వాళ్ళందరూ అరెస్ట్ అవ్వటం, వాళ్ళందర్నీ జైల్లో పెట్టే ఆత్రంలో ఈయన్ని అదే వ్యానుకి దొబ్బటం వలన ఎమర్జెన్సీ వీరుడయ్యాడు.

ఇతను రీల్‌ను చుట్టటంలో, ఇంకొకళ్ళను ఆకాశంకు ఎత్తటంలో ఎంత నిపుణుడు అని తెలుసుకోవాలి అంటే మైనార్టీ లీడర్ ఖుషన్‌బోగ్ దొరికినప్పుడు "మా అమ్మ ఉర్దు మాట్లాడుతది. ఆమె ఉర్దూలోనే చదివింది. మా అవ్వ ఇంటి వెనకాలే మసీదు ఉండేది. ముస్లిం పండుగలు ఉన్నప్పుడల్లా మా అవ్వ ఇంటి నుంచే మొదటిపూజ, కానుకలు ప్రారంభమయ్యేవి. నేనూ అంతే. ఎన్నోసార్లు రంజాన్ మాసంలో ఉపవాసం చేసినోడ్ని. మా అవ్వ, మా అమ్మను చూసింతర్వాత మా అమ్మ ముస్లింకు పుట్టిందా అనే అనుమానం నాలో ఉండేది. మా అవ్వ అప్పుడప్పుడు అంటుండేది. 'దానే దానేమే ఖానేవాలా కె నామ్ లిఖాహై' (ప్రతి అన్నం మెతుకుమీద దాన్ని తినేవాళ్ళ పేరు రాసి ఉంటది) అని ఆమె చెప్పింది ఎంతో సత్యం కదా. ఇప్పుడు మీతో నేను సహభోజనం చేస్తున్నాను అని అనుకొనేవాడినా. అంతా ఆ పైవాడి లీల. సెక్యులర్‌గా మాట్లాడితే ఆ ఖాకి నిక్కర్ గాళ్ళకు ఏమి తెలుస్తది మహమ్మదీయుల సాధక బాధకాలు. నాకు తెలుసు. ఓల్డ్‌సిటి ముస్లిం పిల్లల్ని చూస్తే కడుపు తరుక్కుపోతది. చిన్న వయస్సులోనే సైకిల్‌షాప్, గారేజీల్లో పనిచేసేవాళ్ళని చూసి అయ్యో అని విలవిలలాడేవాడ్ని. మీరేమైనా ముస్లిం జనానికి రిసర్వేషన్ కావాలి అని పోరాటంను చేస్తే నేను దానిని బలపరుస్తా" అని చెక్క భజన చేసేవాడు.

దళితనాయకుడైన కెంచస్వామితో అప్పుడప్పుడు మందుపార్టీకి జత కట్టేవాడు. మందు తలకెక్కినట్లుగా నటిస్తూ "వేల సంవత్సరాల్నించీ మీ వాళ్ళకు చేసిన ద్రోహంకు నేను ప్రాయశ్చిత్తం చేసుకోవాలంటే మీరు ఎమ్.ఎల్.ఏ.గానో, మంత్రో, ముఖ్యమంత్రో అయితే కనీసం కారు డ్రైవర్‌గానో, ఆఫీసు జవానుగానో నన్ను పెట్టుకోండి'' అని కుంగిపోతున్నట్లుగా నటించేవాడు. అమాయకుడైన కెంచస్వామి కన్‌ఫ్యూజన్ మరియు

గాబరితో "మీ పేరు చూస్తుంటే ఈ రకంగా ఉంది... మీ మాటల్లో నేను బ్రాహ్మణుడని అంటున్నారు" అని అడిగితే దానికి దొరకప్పగారు పెద్ద కథే మొదలుపెట్టేవాడు. నేను బ్రాహ్మణుడే అయ్యినా సెక్యులర్ అని అనిపించుకోటానికి పేరును ఈ రకంగా మార్పు చేసుకొన్నాను. అంతెందుకు నా కొడుక్కి 'అంబుగాంబ' అని పేరు పెట్టా అని చెప్తుంటే కెంచస్వామి భిత్తరపోయి 'అంబుగాంబ' అంటే ఏమిటి అని అడిగాడు. అంబేద్కర్, బుద్ధ, గాంధి, బసవ పేర్ల సంక్షిప్త రూపం అనే వివరణ ఇచ్చాడు. దానికి కెంచస్వామి తమాషాగా "పైగంబర్, మండేలా" అని పేర్లు పెడితే బాగుండేది కదా అని అంటుంటే, నిజమే... నిజమే నారెండో కొడుకు ఉంటే ఈ పేర్ల సంక్షిప్తనామం పెట్టా అని అన్నాడు. నేను గొడ్డుకూర, పంది మాంసం తింటాను. నాకు జాతి ముఖ్యం కాదు. మనుషత్వం ముఖ్యం. నా భార్య శాకాహారి. నేను ఆవిడకు నేను తినేదాన్నే తిను అని ఫోర్స్ చేయను. ఆమె ఇంట్లో మాంసం వండదు. అందుచేత నా కొడుక్కీ మాంసాహారం ఇష్టం కలగలా. అప్పుడప్పుడు తమాషాకు మా ఆవిడ్ని "మీ నాన్న శ్యామభట్టు వచ్చారు. పెద్ద కూర చెయ్యి" అనేవాడ్ని. ఈ మూలకంగా కెంచస్వామి తనని బ్రాహ్మణుడు అని అనుకోవాలి అనే ప్లాన్ దొరకప్పగారిది. కెంచస్వామికి దొరకప్ప గారి నిజ జాతిమీద అనుమానపు అలలు అప్పుడప్పుడు ఎగెసి పడ్తుండేవి. చూడటానికి ఇంత కర్రిగా ఉండే మీరు బ్రాహ్మణులు అని అంటే ఎట్లా సాధ్యం అనే ప్రశ్న ఆయన ముందుండేది.

దొరకప్పగారు నిజంగా బ్రాహ్మణుడు కాదు. బ్రాహ్మణ అమ్మాయిని బెదిరించి పెళ్ళి చేసుకోవటం వలన బ్రాహ్మణుడిలాగ ఫోజు కొట్టటం మొదలుపెట్టాడు. కులాంతర వివాహం వలన కుల నాశనం జరుగుతది. కుల నిర్మూలనకు ఈ రీతిగా నేను పెళ్ళి చేసుకొన్నాను అని చెప్పుకొనేవాడు. అంతర్‌జాతి వివాహమే చేసుకోవాలి అనుకొంటే మీ కన్నా తక్కువ జాతి అమ్మాయిని ఎందుకు చేసుకోలేదు అని ఎవరైనా ప్రశ్నెలు వేస్తే రపీమని "మీరంతా వేస్టుజనం. మన జనమంతా బ్రాహ్మణ కన్యల్ని చేసుకొంటూ పోతే ముమ్ముందు బ్రాహ్మణ జాతి కన్యలే వాళ్ళకు (బ్రాహ్మణులకు) దొరకనట్లవుతది. అప్పుడు బ్రాహ్మణ యువకులు అనివార్యంగా మన పిల్లల్నే చేసుకోటం మొదలుపెట్తారు. అందుమూలంగా కుల నిర్మూలనం జరుగుతది" అనే కొత్త థియరీని తన జనంకు చెప్పేవాడు. కేవలం ఎమ్.ఎల్.సి. అవ్వాలి అనే కోరికతో ఇటువంటివన్నీ సృష్టించుకొనేవాడు.

నా మాజి దోస్తి అని చెప్పుకొనే 'రంభారాయ్కర్' ఎమ్.పి. అయినప్పుడు ఇతనిలో ఎమ్.ఎల్.సి. అవ్వాలి అనే కోరిక బలంగా పెరిగిపోయింది. దానికొక ఉపాయం పన్నాడు. బాబణ్ణతో జతకట్టి హరిజన, గిరిజన, క్రైస్తవ, ముస్లిం మరియు బి.సి.ల సమావేశం



నడిపాడు. సభ, సమావేశం అని చెప్పి చందాలు వసూలు చేసాడు. జమ అయిన కోటి రూపాయల్నించి ఆరులక్షలు ఖర్చుపెట్టి మిగిలిన దాన్ని తన్న ఖాతాకు జమచేసాడు. సభ, సమావేశంకు వచ్చినోళ్ళెవరికి దొరకప్పగారి మర్మం అర్థంగాలేదు. ఇతనికి అర్థం (money) లోని మహదర్థం అర్థమైంది. సభ, సమావేశంలోని విశేషాల్ని మరుదినం పేపరోళ్ళు బాగా ప్రచురించటం, ఇతని ఫోటో, భాషణ అచ్చయ్యేటప్పటికి మనోడు ఆనందసాగరంలో తేలిపోయాడు.

ఇది ఇలాగుండగా విధానపరిషత్‌కు ఒక స్థానం ఖాళి అవ్వటం చూసి దబ్బేగౌడ, రెడిరామయ్య, మన్మథకుమార్, ఖుషన్ భోగ్, రోబాట్ కృష్ణ మరియు తన జాతికే చేరిన డిప్యూటీ స్పీకర్ మొదలైనోళ్ళు ఇంతకుముందు తన గురించి ఇచ్చిన సిఫారసు పత్రాల్ని పట్టుకొని ముఖ్యమంత్రి ధర్మణ్ణకు పరమాత్ముడైన లంభోదరం దగ్గరకు దౌడాయించాడు. పత్రకర్త కోటా, జాతికోటా, జిల్లాకోటా, లాయర్ల తరుపున మొదలైన తన ప్లస్ పాయింట్లను ఆయనకు వివరించి ఇదే నా మొదటి – చివరి ప్రయత్నం. మీరు కాదు కూడదు అని అనకుండా సి.యమ్. దగ్గరకు తీసుకొని వెళ్ళండి అని ప్రాధేయపడ్డాడు. అతని గోల పడ్లేక లంభోదరం గారు మనోడ్ని సి.యమ్. దగ్గరకు తీసుకెళ్ళాడు. సి.యమ్‌ను చూడగానే దొరకప్పగారు రోమాంచనం చెందారు. తన జీవితం సార్థకమైంది అనే విధంగా తదేక చిత్తంతో చూసాడు. సప్పుడు కలగనట్లుగా చప్పట్లతో విశిష్ట భంగిమతో నమస్కరించాడు. అప్పుడు లంభోదరం సి.ఎమ్.తో ఈయన దొరకప్పగారు అని చెప్తుంటే ఇతను బ్యాగ్‌లోంచి ఒక పుస్తకం తీసి సి.ఎమ్ చేతిలో పెట్టాడు. ఇది చూసి సి.ఎమ్ "మీరు పుస్తకాల్ని రచిస్తారా" అని అడిగాడు. "ఈ పుస్తకం నా విజిటింగ్ కార్డ్స్ మరియూ నా గురించి చెప్తది" అని నమ్రతతో చెప్పాడు. ఆ పుస్తకంలో మనోడు "అనేక సంఘ సంస్థలకు ప్రెసిడెంట్ అనో, గౌరవాధ్యక్షుడనో, పోషకుడనో, స్థాపకుడనో" అని తెలిపింది. అంత పుస్తకాన్ని చూసేటప్పటికి దానిలోని పేజీలను తిరగేసేటప్పటికి సి.ఎమ్.గారికి అలుపేసింది. మీ బయోడేటా ఇవ్వండి. హైకమాండ్‌కు పంపిస్తాను. ఇక వెళ్ళండి. నమస్కారం అని చెప్పి ఇంకెవరితోనో మాట్లాడటం మొదలు పెట్టారు మన సి.ఎమ్.గారు. దీనితో ఇతనికి నిరాశ కలిగింది. వేరే దారి లేక లంభోదరంతో కల్సి బయటకి వచ్చేసాడు. ఏమైనా సరే ఎమ్.ఎల్.సి. అవ్వాల్సిందే అనే హఠంతో వివిధ సంస్థ, సంఘాల్నించి పత్రికాగోష్ఠులు పెట్టించి సి.ఎమ్. మీద ఒత్తిడి కలుగజేసాడు. ఇది ఇట్లా ఉంటే ఎవరో గిట్టని వాళ్ళు ఈయన మీద సి.ఎమ్. దగ్గర పితూరి చేసారు. ఇంకెవరో ఎమ్.ఎల్.సి. అనే అధికారిక ప్రకటన ఢిల్లీనుంచి వచ్చింది. ఇంతవరకూ సి.ఎమ్.ను ధర్మరాయ అని పొగిడే మనోడు

ఇప్పుడు సి.ఎమ్ అంటేనే మండిపడుతున్నాడు. ఆయన ధర్మణ్ణ గాదు అధర్మణ్ణ అని కనబడ్డోళ్ళందరి దగ్గర తిట్టటం మొదలుపెట్టాడు.

కథకు ఇప్పుడు కొన్ని ప్రశ్నెలు పుట్టున్నవి. దొరకప్పగారు తన ఇంటి విలాసంకు మార్గ సూచికలను ఎందుకు పెట్టాడు? ఈయన పేరు చివర్న 'గారు' అని ఎందుకు చేర్చుకొన్నాడు? డాక్టర్ అని ఉన్నా శ్రీ అని ప్రక్కన ఎందుకు ఉంచుకొన్నాడు? అతను ఏపని చేసి పైకి వచ్చాడు?

దొరకప్పగారు ఏదో వెనుకటి కాలంలో కాసులిచ్చో, కాపి కొట్టో ఎల్.ఎల్.బి. అయ్యాడు. కానూన్ డిగ్రీని పొందిన తర్వాత ఏదో ఆఫీసులో చేరి, అప్పో సప్పో జేసి ఒక నల్లకోటు కుట్టించుకొన్నాడు. సీనియర్ నెలకు రెండొందలు ఇస్తుండటం వలన మనోడు ఆ నౌకరీకి గుడ్‌బై చెప్పి ఎవర్నుంచో సహాయం పొంది, బ్రాంది (గాంధి) నగరంలో నాలుగు అడుగుల పొడవు, మూడడుగుల వెడల్పు ఉన్న ఆఫీసును తెరిచాడు. ఆఫీసును పెట్టి, సంవత్సరమైనా గిరాకీలు తగల్లేదు. అందుచేత అదే ఆఫీసులో 'గ్రామసింహ' అనే పేపర్ని ప్రారంభించాడు. ఎక్కడైనా సరే సర్వాంతర్యామి లాగ ప్రత్యక్షమయ్యేవాడు. కొత్త కొత్త జనం పరిచయం అవ్వటం మొదలైంది. కొత్తోళ్ళు చిక్కితే నేను లాయర్, జర్నలిస్ట్, సోషల్ వర్కర్ అని పళ్ళు ఇకిలించేవాడు. రోజులు గడిచే కొద్దీ ఈయన వ్యవహార జాణతనం విస్తరించసాగింది. ఇంటి నిర్మాణానికి అనుమతి, విద్యుత్ సంపర్కం, ట్రాన్స్‌ఫర్లు, భూమి రిజిస్ట్రేషన్లు, ఇట్లా నానారకాల పనులకు దొరకప్ప ఇన్‌ఫ్లుయెన్స్ మూలంగా పనులు చెకచెకా నడిచేయి. దాంతో పెద్ద బ్రోకర్‌గా ఎదిగిపోయాడు. రేకులషెడ్ బదులుగా పెద్ద బంగళా, స్కూటర్ బదులు పెద్దకారు, ఇంట్లో ఖరీదైన ఫర్నీచర్‌తో ఆఫీసు తయారయ్యాయి. వ్యవహారం పెరిగింది. తంగళూరు రాష్ట్రానికి రాజధాని అవ్వటం చేత గ్రామాల్నుంచి జనం ఆపని, ఈపని అని దొరకప్ప గార్ని వెతుక్కుంటూ వచ్చేవాళ్ళు. ఒకసారి జిల్లా కలెక్టర్ ఆఫీసు దగ్గర ఓ పల్లెటూరి ఆసామి దొరకప్పగారు ఎక్కడ దొరుకుతారు అని దొరకప్పగారినే అడిగాడు. అప్పుడు దొరకప్పగార్కి జ్ఞానోదయం అయ్యి బస్టాండ్ దగ్గర తన ఇంటి అడ్రసును గోడల మీద రాయించి, తన ఇంటి దాకా బాణాల గుర్తులను కరెంట్ స్తంభాలికి వేళ్ళాడదీయించాడు. ఇంటిముందు ఆసుపత్రి, హోటల్‌కు రాపించినట్లుగా పెద్ద బోర్డ్ రాపించి హోర్డింగ్ మాదిరిగా దాన్ని ఇంటి ముందు పెట్టించాడు.

కలెక్టర్ గారి ఆఫీసులో ఉండే పెద్ద గుమాస్తా "ఈయన దొరకప్ప, ఈయనకి చెప్పితే మా సార్ దగ్గర పనైపోతది" అని గిరాకీదారునితో చెప్పటం విన్నాడు. ఆ మాటల్ని



వినగానే మనోడు సప్పబడ్డాడు. తన పేరును దొరకప్పగారు అనే బదులు కేవలం దొరకప్ప అని చెప్పటం వలన కలత చెందాడు,. అన్నీ దొరకపుచ్చుకోవటంలో హుషారైన మన దొరకప్పగారు జీవితంలో ఏదో వెలితి ఉంది అన్నట్లుగా బాధపడ్డాడు. తన పేరులో గారు ఉండేదాన్ని గౌరవ సూచకంగా భావించుకొన్నాడేమో ఆ క్లర్క్. ఇదే జనం ముందు దొరక అనో దొక్కా అనో పిలిస్తే అప్పుడేగతి అని ఆలోచించి తక్షణం బస్స్టాండ్ నుంచి తన ఇంటి వరకు ఉన్న బోర్డ్, మార్గసూచికల్లోని పేరులో చివర్న గారు అని, ఆరంభంలో శ్రీ అని రాపించి నిట్టూర్పులు వదిలాడు. ఈ మూలంగానైనా జనం శ్రీదొరకప్పగారు అని అంటారని ఆయనకి అన్పించింది. నగరసంస్థ తనకి ఇచ్చిన ఇంటినెంబరు 420 అవటం వలన అడ్రస్సులో దాన్ని రాస్తే ఫోర్‌ట్వెంటి అని తనను పిలుస్తారేమో అనుకొని దానికి బదులుగా డిఫరెంట్‌గా కనబడ్తది అని 419+1 అని రాపించాడు. ఇంటికి ఒక పేరుంటే బాగుంటది గదా అని తన మిత్రుడు బాబణ్ణ సలహా ఇవ్వటం వలన జ్ఞాన విల్లా అని అతను చెప్పటం వలన జ్ఞాన మరియు విల్లా నడుమ అంతరం ఉంటది అని తెలుసుకోకుండా ఆత్రంతో జ్ఞాన విల్లా అనేదాన్ని ఏకపదంగా ఇంటికి పేరుగా రాయించాడు.

జీవితంలో ఎమ్.ఎల్.సి. అయ్యేది సాధ్యం గాదు అని మనోడు గ్రహించుకొని తన పేపర్ ద్వారా తన స్టేటస్‌ను పెంచుకోటానికి రచనలు మొదలుపెట్టాడు. తను రాసినదాన్ని కనబడ్డోళ్ళందరికి చదివి విన్పించసాగాడు. ఈయన స్వోత్కర్షకు ఎవరూ దొరకనప్పుడు తన స్నేహితులకు సూర్యోదయానికి ముందే ఫోనుచేసి తాను లేటెస్ట్‌గా ఏమి రాసాను అని సోది మొదలుపెట్టేవాడు. ఇతని టెలిఫోన్ పురాణం ఎట్లా ఉందంటే, ఆ ఫోన్ వినేవాళ్ళు 'ఔనా...అలాగా... సరె సరె' అనే ప్రతిక్రియను వాళ్ళు చూపించకపోయినా మొదట్నుంచి చివరి అక్షరం దాకా ఊపిరి పీల్చుకోకుండా చదివేవాడు. దొరకప్పగారి వీక్‌నెస్ తెల్సుకొన్న బాబణ్ణ అతడ్నుంచి ఫోన్ వచ్చిందంటే "హలో" అని మొదటిరెండు వాక్యాల్ని విని రిసీవర్‌ను పక్కకు పెట్టి స్నానానికి వెళ్ళేవాడు. ఇంకా ఫోన్‌లో దొరకప్పగారి మాటలు వస్తుంటే ఆహా... బాగుంది అనేదాన్ని అభ్యాసం చేసుకొన్నాడు.

ఇట్లా బతుకుబండి నడుస్తుంటే ఖ్యాత "దంబాయ" కవి కుళ్ళయ్యగారు దొరకప్పగారు ఒకసారి ముఖాముఖి అయ్యారు. దొరకప్పగారికి అయిన నష్టం, ఆయనలోని కాంక్ష, ప్రతిభ, ఇంకేదో సాధించాలి అనే తపన ఇవన్నిటిని అర్థం చేసుకొన్న కుళ్ళయ్యగారు "దొరకప్పగారు మీరెందుకు పి.హెచ్.డి. చేయకూడదు" అని గంభీర స్వరంతో కుచేష్ట చేసిందే తడవుగా నేను ఎమ్.ఏ. గిమ్మే చేయలేదు గదా అని నిరాశతో పలికాడు దొరకప్ప.

దానికి కుళ్ళయ్యగారు “మీ లాయర్ డిగ్రీయే సరిపోతది. ఇప్పుడు డాక్టరేట్ చేయాలంటే పెద్దగా శ్రమపడనవసరం లేదు. ఆటోరిక్షాల వెనుక, అంకుల్ ఆఫీసుల్లో, ఆంటీల బ్యూటీపార్లర్ల దగ్గర, ప్రేయసి దొరికినప్పుడు గోరుముద్దల్ని తినిపించిన అమ్మను మరవటం ఇటువంటి అనేక వైవిధ్యభరితమైన విషయాల్నుంచే నేను ఒకదాన్ని స్వీకరించి రీసెర్చి చేసి పి.హెచ్‌డి. పొందాను. మీరు కూడ ఏదో ప్రేరణం ఇచ్చే ఒక విషయాన్ని స్వీకరించి డాక్టరేట్ చెయ్యండి” అని చెప్పాడు.

మనోడు కుళ్ళయ్యగార్కి థాంక్స్ చెప్పి ఇంటిముఖం పట్టాడు. తలనిండా డాక్టరేట్ ప్రబంధాలే. గ్రామీణ అభివృద్ధి, అరణ్యనాశనం, ఆఫీసుల్లో లంచావతారం ఇట్లా అనేక విషయాలు ఆయన మదిలో మెరిసినవి. అయితే వీటన్నిటి మీద ఇప్పటికే ఎవరెవరో పరిశోధన చేస్తూ ఉంటారు అనే అనుమానం ఆయనలో పుట్టింది. ఇట్లా అనుకొంటుంటే ఆయనకు తను సిటిబస్‌లలో ప్రయాణించిన ఆనాటి అనుభవాలు మదిలో కలిగాయి. బస్ రష్‌గా ఉన్నప్పుడు యువతుల వెనకాలే చేరి వాళ్ళకు తన శరీరాల్ని తాకించి తాను పొందిన భావ సుఖాన్ని, పక్కన కూర్చొన్న యువతి తొడల మధ్య చేయిపెట్టి ఆమె నుంచి ముఖానికి మంగళారతిని పొందిన అనుభవం, “మీరేంటండి untouchability practice చేస్తున్నారు... నేను స్త్రీ పురుష సమానత్వం కోసం మీ ప్రక్కన ఖాళీగా ఉంటే కూర్చొన్నాను” అని ఆ యువతిని దబాయించటం గుర్తుకు వచ్చినవి. “సిటిబస్ ప్రయాణం లో కష్టసుఖాలు” అనే దాని మీద రీసెర్చి చెయ్యచ్చు అనే నిర్ణయానికి వచ్చాడు దొరకప్పగారు.

కుళ్ళయ్యగారికి ఫోన్ చేసి “మీరే నా గైడ్‌గా ఉండండి” అని ఒప్పించి ‘పంపా’ విశ్వవిద్యాలయంలో తన పేరును రిజిస్టర్ చేయించుకొన్నాడు. భార్యకు నీటుగా అలంకరణ చేపించి కుళ్ళయ్యగారి ఇంటికి అప్పుడప్పుడూ తనతో తీసుకొని వెళ్ళేవాడు. కుళ్ళయ్యగారు యూనివర్శిటీ క్యాంపస్‌నుంచి ఇంటికి చేరే బదులు దొరకప్పగారి ఇంట్లోనే ఉండటం మొదలుపెట్టాడు. రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు గిర్రున తిరిగి మూడు సంవత్సరాలు గతించినవి. అదేమి మాయ నడిచిందో ప్రబంధ ప్రసవం అయ్యింది. దొరకప్పగారి భార్యకూ కుళ్ళయ్యగారి మార్గదర్శన పుణ్యాన ఇంకొక బిడ్డకూ తల్లైంది.

ఒక శుభదినాన దొరకప్పగారు డాక్టరేటును పొందిన అధీకృత పత్రం ఆయన చేతికి అందింది. పత్రికల్లో ఫోటో సమేతంగా ఈ వార్త ప్రచురితమైంది. దొరకప్పగారు సంతోషాన్ని ఆపుకోలేక శయన మందిరంలోని నిలువుటద్దం ముందు నిలబడి తన



ప్రతిబింబాన్ని అనేక కోణాల్లోంచి చూసుకొని తనలో తనే మురిసిపోయాడు. తను ఇంటినుంచి బయటకి వస్తే దారి బారుకూ జనం అడుగడుక్కూ తనకు వందనాలు అర్పిస్తారు. వాళ్ళకి ప్రతినమస్కారం తన చేతుల్నించి ఆటోమ్యాటిక్‌గా చేసే విధాన్ని అద్దంలో ప్రాక్టీసు చేస్తూ తనలో తనే నవ్వుకోసాగాడు.

దొరకప్పగారు ఇంటినుంచి బయటికి కాలు బెట్టిన తరువాత అయ్యింది వేరొకటి. దారిలో పోతున్న వారు ఎవరూ దొరకప్పగారి గురించి తల చెడగొట్టుకోవటం లేదు. దారిలో తమకు ఎదురైన పరిచితుల్ని పరస్పర నమస్కారాలతో సంభాషించుకొంటూ పోతున్నారు. అందరి మెళ్ళో ఐ.డి.కార్డులు వేళ్ళాడుతున్నాయి. వాళ్ళ మాదిరిగానే తను కూడా ఉండాలి అని ఇంటికి తిరిగివెళ్ళి, ఇంట్లోకి చేరబోతుండగా ఎదురింటి ముందున్న డా.(శ్రీమతి) తారాదేవి, గైనకాలజిస్ట్ బోర్డ్ ఉండటం చూచాడు. తక్షణం ఇంట్లోకి వెళ్ళి తానే స్వయంగా పైంటర్ మాదిరిగా నల్లరంగుతో డా. అంటే ఢాకు అనే అర్థం వస్తది గదా అని భావించి పూర్తిగా డాక్టర్. శ్రీ.దొరకప్పగారు అని రాసాడు. ఈ విధంగా నేమ్‌ప్లేట్ ఇంటికి పెట్టించాడు. ఐ.డి.కార్డ్‌లో డాక్టర్.శ్రీ.దొరకప్పగారు అని రాయించి మెళ్ళో వేలాడేసుకొన్నాడు.

ఇట్లా బతుకు జట్కాబండి నడుస్తున్నా, డాక్టరేట్ అయ్యినా మనోడికి తృప్తి కలగలేదు. స్నేహితుడైన బాబణ్ణకు ఫోన్‌చెయ్యగా, అతను ఎప్పటిలాగానే ఫోన్ పక్కకు పెట్టి స్నానానికి వెళ్ళాడు. స్నానం ముగించి వచ్చినా ఇంకా దొరకప్పగారి నుంచి ధ్వని వినిపిస్తుండటం వలన “ఎట్లాగూ డాక్టరేట్ అయ్యావు. అయినా నీ స్టేటస్ పెరగాలి అంటే నువ్వు ‘పిం.ప.’ ప్రశస్తి పొందాలి. దానికోసం నువ్వు మహాకవి అవ్వాలి. అట్లా అవ్వాలి అంటే మహాభారతాన్వేషణం అనే కృతిని రచించాలి” అని తమాషాతో చెప్పినదాన్ని విన్న మనోడు గంభీరమైన స్వరంతో మంచి ఐడియా ఇచ్చావు. థాంక్స్ చెప్తున్నా అని ఫోన్ పెట్టేసి మహాకవి అయ్యే తపనలో జుట్టు పీక్కుంటూ కుళ్ళయ్యగారికి ఫోన్‌చేయటానికి ఉద్యుక్తుడయ్యాడు. ఇప్పుడు కుళ్ళయ్యగారి తనువూ, మనవూ దొరకప్పగారింట్లోనే ఉండటానికి మరొక అవకాశం దొరికింది.

(కన్నడంలో 20/11/2005, టి.కె.త్యాగరాజ్ గారు రచించిన “డా.శ్రీదొరకప్పనవర్” అనే కథను తెలుగులోకి అనువదించాను.

| | |
|---|---|
| దబ్బేగౌడ | – దేవెగౌడ (మాజిప్రధాని) |
| మన్మథకుమార్ | – బిజెపి నాయకుడైన అనంతకుమార్ |
| రెడి రామయ్య | – శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష నాయకుడి హోదాలో పనిచేస్తున్న వ్యక్తి సిద్ధరామయ్య. |
| రోబాట్ కృష్ణ | – హైటెక్ సి.ఎమ్.గా పేరుగాంచిన ఎస్.ఎం.కృష్ణ |
| ఖుషన్‌బోగ్ | – రోషన్‌బేగ్ మాజీ హోమ్ మినిష్టర్; ప్రస్తుతం కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ. |
| బింభానాయ్కర్ | – రంభా నాయ్కర్ మాజి రాజ్యసభ ఎం.పి, కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళ. |
| ధర్మణ్ణ | – ధరంసింగ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుతం బీదర్ నుంచి కాంగ్రెస్ ఎం.పి.గా ఎన్నికైయ్యారు. |
| లంభోదరం | – కేంద్ర ప్రభుత్వంలో ప్రస్తుతం కార్మిక శాఖామంత్రిగా పనిచేస్తున్న మల్లికార్జున ఖర్గే |
| తంగళూరు | – బెంగళూరు |
| దంబాయకవి | – బండాయకవి (బండాయ అనే కన్నడపదానికి అర్థం విప్లవం అనే మాట తెలుగులో ఉంటది) |
| పంపా విశ్వవిద్యాలయం | – హంపి విశ్వవిద్యాలయం |
| పిం.పా. ప్రశస్తి | – కన్నడంలో ఆదికవి అయిన పంపకవి పేరుమీద స్థాపించబడిన పం.పా.ప్రశస్తి పురస్కారం.) |

❀ ❀ ❀

# ఉపశమనం (రిలీఫ్)

వెలిగించిన ముంబత్తి (క్యాండెల్) కాంతులు గదిలో కొద్దికొద్దిగా ప్రసరిస్తూ, పెద్ద మొత్తంలో కాంతిని వెదజల్లే సమయానికి, తెల్లవారుఝాములోని వెలుతురు రాసాగింది. "చూడు మిత్రమా, ఎంత వెలుతురో, ఈ గదిలో! నూరు కాండిల్ బల్బ్‌ను వెలిగించినా ఇంతగా వెలుతురు రాదుకదా" అని అన్నాడు రాణా. "గది చిన్నది కదా – అందుకనే. పెద్దగదికి ఎక్కువ వెలుగులు కావాలి... చిన్న గదికి చిన్నదిగా వెలుతురు –" మూలలో ఉన్న రాతి అరుగునే మంచంగా మలచబడిన ఆ స్థానం నుంచి లేచిన విశ్వం చెప్పాడు. నాలుగు గోడల మధ్య ప్రసరించిన వెలుగు, పైనున్న కప్పుకు అల్లుకొన్న సాలెగూడుల నీడను ఒక చిత్రంగా ప్రసరింపజేసింది. రాతిగోడకు ఒరిగి కూర్చున్న రాణా, విశ్వం ముఖాన్ని చూస్తూ "నువ్వు నిద్రపోతున్నావేమో అని అనుకొన్నా" అని అన్నాడు. "అయినా ఏదో చెపుతున్నావు కదా?" అని విశ్వం అంటుంటే "అయ్యో నాలో నేనే ఏదో మాట్లాడుకొనేది అభ్యాసంగా మారింది. నిన్నో మొన్నో వచ్చినోడివి నువ్వు. ఇప్పటివరకూ మాట్లాడకుండా ఉండేది ఎట్లా కుదురుతది నాకు" అన్నాడు రాణా.

రాణా దగ్గర కూర్చున్న విశ్వం స్నేహితుడి భుజాలమీద చేతిని పెట్టి "అప్పుడే తెల్లారింది ఎందుకబ్బా? చీకట్లో ఉంటే మనలో ఆత్మముఖి భావనలతో ఎంతవో అయిన మాటలను మాట్లాడుకోవచ్చుకదా!" అని అన్నాడు. "అదంతా పచ్చి అబద్ధం... నీలో స్వార్థం ఉంది. రేపట్నుంచి నేను ఉండేదిలేదు.... ఈ ముంబత్తి నీకు నాలుగు రోజులకు సరిపడా ఉంటదిలే" అని అన్నాడు రాణా. అట్లా అనుకొంటూ పకపకగా నవ్వుకొన్నారు ఆ ఇద్దరు.

రాణాకు ఇదే చివరిరోజు. ఈ ఏడు సంవత్సరాలలో మనస్సులో ముద్రించిన అనేక విషయాలు ఉన్నవి. వాటిలో కూడా ఒక ముఖ్యవిషయాన్నే కార్యరూపంలోకి తెచ్చేందుకు రేపు ఉదయాన్నే పనిని ప్రారంభించాలి. గతించిన ఏడు సంవత్సరాలలో ఈ ఇరుకుగదిలో తనకోసం పరితపిస్తూ జీవితాన్నే ముడుపుగా పెట్టుకొని, తన దుఃఖాన్ని తనే దిగమింగుకొని చనిపోయిన అమ్మ ఆత్మశాంతికి ప్రతీకారాన్ని చేసేందుకు ప్లానులను గీసుకొన్నాడు. పోలీసుల బూటుకాళ్ళ తన్నుల్నించి అనుభవించిన హింస, రాగి ముద్దలలో కలగలిసిన చిన్నచిన్న రాళ్ళను తెలవకుండానే నకనకలాడే ఆకలి కడుపుతో

తిన్నప్పుడు కలుగుతుండే పంటి నెప్పులు, ప్రపంచానికి దూరంగా పగలు – రాత్రి తేడాల్నే మరచి సెల్‌లో గడిపిన ఏకాంతవాసం మూలాన పుట్టిన భీకర అనుభవం, వీటన్నిటినుంచి ఒక్కసారిగా విడుదలను పొంది వెలుతురును నింపుకొన్న బయట ప్రపంచంలో రాణా పరుగును పెట్టాలనుకొంటున్నాడు. తనలో తనే మాట్లాడుకొంటూ అలసిన అతనికి ఇప్పుడు మాటల అవసరం లేదు. జైలులోని కట్టడాలకు రాళ్ళను, మన్నును మోసింది మొదలు ఇతరత్రా అన్ని పనుల్ని చేసి అలిసిన అతనికి విడుదల అయిన తర్వాత ఏమి పనుల్ని చేయాలో అనే చింత లేదు. ఉన్న గురి ఒక్కటే– "ఆ న్యాయాధీశుడికి మరిచిపోలేని అఘాతంను కలిగించాలి. ఎలా చేయాలి?''– రాణా ఆ ప్రభాతవేళలోనే తీర్మానించుకోసాగాడు.

రాణా తల్లికి ఒక్కడే ఐన సంతానం. ముద్దుగా, మురిపెంగా పెంచబడ్తున్న కొడుకు. గారాబంగా ఒక్కడే అని పెంచబడినా చెడ్డోడిగా పెంచబడిందిలేదు. అయితే తనను కని, పెంచి, చదివించిన తల్లిమీద జనం అనుకొనే చెడుమాటలకు రోసిపోతుండేవాడు. అతని తల్లి అంతగా చెడ్డది కాదులే. అయితే కొడుకును వృద్ధించేందుకు ఆమె చెడు దారిని పట్టాల్సివచ్చింది. పుట్టింటోళ్ళ తోడు లేక చెడుదారినే జీవనమార్గంగా చేసుకొంది. చెడుదారిలో ఉన్నోళ్ళంతా చెడ్డోళ్ళేమి కాదులే. సమాజమట్టంలో ఆ దారి చెడ్డదిగా ఉండొచ్చు. అయితే తల్లికి కుమారుడి బతుకు ముందుకు సాగాలి కదా! ఆ చెడుదారిలో కూడా రాణా తల్లికి నియత్తు (నీతి సంహిత) ఉండేది. వళ్ళును అమ్ముకొనే ఆ యాపారంలో ఆమెకు ఒక నీతి పాఠం ఉండేది. అయితే కాలం అంతటిని భ్రష్టు పట్టించినట్లుగా ఒక రోజు జరిగింది ఇలాగున. మీసాలే చిగురించని శ్రీమంతుడి కొడుకు ఒకడు వచ్చాడామె చెంతకు. రాణా తల్లి రతికేళికి ఒప్పుకోలేదు. ఆ భ్రష్టుడు నోట్ల కట్టల్ని విసిరాడు. ఆమె లొంగలేదు. అత్యాచారానికి ప్రయత్నించాడు ఆ కామాంధుడు. తల్లి కేకల్ని విని వచ్చిన రాణా ఆ జులాయిని ఎత్తి విసిరాడు. వాడి తల ఆ గది గోడలకు తగిలి చచ్చాడు. కోర్టు రాణా హత్యను చేసాడని తీర్మానించుకొంది. రాణా తల్లి వృత్తే ఇరువురి మధ్యన లైంగికత్వం అనేది నిరూపణం అవ్వడం చేత స్త్రీ మీద జరిపిన అత్యాచారాన్ని ఆపేందుకు వెళ్ళి ఇలాగున అయ్యింది అనే రాణా వాదాన్ని న్యాయాధీశుడు ఒప్పుకోలేదు. రాణాకు ఏడుసంవత్సరాల కఠినశిక్ష విధించాడు. అందుచేత రాణా జైలులోని ఈ నాలుగు గోడల నడుమ గడిపాడు. ఇక్కడ బొద్దింకలు, నల్లులు, ఎలుకల నడుమ సహవాసం. మొదలు కొన్ని నెలలు ఒక్కడే ఏడుస్తూ కూలబడి ఉండేవాడు. తల్లి చనిపోయిన మీదట అంతర్‌ముఖి (తనలోతానే) అయ్యాడు. రానురాను పూర్తిగా అంతర్‌ముఖిగానే అయిపోసాగాడు.



సుమారుగా రెండు మూడు సంవత్సరాలు ఇలాగునే ఉన్నాడు. తర్వాత క్రమేణ తన బతుకుమీద ఆలోచన మొదలైంది. మరణదండన వేసియుంటే ఈ విధంగా ఆలోచన చేసే అగత్యమే ఉండేది కాదేమో? అయితే ఇక్కడ అనుభవిస్తున్న హింస అంతా ఒక రోజున నిలిచేపోతది. తను బయటపడుతాడు. తల్లేలేని, ఉద్యోగమే లేని ఈ ప్రపంచంలో తను బతకాలి కదా! జనంలో కలిసిపోవాలి. ఔను సంఘంతో కలిసేది మరచిపోరాదు. ఇలాగున ఆలోచిస్తూ ఎలుక, బొద్దింకల నడుమ రోజుల్ని గడిపేవాడు. ఒక ఎలుక అతనికి ఆప్తమిత్రుడిగా అయ్యింది. మొదట కొన్ని రోజులు రాణాకు నిద్రవచ్చినప్పుడో లేకపోతే అతని గమనం వేరేవైపుకు నిమగ్నం అయిఉన్నప్పుడో వస్తుండేది ఆ మూషికం. అతను అపాయకారి కాదు అని గుర్తు అయినప్పుడు, అతను రాగి ముద్దల్ని తినేటప్పుడు బుడిబుడిగా వస్తుండేది ఆ ఎలుక. తను తినేదాన్నే దానికి వేస్తుండేవాడు. నిధానంగా వంటిని నిమిరేటోడు. స్నేహం ఎంత మట్టం(లెవల్)లో వృద్ధి చెందిందంటే ఇద్దరూ చేరి ఆటలాడుకొనేంతగా వారిద్దరి మధ్య సఖ్యం పెరిగింది. రాత్రి ఏదో వేళలో ప్రక్కనే అతడి దుప్పటి మీదకు దూరి, అతడ్ని మేల్కొలిపి ఆటలకని పిలిచేది ఆ మూషికం. అయితే బొద్దింకలమీద మాత్రం అతనికి స్నేహం కలగలేదు. అది పాడుప్రాణి అని అన్పిస్తుండేది అతనికి. ఆ చిన్నగదిలో తప్పించుకొనే అవకాశం ఎంతగానో తక్కువగా ఉండటం చేత బొద్దింకలు అతని చేతికి చాల తొందరగానే దొరుకుతుండేవి. వాటిని పట్టుకొని ఇంటర్ స్టూడెంట్ సైన్సు ప్రాక్టీసులో డిసెక్షన్ చేసినట్లుగా వాటి అంగాంగాల్ని పీకి అవి విలవిల కొట్టుకొంటుంటే దాన్ని చూస్తూ సమయాన్ని గడిపేది అతనికి ఖుషీ కలిగించేది. కొన్నిసార్లు ఎలుక కూడా ఇతని ఆటను చూసేందుకు భాగస్తుడిగా పాలుపంచుకొనేది. అప్పుడతను ఆలోచిస్తుండేవాడు. తనకంటూ అనివార్యం ఈ నాలుగు గోడల మధ్యన ఉండేది. అయితే ఈ ఎలుకకు ఏమైంది? ఆరామంగా బయటకు పోయి తిరగొచ్చుకదా! ఈ గదిమీద దీనికెందుకు ఇంత వ్యామోహం? స్వాతంత్ర్యం అంటే ఎలుకలకు ఇంత మాత్రమేనా? తను ఇలాగున బయటకు పోవాలి అనుకొంటే – ఒకవేళ బయటకు పోతే? ఇప్పుడు తనకెవరని బయట ఉన్నారు? ఉన్న ఒక అమ్మ మట్టిలో కలిసింది కదా! కొడుకు కోసం పరితపించి, పరితపించి, తన వృద్ధికోసమని జీవాన్ని ముడిపెట్టిన అమ్మకు తను జైలుకు చేరిప్పుడు ఎంత అఘాతం కలిగిందో...

ఆలోచన ఈ దిక్కులో తిరిగినప్పుడు అతడి ఒళ్ళు సలసలా కాగిపోతుండేది. దీనికి కారణమైన వాళ్ళమీద మనస్సు నిప్పు కణికెల్ని కురిపిస్తుండేది. అదే ప్రజ్వలితమై తను చేసిన ఆ కృత్యాన్ని అర్థం చేసుకోవటంలో విఫలుడైన ఆ న్యాయాధీశుడ్ని హత్య

చేయాలనేంతగా రోషం ఉప్పొంగి వస్తుండేది రాణాకు. అయితే ఖండ ఖండాలుగా అతడ్ని చంపితే, ఆ జడ్జికి తన అమ్మ బాధ అనుభవానికి వస్తదా? అందుకే అతడి కొడుకును హత్య చేయాలి. అతడి కళ్ళెదురే అమ్మ అనుభవించిన బాధను చెప్పి అతను చచ్చేవరకూ కొడుకును పోగొట్టుకున్న బాధను అనుభవించేటట్లుగా తను ప్లాను వేయాలి. పుత్రశోకంతో అతను (జడ్జి) చచ్చేటట్లుగా తను కథను (హత్యను)నడిపించాలి. ఇట్లా తీర్మానాన్ని చేసుకొన్నాడు రాణా. అతడి రోషానికి బలి అవుతుండేవి బొద్దింకలు. చుట్టూ తిరుగుతుండే బొద్దింకలను న్యాయాధీశుడిగా పిలుస్తుండేవాడు రాణా. వాటిని పట్టుకొనేందుకని చీపురుకట్టలోంచి నాలుగైదు కొబ్బరి పుల్లల్ని ఉంచుకొనేవాడు తన దగ్గర. పుల్లలనుంచి తిరుగుతుండే బొద్దింకలను ఒత్తి పట్టుకొనేవాడు. వెమ్మటే వాటి అంగాల్ని చీల్చేవాడు. అప్పటికి బొద్దింకల కదలికలు నిలిచిపోయి, ఆ తర్వాత విలవిలా కొట్టుకొనేవి. దాన్ని చూసేది అతనికి ఖుషీగా ఉండేది. బొద్దింక తన కాళ్ళను నిస్సహాయంగా కదుపుతుంటే, న్యాయాధీశుడు లేవలేక, పడుకొనే పెన్నును ఆడించినట్లుగా ఊహించుకొనేవాడు. రెండు పుల్లలనుంచి వాటి వెనుకభాగం, ముందుభాగాన్ని ఒత్తిపట్టుకొని, మరొక రెండు పుల్లల్ని తీసుకొని వాటినుంచి ఆ బొద్దింకల మీసాల్ని పీకుతుండేవాడు. చేతులనుంచి ఎప్పుడూ బొద్దింకల్ని ముట్టుకొనేవాడు కాదు. రెండు పుల్లల్ని డాక్టర్లు ఉపయోగించే పోర్సిఫ్ మాదిరిగా చేసుకొని వాటి మీసాల్ని పీకి ఆనందపడుతుండేవాడు. మీసాల్ని పీకితే బొద్దింకలకు మానవుల చేతులూ, కాళ్ళను విరగగొట్టినట్లుగా ఆ రీతితో ఆ బాధ వాటికి ఉంటవి అనేది రాణాలోని లెక్క.

ఈ విధమైన వికృత జీవనాన్ని అతను గడుపుతున్నప్పుడు, అతని విడుదల తేది దగ్గర పడింది. అయితే అతడు తీవ్రంగా అస్వస్థుడైయ్యాడు మలేరియా జ్వరం మూలాన. ఆసుపత్రిలో రోగాన్ని నివారించుకొని సెల్‌కు తిరిగి చేరినప్పుడు ఆ గదికి విశ్వం చేర్చబడ్డాడు.

విశ్వం జైలుకు చేర్చబడింది సుమారుగా ఆరునెలలకు ముందు మాత్రమే. రాణా ఖూనీకోరుగా సెల్‌లో ఉన్నా పూర్తిగా నిరపాయకారి మరియూ సాధువైన ఖైది అనేది మరియూ ఇంకేంటి ఆరునెలల్లో విడుదల అవుతాడు అనేది జైల్ సూపరింటెండెంట్‌కు ఉండేది. మలేరియా జ్వరం మూలాన పూర్తిగా బలహీనపడ్డాడని, అతనికి జతగా మరొకడుంటే మంచిదని విశ్వంను అతడికి జతగా సెల్‌కు చేర్చారు. మొదట్లో ఇద్దరిలోనూ మాటలు అంతంత మాత్రమే. రాణా ప్రపంచంలోని జనం కన్నా బొద్దింకలతో సహవాసమే ఇష్టం అనేటట్లుగా ఉండేవాడు. విశ్వం ఇతనితో ఎలుక, బొద్దింకలతో ఆడటమే కాకుండా



రాణా కాళ్ళను నొక్కేది నడుంను వత్తేది మొదలైన సేవల్ని చేస్తూ కొన్ని రోజులకే ఆప్తుడైయ్యాడు. ఇట్లా నడుస్తున్నప్పుడు ఒకరోజు సాయంత్రంలో విశ్వం నుంచి వచ్చిన ఒత్తిడి మూలాన రాణా తన కథను చెప్పి, ముందున్న లక్ష్యాన్ని చెప్పినప్పుడు, విశ్వంకు అతడు బొద్దింకను న్యాయాధీశుడిగా పిలిచేది అర్థమైంది. “తండ్రి మీద కోపానికి కొడుకును ఖతం చేయటం సరైన పనేనా” అని విశ్వం అడిగితే, “ఆ జడ్జి ఈ శిక్షను నాకు చెందకనే నా అమ్మకు వేసినట్లుగా అయ్యింది కదా... నాలుగు గోడల మధ్య ఏడు సంవత్సరాలు గడిపేది నాకు కష్టం కాలేదు... నేనింకా బతికేయున్నాను... అన్నీ ఉన్న పరిసరాలలో ఏమీ లేవు అన్నట్లుగా అమ్మ గుండెపగిలి చనిపోయింది కదా.... ఆ జడ్జికీ అలాగే బాధ కలగాలి” అని చెప్పేవాడు. దీనిమీద అప్పుడప్పుడు వాళ్ళిద్దరి మధ్యా వాగ్వాదం జరిగినా అంతిమంగా రాణా ధ్వనే ముందుకు నెట్టబడేది. “అది సరే.. నువ్వెందుకు ఇక్కడికి (జైలుకు) వచ్చావు... కొట్లాటల కేసా” అని రాణా అడిగితే “డ్రగ్స్ వ్యాపారం కేసు నాది... మూడు సంవత్సరాల శిక్ష. ఆరునెలలు నీతో కలిసి ఉండేది...మరలా రెండున్నర సంవత్సరాలు ఎలా గడుస్తవో” అని విశ్వం పశ్చాత్తాప భావంతో చెప్పాడు. రాణా విశ్వాన్ని సముదాయించాడు. “అవును నీ పేరు రాణా అని ఎట్లా పెట్టారు? నువ్వు ఉత్తర భారతీయుడిలాగ కనబడుట లేదు కదా?” అని విశ్వం రాణా దృష్టిని మరల్చి అడిగాడు. “నాయన పెట్టిన పేరు రమణ అట. నాయనకేమో ఆ పేరు అంటే భలే ఇష్టమట. నేను పుట్టిన రెండు నెలలకే నాయన చనిపోయాడట. రమణులకు ప్రియకరుడైన రమణ పేరును ఉచ్ఛరించేది అమ్మకు అభ్యంతరమైనదో ఏమో నా పేరును రాణాగా మార్చిందట. అలాగే పిలిచేది. అదే పేరు నిలబడిపోయింది నాకు” అన్నాడు రాణా.

ఇలాగున ఆత్మీయంగా తాము పుట్టినప్పటినుంచి ఇప్పటివరకూ జరిగిన వాటిని స్మరించుకొంటూ, పంచుకొంటూ వాళ్ళిద్దరు ఎన్నో సాయంత్రాలను గడిపేసుకొన్నారు. నెలకొకసారి విశ్వాన్ని చూసేందుకు అతడి తల్లో తండ్రో వచ్చేవారు. అతిథుల గదిలో వేచియుండేవారు. విశ్వానికి వాళ్ళు వచ్చినట్లు కబురు వస్తుండేది. సుమారుగా అరగంట విశ్వం అక్కడే గడిపేవాడు. విశ్వం తిరిగి వచ్చేటప్పుడు పండ్లు, ఫలహారం పట్టుకొని వచ్చేవాడు. తిండిని పంచుకొనేటప్పుడు పండ్లను నువ్వే తిను– రోగం బారిన పడి, గుణాన్ని పొందాల్సినోడివి అని బలవంతంతో రాణాను తినిపిస్తుండేవాడు విశ్వం.

విశ్వం తన కథను చెప్పాడిలా... “తను శ్రీమంతుడి కుమారుడిగా జన్మించింది, డీగ్రీ ముగించిన తర్వాత నౌకరి దొరకనిది, ఉద్యోగం సద్యోగం చేయకపోయినా, జీవనం గడిచేది సాధ్యమైనా, నిరుద్యోగిగా జీవనం నెట్టుకొచ్చేది సహించక, ఆ హింసలో డ్రగ్స్

వ్యాపారంలో అనివార్యంగా దిగింది" చెప్పాడతను. "ఇది పెద్ద నేరం, తప్పు కదా" అని అంటున్న రాణాతో "నాకు ఇప్పుడు అనిపిస్తుంది..... నేను డ్రగ్స్ బిజినెస్ చేయకుండా ఉన్నట్లయితే, డ్రగ్స్ సేవనంకు బానిసగా అయ్యేవాడినేమో" అని విశ్వం అంటుంటే "అలాగున జరిగి ఉన్నట్లయితే నీ ఒక్కడి జీవితమే పాడైయుండేది. ఇప్పుడు ఆ దుష్ట బిజినెస్ మూలాన ఎంతోమంది జీవనంలు నాశనమైనవి కదా!" ఈ మాటలకు విశ్వం నుంచి సమాధానమే లేదు. తలను తగ్గించి పశ్చాత్తాపంతో కూలబడ్డాడు. కొన్ని క్షణాల తర్వాత "నువ్వు అనేది నిజమే... ఈ శిక్ష ముగిసిన మీదట కూలీగానైనా మారిపోయి జీవితాన్ని పరిశుద్ధంగా నెట్టుకొస్తా.... మా అమ్మనాయనల ఆశె కూడా అదే."

"విడుదల అయిన తర్వాత నా దగ్గరికి వచ్చి కలువు– ఇద్దరం చేరి ఏమైనా చేద్దాం" గురువుగా రాణా సలహాను ఇస్తున్నాడు అనే దానికన్నా విశ్వం మీద అతనికి ఎంతో వాత్సల్యం వృద్ధి చెందింది అనేదే నిజమైంది కదా!

వాళ్ళిప్పుడు నిజ జీవనంకు దారిని వెతుక్కొంటున్నారు. ఈ లోపల రాణాకు విడుదల అయ్యే రోజు రానే వచ్చింది. ఎంతో కాలం నుంచి ఉన్న బంధువును వదులుకొన్నట్లుగా రాణాకు విశ్వం మిగిలి ఉన్న రెండున్నర సంవత్సరాలు ఎట్లా గడుపుతాడో అని అనుకొంటుంటే కళ్ళలో నీరు రాసాగింది. బహుశః తల్లిని తప్పితే వేరేవాళ్ళను ఎవరినీ రాణా ఇంతగా ప్రేమించలేదు. విశ్వం చివరి రోజున చెప్పాడు – "నేను బయటకి వచ్చిన రోజు నుంచి కొత్త జీవితాన్ని ఆరంభిస్తాను – నువ్వెందుకు పాత ద్వేషాన్ని మరిచి మంచి జీవితాన్ని ఆరంభించకూడదు?"

"నువ్వు తప్పుచేసి వచ్చినోడివి. నీ నిర్ణయం మంచిదే" అంతే చెప్పి రాణా వెనుకకు తిరిగి చూడకనే సెల్ నుంచి బయటకు నడిచాడు.

ఇన్‌స్పెక్టర్ దగ్గరకు వెళుతున్నప్పుడు తన ఎదురులో అతిథుల గదికి వెళ్తున్న వ్యక్తిని చూసి, చకితుడై ధడాల్నే నిలిచాడు రాణా. బంగారపు కళ్ళజోడుఫ్రేమ్, దానికి రెండువైపులా కట్టబడిన బంగారపు చైన్. ముందుభాగమేమో బట్టతల – అవును, ఇతడు – ఆయనే కదా...!

"రావయ్యా రాణా... తీసుకో, ఇప్పటివరకూ నువ్వు రెక్కల కష్టంతో శ్రమించి సంపాదించిన డబ్బు.... కొత్తబట్టలు. భవిష్యత్‌లో నాగరికుడిగా ముందుకు దూసుకుపోవాలి సుమా..." ఇన్‌స్పెక్టర్ టేబిల్ ఆ వైపునుంచి చెపుతున్న మాటల మీద కొంచమైనా లక్ష్యాన్ని పెట్టకనే రాణా అడిగాడు... 'అక్కడ... అక్కడ అతిథి గదికి వెళ్ళినవారు ఎవరు సర్...?"



"ఓ, ఆయనా! అదేనయ్యా... ఆయన నీ సెల్‌లో ఉంటాడు కదా విశ్వం. అతని తండ్రి... రిటైర్డ్ జడ్జి.

రాణా టేబిల్‌ను గట్టిగా పట్టుకొన్నాడు. ఓహ్, ఇన్‌స్పెక్టర్.. నన్ను మరలా ఆ సెల్‌కు పంపిస్తారా ఇంకొకరోజు... ఒకే ఒకరోజు అని అడగాలని అనుకొన్నాడు. అయితే తను మరలా అక్కడికి పోయినా విశ్వాన్ని చంపేది తను నుంచి అవుతదా....!

రాణా ఆలోచిస్తూ నాగరికుడిగా నిలుచున్నాడు.

(మూలకథ : కన్నడంలోని 'ఉపశమన'

రచన : రమేశ్ టి.యం.

10/06/2007 కన్నడప్రభలో ప్రచురితమైన కథ ఇది.)

❁ ❁ ❁

# అంతేచాలు

"పెద్దసారుకు నమస్కారం. ఓహో! ఎప్పుడు వచ్చారండోయ్? గుర్తే కాలేదు కదా" అని అంటున్న ఎర్ర చొక్కావాడితో, దానికి ప్రత్యుత్తరంగా తక్షణమే జవాబును అట్టిపెట్టుకొన్నట్లుగా "అంగ వికలుడికీ నమస్కారం... తమరు కూడా ఎప్పుడొచ్చారో తెలియలేదు కదా" అని ఖద్దరు బట్టల్ని వేసుకొన్న నడివయసున్నోడు అన్నాడు జోరుతో. ఒక్కసారిగా ఇద్దరూ పగలబడి నవ్వుకోసాగారు. అందరి చూపులూ వీరిమీదే నిలిచినవి. ధర్మస్థళ నుంచి నిప్పాణికి వెళ్తున్న బస్ షిమోగాలో రాత్రి భోజనానికని ఆగినప్పుడు బస్‌లో ఎక్కిన ఎర్రచొక్కావాడు, మరియు ఖద్దరు బట్టల్ని వేసుకొన్నోడు "పెద్దవారికి మరియు అంగవికలురికి మాత్రమే ఈ సీట్లు" అని బస్‌లో వ్రాయబడిన ఆ సీట్లలోనే కూర్చొని పరస్పరం శుభాశయాల్ని చెప్పుకొన్న రీతి పైన చెప్పబడిన విధంగా ఉందిలే. వాళ్ళిద్దరి మాటల జోరును గమనించినప్పుడు (ఉద్దేశపూరితంగా కాదులేండి) బస్ మధ్యలో కూర్చున్న శంకర ఉపాధ్యాయకు వాళ్ళు స్నేహితులై ఉండొచ్చని అన్పించింది. ఉష్ణం ఎక్కువగా ఉన్నందున అతను కిటికీకి ఉన్న గాజును తెరిచి గాలికి ముఖాన్ని తాపించాడు.

ఎందుకో ఈ రోజు శంకర ఉపాధ్యాయ మంచి మూడ్‌లో లేడు కదా! సందర్భానికి తగినట్లుగానే స్వారస్యకరంగా మాట్లాడేది లేకపోతే బదులు చెప్పే స్వభావాన్ని పొందిన అతను తన ప్రక్కనే కూర్చున్న, ఎంతగానో పరిచితుడైన విశ్వంతో అంతగా ఏమి మాట్లాడలేదు. "ఏంటి విశ్వం? ఎక్కడికి?" అని అడిగితే టికెట్‌ను తీసుకొనే ఆతురతతో ఉన్న విశ్వం నుంచి జవాబు రానందువలన తన ప్రశ్నెను మరలా అడగకనే కిటికి అంచుకు తలను వాల్చుకొన్నాడు. శంకర ఉపాధ్యాయ తీర్థహళ్ళి లోని కళాశాలలో ఇంగ్లీష్ భాషను బోధించే అధ్యాపకుడు అయినా, కన్నడ సాహిత్యం మీద సరైనంతగా ఆసక్తిని కలిగియున్నాడు."అనూహ్య" అనే కావ్యనామంతో అతను రచించిన చిన్న కథలు ప్రముఖమైన అనేక వార, మాసపత్రికలలో ప్రచురించబడి మెప్పును పొంది యున్నవి. ధారవాడలో జరగబోయే సాహిత్యగోష్ఠి ఒక దానిలో పాల్గొనేందుకు అతనికి ఆహ్వానం వచ్చింది. అదే కార్యక్రమానికని ఢిల్లీనుంచి గొప్పవారైన శ్రీమతి రాధాశర్మ కూడా వచ్చేది ఉందని శంకరం ఈ ఆహ్వానాన్ని ఒప్పుకొనేందుకు ప్రముఖ కారణమైంది. సాహిత్యక్షేత్రంలో అపారమైన కృషిని చేసిన రాధాశర్మ సాహిత్యసేవను గుర్తించిన రాష్ట్రపతి ఆమెను సత్కరించి



సన్మానాన్ని చేసారు. శంకరంకు ఆమె ఉదాత్త మనోవ్యక్తిత్వం మీద అతీవమైన అభిమానం ఉండేది. పలు గోష్ఠులలో శంకరం సక్రియంగా పాలు పంచుకొనేది మరియు అతడి జ్ఞానదాహాన్ని గమనించిన ఆమె, అతడి బౌద్ధిక అభివృద్ధి మీద సూక్త సలహాలను ఇవ్వటమే కాకుండా అతడ్ని తన సహోదరుడిలాగ పరిగణించేది (రాధాశర్మ). ఢిల్లీ నుంచి ఆ పెద్దామె ధారవాడకు వస్తుందని తెలిస్తే శంకరం తీర్థహళ్ళి నుండి పోకుండా ఉండేందుకు వీలౌతదా!

"ఇంకెవరండి? త్వరగా ఎక్కండి... బస్ బయల్దేర్తది" అంటూ కండక్టర్ కేకల్ని వేయసాగాడు. ప్రయాణికులందరూ భోజనాల్ని చేసి వచ్చారు. వారిలో కొంతమంది తాంబూలాల్ని నములుతున్నారు. సిగిరెట్లను త్రాగుతున్న ఒకరిద్దరు బస్‌స్టార్ట్ అవుతుంటే మిగిలిన ఆ సిగిరెట్ భాగాన్ని చివరిసారిగా పీల్చేసి, దాన్ని విసిరి లోనికి వచ్చినప్పుడు, సిగరెట్ కంపు చుట్టూరా వ్యాపించింది. ఎర్రచొక్కావాడు, ఖద్దరు బట్టలోడు ఆ సిగిరెట్లను త్రాగినోళ్ళను చూసి అసహనంతో మూతుల్ని విరుచుకోసాగారు. బస్ ముమ్మందుకు దూసుకుపోతుంటే, రాత్రి పొద్దు నిధానంగా కరుగుతున్నప్పుడు బస్‌లో ఉన్నోళ్ళమాటలు తగ్గిపోతున్నా, ఆ రాజకీయ పార్టీల చోటా మనుషులిద్దరూ మాటలతోనే కాలాన్ని గడుపుకోసాగారు. "క్షమించండి... మొదలే చెప్పి వదులుతాను పాఠకులారా! వీళ్ళిద్దరి పరిచయం నాకు లేనందుచేత వాళ్ళిద్దర్ని "వాళ్ళు ధరించిన చొక్కాలు మరియు పంచెల మూలకంగా చెప్పాను అంతే సుమండి! ఇలా చెప్పటంలో ఏ దురుద్దేశమూ నా నుండి లేదులే."

సుమారుగా రాత్రి పన్నెండు గంటల సమయం. ఏదో స్టేషన్‌లో బస్‌లోకి ఎక్కిన ప్రయాణికుడొకడు సిగరెట్‌లోని చివరి దమ్‌ను గట్టిగా పీల్చి బస్‌లోకి చొరబడినట్లుగా కనబడింది. బస్‌లో ఉన్నోళ్ళలో ఎవరో ఒకడు 'ఏమిటీ దరిద్రపు కంపు' అని అన్నాడు. "మన జనం విద్యావంతుల లాగ కనబడుతారు అంతే. వారిలో ఎవరైనా, ఒక్కరైనా పొగత్రాగి ఎక్కకండి బస్‌ను అని చెప్పే ధైర్యం ఎక్కడుంది? ఇంతమంది మహిళా ప్రయాణికులూ ఉన్నారు కదా! నాకు గుర్తే.... వారిలో ఒక్కరికీ సిగిరెట్ వాసన బాధను పెట్టదా? అయితే ఎవరు కూడా పెదాల్ని విప్పకనే ఉన్నారు కదా... వాళ్ళేమైనా చిటపట మాటల్ని అని ఉంటే మనమూ వాళ్ళ గొంతులతో కలగలిపి మాట్లాడే వాళ్ళము కదా! నైతిక బలాన్ని ఇచ్చేవాళ్ళం కదా" అని ఎర్రచొక్కావాడు అన్నాడు. "నువ్వు అనేది నిజమే సుమా" అన్నాడు ఖద్దరోడు. తర్వాత కూడా సామాజిక బాధ్యతల్ని మోసేటి సంభాషణల్ని చేస్తూ ముందుకు సాగించారు ఆ మాటల్ని ఆ ఇద్దరూ ఆ మధ్యరాత్రిలో కూడా.

రాత్రివేళలో బస్ ప్రయాణమంటే శంకరంకు అదొక నరకం. నిద్రరాదు. మరుసటిరోజు తలంతా ధిమ్ముగా ఉంటది. అయితే ఈ రోజు అనివార్యంగా రాత్రే బయల్దేరాడతను. ముందు సీట్లో కూర్చున్న ఆ ఇద్దరి మాటలు నిద్రరాకపోయినా బలవంతంగా కళ్ళు మూసుకొని కూర్చున్న అతని చెవులకు వద్దనుకొన్నా ఆ మాటలు వినబడుతున్నవి. "చూడు తమ్మీ... సామాజిక సమానత్వం, ఆర్థిక సమానత్వం దొరకాలంటే సోషలిస్ట్ గవర్నమెంటే రావాలి అని నేను మొన్న సెమినార్‌లో వాదించుతుంటే వాడెవడో గోపాలట సోషలిస్ట్ సర్కారు వచ్చి సమానత్వం తెచ్చేవరకూ నేను- నువ్వు కాచుకొని కూర్చోవాలా లేక దానికి ముందే మన అవసరాల్ని పరిమితం చేసుకొని ఇతరుల గురించి స్పంధించితే చారిటి బిగిన్స్ ఎట్ హోమ్ (charity begins at home) అనేది అవుతది కదా? గాంధీజీ వాలెంటరి పావర్టి (voluntary poverty) గురించే చెప్పారు కదా అని మాట్లాడుతూ నా నోరునూ, వాదాన్ని మూసేందుకు ప్రయత్నించాడు" అని ఖద్దరోడు అన్నాడు. "ఓహ్! అలాగా! ఆ వాదానికి నువ్వేమి అన్నావు?" అని ఎర్రచొక్కావాడు ఆసక్తితో ప్రశ్నించాడు. "చెప్పేదేంటి వంకాయ.... చూడు గోపాలా... నేను అరాచక వాదిని కాదులే.... ఏదైనా మార్పులు జరగాలంటే 'మాస్ మూవ్‌మెంట్' నుంచే జరగాలి కాని వ్యక్తిగత మట్టం నుంచి కాదు అని చెప్పి అతడ్ని దభాయించి నోరు మూపించా...." వీరావేశంతో అన్నాడు ఖద్దరోడు.

"కాఫి-టీని తాగేందుకు పది నిమిషాలు ఆగుతది బస్" అని కండక్టర్ చెప్పినప్పుడు రాణిబెన్నూరు పట్టణాన్ని చేరింది బస్. మిగిలినోళ్ళ మాదిరిగానే శంకరం కూడా బస్ నుంచి దిగి కొద్దిగా అటూ ఇటూ తిరిగాడు. స్టేషన్ బయట గాలి చల్లగా వీస్తుంది. దాభాలో ఒక కప్ కాఫీని ఖరీదించి సగం మాత్రమే త్రాగాడు. అపురూపం అన్నట్లుగా ఒకొకసారి సిగిరెట్‌ను త్రాగే అలవాటు ఉంది. ఒక సిగిరెట్‌ను కొని సగం త్రాగి, దాన్ని విసిరేసి మరలా నాలుగు అడుగులు అటు ఇటు వేసాడు. అతనిలో ఏదో అసహనం పుట్టసాగింది. స్తబ్దమైపోయాడు. అతను తలను వాల్చేసుకొన్నాడు అని గుర్తైతే అతను ఏదేదో గంభీరమైనదాన్ని చింతిస్తున్నాడనేది ఆ ముఖం చెపుతది.అతడి స్నేహితులు అతడి ఈ భంగిమను ఆటపట్టిస్తుండేవారు. అదట్లా ఉండనీయండి. రాత్రి ప్రయాణం శంకరంకు హితం కాదని మొదలే చెప్పాను కదా! ఈవిధంగా అనివార్యంగా ప్రయాణం చేస్తుండటం చేత అతని అశాంతి మనస్సుకు కారణం అయ్యుండొచ్చు అని మీరు భావిస్తే అది పూర్తిగా సత్యంకాదులే. ధారవాడకు వెళ్ళే ముందురోజు నడిచిన, ఇతరులు బహుశః చిన్నదే అని భావించే ఒక సంఘటన ఇలాగున ఉంది పాఠకులారా! శంకరంకు అర్థాంగి ఐన



అమృతకు మల్లెమాలలు అంటే భలే ఇష్టం. శంకరం ఆ రోజు ఉదయాన్నే కలాశాలకు బయల్దేరినప్పుడు 'కుడుమల్లె' గ్రామం అంచున ఆరేడు సంవత్సరాల బాలిక దారి ప్రక్కన మల్లెమాలల్ని తన ఎదురులో బుట్టలో పెట్టుకొని విప్పారిన నేత్రాల్నుంచి అటు ఇటు చూస్తున్నదాన్ని గమనించాడు. మోటార్‌బైక్‌ను ఆపి శంకరం ఆ బాలిక దగ్గరకొచ్చి 'రెండు మూరల దండను ఇవ్వు బుజ్జి' అని అడిగాడు. అన్నట్లు శంకరం ఇల్లు ఉండేది తీర్థహళ్ళి నుంచి 12కి.మీ. దూరాన ఉండే 'బెజ్జహళ్ళి' అనే కుగ్రామంలో. రోజూ బస్ ద్వారానే కలాశాలకు వెళ్తుండేవాడు. అయితే హుషారుగా ఉన్నప్పుడు బైక్‌లో కాలేజికి వెళ్తుండేవాడు. కుడుమల్లి బెజ్జహళ్ళికి సమీపంలో ఉండే చిన్న పల్లెటూరు.

పూలను అమ్మే బాలికకు రెండు జడలు ఉన్నవి. ఒక్కొక్క జడలో మల్లెల దండను ముడిచిపెట్టుకొని తనే మల్లెల రూపవతి అన్నట్లుగా నవ్వు ముఖంతో శోభిల్లుతూ నిలిచిన ఆ బుజ్జెమ్మ నుదుటిలో అందమైన తిలకపు బొట్టు ఉంది. సుతారంగా రెండు మూర్ల దండను పైకెత్తి ఆ పోరి ఆ మాలలను శంకరం చేతిలో పెట్టి ఐదు రూపాయల్ని ఇవ్వండి అని అంది. మాలల్ని ఎంతో సుతారంగా తన భుజాలకున్న సంచిలో పెట్టుకొని శంకరం డబ్బుల కోసమని జేబులో చేతిని పెట్టినప్పుడు నూరు రూపాయల నోటు మాత్రమే దొరికింది. పర్స్‌లో చిల్లర ఏమైనా ఉందేమోనని వెతికితే దానిలో 500 రూపాయలనోట్లు నాలుగు ఉన్నవి. బస్‌లో ప్రయాణిస్తుంటే భార్యనుంచి చిల్లరనోట్లను తీసుకొని జేబులో పెట్టుకొనేటోడు. ఈరోజు బైక్‌లో ప్రయాణించటం చేత అతని దగ్గర చిల్లర ఏమి లేదు. "చిల్లర నోట్లు లేవు బుజ్జి. నేను తీర్థహళ్ళి నుంచి వాపస్సై వచ్చేటప్పుడు ఇస్తాను సరేనా" అని చెప్పిన అతను పదిగంటల లోనే కలాశాలకు చేరే హడావిడిలో ఉన్నందుచేత బాలిక నుంచి ప్రతిక్రియ కోసం చూడకనే మోటారుసైకిల్‌ను స్టార్ట్ చేశాడు. కలాశాల ప్రిన్సిపాల్ భలే స్ట్రిక్ట్ మనిషి. లేటైతే శంకరంకు అతని జీతంలో ఆ రోజు వేతనంకు కోతను విధించే మొండి మనిషి ఆ ప్రిన్సిపాల్.

శంకరంకు ఆరోజు మధ్యాహ్నం ఏ తరగతులూ లేవు. మరిక కొంచం ముందుగానే ఇంటికి మరలే ఉద్దేశం ఉంది అతనిలో. అయితే, అనుకోకుండా కాలేజి పరిపాలనా మండలి ఏర్పాటు చేసిన సభలో అతను పాల్గొనేది అవసరమైంది. అంతే గాకుండా అనవసరంగా తన సహోద్యోగి ఒకరు సభలో మాట్లాడిన భాషణంకు తన విరోధాన్ని వ్యక్తపరిచినప్పుడు కొంత సంభాషణనూ గట్టిగానే మాట్లాడేది ఎదురైంది. చివరికి అతను కలాశాల నుంచి బయటపడేటప్పటికి యథాప్రకారం వేళ అయ్యింది. మరుదినం ధారవాడకు వెళ్ళే సిద్ధతల్ని కూడా చేసుకోవాల్సి ఉన్నందున బైక్‌లో నేరుగా ఇంటికి

ముట్టాడు. "ఎంథ పరిమళం కదండీ... మల్లె మాలలు బాగున్నాయి.. ఎక్కడ కొన్నారండీ?" అనే మాటల్ని వినగానే కమ్మటి కాఫీని త్రాగుతూ కాళ్ళు చాపి పడకకుర్చీలో సారిగిలబడిన అతను తక్షణమే జాగృతంను పొందాడు. "ఇదేంటండి మళ్ళా ఎక్కడికి పోతున్నారు?..." అని భార్య అడుగుతుంటే.... "అయ్యో.. వచ్చిన తర్వాత చెపుతానే భామినీ" అంటూ మరలా బైక్‌ను స్టార్ట్ చేసాడు శంకరం.

ఎర్రటి పూలను పూసిన శాల్మలి వృక్షం (బూరుగచెట్టు) క్రింద కూర్చొని పుల్లతో నేలను గీరుతున్న ఆ పూల బాలిక మోటారు శకటం సప్పుడ్ను వినిన తక్షణమే లేచి నిలబడింది. ఆ వేళకు రాలిన బూరుగపూలు నేలలో వాడిపోయియున్నవి. బాలిక ముఖమూ అలాగనే వాడిపోయి ఉంది. ఆ పోరి కళ్ళలో నీళ్ళు. శంకరంకు ఒక్కసారిగా కనికరం ఉప్పొంగి ప్రవహించింది. "సారి బుజ్జి.. నా కోసమని ఎదురు చూస్తూ ఉన్నావా?" అంటూ జేబులో చేతిని పెట్టి, ఐదురూపాయల నోటును తీసి ఆ బాలిక చేతిలో పెట్టాడు. శిరస్సును వాత్సల్యంతో తడుతూ కన్నీళ్ళను తుడిచాడు. అంతలో 'మల్లికా' అంటూ కేకల్ని పెట్టూ ఆందోళన కోపంను మిశ్రమంగా చేసుకొన్న ముఖాన్ని పొందిన స్త్రీ ఒకామె అక్కడకు వచ్చింది. బహుశః ఆ బాలికకు తల్లై యుండొచ్చు ఆమె. "నీకు జ్ఞానం లేదా? ఎంథ పొద్దైంది? నువ్వు తెచ్చే పూల డబ్బులతోనే దుకాణంకు వెళ్ళి సామానును కొనుక్కొని పొయ్యిని వెలిగించాలి కదా! ఇదంతా తెల్వదా నీకు? ఎక్కడ తప్పిపోయావో అనే భయంతో నా తల వేడెక్కిపోయింది... ఇస్కూలుకూ వెళ్ళలేదట కదా నువ్వు? నీకు ముద్దు, మురిపం జాస్తి అయ్యింది" అంటూ కూతురు బుగ్గల్ని పిండింది. వీపుకు ఒక గుద్దునూ తగిలించింది. అంతవరకూ నా కోసమని ఎదురుచూస్తూ అలిసిపోయిన మల్లికకు బోనస్సుగా తల్లినుంచి తిట్లు మరియు దెబ్బలకు మల్లిక ఏడుపును లంఘించుకుంది. శంకరంకు తన నుంచి జరిగిన ప్రమాదం గుర్తు అయ్యి, అనునయించే ధ్వనితో "వదిలిపెట్టు అమ్మా... పోనీయి" అంటూ తననుంచి జరిగినదాన్ని వివరించాడు. "అవును... నా బిడ్డ పూర్తిదినం బడికి పోలేదు... చదువు నష్టాన్ని ఎవరు పూరిస్తారు? చెప్పండి? మీకు ఇంత మాత్రం తెల్వదా? ఇంత ప్రొద్దుకూ పిల్లను ఇక్కడే ఉండేందుకు (కాచుకొనేందుకు) తప్పిదాన్ని చేసారు కదా... హుం... మీరంతా చదువుకొన్న మూర్ఖులు..." అంటూ విమర్శించసాగింది ఆ తల్లి. శంకరం ఆ పాపను పూలమాలల డబ్బుకని అక్కడే కాచుకొని కూర్చో బుజ్జీ అని చెప్పలేదులే. అయితే, ఆ డబ్బును పొందకుండా ఇంటికెళ్తే తల్లి శిక్షిస్తుంది అనే బెదురుతో ఇంటికి పోకుండా, అక్కడే కాచుకొని శంకరం రాకకని ఎదురుచూస్తూ నీరసించింది మల్లిక.



శంకరంకు తనమీద తనకే అసహ్యమనిపించింది. హడాహుడిలో పడి తనెంత అచాతుర్యానికి కారణమైంది తెలిసొచ్చి చేతుల్ని పిసుక్కున్నాడు. "అమ్మా.... నిజంగా నా నుంచే తప్పు జరిగింది. మరలా... దయతో దీన్ని తీసుకోండి" అంటూ పదిరూపాయల రెండు నోట్లను ఆమె ముందు పెట్టాడు. ఆమె ఒక నిమిషం మౌనం వహించి తర్వాత "పూలమాలల మౌల్యం ఐదు రూపాయలే... మాకు అంతే చాలండి" అంటూ కూతురి చేతుల్ని పట్టుకొని రఫరఫా లాక్కుంటూ వెళ్ళింది.

నేను మొదటే చెప్పాను కదా శంకరం ఒక రచయిత అని. మనుషుల సంబంధాలలోని సూక్ష్మమైన మలుపుల్ని ఎంతో సమర్థంగా తన కథలలో ఇముడ్చుతాడని అతనికున్న పలువురు స్నేహితులు చెపుతుండేవారు. శంకరం ఇటువంటి పొగడ్తల నుంచి కొంచం ఉబ్బినా, తన రచనల సామర్థ్యంలోని శక్తి అతనికి గుర్తే. పూలబాలిక నుంచి ఆ సంఘటన నడిచిన తర్వాత అతనికి నిజంగానే బాధ కలిగింది. సూక్ష్మ మనసున్న రచయిత అని పిలవబడే తను నిజ జీవనంలో ఒక చిన్న బాలిక మనస్సును, సమయాన్ని, సందర్భాన్ని మరియు పరిస్థితిని అర్థం చేసుకోలేకపోతినే మరియు ఆ బుజ్జికి తనెంతగా కష్టాన్ని కలిగించి, తనెంతగా మానసికక్షోభకు నెట్టుకోబడింది గుర్తుకు పదేపదే ఈ ప్రయాణంలో రాసాగింది. వేరే ఇంకెవరైనా శంకరం స్థానంలో ఉండుంటే ఈ సంఘటన అకస్మాత్తుగా జరిగిందిలే అని నెట్టేసేవారేమో. అయితే, శంకరం స్వభావమే వేరు. తన అజాగ్రత్త ప్రవర్తనకు బాధ చెందాడు ఎంతగానో.

బస్ రహదారిలో దూసుకెళ్తుంది. కొన్ని నిమిషాల మగత నుండి మేలుకొన్నాడు. రహదారిలో ఎదురు నుంచి వస్తున్న వాహనాల హైబీమ్ లైట్ల వెలుతురు కళ్ళకు బాధపెట్టున్నవి. బస్‌లో ఉన్న ప్రయాణికులంతా వివిధ భంగిమలలో నిద్రిస్తున్నారు. నిశ్శబ్ద నీరవ మౌనాన్ని చీల్చుకొని సాగుతున్న బస్ లోపల నిశ్శబ్దం తాండవమాడుతుంది. ఏదో ఊరు వచ్చింది. డ్రైవర్ బస్‌ను నిలిపి 'ఎవరైనా దిగేది ఉందా' అని అడిగాడు. "డ్రైవర్‌గారూ... ఎక్కడికి చేరాము! బస్ ఏ ఊరును దాటింది?" వెనుకున్న సీట్లోంచి స్త్రీ గొంతు వినిపించింది. "ఎక్కడ దిగేది ఉంది తల్లి?" ఆవులిస్తూ కండక్టర్ అడిగాడు ఆమెను. "హావేరి పట్టణమేనా?"... ఒక్కసారిగా కండక్టర్ గొంతు జోరుగా సాగింది. ఏమి మాట్లాడుతున్నావు తల్లి? హావేరి పట్టణం దాటి ఒక గంట అయ్యింది కదా! ఏమి చేస్తున్నావు? ఇప్పటివరకూ?" అని అన్నాడతను. డ్రైవర్ కూడా గొంతును కలగలిపి "ఏమ్మా... బాధ్యత లేదా నీకు? ఇప్పటివరకూ ఏమి చేస్తున్నావు?" అంటూ కసురుకొన్నాడు. "రాత్రివేళ కనుక మేము నిద్రపోతున్నాము... ఊరు ముట్టినప్పుడు మీరు జోరుగా కేకను

పెట్టాలికదా... పల్లె జనం అని మీకు తాత్సారం..." ఆమె నుంచి ధ్వని జోరుగానే వచ్చింది. "ఏమిటండీ... ఈ కర్మ... కొట్లాట? నిద్రపోవడానికి వదలట్లేదు కదా" అంటూ ముందుసీట్లో కూర్చున్న ఎర్రచొక్కావాడు అసహనంతో గొణిగాడు. "నువ్వు పెద్ద గొప్పదానివని నీదగ్గరకొచ్చి, హావేరి పట్టణం వచ్చింది దిగమ్మా అని చెప్పాలా నేను... నీ పట్టణంలో నీకు దిగేది గుర్తుకురాదంటే నువ్వేమైనా చిన్న పాపవా?" అని కండెక్టర్ అరిచాడు. "ఏమిటీ... ఏమంటున్నారు మీరు? మేమేమి పెద్దోళ్ళమని చెప్పింది లేదులే... రాత్రి వేళలో ప్రయాణికులు నిద్రలో ఉంటారని మీకు తెల్వదా? హావేరిలో నువ్వు ప్రయాణికుల్ని దించేందుకు కేకల్ని పెట్టాలికదా" అంటూ ఆ మహిళ ఎదురించింది ఆ ఇద్దర్ని. "ఏయ్.... నోర్మూసుకో... నీ కర్మ అంతే... ఏమి చేసుకొంటావో చేసుకో" అనేటట్లుగా కండక్టర్ తీర్పును చెప్పాడు. ఆ మాటలకు ఆమెకు కోపం నెత్తికంటింది. లేచి నిలబడింది. ఆమె చంకలో ఒక పసికూన, మరొక మూడు నాలుగుసంవత్సరాల బాలిక. పెద్దపిల్ల చేతిని ఆమె మొగుడు పట్టుకొని ఉన్నాడు. కళ్ళు గుంటలుపడి, నిస్సారంగా జబ్బుపడినోడిలాగ అతనున్నాడు. వారి వేష భూషణలు, చేతిలో ఉన్న మూట అన్నీ వాళ్ళ బీదరికానికి అద్దం పడుతున్నవి. ఇదంతా నడుస్తున్నా ఆమె భర్త ఒక పలుకునూ పలకలేని స్థితిలో ఉన్నాడు.

ఇది జరుగుతున్నప్పుడు పిల్లల్ని అక్కున చేర్చుకొని, భర్తతో బస్సుకు ముందున్న డోర్ దగ్గరకొచ్చి కండక్టర్‌కు ముఖాముఖి అయ్యింది. "ఏమిటి? ఏమంటున్నావు? హావేరి పట్టణంలో దిగండి అని అన్నావా... ఇంతమంది సహ ప్రయాణికులు ఉన్నారు కదా! ఎవరైనా ఒక్కరు చెప్పనీ... నువ్వు అట్లాగున అన్నావని... నీ కాలు మొక్కుతా... నోటికొచ్చినట్లు బుకాయించకు" అని అంది ఆ మహిళ. ఒక స్త్రీ తన గురించి ఇంత తార్కికంగా మాట్లాడేది తన ప్రతిష్ఠకు మసిపూసినట్లుగా కండక్టర్‌కు అన్పించింది. అందులోనూ అందరి ముందు ఆమె వాదన. "ఏయ్... నోర్మూసుకొంటే సరి... లేకపోతే చూడు" గద్దించాడు కండక్టర్. ఆమె కూడా గట్టిగానే ఎదుర్కొనేందుకు సిద్ధమైంది. తన మూటను క్రిందికి జారేసింది. శిశువునూ క్రిందకు దించింది. "ఏంటిరా కొడకా.... ఏమి చేస్తావురా ద్రోహి? ఆడకూతురని దభాయిస్తున్నావా లుచ్చా కొడకా... మమ్మల్ని ఇక్కడే దించేయి... మేమంతా తిరిగి మా పట్టణంకు వెళ్ళేందుకు సరైనంత రొక్కాన్ని ఇవ్వు ... మేమిక్కడే దిగిపోతాము" అంది ఆమె. ఇదంతా నడుస్తున్నా బస్ ముందుకే సాగిపోతుంది. మధ్యమధ్యలో డ్రైవర్ కండక్టర్ మాటలకు వంతపాడసాగాడు. ఆ స్త్రీ తన మాటల ధాటితో డ్రైవర్ని జబర్దస్తీగా ఎదుర్కోసాగింది. ఇప్పుడు ఎక్కువ తక్కువలేనట్లుగా



సహ ప్రయాణికులందరికీ మెలకువ వచ్చింది. ఎవరో ఒకాయన "ఏంటమ్మా... ఏమిటీ ఈ గోల" అని అన్నాడు. "నా కష్టం నీకేమి గుర్తుఅవుతది? పెద్ద గొప్ప మొనగాడివి నువ్వు" అంది కటువుతో ఆమె. అతను నోరు మూసుకొన్నాడు. శంకరం పెదాల వరకూ ఏదో వచ్చినట్టై నోరును పెకిలించేందుకు సిద్ధమయ్యాడు. అంతలో కండక్టర్ "వాపస్సై పోయేందుకు డబ్బుల్ని వేరేగా ఇవ్వాలా మీకు? ఇచ్చేందుకు నా దగ్గర అన్యాయపు డబ్బులేదనేది తెలుసుకో" అని జోరుతో అన్నాడు. "హావేరి పట్టణం వచ్చినప్పుడు నువ్వు కేకను వేసి హెచ్చరించలేదు కదా... నా బిడ్డల మీద ఒట్టు... నా తాళిబొట్టుమీద ఒట్టు" అని ఆమె గద్గదితం అయ్యింది. "నీకు పెళ్ళాం – బిడ్డలు, అక్క చెల్లెళ్ళు ఎవరూ లేరా" అని శోకంతో అంది మరలా ఆమె.

శంకరం ఇప్పుడు ఆపుకోలేక నోరు విప్పి "అవునండి కండక్టర్‌గారు... ఏమో పాపం... ఆ మహిళ అంత విధంగా చెపుతుంటే, ఏమి చేయాలనేది కొంచం తొందరగా చూడండి... బస్ మున్ముందుకు పోతుంటే ఆమె చేరాల్సిన ఊరు వెనకెనక్కి జారుతది" అని అన్నాడు. "నేనేమి చేయాలి సార్..... నేను నా స్వంత డబ్బును ఇవ్వాలా" అన్నాడు కండక్టర్. "అవునండి... ఇప్పుడు సమస్యను సరిదిద్దాలి కదా. హావేరి వచ్చినప్పుడు మీరు కేక పెట్టారో లేదో అది ఒక ప్రక్కన ఉంచండి... ఇప్పుడు ఆమె నైజ స్థితిని చూడండి... ఏదైనా దారిని వెతకాలి కదా?" అంటూ అప్పటివరకూ దుఃఖంలో ఉన్న ఆమెను సంతోష పరిచేవాడిలాగ "ఏమ్మా... అయ్యిందేదో అయ్యింది... ఇప్పుడేమి చేయాలో చెప్పు?" అన్నాడు శంకరం. "మా దగ్గర తిరిగి వెళ్ళేందుకు డబ్బులు లేవు సారూ... నేనేమి చేయాలో మీరే చెప్పండి"? అని వేదనతో అంది ఆమె. "ఎదురులో వచ్చే ఏదో ఒక బస్‌ను ఆపి, ఈ జనంను హావేరిలో దించేటట్లుగా చెయ్యొచ్చేమోకదండీ?" అని విశ్వం కండక్టర్‌కు సలహా ఇచ్చాడు. వెనుకనున్న ఎవరో 'గుడ్ ఐడియా' అని అన్నారు. కండక్టర్ నెత్తిని కొట్టుకొంటూ బస్ చెడిపోతేనో లేక యాక్సిడెంట్ అయినప్పుడు మాత్రమో అలాగున ప్రయాణికులను ఎక్కించగలము'' అని అన్నాడు. బస్ ముందుకే దూసుకుపోతుంది.

"మీదగ్గర డబ్బులు లేనేలేవా ఊరికి తిరిగి వెళ్ళటానికి" అని శంకరం ఆమెను అడిగితే "నా బిడ్డ మీద ప్రమాణం... లేనేలేవు అన్నయ్యా... చూడండి" అంటూ తన చిన్న పర్స్‌ను తెరిచింది. ఆ పర్స్‌లో ముడుతలు పడిన రెండు పదిరూపాయల నోట్లు ఉన్నట్లుగా శంకరంకు కన్పించింది. శంకరం ఇక ఆపుకోలేక తన జేబునుంచి వందరూపాయల రెండు నోట్లను తీసి, "తీసుకో అమ్మా... బస్ నుంచి దిగి మీ ఊరికి

క్షేమంగా వెళ్ళండి" అంటూ ఆమె చేతిలో పెట్టాడు. ఇప్పుడిక ఈ ప్రహసనానికి ఒక క్రొత్త మలుపు వచ్చింది. ఆమె కళ్ళ కొనల నుంచి నీరు కారసాగింది. బిడ్డను ఎత్తుకొని నడుంకు భద్రంగా చేర్చుకొని "వద్దు అన్నయ్యా... మీ డబ్బు వద్దే వద్దు... తప్పు చేసిన (నిర్లక్ష్యాన్ని చేసిన) ఆ కండక్టరే నాకు రొక్కాన్ని ఇవ్వాలి" అంది ఆమె. "ఇప్పుడున్న స్థళం నుంచి హావేరికి తిరిగి ముట్టాలంటే వాళ్ళందరికీ చేరి డెబ్బయ్యో, ఎనభయ్యో రూపాయలు సరిపోతవి" అని ఎవరో లెక్కల్ని వేసి చెప్పారు. "సరి సరి... అంత మొత్తాన్నే ఇవ్వండి కండక్టర్‌గారు... ఇక వదిలేయండి" అని శంకరం చెప్పినప్పుడు "మీకేంటండి... నాదగ్గర స్వంత డబ్బులు లేవండి" అన్నాడు కండక్టర్. అంతలోపు ఎవరో భారీకాయుడు "నేను మూత్రానికి పోవాలి... దయచేసి బస్ ఆపండి" అని చెప్తూ కండక్టర్‌తో మూత్రశంక బాధను సంజ్ఞెలతో చూపించసాగాడు. బస్‌ను నిలిపిన డ్రైవర్ కండక్టర్‌ను తన దగ్గరకు లాక్కొని ఏదో గుసగుసల్ని చేసాడు. "తీసుకో అమ్మా... తీసుకొని వెళ్ళు అవతలికి" అంటూ ఏభైరూపాయల ఒక నోటును ఆమె ముందు పెట్టి,. ఏదో గతజన్మ రుణం తీర్చుకొన్నోడిలాగ ముఖాన్ని పెట్టాడు. విచారంతో అన్యమనస్కురాలైన ఆమె ఆ నోటును తీసుకొని తన సంసారం, సరంజామ మూటతో బస్ నుంచి క్రిందకు దిగింది. "ఏమైనాకానీ... ఇంకా కటిక చీకటే ఉంది. ఈ నూరు రూపాయల నోటైనా తీసుకో తల్లీ" అంటూ శంకరం బస్ ఫుట్‌బోర్డ్ వరకూ వచ్చి ఆమె చేతిలో నోటును పెట్టాడు. కళ్ళను తుడుచుకొంటూ ఆ మహిళ శంకరంకు నమస్కరిస్తూ "నాకు డబ్బులు (మీవి) అక్కరలేదు అన్నయ్యా... దేవుడున్నాడు కదా! నా బాధల మాటలను మీరు నమ్మారు... అంతేచాలు అన్నయ్యా" అంటూ ఆమె అక్కడ్నుంచి ఆ చిమ్మచీకటిలో కరిగిపోయింది తన పరివారంతో.

శంకరం చేతి రుమాలు నుంచి చెమర్చిన కళ్ళను తుడుచుకొని తన సీటు దగ్గరకు వస్తుంటే "మేమూ మనుషులమే... మాకూ మతిమరుపు ఉంటది... నిద్రకూడా వస్తది... ఇలాగున ఈ తరహాగా అందరికీ డబ్బును పంచుతూ పోతే మేము చెంబును, బొచ్చును (కంచంను) పట్టుకోవాల్సిందే...." ఏదో దుఃస్వప్నాన్ని కన్నట్లుగా కండక్టర్ చెపుతుంటే అతని స్వరంలోని ధ్వని బొంగురుపోయినట్లుగా గమనించాడు శంకరం.

గోష్ఠి ఆరంభమయ్యే మొదలే, అతిథి గృహంలో రాధాశర్మగారిని కలుసుకొని ఆమె క్షేమ సమాచారాన్ని అడిగాడు శంకరం. "ఎందుకు... నీ ఆరోగ్యం బాగుగా లేదా?" అడిగింది ఆమె. శంకరం బస్‌లో జరిగిన దాన్నంతా వివరించాడు. అరవై సంవత్సరాల



వయస్సున్న రాధాశర్మగారు ఎంతగానో భావుకురాలు. జరిగినదాన్ని మళ్ళీ అడుగుతూ ఆ మహిళకు జరిగిన కష్టానికి దుఃఖించింది.

"శంకర్‌జీ... నువ్వేమైనా ఆ మహిళకు డబ్బుల్ని ఇచ్చియుంటే, దయతో చెప్పండి... నేను దాని మొత్తాన్ని ఇస్తాను... " అంది రాధాశర్మ.

"డబ్బుల్ని ఇస్తానంటే, ఆయాచితంగా పొందే ధనమని, ఆ మహిళ ఒప్పుకోలేదు మేడమ్... ఇప్పుడు మీనుండి వచ్చిన స్పందన చాలు మేడం" అంటూ తల ఆడించాడు తృప్తితో శంకరం.

| | |
|---|---|
| (మూలం | : కన్నడభాషలోని 'ఆష్టేసాకు' |
| రచించినవారు | : సఖ, తీర్థహళ్ళి. |
| ప్రచురణమూలం | : కన్నడ ప్రభ (22/07/2007)) |

❁ ❁ ❁

# పౌర్ణమిలోని నల్లటి నీడ(ఛాయ)

'పురుషోత్తమ ఎక్స్‌ప్రెస్' ఢిల్లి వైపుకు పరుగు పెట్టుతుంది. పూరి జ్ఞాపకాలు (రెండు) మనస్సులోని ప్రాంగణంలోకి మరల మరలా గుర్తుకొచ్చి మాయమై పోతున్నవి. మొదటిజ్ఞాపకం ఏమిటంటే ఎన్.సి.సి. కి సంబంధించి మూడు మాసాలు పూరి నగరంలో ప్రధానమైన శిక్షణను విజయవంతంగా ముగించిన తర్వాత శ్రద్ధాభక్తులతో దానికి గుడ్‌బై చెప్పి పదకొండు సంవత్సరాలు అయ్యింది కదా. పూరీకి గుడ్‌బై చెప్పిందానికి నాలో జనించిన ఒక చిన్న (రెండో) జ్ఞాపకాన్ని చెప్పకుండా ఉంటే మీకు విషయం స్పష్టం కాదులేండి. నా రెండో విచారం ఇలాగున ఉందిలే. శిక్షణా శిబిరం జరిగే కాలంలో మేము తినేటటువంటి పూరీని తుంపులు తుంపులుగా చేసుకొని తినేటప్పుడు ఆ పూరీలు చూయింగ్‌గమ్‌లాగ అయ్యిందాన్నే నేనిప్పుడు జ్ఞాపకంకు తెచ్చుకొంటున్నాను. అందుచేత ఆ శిక్షణాకాలం నా పాలుకంటూ ఆ మూడు మాసాలు ముందున్న మూడు జన్మలకు సరిపోయినంతగా పూరీలను తిన్నానని అన్పించింది. వదిలేయండి ఆ పూరీల పురాణాన్ని. నేను మొదలు ప్రస్తావించింది ఒరిస్సాలోని పూరి కోణార్క దేవాలయం మరియు మనస్సుకు మోహకాన్ని ఇచ్చేటి విశాలమైన సముద్రతీరం మీదే కదా నా మొదటి జ్ఞాపకం తిరిగింది.

మే మాసంలోని వేడి సెగెలు ఒరిస్సాను దాటి రైలు బిహారును ప్రవేశించిన కొంత సమయం వరకు గడిచింది. బీహారులోని అవ్యవస్థ, బీదతనం, సామాజిక అస్థిరత మొదలైన వాటిమీద విని యుండటం చేత నాకిప్పుడు స్వల్ప స్వల్పంగా ప్రత్యక్ష అనుభవం రావటం ప్రారంభం కాసాగింది. అవును రైలులోనే! ఆశ్చర్యం ఏమి లేదులే. రైలులో ఉన్న సహ ప్రయాణికులు బిహారు పరిస్థితులమీద సహజంగా మాట్లాడేందుకు తటపటాయిస్తున్నారు. భోగిలో బీహారోళ్ళే ఎక్కువగా ఉన్న సందర్భం అది. బీహారేతర ప్రయాణికులమైన మాలో అణిగిమణిగే దానికన్నా భయమే ఎక్కువగా ఉంది. ఒకొక మాటను యోచించి, తూచి తూచి మాట్లాడుకోసాగాము.

బొఖారోకు చెందిన కమలేశ్ అనే అతను తన పేరును 'కమ్‌లేస్' అని చెప్పి, నా ప్రతిక్రియ కోసమని ఎదురు చూడసాగాడు. నేను మందహాసం చేసా. కమ్ అంటే హింది భాషలో తక్కువని, లెస్ అంటే ఆంగ్రేజి భాషలో తక్కువని, అందుకే నా పేరు లాగనే బిహారు గురించి కొంచం మట్టంలోనే మాట్లాడుతాను అని అన్నాడు కమలేశ్.



అతడు నడివయస్సులో ఉన్న పట్టభద్రుడు. అతడి చమత్కారిక భాషా ప్రయోగానికి 'భేష్' అంటూ బయటకు మెచ్చుకొన్నా, అతడి నైజస్థితికి నాలోని అంతఃకరణ ప్రజ్ఞ బాధలోకి నెట్టబడింది. అతను రైలునుంచి దిగాల్సిన స్టేషన్ సమీపించసాగింది. దిగేముందు "మా రాష్ట్రానికి గ్రహణం పట్టుకొంది... అది విడిపోయి, మనిద్దరం బతికుంటే మరలా ఇలాగునే ఏదోవిధంగా కలుద్దాంలే" అని అన్నాడు. నేను భేటి ఐన బిహారీలలో కనుగొన్న కొద్దిమంది సూక్ష్మమతులలో కమలేశ్ కూడా ఒకడైయున్నాడు. దిగిన తర్వాత నన్నే వెనుదిరిగి చూస్తూ వెళ్తున్న అతడ్ని రైలు బయల్దేరి స్పీడ్ అందుకొనే వరకూ నేను చూస్తూనే ఉన్నాను.

పౌర్ణమిలో పుట్టి, పౌర్ణమినాడే పరిపూర్ణంగా మారి, భరతఖండానికి నూతన దృక్పథాన్ని కురిపించి మరియు విశ్వానికే వెలుతురు ప్రసాదించిన బుద్ధుడి విహారమే ఈ భూమి కదా అని ఆలోచిస్తున్నా. నెదర్‌ల్యాండ్ దేశస్థుడై, బుద్ధుడి తత్వాదర్శాలకు మారుహోగి క్రైస్తవధర్మాన్ని వదిలి, బౌద్ధ ధర్మాన్ని స్వీకరించి, హేగ్ నగరంలో బౌద్ధ విహారానికి భాంతె (గురూజి) ఐన ఒకాయన, ఒకసారి నాతో ప్రసంగపూర్వకంగా మాట్లాడుతూ కొంచం హాస్యాన్ని కలగలిపి గౌతమబుద్ధుడు తన శిష్యులతో ఈ ప్రాంతాన్ని విహారసీమగానే (బిహారుగానే) ఉంచండి అని చెప్పిన పలుకుల్ని నాతో ఉదహరించాడు ఆ స్వామీజీ. 'విహార' అనే పదమే అనంతరం బిహారుగా రూపాంతరం చెందిందట.

సెగ అసహనాన్ని పుట్టించసాగింది. ఒంటినిండా చెమట. రైలుకు రిజర్వేషన్ లేకుండానే అనివార్యంగా బయల్దేరినదానికి నా పరిస్థితి మీద తక్కువగానే చెపితే మంచిదికదా! ఉపాహారం, భోజనం కూడా సరైన కాలానికి ఈ భోగిలోకి రావట్లేదు కదా! దండిగా డబ్బున్నా అసహాయకుడ్నైనాను. ఆకలి దహించేస్తోంది. ఇదంతా ఉన్నా ఢిల్లీని ముట్టిన తరువాయి నెదర్‌ల్యాండ్ మరియు ఇంగ్లండ్ దేశాల ప్రయాణానికని వీసాలను పొందే వైనం మీద మనస్సు యోచించసాగింది. రైలు జమ్‌షెడ్‌పూర్ చేరింది. ప్లాట్‌ఫాంలో అమ్మేటి ఏదేదో తిండి పొట్లాలను తినేందుకు భయపడే నేనే, ఒకట్రెండు బిస్కట్ ప్యాకెట్లను మరియు త్రాగేందుకు నీటి బాటిల్ ఒకదాన్ని కొనుక్కొని భోగిలోకి చేరితే, అంతలోపలే మా భోగిలోకి ఒక సర్దార్జీ కుటుంబం వచ్చి నా ఎదురులో పైనున్న బెర్త్‌లన్నిట్ని ఆక్రమించుకొన్నారు. మొదలే రిజర్వ్ చేయించుకొన్నారేమోనని అనిపించింది నాకు. సుమారు 50- 55 సంవత్సరాల ప్రాయంతో, గంభీర ముఖముద్రతో ఉన్న సర్దార్జి బయట నుంచి పత్నికి, పిల్లలకు టాటా చెపుతున్నాడు. తండ్రిని వదిలి వెళ్ళేందుకు ఇష్టపడని ఆ సంతానం చిన్నగా రోదిస్తున్నారు. నిజంగా ఆ దృశ్యం హృదయాన్ని

స్పృశిస్తుంది. రైలు చక్రాలు తిరగసాగాయి. ఎత్తు – పల్లాల, ఎర్రటి గరువు నేలలు. అసహనీయమైన సెగ చాలదన్నట్లుగా రైలు పట్టాలు చెంతే ధూళు. అక్కడక్కడ పెరిగిన చిన్నవైన తుమ్మచెట్లు, నీలగిరి చెట్లు. ఇస్‌క్రీమ్, పెప్సి, వేయించిన శెనగలు, తాళాల గుత్తితో ఇనుపచైను ఇలాగున ఏంటేంటో అమ్మేటోళ్ళు భోగిలోపల ఒకరి వెనుక ఇంకొకరు కేకల్ని పెట్టూ, ప్రయాణికుల్ని ఆప్తతతో చూస్తూ రైలు పెట్టెలు మాదిరిగా వెళ్ళిపోయారు. వీటన్నిటి మధ్య నేనున్న భోగిలోకి ప్రవేశించిన బృహన్నల (కొజ్జాల) గుంపొకటి పాడుతూ, నాట్యాలను చేస్తూ పురుష ప్రయాణికుల దగ్గర నానాయాగి చేస్తూ వారి నుంచి డబ్బుల్ని పొంది ముందున్న భోగి దగ్గరకు సాగిపోయారు. మా భోగిలోనే చివర్లో కూర్చున్న ఎవరో ఒకతనిని కొజ్జాల గుంపులో ఉన్న ఒకడు 'ఆహా నా రసికరాజా' అంటూ చుబుకాన్ని, పురుషాంగాన్ని సవరించి వెళ్ళినందున ఆ బాధితుడు సిగ్గుతో కుంచించుకు పోతూ తిట్ల దండకాన్ని మొదలుపెట్టాడు. 'ఎవర్నైనా ఆ కొజ్జాలు సామాన్యంగా అలాగే చేస్తారు. మరలా చెప్పాలంటే వాళ్ళేమి ఇష్టపూర్వకంగా కొజ్జాలుగా రూపాంతరం చెందలేదులే' అని వచ్చీరాని హిందీలో అన్నాను నేను ఆ బాధితుడితో. నా వాదంకు అనుగుణంగా కొజ్జాలను గురించి 'థర్డ్ సెక్స్' అనే నాటకాన్ని రాస్తున్నానని చెప్పిన ఢిల్లీలో నాకు దోస్త్‌గా యున్న దేవమణి త్రిపాఠి జ్ఞప్తికలోకి రాసాగాడు ఇప్పుడు.

రైలులో కొన్నిసార్లు తప్పనిసరై, మరికొన్ని సార్లు సౌజన్యం కోసమని, దూరప్రాంతమైతే సాంస్కృతిక వైవిధ్యతను తెలుసుకోవాలనే కుతూహలంతోనో సహ ప్రయాణికుల పరిచయాన్ని చేసుకొనేది ఉందిలే. అందుచేత కొంచం దూరం సాగేటప్పటికి నాకు మరియు ఆ పంజాబి కుటుంబం మధ్య స్నేహ సేతువ (వంతెన) నిర్మితమైంది. సర్దారిణి బాగా స్థూలకాయురాలు. ఆమెకు ముగ్గురు కూతుళ్ళు. వాళ్ళేమో బక్కపీచులు. అయితే చురుకైన వాళ్ళలాగ కనబడుతున్నారు. పెద్దపాప ఎస్.ఎస్.ఎల్.సి, రెండోది ఎనిమిదోతరగతి, మూడోపాప ఆరోతరగతిలో ఉందట. మొదటిద్దరి పాపల పేర్లు నాకు గుర్తుకు రావటం లేదు. మూడో పాపపేరు పూనమ్ అట. ఈ పేరును మరిచేందుకు సాధ్యమేలేదు. 'పూనం' అంటే పంజాబి భాషలో పౌర్ణమి. మనం పూర్ణిమా అనే పేరును పెట్టాము కదా! చిన్నపిల్లలు కావటం చేత వాళ్ళు భవిష్యత్ చదువుల మీదే మాట్లాడుకొంటున్నారు. జీవితం మీద వారికున్న కలలు వారి కనులలో తేలాడుతున్నవి. నేను ఉపన్యాసకుడ్నని తెలిసిన మీదట, ఉత్సాహంతో నాకు నూరారు ప్రశ్నెలను చదువుకే సంబంధించినవి అడుగుతున్నారు. వాళ్ళంతా ఇంగ్లీష్‌లో ధారాళంగా మాట్లాడుతున్నారు. అందరిలో పెద్దామె, వక్తృత్వం మరియు క్విజ్‌లలో ప్రవీణురాలట. ఆ పెద్దపాప ప్రతిభ



ఆమె మాటలో వ్యక్తపడసాగింది. "నేను బాగా చదివి, మంచి జాబ్‌లో జాయినై పప్పా – మమ్మీలను బాగా చూసుకొంటాను అంకుల్" అని అంది. ఆ పాపకున్న జవాబ్దారి తనంలోని ప్రజ్ఞకు నాలో ఏకకాలంలో ఆశ్చర్యం మరియు సంతోషం కలిగింది. మధ్య తరగతి కుటుంబం వాళ్ళది. డబ్బుల విచారంలో తల్లికన్నా ఎక్కువగా నిగా పొందిందని నాకు అన్పించింది. చెల్లెళ్ళతో వారి అవసరాలు – అనవసరాల మీద మంచిని, చెడును చెపుతుంది. రెండోపాప తక్కువగా మాట్లాడినా, భలే చురుకులే. అందుచేత వాళ్ల నడుమ సీరియస్ గానటువంటి జగడాలు నడుస్తున్నవి. పిల్లలలో చిరుకోపాలు. చివర్లో అందరికి నవ్వులే.

ఇంతలో యువకుల గుంపొకటి మా భోగిలోకి జొరబడి కూర్చున్నారు. ఆ గుంపులో ఖైతాన్ – అనే యువకుడు తనకు తోచినదాన్నంతా వల్లె వేస్తున్నాడు. అతని వాచాళత్వం మా అందరికీ కిరికిరిని కలిగించసాగింది. మాటను మొదలుపెట్టే "జీవితంలో ముప్పై మూడు కోట్ల రూపాయల్ని సంపాదించాలని" పదేపదే చెప్తున్నాడు. అతను చూపెడుతున్న అతిని గమనించి నేను అతనితో సంభాషణ చేసేదాన్ని తక్కువ చేసాను. అతను దిగే స్టేషన్ రాబోతుంటే "ఈ ప్రాంతం దేనికి ప్రసిద్ధి" అని అడిగాను. అతను తన చేతిని పిస్తోలు రీతిగా నా తలకు గురిపెట్టూ "దీనికి ఫేమస్" అని అన్నాడు. అతను దిగిన స్థళం ఇతిహాస ప్రసిద్ధమైన "గయ". దిగిన తర్వాత కూడా అతను ఏదేదో చెపుతున్నాడు. అయితే స్టార్టైన రైలు నుంచి వస్తున్న శబ్దం దాన్నంతట్నీ మింగేస్తుంది. నెదర్‌ల్యాండ్‌లోని హేగ్ నగరంలో జరగబోయే విశ్వశాంతి సమ్మేళనంలో పాల్గొనేందుకు బయల్దేరిన నాకు, దేశం సరిహద్దును దాటే మొదలే నేను నిలబడిన నా స్వదేశి నేలను ఒక పర్యాయం సరిగ్గా చూసి నేర్చుకోవాలనేదే నా మొదటి అడుగుగా తోచింది.

రైలులో ఎవరైనా తిండిని అమ్మేందుకు వస్తే లేక రైలు ఏదైనా స్టేషన్‌లో ఆగినప్పుడు క్రిందకు దిగటానికని ఆ పాపలు ఆతృతపడితే "ఏ పూనమ్ నువ్వు దానిని తినబోకు, దీన్ని తినరాదు" అంటూ సర్దారిణి చిన్నపాపకు ప్రీతితోనే ఆంక్షల్ని విధిస్తుంది. తల్లినుంచి వస్తున్న ఆంక్షల్ని ఈ ప్రయాణంలో నేను చాలాసార్లు గమనించసాగాను. అయితే తల్లితో చేరి పెద్దపాపలిద్దరూ అన్నిట్నీ తింటున్నారు. పాపం, పూనమ్ అక్కల నోళ్ళు – చేతుల్ని చూస్తుంది. ఇదేంటి ఈ పద్ధతి అనేది నాకు అర్థం కాలేదు. బహుశః పూనమ్ అనారోగ్యంతో ఉందేమోనని భావించసాగాను. "ఏమైనా అనుకోని... ఈ ఆంక్షలు ఎందుకు ఆ పాపమీద?" అని అడిగే కుతూహలం నాలో ఇబ్బడి ముబ్బడిగా పెరగసాగింది. కళ్ళు మూతలు పడుతున్నవి. పోయిన రాత్రి కూడా సరిగా నిద్రపోలేదు. బెర్త్ ముందే దొరుకుతది

అని భోగినుంచి భోగికి మార్పించిన టి.టి. మీద పిచ్చికోపం పుట్టింది. ఆ కోపంతో ఏమి ప్రయోజనం? చివరికి అన్నివిధాలా సర్కస్ చేసి ఆ బిహారి టి.టి. మనస్సును సంతోషపరిచిన మీదట నేనున్న ప్రస్తుత భోగిలోనే బెర్త్ దొరికింది. హాయిగా అనిపించి కాళ్ళను చాపాను.

సాయంత్రం ఎరుపెక్కి ఆ మీదట చీకట్లు భూమిలో చొరబడి నిధానంగా ఆవరించసాగాయి. మరొకవైపు చంద్రుడు కలువపుష్పాలను వికసింపజేయటానికని రాసాగాడు. సెగలు తక్కువై గాలి హాయిని కలిగించసాగింది. తప్పనిసరై ఏదో కొద్దిగా తిని ఆ శాస్త్రాన్ని ముగించా. రేపు ఢిల్లీని ముట్టిన తరువాయి చేయబోయే అర్జెంట్ పనులమీద మనస్సు ప్రవహించసాగింది. ఆ పిల్లలేమో భోజనాల్ని ముగించారు. చిన్న పాప అయిన పూనమ్ శిరస్సును తన తొడమీద పెట్టుకొని సవరిస్తూ సర్దారిణి శూన్యాన్ని చూడసాగింది. "పుత్రీ.... ఇప్పుడు చేసుకోవాలమ్మా... ఆలశ్యం చేయరాదు" అని చెబుతుంది పూనమ్. నేను అక్కడే కూర్చొని ఉన్నందుచేత ఆ మాటలన్ని నాచెవులలోకి వెళ్తున్నవి అన్యాపదేశంగా. అలాగునే చూస్తుండగా పూనమ్ బ్యాగునుంచి చిన్నసీసాను మరియు సిరెంజును తీసుకొని సీసాలో ఉన్నదాన్ని సిరెంజిలోకి ఎక్కించుకొంది. తన స్కర్ట్‌ను కొద్దిగా సవరించుకొని తన తొడకు ఆ సిరెంజ్‌ను గుచ్చుకొంది. తల్లి ముఖం కొన్ని క్షణాలు మ్లానమైంది. "నిధానం... నిధానం బిడ్డా" అని అంది తల్లి. గుచ్చి, గుచ్చి ఆ భాగంలోనే చేసుకోవటం చేత పాప తొడభాగం కందిపోయి ఉంది. సిరెంజు ద్రవం మూలాన ఆ భాగం దద్దుగట్టి ఉంది కదా! ఇక ఆపుకోలేక నేను "ఏమి ఇంజెక్షన్ ఇది?" అని అడిగా. నాధ్వనిలో అనుకంపం ఉంది. సర్దారిణి బరువైన ధ్వనితో "పూనమ్‌కు 'డయాబెటిస్' వచ్చింది. ప్రతి దినం ఆమె ఆరోగ్యదృష్టి మూలంగా ఇన్సులిన్ ఇంజెక్షన్ తీసుకోవాల్సిందే. పాపే చేసుకొంటది అనే దృక్పథంతో అలవాటు చేసాం... ఎందుకంటే మేము ఎల్లప్పుడూ ఆమెతోనే ఉంటామని చెప్పలేము కదా...." ఆ తల్లి నుంచి నిర్వికారమైన నిర్భావ మాటలు రాసాగినవి. అప్పుడు నన్నెవరో ట్రైను నుంచి ఒక్కసారిగా బయటకు నెట్టేసిన అనుభవం కలిగింది. నాలో కన్నీటి ధారలు రాసాగాయి. "ఇదంతా మా తలరాత... దీన్ని మేము అనుభవించాల్సిందే" అంది ఆ మాతృమూర్తి. నేను పెచ్చు ముఖంతో అవాక్కుడ్నైనాను.

పదకొండో- పన్నెండో సంవత్సరాలతో ఆరోతరగతిలో ఉన్న చిన్న బాలిక పూనమ్. ఇప్పుడిప్పుడే ప్రపంచాన్ని తెలుసుకొంటుంది. ఇష్టపడేదాన్ని తినేందుకు అడ్డంకి ఆ మాయదారి షుగర్ జబ్బు. ఏమి బతుకు ఇది? స్థూలకాయురాలైన తల్లికి ఈ రోగం లేదట. అలాగునే ఆ తల్లికి ఉండాలని నేను కోరుకుంటుంది లేదులే. బతుకులోని వ్యంగ్యం విధి ద్వారా ఆటాడుతుంది కదా!



ఇప్పుడు చంద్రుడు పైపైకి ఎగబ్రాకుతున్నాడు. పై బెర్త్‌లో పడుకొన్న పూనమ్ ఏదో పంజాబి గీతాన్ని పాడుకొంటుంది. అక్కలిద్దరూ మధ్యమధ్యన నవ్వుతున్నారు. అప్పుడప్పుడు చెల్లెలిపాటకు శ్రుతిని కలుపుతున్నారు. నాలో ఉన్న అన్ని కష్టాలు, జంజాటాలు ఆ పాప బతుకును చూచిన మీదట ఒక్కసారిగా మాయమైనట్లుగా అన్పించింది. మడుగు కట్టిన నాలో నిక్షిప్తమైన బాధలు తొలిగినట్లుగా అనుభవం వచ్చింది. ఆ పాప బతుకును స్వీకరించిన వైనం మీద యోచించసాగాను. మన జీవితాలలోని తర్కాలు, మలుపులు మనం అనుకొన్నట్లుగా జరగకనే అందుకు భిన్నంగా ఉండేదాన్ని నేను గమనించాను ఇప్పుడు ఈ పాప ముఖేణా. పాదాలే లేని వాడ్ని చూచిన మీదట, నాకు బూట్లు లేవని గోలచేసి కృశించేదాన్ని నిలిపేస్తాను ఇప్పటినుంచి.

పూనమ్ సుఖంగా నిద్రపోతుంది. చెట్ల - వృక్షాల సందులలో మేఘాల మాటున సోముడు అస్పష్టంగా కనబడుతున్నాడు. అతడు (చంద్రుడు) అలసినట్లుగా కనబడ్డాడు. ఎవడో నడిపేటి రైలు, ఎక్కడికో పయనం... ఢిల్లీ ఇంకా దూరంలోనే ఉంది. కళ్ళు భారమౌతుంటే తలదిండుకు ఆన్చాను శిరస్సును. అయినా మేఘాల లోకంలోని అనుభవానికి మనస్సు ఆరాటం పడుతుంది.

(కన్నడభాషలోని "హుణ్ణిమెయ కప్పు నెరళు" అనే కథను తెలుగులోకి తర్జుమా చేసాను.

మూలకథను రచించినవారు : సఖ, తీర్థహళ్ళి. 28-10-2007)

# వానాకాలంలో ఒకరాత్రి

సహృదయులైన పాఠకులకు నాగురించి నేరుగా చెప్పాలి అంటే ఇట్లానే చెప్పాలేమో! నా జీవన చక్రం ప్రారంభమయ్యిందే నన్ను కన్నవారు ఏదో అనాథాశ్రమంలోని గడప దగ్గర నన్ను వదిలిపెట్టడం అనే సంగతి నుంచి మొదలవుతది. ఆ తర్వాత రిమ్యాండ్ హోమ్, సర్కారువారి ఉచితహాస్టల్, ఇట్లా తుచ్ఛమైన పరిసరాలలోనే నాకు జగత్ పరిచయమైంది. నాతోనే రిమ్యాండ్‌హోమ్‌లో పెరిగి పెద్దై, ప్రస్తుతం బెంగళూరులో ఏదో హోటల్‌లో చాకిరి చేస్తున్న నామిత్రుని మాటల్ని నమ్మి అతని అడ్రస్సును పట్టుకొని బెంగుళూరు చేరే మార్గాన్ని కాలినడకతోనే బయలుదేరటానికి ఉద్యుక్తుడు నయ్యేటప్పటికి నిర్గతికుడును అయిన నాకు వయస్సు 18 సంవత్సరాలే. బుద్ధి తెలిసినప్పటినుంచి నాకు నేర్పిన విద్య ఏమిటంటే అందరికి వంగి వంగి నమస్కరించు, తలవంచుకొని నడువు, వినయ విధేయలతో ప్రవర్తించు... మొదలైనవి. ఈ సూక్త బోధనలకు వ్యతిరేకంగా నడిస్తే రోజుకొకసారి లభించే కవళమూ (అన్నం) దొరకదులే. ఈ వయస్సుకే బతుకు నాకు ఒక పూటకే రోజు మొత్తానికి పొందే అన్నం కోసం ఎంతగా పరితపించాలి అనేదాన్ని తెలియజేసింది కదా! ఎంతైనా భిక్షను దీనాలాపంతోనే పొందాలి అనే సత్యాన్ని అరగదీసి తాగించింది కదా విధి!

సమాజంలో కేవలం దరిద్రతనం వలన వెనక్కి నెట్టబడిన నాకు, ఎక్కడ్నుంచి మరెక్కడికో పోయినా ఒక పీడ తొలగిపోయిందిలే అని ప్రతి యొక్కరూ భావించారే గాని నేనూ ఒక మనిషినే అని ఎవరూ కనికరించలేదు. నేనేమో కళంకితుడిని. తల్లిదండ్రుల నుంచి అనాథాశ్రమంకు వదిలేయబడిన వాడిని. ఎవరికీ అవసరంగాని నన్ను నీచంగా కుక్కను వెళ్ళగొట్టినట్లుగనే వెళ్ళగొట్టేవాళ్ళు.

నా దురదృష్టానికి నేను బెంగళూరు అంచుకు చేరేటప్పటికి ప్రచండ గాలితో కూడిన భయంకర వర్షం కురుస్తుంది. ఆకాశం నల్లటి దట్టమైన మేఘాలతో ఆవరించుకొని, ప్రస్తుతానికి వాన నిలిచేటట్లుగా కనబడుటలేదు. ఈవేళకి నేను ఏదైనా తిని ఉన్నది అంటే అది పదిహేను గంటలైపోయింది. ఎంతదైనా సరే పాచిపోయినదైనా సరే, ఒకట్రెండు పిడికిలి ముద్దల్ని ఈ క్షుద్రమైన పొట్టకు వేసుకోవాల్సిందే. అది అవసరం కూడా. ఈ ఆలోచనతో నేను దారిపక్కన వేసిన ఒక చిన్న హోటల్‌ను ఆశతో కళ్ళలో వెలుగు



నింపుకొని చూస్తున్నా. హోటల్‌కు ఉన్న ద్వారం శిధిలావస్తలో ఉంది. కిటికీలు తెరుచుకొనే ఉన్నవి. కిటికీ నుంచి హోటల్ లోపలికి చేరటం సాధ్యమే అనేదాన్ని పరిశీలిస్తూ నించున్నా.

"ఏయ్.... ఎవరు నీవు?"

అనే అరుపును విని భయంతో చకితుడునై ధ్వని వచ్చిన వేపుకు దృష్టిని మరలించా. హోటల్ ప్రక్కనుంచి ఒక యువతి పరిగెత్తుకుంటూ వచ్చింది. ఆమె చేతిలో ఏదో ఆహారం ఉన్న పొట్లం ఒకటి ఉంది అనేది నాకు కనిపించింది. "నాకు తినటానికి ఏమైనా కావాలి" నా స్వరం చలికి వణకుతుంది. ఉదయాన్నుంచి ఏమి తినలేదు కదా!

ఆ యువతి తన నేత్రాలను విశాలంగా చేసుకొని నన్ను చూసింది. "తీసుకో... దీన్ని తిను" అంటూ తన చేతిలో ఉన్న పొట్లంను నాకు ఇచ్చింది. కొంచెం పాసిపోయింది. అయినా పర్వాలేదు తినొచ్చులే.

ఆమె తిన్నదో లేదో. ఆమెకు ఏమైనా కావాలేమో అనేదాన్ని పట్టించుకోకుండానే ఆమె ఇచ్చిన పొట్లంలోని ఇడ్లీ, దోసెల్ని కడుపుకు చేర్చుకొన్నాను. నేను ఆబగా తింటున్న విధానాన్ని ఆమె విస్మయంతో చూచింది. "ఎవరు నువ్వు? ఎక్కడ్నుంచి వస్తున్నావు...?" అని అడిగింది.

'నేనొక అనాథను. బెంగళూరులో ఏమైనా చాకిరి దొరుకుతదమేనని వెతుక్కొంటూ దూరప్రాంతాన్నుంచి బెంగళూరుకు రాసాగాను. ఇప్పుడేమో ఈ వానలో చిక్కి ఏమి చేయాలో తోచటంలేదు.'

"ఈ రాత్రి ఈ భయంకర వానలో ఎక్కడకని వెళ్తావు? అదిగో అక్కడ కట్టుతూ సగంలోనే ఆగిపోయిన సముచ్చయ ఇళ్ళు ఉన్నవి చూడు... అక్కడ ఇంకా వాచ్‌మెన్‌ను నియమించలేదులే... నిన్న రాత్రి నేను అక్కడే గడిపాను... రా... అక్కడికే వెళ్దాం. ఈ రాత్రి కూడా అక్కడే కాలాన్ని గడిపేద్దాం" అని ఆమె చెపుతూ ఆ ఇళ్ళకు దారి పట్టింది. నేను మౌనంగానే ఆమెనే వెంబడించాను. ఇళ్ళకు ఇంకా కిటికీలను పెట్టనందున ఆ జాగాలలో ఖాళీలు ఉన్నవి. అటువంటి ఒక ఖాళీనుంచి లోనికి చేరాము. గదులకు ఫ్లోరింగ్, ప్లాస్టరింగ్ లేకపోయినా, పైకప్పుకు స్లాబ్ ఉండటం వలన వాన గాలి దెబ్బల నుంచి తప్పించుకోవచ్చు. గోడకు వీపుల్ని ఆనించి, ఎదురుబదురుగా కాళ్ళు చాపి కూలబడ్డాము. వానకు బట్టలు తడిసి, వంటికి అతుక్కొని ఉన్నవి. చలికి శరీరం గడగడ వణుకుతుంది. అయితే కడుపుకు కొంచెం భిక్ష ఆ యువతి మూలకంగా పడటం వలన ఏదో ఒకింత సమాధానం దేహానికి దొరికింది.

అప్పుడప్పుడు ఫళఫళమని మెరుస్తున్న ఉరుములు,మెరుపులు, అస్పష్టంగా వీధిదీపం నుంచి వస్తున్న మందపాటి వెలుతురులో నేను ఆ యువతిని నిశితంగా పరిశీలించా. ఆమెకు పదహారో, పదిహేడో ఏళ్ళు ఉండొచ్చు. గుంగురు గుంగురాలైన ఆమె తల వెంట్రుకలు తడిచి, తలకు అంటుకుపోయి ఉన్నవి. ముఖంమీద గాయం గుర్తు ఉంది. కొంచం నల్లటి దేహవర్ణంతో కృశించిన ఆ యువతిలో ఏదో ఒక ఆకర్షణ ఉంది. యువతి నా ఆలోచనలను పసిగట్టిన దానిలాగ "నేను అదిగో అక్కడ కనబడే మురికి వాడలో నివాసమై ఉంటాను. నా తల్లి జబ్బుతో చనిపోయింది. నా తండ్రి మారుపెళ్ళి చేసుకొని, వేరే ఒక మురికివాడలో ఒకామెతో కలిసి సహజీవనం చేస్తున్నాడు. నేను నా తల్లి నుంచి వారసత్వం వలన వచ్చిన గుడిసలో శ్యామతో ఉంటున్నా..." అని చెప్పసాగింది.

"శ్యామ.... అతనెవరు? నీమొగుడా."

'మొగుడే!'... ఆమె కొంచెం సేపు కళ్ళను మూసుకొని, తనేదో ఆలోచిస్తున్నట్లుగా కనబడింది నాకు. "ఆ... అలాగే అనుకో... అయితే అతను నాకేమి తాళికట్టలేదులే... అతనెప్పుడూ త్రాగుతూనే ఉంటాడు. అయితే... నా నుంచి ఏమి చేయటానికి అవుతది. అతనికి నామీద భలే ప్రీతి."

"ఏమిటి.... నీ ముఖం మీద ఆ గాయం గుర్తు?" అడిగాను నేను.

"అదా... శ్యామ మొన్నరాత్రి తాగటానికి నేను డబ్బుల్ని ఇవ్వనందుకు చితక కొట్టిన ఫలితమే ఈ గాయం... నేను ఎంతని అతనికి ఇచ్చేది. ఎట్లా ఇచ్చేది. నేను చేసేదే ఇళ్ళలో పాచిపనుల వృత్తి..." ఆమె దీర్ఘంగా నిట్టూర్పులు వదులుతూ కొంచెం సేపు మౌనం వహించింది.

బీదరికం, అనాథతనంను వదిలేస్తే వేరే ఏ నూన్యతా లేని ఆ సలక్షణమైన నిర్భాగ్యయువతినే చూస్తూ, ఆమెకు ఎట్లా స్వాంతనం చెప్పాలి అనేదే తెలియక, ఆమె నుంచే మళ్ళా మాటలు ముందుకు వస్తవని కాసుకొంటూ నేను అట్లాగే మునగదీసుకొన్నా. చలి ఎక్కువై నన్ను వణికించసాగింది.

ఈ గాయం వలన రెండురోజులు పనికే పోలేదు. ఇంటి యజమానురాలుకు అనుమానం వస్తే "పనికి రామాకు" అని అంటది. ఇక చేతిలో డబ్బులు లేకపోతే గుడిసెకు వెళ్ళటానికి భయం... రాత్రికి తాగటానికి డబ్బులు ఇవ్వలేదు అంటే ఈ శ్యామ నుంచి నాకు బడితపూజ ఖాయం అనేదే నా భయం. అందుచేత రెండు రోజుల్నుంచి ఇక్కడే నా నివాసం. ఆమె తనదే ఏదో తప్పు అనేలాగ ముగ్ధతతో చెప్పింది.



"ఓ.... నాదీ ఒక బతుకేనా"... అంటూ ఆమె తనని తనే ప్రశ్నించుకొంది. "ఇదేనా జీవనం అంటే...?" ఆమె ఒక రీతిలో నిర్లిప్తతతో కూడిన స్వరంతో పలికింది. అయితే ఆమె నిర్లిప్తతలో ఎవరిమీద పితూరీలు లేవులే. ఆ సరళ స్వాభావిక యువతిలో ఆమె జీవనం ఏమిటేమిటో తనకు ఒక మోడల్ (మాదిరి)గా కన్పించసాగింది. ఆమె తన జీవన అనుభవాల నుంచి ఏదో అర్థం చేసుకొన్నదానిలాగ, దాన్ని మాత్రమే కోపం, అసహనం లేకుండా నీరసంగా చెప్పుకొంటుంది అంతే.

ఆమె జీవనాన్ని ఆమే ప్రతిఘటించుకొనేటప్పుడూ, ఆవిధంగా పరితపించు కొంటున్నా, ఆమెకు సమాజంగాని, అదృష్టంగాని అవకాశాన్నే కల్పించలేదు. తన నిర్భాగ్య జీవనంలోని విధిని తననుంచి ఆపేది అసాధ్యమని, తనొక్కతే నీటిప్రవాహంలో 'తేలాడే ఆకు' అనే వాస్తవాన్ని, దాని సత్యాన్ని తెలుసుకొనే మేధాతనం ఆమెలో సమృద్ధిగానే ఉన్నవి. ఒకవేళ, ఇంతహా నికృష్ట బతుకుకు విరుద్ధంగా ఆమె పోరాటం చేయటానికి ప్రయత్నిస్తే,అటువంటి ప్రయత్నం కేవలం ఆమె చావునుంచే పొందటం సాధ్యమవుతదేమో. అలాగే ఏదో ఒక రోజు సరళంగా చనిపోయేదాన్ని నిర్ధారించుకొన్న ఆమె అలాగే నిర్లిప్తతలో మునిగిపోయిందేమో అని నాకు అన్పించసాగింది.

చలితో గడగడ వణుకుతున్న నన్ను చూచి, ఆమె కరుణాపూరిత ధ్వనితో 'బాగా చలి పెడుతుందా' అని అడిగింది.

నా అథోగతిని స్మరించుకోగా, నాకు అపారదుఃఖం కలగసాగింది. ఏమి చెప్పాలి అనేది తెలవటం లేదు నాకు. ఇంకా ముడుచుకుపోయి, చలిని నిలువరించే ప్రయత్నాన్ని చేయసాగాను. ఆమె నా దగ్గరికి వచ్చింది. తన చీరను విప్పి ఇద్దరికీ సరిపోయేటట్లు కప్పి, నాపక్కనే ఒదిగి కూర్చొంది. "నన్ను దగ్గరకు లాక్కొని వాటేసుకొని పడుకో.... కొంచం వెచ్చగా ఉంటది" అంది ఆ కరుణామయి. వానలో తడిసి ముద్దైన ఆమె శరీరం నా వంటిని తాకగానే నాలో విద్యుత్ ప్రకంపనలు పుట్టసాగాయి. మృదువైన ఆమె ఉబ్బిన వక్షోజ శరీరభాగం నన్ను ఆదరించి పునర్జన్మను ప్రసాదించుతున్న అనుభవం నాలో కలగసాగింది. ఆమె నన్ను ఇంకా భద్రంగా ఒత్తుకొని చుంబించింది. నన్ను ఆలింగనం చేసుకొని తనలో ఇముడ్చుకొంది. రౌద్రమైన వానలో, ఆ భీకరమైన రాత్రిలో, అసంపూర్ణమైన ఆ కట్టడంలో, అనాథలమైన మేమిద్దరం ప్రణయులమో, చిలుకా-గోరికలమో, ప్రకృతి మాతశిశువులమో ఏదీ తెల్వనట్లుగా, ఆ క్షణాలలో మమత, కరుణ, ప్రీతితో శృతి కలిపి ఐక్యం చెందాము. బయట జోరువాన పడుతూనే ఉంది... ఆమె

నన్ను తనలో విలీనం చేసుకొంటూ, సంతసాన్ని ఇస్తూ, శాంతాన్ని కురిపిస్తూ అలాగే నిద్రకు జారాము.

రాత్రి అంధకారాన్ని పోగొట్టుకొని, ఉదయరవిని చూడసాగగానే ఆమె సర్రనే లేచి తనకున్న లంగా, రవికెను సరి చేసుకొంది. మా ఇద్దరికి దుప్పటి అయిన చీరను నిధానంగా నానుంచి విడిపించుకొని, దాన్ని తొడుక్కుంది. మరియు ఒకతీపి ముద్దుతో నన్ను మేల్కొలిపింది. ఇద్దరం ఆ ఖాళీగా ఉన్న కిటికీల కంతలనుంచి బయటపడ్డాము. వాన నిలిచింది. ఉదయ కిరణాలు సోకి వంటికి ఆహ్లాదాన్ని ఇవ్వసాగాయి. దారిలో కొంచం దూరం నడిచిన తర్వాత, ఒక మలుపులో ఆమె నా చేతిని వదిలి 'ఇకవస్తాను' అని చెప్పి వెళ్ళింది.

ఆ భయంకర కాళరాత్రిలోని ఆ మధుర అనుభవం గతించి ఐదు సంవత్సరాలు ముగిసినవి. ఆ నా సొగసిన కరుణామయి మళ్ళా నాకు కన్పించనే లేదు. ఆమె కోసం సుమారు దినాలు నేను వెతకని మురికివాడలే లేవు ఈ బెంగళూరులో. తిరగని గల్లీలు లేవు... నాకు బతుకులోని సొగసుమీద అనురాగాల నీటి బుగ్గను ప్రవహింప జేసిన ఆ దరిద్రదేవత, ఆ కరుణామయి ఎక్కడా నాకు కనబడనే లేదు కదా.

ఆమె ఇంతకీ ఏమైనా చనిపోయి ఉంటే, ఆమె అర్థహీన దీనబతుకు నుంచి ఆమెకు విమోచనారూపంలో చావు గనక వచ్చి ఉంటే,. ఆమె ఆత్మశాంతి కోసం నేను ప్రార్థిస్తాను. ఒకవేళ ఆమె ఎక్కడైనా ఎలాగైనా బతికి ఉంటే, ఆమెకు ఆమె జీవనం ఎంత తుచ్ఛమైంది అనే కల్పనను పోగొట్టటానికి నేను ప్రయత్నిస్తానులే. ఇదే నా ప్రార్థన ఆమె కోసం దేముడి ముందు.

(మూలం : కన్నడభాషలోని 'ఒందు మళెగాలద రాత్రి'

మూలరచయిత : హెచ్.ఎం. విశ్వనాథ.

మ్యాక్సింగోర్కి 'ఒన్ ఆటుమన్ నైట్' అనే కథ నుంచి ప్రభావితమై చేసిన రచనే ఇది అని మొదలే చెప్పుచున్నారు ఈ కథను కన్నడంలో రచించిన హెచ్.ఎం. విశ్వనాథగారు.)

❀ ❀ ❀

# సిద్ధత

"గడచిన రెండు సంవత్సరాల్నించి నా స్నేహితులు, పరిచయస్తులు, ఆప్తులు, సహజీవనం చేసినోళ్ళు ఒక్కొక్కరుగా ఈ లోకం నుంచి ఖాళీ అవుతున్నారు. ఏదైనా ఒకరోజు సావు నా పాలుకూ దూరం కాదులే అన్పించసాగింది నాకు. దానికని బయల్దేరడానికి నేను సిద్ధతల్ని చేసుకోవాల్సిందే. నేను నిర్గమించిన తక్షణం నీకు దిక్కే తోచదంతగా ఉండకూడదు... అందుకని"

"ఛీ... ఎంత మాటల్ని అంటున్నారు... చాలు, చాలు... ఊరుకోండి..."

"నేను ఊరుకుంటే, నేను శాశ్వతంగా ఉంటానా... ఊరుకొన్నా... లేకున్నా ... ఇవ్వాళో... రేపో సావు వచ్చేది ఖచ్చితమేగా..."

"దానికన్నా మొదలు నన్నే ఆ దేముడు తన దగ్గరకు పిలుచుకొంటే చాలు.... ముత్తైదులాగ చచ్చే యోగం నాకు దొరికినట్లౌతది"

"నాకన్నా నువ్వు మొదలు చచ్చేది లేదులే సౌభాగ్యా... ఎందుకనో చెప్పనా..." రెండు మూడు సంవత్సరాల్నించి నా సంబంధీకులు, స్నేహితులు, పరిచయస్తులు, బాల్యంలోని బాల్యస్నేహితులు... వీళ్ళే ఎక్కువమంది ఈ లోకం నుంచి వీడేందుకు టికెట్ తీసుకొన్నారు. దాన్లో కూడా మగోళ్ళే ఎక్కువమంది."

"మీ వాళ్ళు నా వాళ్ళుగా కారా..."

"కావొచ్చు... అయితే... అదే చెప్పానుకదా... ఈ లోకాన్ని విడిచిన నా సంబంధీకులలో మగాళ్ళే ఎక్కువ అని..."

"చాల్లేండి. మటమట మధ్యాహ్నం వేళలో సావు మాటలెందుకు?" కాళ్ళు కడుక్కొని భోజనాన్కి రండి... అరిటాకును పరిచాను....అప్పుడే ఒంటిగంట అయ్యింది కదా?"

భార్యాభర్తలైన మహాబలరావ్, సౌభాగ్య నడుమ నడిచిన సంభాషణ ఇది.

బాత్‌రూంకు వెళ్ళి కాళ్ళు చేతుల్ని కడుక్కొని టవల్‌తో తుడుచుకొంటూ, డైనింగ్‌హాల్‌కు మహాబలరావ్ వచ్చి భార్యతో సంభాషణను ముందుకు సాగించాడు. ఈ రోజు ఇంటికి

వస్తుంటే... అదే కదంబ రోడ్డులో బసప్పశెట్టి కిరాణా అంగడి ఉంది కదా... దాని ఎదురులో వస్తున్నా. ఆ కిరణా కొట్లో కూర్చున్న ఒకతను నా పేరు పిలిచి కేకేసాడు. ఎవరబ్బా.. అనే కుతూహలంతో కిరాణా అంగడి మెట్ల దగ్గరకు చేరా... తీరాచూస్తే... అదే మా ఊరికి సమీపంలోని బనకొప్ప పల్లెకు చెందిన విశ్వేశ్వరయ్య! ఆరామా... గీరామా అంటూ యోగక్షేమాల్ని అడుగుతూ "నీకు తెలుసా మహాబలరావ్... అదే ఈ గౌరీపురంలోని కాలేజ్‌లో సమాజశాస్త్ర ప్రొఫెసర్ అయ్యి రిటైర్ అయిన... మన బనకొప్ప చెంతే ప్రవహించే మైత్రానదికి అవతల ఒడ్డులో ఉన్న దొంబెగెద్ద పల్లెకు చెందిన చిదంబరయ్యగారి కొడుకు శ్రీధర్ నిన్న చనిపోయాడు అని చెప్పాడు." 'అయ్... అవునా...' ఆశ్చర్యం, ఆటంకంతో వివరాల్ని అడిగాను. రా... విషయం చెపుతా... అతని సావు ఎంత చిత్రంగా ఉంది అన్నాడు విశ్వేశ్వరయ్య. కిరాణా అంగడిలో కాలు పెట్టా. కొట్లో పనిచేసేటోడ్ని పిలిచి బసప్పశెట్టి ఒక స్టూల్‌ను విశ్వేశ్వరయ్య ప్రక్కనే వేయించాడు. దానిమీద కూర్చున్నాను...

"చాల్లేండి మీ పురాణం. అన్నాన్ని వడ్డించా. రండి భోజనానికి" సౌభాగ్యమ్మ ఎచ్చరించింది.

"వస్తున్నానే మహారాణి... ఇంకా ఎన్నిరోజులో ఈ అన్నం ఋణం..." అంటూ కుర్చీని జరిపి పరచిన అరిటాకు ముందు కూర్చున్నాడు మహాబలరావ్.

"అరటికాయ అంటుపులుసు, మెంతికూరపప్పు, కొబ్బరిచట్నీ చేసాను... దేన్నిముందు వడ్డించేది?" అడిగింది సౌభాగ్యమ్మ.

"వ్వా! అన్నీ నాకు ఇష్టమైనవే... దేన్నైనా వడ్డించు... ఇంకా ఎన్నిరోజులని వీటిని"

"మళ్ళీ అవే కూతలా... చాలు నిలపండి... " గదిరింది సౌభాగ్యమ్మ.

"ఆ సోషియాలజి ప్రొఫెసర్ శ్రీధర్... అతడ్ని నువ్వు చూసావు కదా! మనింటికి రెండుమూడుసార్లు వచ్చాడు. ఒకసారి ఆయన భార్యా వచ్చింది కదా. వాళ్ళ పిల్లలిద్దరికీ నేను పాఠాలు చెప్పాను కదా!" భార్య వడ్డించిన అరటికాయ అంటుపులుసును అన్నంలో కలుపుకొంటూ అన్నాడు మహాబలరావ్.

"హా... సరేలే" అంది సౌభాగ్యమ్మ.

"ఆ శ్రీధరయ్య రిటైరై మూడు సంవత్సరాలు అయినదట. ఈ గౌరీపురంలోని కావేరి ఫేజ్‌లో స్వంత ఇల్లు ఉందట. ఊరిలో పిత్రార్జితమైన తోట ఉందట. ఊర్లోని ఇల్లు



పాతబడి పాడైపోగా, దాన్ని పడగొట్టి కొత్త ఇంటిని నిర్మించసాగాడట. ప్రతిరోజు ఇక్కడ నుంచే కారులో అక్కడికి వెళ్ళి పనుల్ని చూసుకొని వస్తుండేవాడట... నిన్న సాయంత్రం అట్లాగే వస్తుంటే..."

"మిరియాల చారు ఉంది... వడ్డించనా...?" మధ్యలో అడ్డుకొంది సౌభాగ్యమ్మ.

"ఓహ్... మిరియాల చారా... పెరుగు వేసుకొనే ముందు మంచి కాంబినేషన్. మొదలే చెప్పాలి గదా... రెండుముద్దలు ఎక్కువ కలుపుకొనేటోడ్ని" అన్నాడు మహాబలరావ్.

"తిట్టకుండా ఉంటే ఒక మాట అడుగుతా..." ముసిముసి నవ్వుతో అంది సౌభాగ్యమ్మ.

"అడుగు .. ఏమిటది?"

"ఇంత జిహ్వా చాపల్యం ఉన్నోళ్ళను ఆ దేవుడు అంత తొందరగా తన దగ్గరకు తోలుకొని పోడట. మీకు తెలుసా... నా అత్త అంటే మీ అమ్మ ఈ మాటకు ఒక నిదర్శనం..." నవ్వుతూ అంది సౌభాగ్యమ్మ.

"నో... నో.. నీ మాటను నేను ఒప్పేది లేదు. ఆ విష్ణుభట్టు... అదే నాతో యక్షగాన తాళమద్దెలలో పాలుపంచుకొనే ఆయన... ఎంతా జిహ్వాచాపల్యమనిషో నీకు తెల్సుకదా! అదే పోయిన సంవత్సరం కెరెకొప్పలోని శివరామ హెగ్డె గారి ఇంట్లో యక్షగాన ప్రదర్శన నడిచింది కదా! ఆ దినం కేసరిబాత్‌ను వడ్డించారు. దాన్నేఎక్కువగా తిన్నాడు విష్ణుభట్టు. అబ్బా ఘుమఘుమలాడే తాజా నెయ్యితో, జీడిప్పులతో చేసిన ఈ కేసరిబాత్ రుచి నా జన్మలో ఇంతవరకు ఎరగను కదా! వచ్చే సంవత్సరమూ ఈ రోజున దీన్నే చేసి పెట్టండి... అని అడిగాడు ఆ పుణ్యాత్ముడు. అయితే, ఆ ప్రదర్శన ముగిసిన ఎనిమిది రోజుల తర్వాత ఈ విష్ణుభట్టు ఖలాస్ అయ్యాడు కదా!" అన్నాడు మహాబలరావ్. 'హ.. హాం... అదే ఆ శ్రీధరయ్య సంగతిని చెపుతున్నాను కదా. అతను ఎలాగున మరణించాడు అనేదాన్ని..' అని తను చెపుతున్న మూల విషయంలోకి తిరిగి వచ్చాడు మహాబలరావ్.

"అతడ్ని ఎట్లాగైనా చనిపోనీయండి... ఇప్పుడు మీరు అన్నాన్ని తినండి" అంది సౌభాగ్యమ్మ.

"తింటూనే చెపుతాను సరేనా... నిన్న ఎప్పటిలాగే వెళ్ళి తిరిగి వస్తున్నప్పుడు బెనకనహళ్ళి దగ్గర తన కారును దారి ప్రక్కన నిలిపాడట. సుమారుగా కారు అక్కడే నిలబడిందట... అక్కడే సమీపంలో ఒక చిన్న డబ్బా అంగడ్ని పెట్టుకొన్న ఒకతనికి అనుమానం వచ్చి కారు దగ్గరకు వెళ్ళి చూస్తే... శ్రీధరయ్య కారులోని స్టీరింగ్‌మీద తల

పెట్టి నిద్రపోతున్నాడట. ఆ డబ్బా అంగడి అతను 'సార్.. సార్...' అని మూడునాలుగు సార్లు పిలిచినా బదులివ్వలేదట. ఒళ్ళును ముట్టి లేపాలని ప్రయత్నిస్తే... స్టీరింగ్ నుంచి సీటులోకి ఒరిగాడట. ఎంత సావు ఇది. సావు ఎక్కడ, ఎప్పుడు వస్తది అనేది చెప్పటం కుదరదు కదా! పాపం ఆ శ్రీధరయ్య పిల్లలిద్దరూ దూరాన ఉన్నారట. ఒకరేమో ఆస్ట్రేలియాలో, మరొకడేమో అమెరికాలో. తూర్పు మరియు పశ్చిమ ఖండాల్నుంచి పిల్లలిద్దరూ రావాలట" అన్నారు మహాబలరావ్ భార్యతో.

"గడ్డ పెరుగు వడ్డించనా...?" అడిగింది సౌభాగ్యమ్మ.

"హు... వడ్డించు..."

భోజనాన్ని ముగించి, కొంచం సేపు విశ్రాంతి పొందాలని తన గదిలో మంచం మీద ఒరిగాడు మహాబలరావ్.

అట్లాగున పడుకొని ఉండగా.

గతించిన రెండు మూడు సంవత్సరాల అవధిలో ఈ లోకాన్ని వదలివెళ్ళిన తనవాళ్ళు ఎవరెవరని మనస్సులో లెక్కలు వేసుకోసాగాడు... మొదటిగా జ్ఞాపకానికొచ్చింది జ్ఞానసాగర హైస్కూల్‌కు హెడ్‌మాష్టారైన శివరామయ్య. వారు తనకు దూరపుచుట్టం కూడా. ఎస్.ఎస్.ఎల్.సి పరీక్ష పేపర్ల వాల్యుయేషన్‌కని వెళ్ళినప్పుడు ఆ శివరామయ్య గారే ఆ సెంటర్‌కు చీఫ్ ఎక్సామినర్. తామిద్దరం లాడ్జింగ్‌లో ఒకే రూంలో కలిసే ఉన్నాము కదా... రిటైరై నాలుగే సంవత్సరాలు... ఆయన ఈ లోకాన్నుంచి వెళ్ళారు కదా! సరళ, సజ్జన వ్యక్తి... ఇంకా నాలుగు కాలాలు ఆయన బతికుండాల్సింది.

మరొకాయన మంజునాథ మరాఠె. తన కాలేజ్‌మేట్. తాలూకాఫీసులో శిరస్తాదారుగా ఉండేవారు. తనుండే వీధిచివర్లోనే ఆయన ఇల్లు. వారానికొకసారో రెండుసార్లో తామిద్దరం పరస్పరం కలుస్తుండేవాళ్ళం. శిరస్తాదారు పదవి నుంచి తహశీల్దారుగా ప్రమోషన్ వచ్చింది. ఆ ఖుషిలో తనని, సౌభాగ్యను వారి ఇంటికి భోజనానికని పిలిచాడు. అదైన ఒక నెలలోనే ఈ లోకానికి గుడ్‌బై చెప్పాడు.

ఇంకొకాయన తన బాల్యంలోని దోస్తీ శీనప్ప. పిల్లలలాగ ఉన్నప్పుడు ప్రతి శని ఆదివారాలు చైత్రానదిలో అదెన్ని గంటలో ఈత కొట్టుండేవాళ్ళం. ఈతలో శీనప్ప నిష్ణాతుడు. ఇద్దరు భార్యల్ని పోగొట్టుకొని... మూడో ఆమెను లగ్నం చేసుకొని నలుగురు పిల్లల తండ్రైయ్యాడు. కచేరి పనులకనో, వక్కలు... యాలకుల అమ్మకానికనో గౌరీపురానికి మా పల్లెనుంచి వస్తుండేవాడు. వచ్చినప్పుడల్లా మా ఇంటికి వస్తుండేవాడు. ఉత్త చేతులతో వచ్చేవాడుకాదు. తన తోటలో కాచిన అరటిగెలనో, ఇంటివెనుక కాయించిన



కూరగాయల్నో తెచ్చి ఇచ్చేవాడు. ఊరికి తనొచ్చిన విషయం తెలిస్తే, తక్షణం తన ఇంటికొచ్చి భోజనానికని పిలుచుకొని వెళ్ళేవాడు. ప్రతిసారి ఊరికి వెళ్తే, శివప్ప ఇంటిలో ఒకపూట భోజనం వ్యవస్థ ఉండేది తప్పనిసరైంది... అతనుచనిపోయిన రోజు తనెంతగా కలత చెందానో కదా!

ఇంకొక ఆసామి ఉన్నాడులె. ఈయన జగదీశకిణి. రిటైరైన తర్వాత ప్రతిదినం సాయంత్రం వాకింగ్‌కు వెళ్ళి బసవేశ్వర పార్క్‌లో కొద్దిసేపు కూర్చుండే తనకు ఈ పార్క్‌లో పరిచయం అయ్యారు. ఆయనా రిటైరైనోడో... తనలాగ హైస్కూల్ మేష్టారుగా కాదు. నేషనలైజ్డ్ బ్యాంక్‌లో ఉద్యోగిగా ప్రవేశించి, డివిజినల్ మ్యానేజర్‌గా సర్వీస్ పొంది రిటైర్ అయ్యారట. ఉత్తర – దక్షిణ భారతంలోని పలు నగరాలలో తను పనిచేసిందాన్ని ఆయన గర్వంతో చెప్పేవారు. రిటైర్ అయ్యేదానికి నాలుగు సంవత్సరాల మునుపు బనవాసిని చూసేందుకని వచ్చినప్పుడు ఈ గౌరీపురానికి భేటి అయ్యారట. ఇక్కడున్న ప్రశాంత వాతావరణం, చల్లగాలి ఆయనకు ఎంతో ఇష్టాన్ని కలిగించిందట. తన రిటైర్‌మెంట్ జీవనాన్ని ఈ గౌరీపురంలోనే గడపాలని నిర్ణయించుకొని... ఇక్కడొక సైటును కొని, ఇల్లు కట్టించుకొని, రిటైర్ అయిన తర్వాత ఇక్కడ సెటిల్ అయ్యారట.

ఆయన కొడుకు – కోడలు, కూతురు – అల్లుడు నలుగురూ డాక్టర్లేనట. ఎవరూ ఈ దేశంలో లేరట. కొడుకు–కోడలు అమెరికాలోని న్యూజెర్సీ దగ్గర, కూతురు– అల్లుడు లండన్‌లోనట... ఈ విషయాలను జగదీశకిణే చెప్పారు తనతో.

జగదీశకిణి చూడటానికి కొంచం లావుపాటి మనిషి. ఆరోగ్యమూ బాగానే ఉంది. ఇంటిలో ఇల్లాలు 'అది తినకండి... ఇది తినకండి... ఆరోగ్యానికి మంచిదికాదు" అనే నియమాల్ని పెట్టుండేదట. ఆయన ఇంటి సమీపంలో రోడ్ కార్నర్‌లో లేతదోసకాయల్ని అమ్మే కుర్రోడు ఒకడుండేవాడు. ప్రతిదినం సాయంత్రం ఐదు ఐదున్నరకు నువ్వు ఈ కార్నర్‌లో ఉండాలి. నా కోసం ఫ్రెష్‌గా దోసకాయల్ని ముక్కలుగా తరిగి, దానికి ఉప్పు–కారం పట్టించి ఇవ్వాలి అని హుకుం జారిచేసాడు. పాపం ఆ పోరడు శ్రద్ధతోఆ పనిని చేసేవాడు. ప్లాస్టిక్ చిప్పలో పెట్టుకొని, ఆ దోసకాయ ముక్కల్ని తనకూ ప్రతిదినం ఒక భాగాన్ని ఇచ్చేవారు. జతగా పార్క్‌లో వేరుసెనగలు, కురం కురం అటుకులు అమ్మేటోళ్ళనుంచి ప్రతిదినం ఖరీదుచేసి, ఒక్కరోజూ తన నుంచి వాటికి డబ్బుల్ని ఖర్చుగానీయకుండా చూసేవాడు.

పార్క్‌కు ప్రతిదినం వస్తుండే ఆయన ఒకరోజు రానేలేదు... ఏమైనా కష్టం సంభవించిందేమో...లేక వేరే ఏదైనా ఊరికి వెళ్ళుండొచ్చేమో అని భావించా...

మూడోరోజు, నాలుగోరోజు, ఒక వారం గడిచినా జగదీశకిణి జాడే దొరకలేదు. ఒకసారి తమ ఇంటి అడ్రస్సును చెప్పింది గుర్తుకొచ్చింది. దాన్ని నెమరేసుకొంటూ తనొక రోజు పార్క్‌కు వెళ్ళే బదులు ఆయన ఇంటివైపుకు దారి పట్టాను. ఆరోగ్య అని ఇంటికి పేరుంది. తమ కోడలే ఆ ఇంటికి ఆ పేరును సూచించింది, తమ ఇంటిలోని నలుగురూ డాక్టర్లే కదా అందుకని జనానికి ఆరోగ్యభాగ్యాన్ని ఇచ్చేదే తమ కర్తవ్యమని భావించి, కోడలు ఆ ఇంటికి 'ఆరోగ్య' అని నామకరణం చేసిందని జగదీశకిణి ఒకసారి చెప్పారు.

'ఆరోగ్య' భవనం ఎదురు తను వెళ్ళి నిలబడ్డాడు. గేటును నెట్టుతుంటే, చిన్న అమ్మాయి పోర్టికో దగ్గరుంది. "డ్యాడ్... సమ్ ఒన్ ఈస్ ఓపెనింగ్ ద గేట్, ఎంటరింగ్ ఇన్‌సైడ్" అంటూ ఇంటిలోపలికి దృష్టిని నిలిపింది.

పాప అన్నదాన్ని విన్పించుకొన్న డ్యాడి... తెల్లటి శరీర వర్ణంతో, దృఢంగా ఉన్న ఒకతను ఇంటిలోంచి బయటకు వచ్చాడు.

'ఇది జగదీశకిణి గారి ఇల్లేనా?" తన నుంచిప్రశ్నె.

"అవును... అవును..." అన్నాడు ఆ దృఢకాయుడు.

"జగదీశకిణి గారిని నేను కలుసుకోవాలి... వారు ఇంటిలో ఉన్నారా?"

"వ్వాట్... జగదీశకిణి... ఐయామ హిస్ సన్ – ఇన్–లా జోసెప్ రెబెల్లో..." అని చెప్పాడు అతను.

ఓహ్... ఇతను విదేశీయుడా... కూతురు – అల్లుడు లండన్‌లో ఉన్నారని తనకు ఇంతకు మునుపు కిణిగారు చెప్పింది గుర్తుకొచ్చింది.

జగదీశకిణి తమ అల్లుడు విదేశస్తుడు అని చెప్పనేలేదు. ఇతనికి కన్నడభాష రాదని తెలుస్తుంది. తను 'ఐయామ్ మహాబలరావ్... రిటైర్డ్ హైస్కూల్ మాష్టరు... ఐయామ్ ది ఫ్రెండ్ ఆఫ్ యువర్ ఫాదర్ –ఇన్–లా మిష్టర్ జగదీశకిణి" అని పలికాను.

"ఓహ్... ఐసీ.. కమిన్ ప్లీస్... బట్ వెరి స్సారి... లాస్ట్ సండె మై ఫాదర్–ఇన్–లా ఎక్స్‌పైర్డ్... సో ఉయి కేమ్ ఫ్రం లండన్" అని చెప్పాడతను.

"ఓహ్... ఐ యామ్ వెరిస్సారి... ఐ డోంట్ నో దట్... " అన్నాను నేను.

"దట్స్ ఆల్ రైట్... ప్లీస్ కమిన్... మీట్ మై మదర్– ఇన్–లా. బ్రదర్–ఇన్–లా" అంటూ ఇంటిలోకి ఆహ్వానించాడు ఆ అల్లుడుగారు.

జగదీశకిణిగారి భార్య పరిచయం నాకెక్కడుంది? ఇంకా వారి కొడుకు –కోడలు....



"థాంక్యూ... ఐ విల్ కమ్ అనదర్ డే..." అంటూ అక్కడ్నుంచి బయటపడ్డాను.

ఇక.... ఇంకొకరి సావు అంటే నాకు బావైన మృత్యుంజయుడి సావు... తన పేరే మృత్యుంజయ, సావు తనని సమీపించేది లేదు, తనే రమ్మని పిలిస్తేనే అది వస్తది అని అంటుండేవారు బావ.

అయితే పేగుకు క్యాన్సర్ వచ్చి పోయిన సంవత్సరము చనిపోయాడు.

ఇంకా చెప్పాలంటే తీరా నికట సంపర్కం లేకపోయినా, పరిచయస్తులైన దయానంద షిండె, కమలాకర దేశాయి, పురంధరగౌడ, అబ్దుల్ ముజీబ్, ఫ్రాన్సిస్ డి'కోస్ట, ముకుంద... పోయిన రెండు మూడు సంవత్సరాలలో టపాకట్టారు కదా!

అదే నిన్న చనిపోయాడే... ఆ శ్రీధరయ్య సోషియాలజీ ప్రొఫెసర్... దూరదేశాలలో ఉండే ఆయన పిల్లలకు ఆ సమాచారాన్ని ఎట్లా తెలిపారో, వారెట్లా వచ్చారో! తన ఇంటిలో ఐ.ఎస్.డి. సౌలభ్యం లేదు కదా. హ్యూష్టన్‌లో ఉండే కొడుకు – కోడలు, జర్మనీలో ఉండే కూతురు – అల్లుడు... వాళ్ళే ఫోన్ చేస్తుండేవారు. తనెప్పుడూ వారికి ఫోన్ చేయలేదు. అర్జెంటై ఏమైనా చెప్పాలనుకొంటే... సామ్రాట్ హోటల్ యజమానైన హేరంబకు చెప్పి... పిల్లల ఫోన్‌నెంబరు ఇచ్చి కాల్ చేయమని చెప్పు అని చెప్పేటోడు తను. పిల్లలు విదేశాలకు వెళ్ళిన తర్వాత ఒకట్రెండు సార్లు మాత్రమే హేరంబ దగ్గర ఈ విధంగా చేసాను. తనేమైనా ఇవ్వాళో... రేపో సడన్‌గా కళ్ళుమూస్తే... కొడుకు –కోడలు, కూతురు – అల్లుడుకు ఎట్లా విషయాన్ని తెలపాలి అనేది సౌభాగ్యకు తెలవక కంగారు చెందేది వద్దులే. జతగా... తను మరియు సౌభాగ్య పేర్లమీద ఎక్కడ ఎంతెంత డబ్బును డిపాసిట్ చేసింది.. ఎప్పుడవి మెచ్యూర్ అవుతవి... మొదలైన సమస్త వివరాల్ని... పడుకోబోయిన మహాబలరావ్ దఢాల్నే మేల్కొన్నాడు. టేబిల్ సొరుగును తెరచి, చిన్న నోట్‌బుక్‌ను తీసుకొన్నాడు.

బాల్‌పెన్నును తీసికొని రాయసాగాడు.

టీ తాగడానికి రండి అని పిల్వడానికి వచ్చిన సౌభాగ్యమ్మ, భర్త అప్పటికే లేచి ఏదో రాయటాన్ని చూసి " ఏమి రాస్తున్నారు..." అని అడిగింది.

"అదే... నేనేమైనా సడన్‌గా కళ్ళుమూస్తే... నీకు కష్టం కలగరాదని... పిల్లలకు ఫోన్ చేసి విషయాన్ని ఎలాగున చెప్పే అంశం..."

"ఏమైంది మీకీరోజు? ఏమిటేమిటో చేసేదానికి బయల్దేరారు... దాన్నంతా రాసేది వద్దు... ఏమి రాయకండి... వచ్చి చాయ్ త్రాగండి..." అంది సౌభాగ్యమ్మ.

చాయ్ త్రాగి వచ్చిన మహాబలరావ్ తను రాస్తున్నదాన్నే ముందుకు సాగించాడు.

వాకింగ్‌కు వెళ్ళే సమయం అయినా భర్త ఇంకా రూంలోనే రాస్తూ కూర్చున్నదాన్ని గమనించిన సౌభాగ్యమ్మ "ఏవండీ... ఈ రోజు వాకింగ్ పాకింగ్ లేదా... రాసేదేనా మీ కార్యక్రమం" అని అంది.

మహాబలరావ్ భార్య మాటలకి జవాబు ఇవ్వలేదు... రాసేదాన్ని ఆపలేదు... భర్త రాస్తూ కూర్చున్న గదిలోకి వచ్చిన సౌభాగ్యమ్మ... "చాల్లేండి మీ సంబడం... లేచి వాకింగ్‌కు వెళ్ళిరండి" అని ఒత్తిడిని కలగజేసింది.

ఇష్టంలేని మనసుతో పైకి లేచాడు మహాబలరావ్.

రాత్రి భోజనాన్ని ముగించి... పడుకోబోయే ముందు భార్యతో "పిల్లల ఫోన్ నెంబరు డైరీలో ఉంది... దాంట్లో సామ్రాట్ హేరంబ ఫోన్ నెంబరు ఉంది... అతనికి ఫోన్ చేసి... అతని సహాయంతో ఈ నంబర్లకి పిల్లల సంపర్కం దొరుకుతది..." అని చెప్పాడు మహాబలరావ్.

"మళ్ళీ మొదలైందా మీ పురాణం... పడుకోండి... శివా...రామా అంటూ ఆ దేవుళ్ళను స్మరించుకోండి... చచ్చే చింతతో నిద్రను చెడగొట్టుకోకండి" భర్తను గదుముతూ అంది సౌభాగ్యమ్మ.

"అదికాదే సౌభాగ్యా... సావు ఎప్పుడు ఏ గడియలో వస్తది అనేది ఎవర్నుంచి తెలుసుకొనేది అయ్యేదిలేదులే. శిశువు జన్మించే ముందు మనం పుట్టే బిడ్డకని సిద్ధతల్ని చేసుకొంటాం కదా! అలాగే వచ్చే-ఖండితంగా వచ్చే సావుకూ సిద్ధతల్ని చేసుకోవాల్సిందే. అలాగే సిద్ధతల్ని చేసుకొంటే తప్పేముంది..." అన్నాడు మహాబలరావ్.

సౌభాగ్యమ్మ మరు మాట్లాడలేదు ఈ తర్కానికి.

రోజూ ఉదయాన తనకన్నా ముందే లేచి... ప్రాంగణంలో కసవు చిమ్మి... నీళ్ళు చల్లి ముగ్గేసి, టీ తయారుచేసి తనను లేపే అర్ధాంగి... తను లేచే సమయం వచ్చినా, ఇంకా నిద్రలోనే ఉన్నదాన్ని గమనించిన మహాబలరావ్... "సౌభాగ్యా... ఏంటి... ఇంకా లేవనేలేదు... ఆరోగ్యం సరిగా లేదా... ఏంటికత..." అంటూ భార్య ఒళ్ళును పట్టుకొని తట్టాడు.

సౌభాగ్యమ్మ నుంచి ఏమి ప్రతిక్రియ రాలేదు...

సావు ఎవరికి, ఎప్పుడు, ఏగంటకు వస్తది అనేది చెప్పేది ఎవర్నించి సాధ్యం కాదులె!

(మూలం కన్నడభాషలోని 'సిద్ధత'ను రచించినవారు టి.ఎం.సుబ్బరాయ.)

31/12/2006

# ఆశ్చర్యాలే లేని ఊరిలో

"గజానణ్ణ తన పల్లెను వదిలి ఎక్కువ తక్కువగా ఇరవై సంవత్సరాలు గడిచినా, నగరంకు చెందిన నాగరికుడిగా పరివర్తనం చెంది, ఏమైనా ఆశ్చర్యాలు (విస్మయాలు) పొందేదానిని అతను ఈ రెండు దశాబ్దాల నుంచి వెతుకుతూనే ఉన్నాడు. ఈ కార్యక్రమంలో అతను ప్రతిరోజూ ఓడిపోతూనే ఉన్నాడులే. స్వర్గంలో యముడ్నైనా వెతకొచ్చేమోగాని... ఇక్కడ ఈ నగరంలో ఆశ్చర్యాల్ని పొందేంత సంగతులు దొరికేది సాధ్యం గావట్లేదు అని అతనికి అన్పించేది. తనకు ఆశ్చర్యాన్ని పుట్టించే ఒకే ఒక సంఘటన ఇక్కడ జరగలేదు అనేది అతనికి ఆశ్చర్యాన్నే కలిగించడం లేదు కదా...! ఎందుకంటే ఈ నగరంలో ఏది దొరికినా ఆశ్చర్యం పుట్టదు.... ఏది దొరకక పోయినా విసుగు పుట్టదు అనే స్థిరాభిప్రాయానికి గురైయ్యాడు గజానణ్ణ.

నగర జీవితమే అంత. ఇక్కడ అన్నీ ఉంటవి. ఇంకొక పార్శ్వంలో చూస్తే ఏమీ ఉండవు కదా! అందుచేతే ఇది నగరంగా ఉందిలే... అన్ని ఆశ్చర్యాలను సమాధులుగా చేసి దీన్ని (ఈ నగరాన్ని) కట్టారులే...ఆశ్చర్యాల్ని ఖూనీ చేస్తూనే ఈ నగరాన్ని పెంచేసారులే... గజానణ్ణ వేదాంత ధోరణిలో మాట్లాడుతున్నాడిప్పుడు. సంవత్సరంలో క్రమం తప్పకుండా ప్రభాతకాలంలో ఐదుగంటల వేళకే మహానగర పాలికకు చెందిన నీటివిభాగం కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేస్తుంది కదా!

దేనికని ఆశ్చర్యపడాలి ఈ నగరంలో. సర్రంటూ బ్యాంక్‌లోని యంత్రమే డబ్బుల్ని (నోట్లను) లెక్కించినట్లుగానే, 24 గంటలూ బర్రుబర్రుమంటూ పరిగెత్తే వాహనాల జాత్రకు ఆశ్చర్యాల్ని పొందాల్సిందేనా? రెండు రెండు గంటలకూ శవాల మాదిరిగా నిస్తేజమైన ట్రాఫిక్‌జామ్‌కు ఆశ్చర్యాన్ని పొందాలా? పుస్తకాల్ని జోడించినట్లుగా ఒకదానిమీద ఇంకొకటిగా 28 అంతస్తుల్ని కట్టే భవననిర్మాణ తంత్ర జ్ఞానానికి 'అబ్బా' అని అనాలా? అది ఏమైనా ప్రమాదానికి గురై ఒకసారి 'ధఢ్' మంటూ కూలిపోతే 'అబ్బబ్బా' అంటూ ఉద్ఘరించాలా? కష్టమో, సుఖమో అని తలుపోస్తూ ఉదయం ఎనిమిది గంటలకే ఇల్లొదిలి, పదిగంటలకు ఆఫీస్‌కు ముట్టి, రాత్రి తొమ్మిది గంటలకు అమ్మయ్యో అంటూ ఇళ్ళకు చేరుకొన్న జనాల్ని (మధ్యతరగతి వాళ్ళను) చూసి 'అహో' అని అనాలా? టిఫిన్ బాక్స్, మంత్లీ బస్‌పాస్, కేశాలతో ఉన్న మాసిపోయిన దువ్వెన, సగం ఖర్చు అయిన ఫెయిర్

అండ్ లవ్లీ ట్యూబ్ ప్యాకెట్, దేనికైనా ఉండనీ అని భావిస్తూ బ్యాగ్‌లో నింపిన న్యాప్కిన్ (ముట్టుగుడ్డ), చిన్న అద్దం, పౌడర్ డబ్బా వీటితో సరసరా పరిగెత్తి బస్‌లోకి చొరబడే రిసెప్షనిస్ట్ రీటా గందరగోళాన్ని చూసి 'భళారే' అని అనాలా? నగరంలో ఎక్కడెక్కడైనా ఎంతో గజిబిజిలో ఉన్నా, తమకోసం రోడ్‌ను ఖాళీచేసి ఒకదాని వెనుక ఇంకొకటిగా జంభంతో సాగే మంత్రిగారి మిలమిలలాడే కార్ల దండును చూసి 'అరె ఏమిరా ఈ లోకం' అని అనాలా?

'ఇవన్నీ మామూలే ఇక్కడ ఈ నగరంలో' అని అనుకొంటాడు గజానన్న.

ఇలాగైతే ఏమైంది గజానన్నకు? అతడిలో దాగిన ఆశ్చర్యాల మనిషి చచ్చిపోయాడా?

ఏమి కాలేదులేండి... గజానన్న బాగానే ఉన్నాడు. నగరంలో బతికేదాన్ని నేర్చుకొన్నాడులే... తనలోనే తన గురుతును పోగొట్టుకొన్నాడు. అయినా వెళ్ళిన చోటెల్లా "గజానన; బి.కాం; ఐసిడబ్ల్యుఎ; సి.ఎ అనే గుర్తింపును పొందేటోడు. అలా వేరేవాళ్ళు గుర్తించుకొన్నప్పుడల్లా "పర్వాలేదు, వీళ్ళంతా నన్ను నాకన్నా మంచిగానే తెలిసికొని ఉన్నారులే" అని అనుకొంటుండేవాడు. మళ్ళా ఎలాగైనా చేసి ఆశ్చర్యాలను పొందాలి అనే తిక్కలతనంతో అసహనాన్ని చెందేటోడు ఒక్కొక్కసారి.

మొదటిసారి తను పనిచేసే ఈ నగరం నుంచి ఢిల్లీకి వెళ్ళేందుకు విమానం ఎక్కినప్పుడు గజానన్న గత స్మృతులలోకి జారాడు. ఈ విమానం మేఘాల్ని ఛేదించుకొని, నిశ్చల నీలాకాశంలోకి ఎగిరేటప్పుడు ఖచ్చితంగా నా గుండె పగిలిపోతది అనే భ్రాంతి కలుగుతది అని ఖుషి కలగొచ్చేమో...

విమానం రన్‌వేను దాటి, ఎగిరే సమయంలో అతనికి బాల్యంలోని సంఘటన జ్ఞాపకానికి వచ్చింది. 'గజానన అటు చూడు విమానం... పరిగెత్తుకొని రా...' అంటూ అక్క మిద్దె మీద నిలిచి పిలుస్తుంది. నిజంగా ఆమెకు విమానం కనబడలేదు. శబ్దాన్ని వినే నుదురుకు చేతిని ఆన్చి, మెడ ఎత్తి, ఎండతీక్షణతకు కన్నీరు వదులుతూ నిలబడిపోయింది. ఆ దరిద్రపు విమానం మబ్బులచాటున అప్పుడప్పుడు చూరుచూరుగా కన్పడుతూ చిన్న అల్యూమినియం చెమచా సైజులో కనబడిందే చాలు అక్కకు అదే పెద్ద సమాధానాన్ని కలుగజేసింది కదా! విమానం అంటే అదేంటి పిల్లల ఆట లాంటిదా? అంత మొత్తంలో కనబడిందే అదో ఘనమైన విశేషం అంటూ అక్క హితబోధన చేసింది తమ్ముడికి.

అప్పుడు ఎంతో దూరంలో చూసి అబ్బబ్బో అనుకొన్న విభ్రాంతిలో కాలుభాగపు ఆశ్చర్యం అయినా సాక్షాత్ విమానంలో కూర్చున్నాక కలగలేదు కదా! ఇదేంటి గొప్ప?



రైల్లో, బస్‌లో కూర్చొని ప్రయాణించినట్లే ఇక్కడా సీట్లో కూర్చోటం ఒకే విధంగా ఉందిలే. విమానం దానిపాటికి అది ఎగురుతుంది. మనమేమన్నా ఎగురుతామా? ఎగిరేది అంటుండనీ... అల్లాడేది లేదు కదా! ఢిల్లీకి చేరి దిగిన తర్వాత గజానన్నకు ఏమి అన్పించలేదు. తనుండే నగరానికన్నా కొంచెం పెద్దది ఈ నగరం అంతే. అవే వాహనాలు, అవే శబ్దాలు, అవే రోడ్లు, అదే జనం, భిక్షను వేడుకొనేవారూ ఇక్కడా ఉన్నారు. 'ఫుట్‌పాత్' లో తరుణిల నడుం చుట్టూ చేతిని వేసి వెళ్ళే హైటెక్ తరుణులూ ఇక్కడా ఉన్నారులే. న్యూస్ పేపర్‌ను పంచేటోళ్ళు ఇక్కడ కూడా లూనా సైకిళ్ళమీద వాటిని పంచుతూ ఉన్నారులే అని అనుకొంటూ ప్చ్... అని ఉసూరుమన్నాడు గజానన్న.

తన నెత్తికి తుప్పు పట్టుకొంది అని జనం ఆడిపోసుకొంటారేమోనని గజానన్న ఎన్నోసార్లు ఆలోచించుకొనేవాడు. నిజంగా తుప్పు పట్టిందేమో అని బెదిరింది ఉందిలే. నేనేమి చేసేది. ఏమైనా చలనం లేకుండా, ఏ సంగతులు కళ్ళకు కనబడకుండా ఉన్నప్పుడు ఎలాగున సౌందర్యంగా చెక్కి, ఎంతటిదిగా దాన్ని ప్రోగు పరిచితే ఏమి ప్రయోజనం అని తనలో తనే సమాధానపడేటోడు.

గజానన్న ఊర్ని విడిచింది పదహారో సంవత్సరంలో. ఎస్.ఎస్.ఎల్.సి అయిన తర్వాత ఎందుకు ఊర్ని వదిలాడు అనేది ఎవరికీ తెల్వదు. గజానన్న జీవనంలో ముందే ఏమవుతది అనే దాన్ని, అవసరం అయితే కథా రచయితగా నేను చెప్పగలను. అయితే నాకు కూడా అతను ఊరును వదిలి నగరానికి చేరిందానికి కారణం తెలియలేదు. అట్లాగే అతను ఒక్కసారైనా ఊర్నించి ఇక్కడకు చేరిన తర్వాత ఆ ఊరివైపుకే ముఖాన్ని మరల్చలేదు. అక్కడున్నోళ్ళు ఏమైయ్యారు అనేదాన్ని తెలుసుకొనే చిన్న ప్రయత్నాన్ని చేయలేదు ఈ ఇరవై సంవత్సరాలలో.

గజానన్నకు 36 లేక 37 సంవత్సరాలలో ఉండొచ్చు. పెళ్ళి చేసుకోలేదు. అలాగని నేనేమి బ్రహ్మచారిని కాదు అని అతనే చెప్పుకొనేటోడు. అట్లా చెప్పేందుకు అతని దగ్గర ఏమేమో కారణాలు ఉన్నవిలే. పెళ్ళికాలేదు...; బ్రహ్మచారి కాదు; తన పల్లెను గురించి ఆలోచించడు; ఆశ్చర్యాలు అనేవి ఈ మనిషి జీవితంలో లేవు కదా! వాటికోసం వెతుకుతున్నాడు అనేదాన్ని నేను (రచయితను) తెలుసుకొన్నమీదట ఇది మెంటల్ కేస్ కావొచ్చు లేకపోతే అబ్నార్మల్ (అతిరేక) మనిషి అని మీరు అనుకోవొచ్చు. అయితే ఖచ్చితంగా చెపుతాను... గజానన్న పూర్తిగా మామూలు మనిషే. అతనూ నగరంలోని ఇతరుల మాదిరిగానే పొద్దుపొడిస్తే ఆఫీసుకు వెళ్తాడు. అతనిదే అయిన ఆఫీసు ఉందిలే. జనంతో వ్యవహరిస్తాడు. డబ్బునూ సంపాదిస్తాడు. పెద్దగానే (దండిగానే) కూడబెట్టాడు.

ఉద్యోగంలో చేరిన ఎనిమిదో సంవత్సరంలోనే ఇల్లునూ కట్టించుకొన్నాడు. కారూ ఉందిలే. అయితే తనేంటో తన పనేంటో ఆఫీసును వదిలే్త ఇల్లు మాత్రమే. ఎవరి జీవితంలోనూ వేలు పెట్టేటోడు కాదు. అసలు అతనికి స్నేహితులే లేరు. స్నేహితురాళ్ళు అని వేరేవాళ్ళు అనుకొనే అంతటి స్త్రీలు ఉన్నా వాళ్ళు స్నేహితురాళ్ళు కాదులే. ఆఫీసుకొచ్చే ఏ గిరాకీదారులను అతను తనలోకి ఆహ్వానించుకొనేవాడు కాదు. పక్కా వ్యవహారస్తుడిగా ఉండేవాడు.

ఇన్ని సంవత్సరాలలో గజానణ్ణకు ఒకసారి కూడా వివాహం చేసుకోవాలి అనేది భావనలోకి రాలేదు. అలాగని విరాగిగా కూడా లేడులే. మన్మథబాణాలు గుచ్చుకొన్నప్పుడు ఆ బాధను నివారించుకొనేది అతనికి గుర్తే. రాత్రి ఇంటికొచ్చి శయన తల్పంలో సమపాలు వహించి ఉదయపు వేళలో జారుకొనేటోళ్ళ (మదవతుల) నంబర్లూ అతడి మొబైల్‌లో చాలా ఉన్నవిలే. వాళ్ళెవరితో ఇతను అనవసరంగా ప్రశ్నెల్ని అడిగేదిలేదు. వాళ్ళేమైనా వ్యక్తిగత ప్రశ్నెల్ని అడిగి జవాబులను రాబట్టుకోవాలని అనుకొంటే అవన్నీ ఇప్పుడెందుకని మంచంమీద ఆ సుర సుందరిని పొర్లిస్తాడు మన్మథతాపంతో. రతికేళలో కూడా పక్కా వ్యవహారస్తుడిగా ఉంటాడు.

అటువంటి సురసుందరీమణుల సౌఖ్యాన్ని పొందినా మొదటిసారి వాళ్ళతో చేరినప్పుడూ గజానణ్ణ అక్కడా ఆశ్చర్యాలను వెతికేవాడు. ఇంటర్‌నెట్‌లో వాళ్ళ నెంబర్లకని సెర్చ్ చేసేటప్పుడు మానిటర్‌లో వేడివేడి చిత్రాల్ని చూస్తూ అనుకొంటుండేవాడు. వీళ్ళలో నా వెతుకులాటకు ఒకటైనా నాదే అయిన అర్థం దొరుకుతదా అని భావించుకొంటే ఏ మన్నూ దొరకలేదు అక్కడ. ఆ విలాస మదవతులు నగ్నంగా ఉంటే, బ్లూఫిల్మ్‌లో చూచిన దానికన్నా ఎక్కువగా ఈ శయనమందిరంలో ఆశ్చర్యాలు ఏమీలేవు కదా అని అన్పించేదతనికి. అంతా అయిన మీదట చేతినుంచి చమురు వదిలింది, దేహం నుంచి చమురు (వీర్యం) నష్టం సంభవించింది అని అనుకొంటూ బోర్లా పడుకొనేవాడు.

ఇంటికి మదవతులను పిలుపించుకొంటాడు అని మనం భావిస్తే గజానణ్ణ దుష్ట కాముకుడేమి కాదులే. ఇలా పిలిపించుకొనేది ఎప్పుడో పౌర్ణానికో, అమావాస్యకో ఒకసారి మాత్రమే. ఇంటికి ప్రతిదినం ఉదయాన్నే వచ్చి, వంటపనిని చేసి వెళ్ళే చాకిరి మహిళను అతను తల్లిలాగ గౌరవ, పూజ్యభావంతోనే చూచుకొనేవాడు. ఆఫీసుకొచ్చే ఎవరిమీద కాముక దృష్టిని పెట్టేటోడు కాదు. ఎప్పుడు కావాలో అని అన్పిస్తే అప్పుడు మాత్రమే మొబైల్‌ను వినియోగించుకొనేవాడు.



ఇంతకీ గజానణ్ణ ఆశ్చర్యాలను ఎందుకని వెతుకుతున్నాడు. మీరెందుకు ఆశ్చర్యాన్ని పడుతున్నారు అని అడిగితే, దానికి జవాబుగా "నేనెందుకు ఆశ్చర్యాలకు గురైయ్యాను అనేది తెలుస్తది కదా! అందరి బతుకులూ ఆశ్చర్యాల సంతే కదా! చిన్న చిన్న ఆశ్చర్యాలు అప్పుడప్పుడు కలుగుతుంటేనే మాత్రం జీవనంలో ఉత్సాహం తొణికిసలాడుతది. అన్నీ సామాన్యంగానే ఉంటే ప్రతిదినం ఇంతేలే అని అన్పిస్తే, నిన్నటిరోజుకూ ఈ రోజుకూ వ్యత్యాసమే లేదు అని భావిస్తే బతికేది ఎట్లా? అప్పుడు తాత్సారం, విసుగు, జుగుప్స ఉద్భవిస్తవి" అనేది గజానణ్ణన వివరణ.

అతడికి ఇప్పుడయ్యేది ఇదే. అందుచేత విసుగు కలిగించింది. ఏదీ కూడా నూతనత్వంగా కన్పించడం లేదు. జోగ్ జలపాతంకు ప్రవాసం చేసినా నీళ్ళు కొంచం ఎత్తునుంచి క్రిందకు దుముకుతున్నవి అనేదే అన్పించింది. క్రిందికి ఉరికేది దాని గుణం. దానికి బదులుగా పైకి ఎగబాకితే (ఎగిరితే) జోగ్ జలపాతాన్ని సెహబాస్ అని అనొచ్చు. లింగనమక్కి ఆనకట్ట నుంచి గేట్లను తెరిస్తేనే ఆ జలపాతంకు నీరు లేకపోతే ఆ జలపాతంలో నీరే ఉండదు. ఇది సత్యం...

ఒకసారైనా తనకి మహదాశ్చర్యం కానీ... అప్పుడు తను నోరెళ్ళబెట్టి, ఊపిర్ని నిలిపేసి, అవసరం అయితే జీవమే నిలిచిపోనీ... అట్లాగున ఆశ్చర్యాన్ని పొందేందుకు ఎంత డబ్బు అయినా ఖర్చు అవ్వనీ... ఒకసారి చూసే అనుభవిస్తాను అని అనుకొనేటోడు. అటువంటివి సాధ్యమవుతవి అనేది కనబడుట లేదు కదా... జాతరలకూ వెళ్ళినప్పుడు తనుండే నగరమూ ప్రతిదినం జాతరలాగనే ఉంటది కదా... సర్కస్‌కూ వెళ్తాడు... పి.సి.సర్కార్ మ్యాజిక్ షోనూ చూసాడు. హాలివుడ్ స్టంట్ దృశ్యాల సి.డి.ని తెచ్చి టి.వి. పగలి పోయేంతగా వాల్యూమ్‌ను పెంచి చూసేటోడు. అన్నీ వేస్ట్ (దండగే) అని అన్పించేది అతనికి.

ఒకొకసారి రాజకుమారిని నవ్వించే పాత కాశీమజలి కథ గుర్తుకొచ్చి అతనికి నవ్వు వచ్చేది. నన్ను ఆశ్చర్యపరిచేవాళ్ళకు బహుమానం ఇస్తాను అనే ప్రకటనను ఇద్దామా? ఇదెంత పిచ్చి ఆలోచన? ఆశ్చర్యాలు ఎక్కడా ఉండవు. అవి నాలోనే జన్మించాలి. ఎవరో వచ్చి నిలబడి విదూషకుడిలాగ ప్రవర్తించి ఆశ్చర్యాలను కలగజేద్దామని ప్రయత్నిస్తే (నటిస్తే) నాలుగు వేట్లను వేయాలి వాడి మీద. లోకాన్ని చూసే దృష్టికోణాన్ని మార్పుచేసుకొంటాను అని అతను అనేకసార్లు సీరియస్గా ఆలోచించాడు. అయితే అన్నీ యథారీతిగానే కనబడుతున్నవి. నా కళ్ళు సరిగానే ఉన్నవి. వేరే రీతిలో చూసేది ఎట్లాగబ్బా? గజానణ్ణకు కన్‌ఫ్యూజ్ కలుగుతుంది... చత్... ఈ ఊరే సరిగా లేదు అని మనస్సులోనే ఉమ్మేసుకొన్నాడు.

సిగ్నెల్ వద్ద కారు నిలిపినప్పుడు, ఫుట్‌పాత్‌లో తల్లి చేతిని పట్టుకొని వెళ్తున్న బాలుడు 'అమ్మా అటుచూడు పక్షి' అంటూ ప్రక్కనున్న పార్క్‌లోని మేఫ్లవర్ వృక్షం (అగ్నిపూలచెట్టు) చివరికి చేతిని చూపెడ్తూ నోరెళ్ళబెట్టి నిలిచింది చూచినప్పుడు గజానన్ణకు 'నేనూ ఆ బాలుడిలాగ ఆశ్చర్యాన్ని పడాల్సిందే' అని అన్పించింది. బర్త్‌డే పార్టీలో బాయ్‌ఫ్రెండ్ ఇచ్చే బహుమానంకు యువతి 'వావ్' అని ఉద్గరించేది చూసినప్పుడు అనుకొనేటోడు 'తనూ ఆమెలాగనే ఆశ్చర్యాన్ని పొందాలని.' గుడిమెట్ల చెంత కూర్చున్న అవ్వ తనెదురు మొదటిసారిగా లేచి నుంచొని బుడిబుడి అడుగుల్ని వేస్తున్న మనవడ్ని చూసి 'అరెరెరె' అంటున్నప్పుడు, తనూ అవ్వలాగ పరివర్తన చెంది ఆశ్చర్యాన్నిపొందాలి అని అనుకొనేటోడు. అయితే ఐదు నిమిషాలలోనే మళ్ళా అతని అంతఃకరణంలో ప్రశ్నెలు పుట్టేవి... 'వాటిలో విశేషం ఏముంది?'అని.

తను అందరిలాగ సామాన్య మనిషిని కాదు అని గజానన్ణకు ఇప్పుడిప్పుడు అన్పించసాగింది. అయితే ఎవరూ ఇతడు కొంచం అబ్నార్మల్ (abnormal) అని అనుకొనేటోళ్ళు కాదు. ఇతనూ మనలాగే సామాన్య మనిషే అనేది ఆ జనంలో ఉండేది. అలాగున వాళ్ళకు అన్పించసాగింది గజానన్ణకు గుర్తైందిలే... ఇలాగెందులకు వాళ్ళకు భాసమైంది (అర్థమైంది) అనే దానిలో ఇతను గందరగోళం చెందాడు.

నేనెందుకిట్లా అసహనపడుతున్నాను? నాకైనట్లుగా అందరికీ అవుతుందా ఈ అసహన భావన? ఈ ఆశ్చర్యాలు అనేవి వయస్సైతే వాటంతటవే సావును పొందొచ్చేమో. అనుభవం పక్వం అయితే ఆశ్చర్యాన్ని పొందే మనస్సూ దుర్బలం కావొచ్చేమో! కాదు.... అట్లాగున కాదులే... ఆశ్చర్యాలు క్రమేణ చావవు. నేను నగరానికి వచ్చిన కొన్ని రోజులలోనే అది (కౌతుకం) ఒకేసారికి సంపూర్ణంగా చనిపోయింది. ఊరిలో (పల్లెలో) ఉన్నప్పుడు నేను ఆశ్చర్యాల మూటలతో ఉండేటోడ్ని. వర్షఋతువులోని మొదటివానకు ముక్కుపుటాలకు మణ్ణువాసన తగిలినప్పుడు ఆశ్చర్యాన్ని పొందేటోడ్ని. వాన నిలిచిన మీదట సూర్యుడి ప్రఖరతకు సఖైదాశ్చర్యాన్ని పొందేటోడ్ని. ఇంటివెనుకున్న పెరట్లో మిరపమొక్కల ఆకుల మీద నిలిచి మెరుస్తున్న హేమంత ఋతువులోని మంచుబిందువులు, అప్పుడే జన్మించిన ఎర్రటి ఆవుదూడ ఒకే గంటలో తల్లి పొదుగుకున్న చనులకు నోటిని తాపించి పాలను త్రాగేవిధం, ఎంతో భారమైన ఎరువు బస్తాలను చిత్తడిగా ఉన్న పొలంగట్టుమీద ప్రత్తి మూటలనేటట్లుగా తేలికగానే మోస్తూ తోటలోపలికి మాయమయ్యే జట్టులోని నాయకుడైన హనుమ, అక్కడెక్కడికో సలీసుగానే వెళ్ళివచ్చి డిఢీర్‌నే 'నేను ముట్టైయ్యాను' అని ఘోషించే అమ్మ, తాత శ్రాద్ధం రోజున నాయన అరటి ఆకులో



పిండాన్ని ఉంచి 'హోయ్ హోయ్' అంటూ పిలిచినప్పుడు ఆ క్షణంలోనే ఎక్కడెక్కడి నుంచే వచ్చేటి కాకులు.... ఒకటి కాదు రెండు కాదు ఎన్నెన్నో క్రొత్త సంగతులు ప్రతిదినం నానారీతులుగా కనబడుతూ పల్లెలో ఆశ్చర్యాల్ని కలిగించేవి. అరెరె ఈ నగరంలో ఉండటం వలన ఇప్పుడేమైంది?

నేను గొప్పోడ్ని అయ్యాను అనేది జవాబు కాదు... నేను చిన్నోడ్ని అనేది జవాబో కాదో తెల్వటలేదు కదా ఇప్పుడు.

గజానన్ణకు ఇప్పుడు నిజంగా విసుగేస్తుంది. అన్నిటినీ వదిలేసి ఎక్కడికన్నా పారిపోదామని అన్పించసాగింది. ఎక్కడికి పోయినా ఆశ్చర్యాలులేని బదుకే బతకాలనేది అతనికి మరింతగా దిగులును పుట్టించసాగింది. అదే కారు... క్రొత్తది త్రెచ్చినా దానికుండేది నాలుగే చక్రాలు కదా! అదే ఇల్లు... కొత్తది కొంటే సింహద్వారం నుంచే ప్రవేశించాలి కదా! అదే కచేరి, అదే ఉద్యోగం... వేరే ఉద్యోగాన్ని ప్రారంభించినా అక్కడా గాడిద చాకిరినే చేయాలి కదా... ఎక్కడా నూతనత్వం ఉండదులే. నూతనత్వాన్ని వెతుక్కొని వెళ్ళితే అది దొరకట్లేదు కదా! దొరికినా నాకు ఆశ్చర్యాన్ని కలిగించదులే.

ఇన్ని సంవత్సరాల తర్వాత గజానన్ణకు ఊరి మీద ఆలోచన రాసాగింది. అమ్మా–నాయన బతికి ఉండొచ్చా? అదే ఇల్లా లేక వేరే ఇల్లు కట్టించారా? అక్కకు పెండ్లి చేసి వేరే ఊరికి పంపించి ఉండొచ్చేమో... ఇంటి ఎదురులో పనసచెట్టు ఇప్పుడూ గుత్తులు, గుత్తులుగా కాస్తుందా? పల్లెలో ఎన్ని ఇళ్ళు ఉన్నవి అనేదే గుర్తు కావట్లేదు కదా! తోట అంచుకు చేరి ఉండే చిన్న జలపాతంలో ఇప్పుడూ నీరు ఉందా? రాత్రి వేటకని వెళ్ళి వచ్చేటోళ్ళు ఇప్పుడూ కాగడాలతోనే వెళ్తున్నారా? లేక బ్యాటరి గిటరీని తీసుకొని వెళ్తున్నారా?

అదేదో దివ్య గడియలో అనుకొన్నట్లుగా గజానన్ణ నగరాన్ని వదిలి పల్లెకు వచ్చాడు. అతను వదిలిన ఇల్లు అక్కడే ఉంది. అమ్మా– నాయనలు వృద్ధాప్యంలో ఉన్నారు. ఇతడ్ని చూసి అందరికీ ఆశ్చర్యం కలిగింది. అయితే ఇతనికి మాత్రం అన్నీ నిరీక్షించిన మార్పులే అని అన్పించింది. ప్రతి ఒక్కరి నుంచి ఎదురవుతున్న కుతూహలభరిత ప్రశ్నెలకు జవాబివ్వటం తెల్వటలేదు. గజానన్ణ మౌనానికి శరణం అయ్యాడు.

రెండు రోజులలో స్థిమితాన్ని పొంది మధ్యాహ్నపు వేళలో వాకింగ్‌కని వెళ్తుంటే ఒక పండు ముసల్ది ఎదురైంది. ఆమె నుంచి గురుతు దొరకటంలేదు గజానన్ణకు. ఆమె కంటూ ఇతడి గురుతు దొరికే ఛాన్సే లేదు. గజానన్ణ ఆమె ఎడంచేతికి చిటికెన వేలు

లేకుండా ఉన్నదాన్ని గమనించాడు. అవును సందేహమే లేదు. ఈమె రామీనే. తను పుట్టినప్పుడు తన జన్మకు పురుడు పోసింది ఈ నాటు మంత్రసాని రామీనే అని తన తల్లి అంటుండేది తనతో. తనకు మీసాలు మొలకెత్తే సమయంలో కూడా "బిడ్డా... నువ్వు చడ్డీలో పెంటను (మలాన్ని) పారుకొని, పులుముకొని ఏడుస్తూ వస్తుంటే.... నీ ముడ్డిని (గుదాన్ని) శుభ్రం చేసింది నేనే" అంటూ హాస్యాన్ని పట్టించేది రామి. ఇల్లొదిలి నగరానికి వచ్చే రోజున రామి గుడిసె ముందే వెళ్తుంటే, అక్కడే ఆ గుడిసెకున్న తడికె ద్వారం వద్ద నిలిచి 'హుశారు బిడ్డా.... పట్నం జీవితం" అంటూ ముఖాన్ని చిన్నదిగా చేసుకొని దీవించింది ఈ రామీనే.

"రామీ... నన్ను గుర్తుపట్టావా?" గజానణ్ణ అడిగాడు.

"ఓ.... నా ముద్దుల గజానణ్ణే కదా!" బోసి నోటితో వెనుకటి కాలంలోని ప్రీతి, మమతతో నవ్వింది రామి.

'ఓహ్ గాడ్"... అన్నిటా మార్పులు కనిపించినా రామి మాత్రం పూర్వపు మనిషే. వెంట్రుకలు తెల్లబడినా రామి మాత్రం చిన్నతనంలో తనమీద కురిపించిన వాత్సల్యాన్నే ఇప్పుడూ చూపుతుంది కదా! దంతాలు ఊడినా, పుట్టు చెముడు సోకినా,బుగ్గలు సొట్టలు పడినా, నుదుట కుంకుమ లేక వైధవ్యం పొందినా, గొంతు ముడుచుకుపోయినా, వక్షోజాలు ఉడిగిపోయినా, రామి మాత్రం వెనుకటి కాలంలోని ఔదార్యాన్ని, ప్రీతిని, మమతను, కారుణ్యాన్ని, వాత్సల్యాన్ని పోగొట్టుకోలేదులే...

ఇరవై సంవత్సరాల తర్వాత మొదటిసారిగా గజానణ్ణ దేహం లోపల ఏదో అల్లాడినట్లుగా అయ్యింది.

(కన్నడభాషలో 'మహాబల సీతాళబావి'గారి నుంచి రచించబడిన 'అచ్చరియిల్లద ఊరినల్లి' కథను 29-4-07 కన్నడప్రభ దినపత్రిక తన పాఠకుల కోసమని ప్రకటించితే, దానిని నేను తెలుగు పాఠకులకోసం అనువాదాన్ని చేసాను. కథలో అంతర్లీనంగా ముంబయి మహానగర జీవితం మరియు ఉత్తర,దక్షిణ కన్నడ జిల్లాల పల్లెజీవనం ప్రస్తావించబడినవి అనేదాన్ని నేను ఊహిస్తున్నాను సుమా! అనువాదంను చేసినది 29-04-2007)

❀ ❀ ❀

# బయలాట (యక్షగానం)

"తత్తోంత ధికుతక తైయ్యతైయ్య తక తత్తోంత ధికుతాధే... తద్దిన్న తాథే..'

మంజుభట్టుగారి చావిడిలోఉన్న బావిదగ్గర 'కుట్ట'డి తాళ మద్దిళ ఆర్భాటంతో నడుస్తుంది. అతను అంతే. 'సక్రెబైలు'లో మూడురోజుల యక్షగాన పండుగను చూసిన తర్వాత, యక్షగానంను నేర్చుకోవాలనే తపన ప్రారంభమైంది 'కుట్ట'డిలో. యువకుడే కాని ఈ పోరడు గొంతులో భాగవతాన్ని ఉచ్చరిస్తూ, చేతిలో చండ మద్దిలను కొట్టుతూ, కాళ్ళతో నాలుగు- ఆరు తప్పు అడుగుల్ని ఎగిరెగిరి వేస్తూ, ఎదురుగా ఉన్నోళ్ళకు తమాషాగా కనబడ్డాడు. నాయనమ్మకు 'సహస్రనామాన్ని' పఠించేందుకు ప్రేరణను కల్పించాడు. యక్షగానం ఆటను నేర్చుకొనే ఉత్సాహంలో కించిత్తు లోపమూ లేనట్లుగా ప్రవర్తించసాగాడు. దాంట్లో కూడా "నిడుగుంధద', భాగవతులైన మంజభట్టుగారి దేవిడిలో వారానికి మూడురోజులు 'యక్షగానం'ను నేర్పేది ప్రారంభించిన మీద, ఖ్యాతిగాంచిన 'పార్తిసుబ్బ'న అవతారమే అన్నట్లుగా 'కుట్ట' నర్తించేదాన్ని ఆరంభించాడు. నడకలో కర్ణుడిలాగ, నిలబడితే హనుమంతుడిలాగ, పడితే భీముడిలాగ, లెగిస్తే యముడిలాగ నర్తించేవాడు. ఇలాగున భట్టుగారి చావిడినుంచి వినబడుతున్న భాగవతంకు 'కుట్ట' చిందుల్ని వేస్తున్నాడు. నీళ్ళను తోడుతున్న నాగమ్మ సహస్రనామంను ఆరంభించింది.

"ఏయ్... నిలుపు నీ చిందుల్ని. ఇక్కడొకసారి వచ్చి చేద కడవను పట్టుకో... రోజంతా చేతుల్ని కాళ్ళను ఎగిరిస్తే పనులు ఎట్లా అవుతవి" అంటూ అరిచింది. లంకా దహనానికని బారుగా తోకను పెంచే ఆసక్తిలో ఉన్న 'కుట్ట'కు ఈ మాటలేవి వినబడలేదు. 'రఘునందనుణ్ని ధ్యానిస్తూ ఎగిరాడు హనుమ' అనే కీర్తనాన్ని వింటూ ఆ ఒడ్డునుంచి ఈ ఒడ్డుకు ధడాల్నే ఎగురుతుంటే, నాగవ్వకు పైత్యం నెత్తికి అంటుకొంది.

"నేను అప్పట్నుంచి అంటుంది చెవులలో పడలేదా? బోడి ముండాకొడుకా.... రా ఇటు... మూతికి రెండు వేట్లు వేసి, కోతిలాగానే నీ రూపాన్ని మారుస్తాను" అంటూ బకెట్‌లోని నీటిని రప్పంటూ 'కుట్ట'డి మీద కుమ్మరించింది నాగమ్మ.

"నువ్వెప్పుడూ ఇంతేలే... నేను ఎప్పుడైతే యక్షగాన చిందుల్ని వేస్తానో.. నీ రామాయణం ప్రారంభమవుతది... నిన్న యజమానిని అడిగా... నేను 'బయలాట'ను

ఆడేదానికి అడ్డుకొనేది లేదు అని అన్నారు వారు.... అటువంటప్పుడు నీదొక పీకలాటం” అంటూ ‘కుట్ట’ హో అంటూ ఏడుపు మొదలుపెట్టాడు.

‘ఔనౌను! హెగ్డె, భట్టుగారి పిల్లలకు కాకుండా, పనోళ్ళకు చెందిన మనకు ఆటను నేర్పుతారా ఆ భాగవతులు? అనుభవంతో చెప్తున్నా... రోజు మొత్తం ఆట – పాటలతో చిందుల్ని త్రొక్కితే మనకు పొట్ట నిండేది ఎట్లా? బిందెను తోము... ఈ కడవను పట్టుకో... నేను ఇంకెన్ని రోజులు ఇలాగున నీటిని చేదేది” అంటూ బావిలోంచి తోడిన పెద్ద ఇత్తడి బిందెను మనవడి సహాయంతో బావి ప్రక్కనపెట్టి, ఇంకొక కడవకు చేదతాడును కట్టి జర్రన బావిలోకి తాడును వదిలింది నాగవ్వ.

నాగవ్వ దిగులు, విచారంతో ముసల్దైనా వయస్సు నుంచి కాదులే. ఆమెకు తన ప్రాయం ఎంతనేది నిఖరంగా గుర్తుండకపోయినా,చాంద్రమాన అరువది సంవత్సరాలలో తను పుట్టినప్పుడు ఉగాదికని నామకరణం చేసిన పేరును తల్లినుంచి తెలుసుకొన్న నాగవ్వ, ఆ లెక్కల్ని ఇప్పటికిప్పుడు గుణిస్తే ఆమెకు 55 సంవత్సరాల వయస్సు ఉంటది. ఆమెకొచ్చిన కష్టం, ఆమెకు వయస్సుమీద పడుతుంది అని కాదులే. మనమరాలు గిరిజ పుష్పవతి అయ్యినదాన్ని, తల్లిలేని ఆ మనమ సంతానాన్నిఎంతో ప్రీతితో సాకేది నాగవ్వ.

గిరిజ మరియు కుట్టకు తల్లి లేకపోయినా తండ్రి ఉన్నాడు. అయితే కొడుకైన ‘బడ్డ’డి పేరును ఎత్తితే నాగవ్వ ఊగిపోతుండేది. అతడొక రీతిలో పుష్యా నక్షత్రంలోని వర్షం లాంటోడు అనేది ఆమె అభిప్రాయం. సంవత్సరంలో నాలుగో ఆరో నెలలు ఊర్లో ఉంటుండేవాడు. అతడు మిగతా నెలలలో ఎక్కుడుంటాడో, ఏమేమి చేస్తుంటాడో అనేది నాగవ్వకు తెల్వదు. పేరుకు ఊర్లో వేరేవాళ్ళదగ్గర తోటకు, మడికి పొలం పనుల్ని చేసినా, చిన్నచిన్న చిల్లర దొంగతనాల్ని ‘బడ్డ’డు ఉపవృత్తిగా అలవరచుకొన్నాడు. మర్యాదస్తురాలైన నాగవ్వకు ఇదంతా సహించేది లేదు కదా!

ఇట్లా ఒకట్రెండు ప్రకరణాలలో అతడు శ్రీకృష్ణజన్మస్థానం ఆతిథ్యాన్ని అనుభవించింది ఉందిలే.అయితే, మనమడు పుట్టినదినం అతను చెరసాలలో ఉన్నదానికి, మనుమడికి ‘కృష్ణ’ అని పేరునుపెట్టిన దానికి సంబంధం లేదులే. జనం నోళ్ళలో ‘కృష్ణ’ అనే పేరు ‘కుట్ట’గా మారింది.

తన కొడుకును మెచ్చుకొంటే, వయస్సైన మనమరాలి వివాహం చూసేది లేదు అనేది అవ్వకు ఎప్పుడో ఖరారైంది. చురుకుతో కళకళలాడే గిరిజను, ఊర్లోని పడుసోళ్ళు ధిట్టించి చూస్తూ అవకాశం దొరికితే అడ్డుపడి మాట్లాడేది నాగవ్వ గమనానికి వచ్చింది.



ఆ పడుసోళ్ళలో మంజుభట్టుగారి కొడుకైన మహాబలభట్టే నాయకత్వాన్ని వహించేది ఆమె ఆతంకాన్ని మరింతగా పెంచింది. మహాబల ఎంతైనా తను పనిచేసే ఇంటిలోని పిల్లగాడు. ఇక అతనిమీద కంప్లైంటును ఇచ్చేది ఎవరికి? అలాగైనందుచేత గిరిజకు అనధికృత గృహ బంధనాన్ని విధించింది నాగవ్వ.

“దొరసాని... ఈసారి మీ పుత్రి తులసి వివాహం అయిన వెమ్మటే మా గిరిజకు మొగుడ్ని చూసి ఆ లగ్న కార్యానికి సాయం చేయండి... నేను శాశ్వతమా! చేతిలో కసువు ఉన్నప్పుడే ఇదొక కార్యాన్ని మీరు చేస్తే, అది మీకు శుభమే కదా... బీదోళ్ళ ఇంట్లో పెళ్ళికి మీరు ఒక పాలు చేయిని వేయాలి... అలాగే దొరతో కూడా ఒక మాటను చెప్పండి...” అంటూ మంజభట్టుగారి భార్యైన యమునక్క దగ్గర వినయంతో నాగవ్వ విషయాన్ని చెప్పింది.

“గిరిజక్క లగ్నానికి రొక్కం కావాలి కదా! భట్టుగారి ఇంటిలో జీతంకు ఉండుబిడ్డా... నాలుగు కాసులు వస్తే అదే ఎంతో బలాన్ని ఇస్తది” అని కుట్టకూ చెప్పేది. అయితే కుట్టకు యక్షగానం ఆటను నేర్చేకోరిక బలంగా అంటుకొన్నందుచేత, నాగవ్వ మాటలు బుర్రకు వెళ్తనేలేవు. అప్పుడు అవ్వకు –మనమడికీ జటాపటం ప్రారంభమయ్యేది.

అయితే ‘కుట్ట’ మనస్సును దృఢం చేసుకొని, “ఏమైనా అవ్వనీ... ఆటను మాత్రం నేర్చుకోవాల్సిందే” అని తీర్మానించుకొన్నాడు. అందుచేత ఎక్కడైనా యక్షగానం ప్రదర్శన జరుగుతుంటే, విధిగా హాజరైయ్యేవాడు కుట్ట. ఇక ఆటను నేర్చుకొనేందుకు యమునక్కను ప్రార్థించి అనుమతిని దొరకబుచ్చుకొన్నాడు. “దొరసాని కాదనకండి... చేతుల్ని ముగించి నమస్కరిస్తా... కాళ్లకు సాష్టాంగ పడుతా... నాకు ఆటను నేర్పేందుకు భాగవతుల వద్ద ఒక మాటను చెప్పండి” అంటూ కాళ్ళతో గిరగిరా నాట్యాన్ని చేస్తూ ఆమె కాళ్ళకు మ్రొక్కాడు.

ఇతని ఉత్సాహాన్ని చూసి, నవ్వును ఆపుకోలేని యమునక్క “నాట్యాన్ని నేర్చుకోనీ నాగి... వారంలో మూడుదినాలు సరిపోతవి కదా... పాఠశాల దారిని ఇంతవరకూ చూడనే లేదుకదా... దీన్నైనా నేర్చుకోనీ... ఉదయమే ఆటను నేర్చుకొని, మధ్యాహ్నం వేళకు జీతం పనికి రమ్మను అని నాగవ్వతో చెప్పింది. “ఏరా కుట్టా... నువ్వొకసారి ఇటురా... నేనే భాగవతుల దగ్గర చెప్తాను” అని యమునక్క అంటుంటే నాగవ్వ నోరును కుట్టేసినట్లైంది. జతగా మనమడి మీద కోపం ఎక్కువైంది.

“అంతా శని సంతానమే... వీడి నాన్న మూడుకాసులను సంపాదించేది చేతగాకుంటే... వీడూ అటువంటోడే కదా! నాకర్మ...” అంటూ ముక్కు తుడుచుకొని

ఇంటిదారిని పట్టిన నాగవ్వకు, ఆ వేళలో బడ్డడు పునః ఇంట్లో ప్రత్యక్షమైనదాన్ని చూసి మరింతగా కెలికినట్లైంది.

వానాకాలంలో వరినాట్ల పనుల్ని ముగించి అదృశ్యమైన బడ్డడు నవరాత్రి మరునాడు ఇంటికొచ్చాడు. ఇల్లొదిలి ఒకటిన్నర నెలలైంది. వానాకాలంలో అంతర్ధానమైన కొడుకు మళ్ళీ ప్రత్యక్షమైయ్యేది దీపావళి మరుసటిరోజే అవుతుండడం చేత, తొందరగానే తిరిగొచ్చిన బడ్డను చూసి నాగవ్వ ముఖాన్ని మాడ్చుకొంది. తండ్రిని చూచిన పిల్లలకు సంతోష సంభ్రమం అవ్వగా, మూడు సంఖ్యెల్ని మీరి నాలుగో సంఖ్యకు చేరిన తమ కుటుంబంలోని వాళ్ళ పొట్టల్ని ఎట్లా నింపేది అనే దిగులు నాగవ్వకు మొదలైంది.

“ఏ గిరిజా.... ఇన్నిరోజులు ఎక్కడెక్కడో తిరిగాడో అడుగు ఆ ముండాకొడుకును” అనే నాగవ్వ మాటలకు మండిపడ్డాడు బడ్డడు. “అమ్మా.... నేనేమి చిన్నోడినా... నువ్వు చెప్పినట్లు వింటానికి? నేనూ పిల్లల తండ్రినే... ఇకముందు ఈ పొలం కూలిపనుల్ని వదిలేసి, చిల్లర వ్యాపారాన్ని చేస్తా... అందుకని పేటజనంతో చేరి ముందాలోచనలను చేస్తున్నా.... అదంతా నీకెట్లా చెప్పాలి?” అన్నాడు తల్లితో బడ్డడు.

“ఔనౌను! నాకెట్లా వివరాలను చెప్పగలవు? నువ్వు నియత్తుతో (నిబద్ధతతో) జీవించేదాన్ని నేను చచ్చేలోపు చూచేది లేదు కదా! తోట – మడిపనులనే విసర్జించిన నువ్వు, ఇప్పుడు యాపారం చేసేదే ఒక బాకి... నిన్నునమ్మి పెట్టుబడిని ఇచ్చే మూర్ఖులు ఎవరున్నారు? దొంగకు తాళాల్ని ఇచ్చేవాళ్ళు ఉన్నారా? నేను జీవించినంతకాలం వరకూ అన్నానికైనా తోడ్పాటు లేకపోయినా... ఉప్పుకైనా సహాయం చేసావా?” అని నాగవ్వ విలపిస్తుంటే, ఆమె నిష్టూరాలు మరింతగా బడ్డడ్ని రెచ్చగొట్టినవి.

“నీకు, నీ మనమ సంతానానికి తింటానికి, కట్టుకోడానికి శ్రమించినా, నీ గోల మగిసేది లేదులే... నా ముఖాన్ని చూస్తే నీకు సహించదు... నేను ఇంటికి వచ్చిన క్షణం నుండి నీ రామాయణం మొదలవుతుంది... నువ్వు సచ్చినా నాకు సుఖం దొరకదులే...” అని బడ్డడు అరవసాగాడు. రోగాన బడిన భార్యను మంచిగా చూడకనే ఆ రోజునుంచి మొదలై, వయస్సుకు వచ్చిన కూతురికి వివాహంను చేసేది చేతగాని ఇప్పటివరకూ బడ్డడి యోగ్యత మీద నాగవ్వ కూడా కంఠాన్నిపెంచి మాట్లాడింది. పిల్లలిద్దరికీ ఇది మామూలే అయినందువలన ఎక్కువగా ప్రతిక్రియను చూపకనే వాళ్ళ పాటికి వాళ్ళు ఉన్నారు.

మంజభట్టుగారి తోటలో పెద్ద మంచినీళ్ళ బానను దొంగిలించి దానిని మోస్తున్నప్పుడు, నోటికి కించిత్తు విరామం ఇవ్వకనే తల్లిని తిట్టుకొంటూ పేట దార్ని



పట్టాడు బడ్డడు మళ్ళా. పేటకు బస్సు ఉన్నా, మంచి దారియున్నా అక్కడెక్కడా అతను వెళ్ళేది లేదు. చేతిలో ఉన్న దొంగసామానును అడవిలోని దొంగదారుల్నించి రవాణా చేయాలి కదా అతను.

బస్సులోనే పోకుండా ఉండటానికి మరొక కారణం ఉందిలే. బస్‌స్త్యాండ్ చెంతనున్న కాళమ్మ గుడికీ మరియు మసీదుకు ఎవరో రాళ్ళను వేసి గలాటాను చేసినప్పుడు ఒకరిద్దరు చచ్చారట. పేటలో కర్ఫ్యూ ఉంది అనే వార్త ఊర్లోని ‘పారక్క’ చాయ్ అంగడిలో వినబడింది. అందువలన పేటకు పోయే బస్సులు నిలిచిపోయినందుచేత బడ్డడు అడవిదారినే ఆశ్రయించాల్సి వచ్చింది. చిటపట కురుస్తున్న సాయంత్రపు వాన అతడి కోపాన్ని ఇంకాస్త పెంచసాగింది.

తల్లితో జగడం చేసి ఖాళీ కడుపుతోనే ఇంటినుంచి బయటపడిన బడ్డడి చేతిలో ఒక చిల్లిగవ్వ లేదు. పొట్టను చల్లబరిచేదానికన్నా మరింత ముఖ్యంగా రాత్రిలోని పరమాత్మకు ఒక వ్యవస్థను అతను కనుక్కోవాల్సిందే. అందుచేత మంజభట్టుగారి కొబ్బరితోటలో ఉన్న ఇత్తడి బానను దొంగిలించి, పేటలో ఉన్న చంద్రణ్ణ అంగడిలో దాన్ని అమ్మి డబ్బు గడించేది అతని యోచనగా ఉంది.

“ఈ పేట జనంకు వేరే పనేది లేదు... రాళ్ళను విసిరేది, నిప్పును పెట్టేది... అన్ని హోటళ్ళను, అంగళ్ళను ధ్వంసం చేసేదే వాళ్ళపనిగా ఉంది... నాలాగ వాళ్ళకెక్కడుంది సహనం... సరాగంగా నడిచేది ఈ పేట జనంకు ఇష్టంగాదులే... అంగడి తెరచుకొని ఉంటే, వాళ్ళకూ – నాకూ రొక్కం వస్తది కదా... మధ్యలో ఈ పాడు వానొకటి... దీనికీ నేనంటే జుగుప్సేలే... నేను ఇంటికి తిరిగివచ్చేది కూర్చుని తింటానికని తల్లి అభిప్రాయపడుతుంది... ఈమేంటి సంపాదించి గుట్టను వేసిందా! నాకు గుర్తే కదా... ఆ నా కొడుక్కెంత సొక్కు? వీళ్ళ మధ్య నాకు సుఖమే లేదు కదా... వీళ్ళను ఇలాగే వదలకూడదు... ఒక గతిని చూపించాల్సిందే” అని పేటజనంకూ, వానకు, మధ్యలో తల్లికీ, పిల్లలకు శాపనార్థాల్ని పెట్టూ బడ్డడి ఆలోచనల సాగరంలోని నావ ముందుకు సాగింది.

పేట అంచునున్న చంద్రణ్ణడి అంగడి మూసేసి ఉంది. బడ్డకు ముందేమి చేయాలి అనేది తోచలేదు. “ఏమైనా కానీ, ఈ రోజు త్రాగాల్సిందే... ఇంటికెళ్లి తల్లినీ పిల్లల్ని చావగొట్టాల్సిందే” అని అతను దార్లోనే శపథాన్ని చేసుకొన్నాడు. అయితే నిషా కలగటానికి డబ్బులు కావాల్సిందే కదా!

అతను పేటలో అన్ని వైపులకు తిరిగేటందుకు వెళ్ళాడు. కాళమ్మ గుడియున్న వీధిలో కర్ఫ్యూ ఉంది. కర్ఫ్యూ లేకపోతే ఆయా దుకాణాలకు వేసిన తాళాల్ని పగులగొట్టొచ్చు. చంద్రణ్ణడి ఇంటినైనా చూసి ఉన్నట్లైతే అక్కడికే వెళ్ళేవాడ్ని. డబ్బుల్ని తెచ్చుకోటానికి ఎక్కడికైతే ఏంటి?" అని బడ్డడు అనుకొంటూ చుట్టుప్రక్కల అన్ని వీధులలో అడ్డదిడ్డంగా తిరిగాడు. అన్ని అంగళ్ళు మూసేసి ఉన్నవి. అంతటా జనం లేకుండానే ఉంది. 'చంద్రణ్ణ కాకపోతే ఇంకొకడు' అని అనుకొంటూ పేటలో ఇంకేమి అంగళ్ళు తెరచుకొని ఉన్నవి అనేదాన్ని సర్వే చేయటానికి బయల్దేరాడు.

తెలతెల తెల్లారేదానికి ఎదురు చూస్తున్నాడు కుట్ట. నిన్న ఇంట్లో నాన్న – నాయనమ్మ మధ్య నడిచిన జగడం అతని మనస్సుమీద ఏ పరిణామాన్ని వేయలేదు. అయితే 'ఆటను నేర్చేందుకు నేను సహాయపడ్తాను' అని యమునక్క నిన్న చెప్పింది అతని నిద్ర పాడుచేసింది కదా! రాత్రంతా అతనికి యక్షగాన ఆటే కలలలో ఉంది. ముఖానికి రంగు వేసుకొన్నది, శిరస్సుకు పించం పెట్టుకొని వేణువు ఊదుతూ వచ్చే అందమైన గోపి(కృష్ణుడి) లాగ, 'కోమలాంగి... వినుమా... మద గజగామిని పాంచాలి' అని భీముడు శృంగారంతో సంతోషపరిచినట్లుగా, 'వినండి... ధర్మజ – భీమ – పార్థా' అని దుర్యోధనుడు చీదరించినట్లుగా... రంగు రంగుల స్వప్నాలు. ఉదయం లేస్తుంటే చెవిలో మద్దెల శబ్దాలు 'గుయ్' మంటున్నవి. తాతమ్మ (నాగవ్వ) కన్నా ముందే మంజభట్టుగారి ఇంటికి వెళ్ళటానికి కుట్ట సిద్ధమైతే, బావిలో నీటిని తోడు అని నాగమ్మ లేపి కూర్చోబెట్టింది 'కుట్ట'ను. శూర్పణఖ అంటూ తాతమ్మను తిట్టుకొంటూనే బావిలోనుంచి నీటిని తోడుతున్నప్పుడు తమ ఇంటివైపుకే వస్తున్న ఖాకీ వస్త్రాల పోలీసుల్ని చూసి కుట్టలోనికి పరిగెత్తాడు.

భయపడుతూ బయటకు వచ్చిన నాగవ్వతో పోలీసులు చెప్పింది ఏమిటంటే "బడ్డడ్ని లాకెప్‌లో వేసాము. పేటలో విధించిన కర్ఫ్యూను ధిక్కరించి నడుంకు కత్తిని వేళ్ళాడదీసుకొని సంశయంగా తిరుగుతుంటే, అతనిమీద ఖూనీతో పలువిధాలైన కేసుల్ని ముడిపెడుతూ అతడ్ని లాకెప్‌లో వేసాము" అని ఆ రక్షక భటులు వెళ్ళడించారు.

కొడుకు చిన్న చితక దొంగతనాల్ని చేస్తుండేటోడు. వెనక ఒకట్రెండుసార్లు లాకెప్‌లో ఉన్నాడు అనేది తల్లైన నాగవ్వకు తెలుసు. అయితే ఖూనీలు చేసే స్థాయికి దిగాడంటే...? అయ్యో నా గ్రహచారం అంటూ నాగవ్వ స్పృహ తప్పింది.



ఏమైనా అవ్వనీ... ఇంటివద్దకు పోలీసులు వచ్చారు కదా! కొడుకు ఎటువంటోడైనా నాగవ్వ గురించి ఊర్లో ఎవరూ చెడుగా మాట్లాడేవారు కాదు. ఆమె సహాయం అని కోరితే తిరస్కరించేవాళ్ళు ఎవరూ లేరు. అయితే ఇప్పుడు .....

"అంతా ముగిసింది కొడుకో... అంతా మట్టిపాలైంది కొడుకో... ఇక నేనెట్లా బతికేది ఈ ఊర్లో... నాగవ్వ కొడుకు ఇట్లాంటోడు అని చెప్పుకొంటారు కదా... ఖూనీలు చేసినోడి కూతుర్ని ఎవరు పెండ్లి చేసుకొంటారు? అంతోడి కొడుక్కి ఎవరు బువ్వ పెట్తారు? ఇటువంటి రోజుల్ని చూడలేను... శివుడా" అంటూ నాగవ్వ గోల పెట్టింది. అలా వ్యథ చెందుతూ కళ్ళకు మసకు కమ్మి మూర్ఛపోయింది.

మంజభట్టుగారి ప్రాంగణంలో కుట్ట అడుగుల్ని వేస్తున్నాడు. అయితే నాగవ్వ జతగా లేదు. ప్రజ్ఞె తప్పిన నాగవ్వకు గంట గడిచినా పూర్తి స్మృతి రాలేదు. ప్రజ్ఞెను పొందినా ఏంటేంటో అంటున్న నాగవ్వకు గిరిజ సపర్యల్ని చేస్తుంది. అయ్యిందేంటి అనేది 'కుట్ట'నికి సంపూర్ణంగా తెల్వకపోయినా, ఇకముందు తమకు బతుకుబండి నడిచేది కష్టం అనేది స్పష్టం అయ్యింది. భట్టుగారి చావిడిని దాటి ఇంటిలోకి నడిచాడు. చేదబావిలో నీటిని తోడి అన్ని బకెట్లలో, బానలలో నీటిని నింపుతున్నాడు. ఆ నీళ్ళలో కర్ణుడు, భీముడు, హనుమంతుడు, కృష్ణుడు మొదలైన బింబాలు కలిసిపోయినవి. చావిడిలో భాగవతుడినుంచి ధ్వని జోరుగా విన్పించసాగింది ఇలా... "గాండీవాన్ని పట్టుకో... రథం ఎక్కు పార్థా"

(2007 సంక్రాంతి కథల పోటీలో కన్నడ ప్రభ దినపత్రిక వారిచే తృతీయ ఉత్తమకథగా ఎంపిక కాబడింది.

మూలకథ : కన్నడభాషలోని యక్షగాన

మూలరచయిత : అలకా.కె. 28-01-2007)

❁ ❁ ❁

# జీవనం

## 1

"..... ఇకమీదట నేను ఆ చండాలుడి ముఖాన్ని చూస్తానా... ? నా కడుపున పుట్టి ఇటువంటి పాడుపనిని చేసాడు కదా...నీచుడు! ఇంకేమి మిగిలింది నాకు? మా వంశంలోని పితృలందరూ నరకానికే జారిపోయి ఉంటారులే! ఇప్పటివరకూ పరంపరాగతంగా ధర్మకర్మల్ని కాపాడుకొంటూ వచ్చిన మాకు ఇప్పుడు జరిగిందేమిటి? పసికూనగా ఉన్నప్పటి నుంచి గోరుముద్దల్ని తిన్పించి పెంచి పెద్దోడిగా చేసిన దానికి ఇతను ఉపకారం తీర్చేది ఈ విధంగానేనా?.. ఇంకా వీడు మూడుసంవత్సరాల పసోడిగా ఉన్నప్పుడు 'వారు' దివంగతులైయ్యారు కదా...! అప్పటినుంచి ఇప్పటివరకూ వీడికోసం నేను పడిన కష్టాలెన్ని? అనుభవించిన బాధలు ఎటువంటివి? వీడు పెద్దోడై వెలుగులోకి వస్తే మా వంశానికి కీర్తి వస్తదని ఎంతో పట్టుదలనుంచి నేను స్వతహాగా ఉపవాసం, వనవాసంలను చేసి వీడ్ని సాకి ఆ మెట్టినింటిలోనే జీవనాన్ని గడిపాను కదా...! అందుకోసం, మానమర్యాదలను లెక్కించలేదు; కీడు – మంచిది అని అనలేదు. ఆసరాకని ఆ మెట్టినింటిలోనే స్వాభిమానంతో వంటావార్పుకు ఎవరెవరి దశనుంచి అన్నానికి ఎసరు పెట్టింది (ఉడికించింది) వీడికి గుర్తేలేదు కదా! వీడంతోడికి వంద సంవత్సరాల ఆయుష్ వరకూ తీర్చేందుకు కుదరనంతగా అప్పు (ఋణ) భారాన్ని నా గొంతుకు కట్టిపోయారు కదా వీడినాయన (నా పతిరాయుడు)! పది సంవత్సరాల లోపలే నేనొకదాన్నే ఆ అప్పునంతట్నీ తీర్చేసాను కదా! వీడి అభ్యాసం (చదువు)కు ఎక్కడ భంగం కలుగుతదో, వీడి జీవానికి ఎక్కడ కష్టం కలుగుతదోనని, ఎదురైన వాటినన్నిట్నీ నేనే ఎన్ని కష్టాలు ఎదురైనా వాట్ని దిగమ్రింగుకొంటూనే (సహించుకొంటూనే) లోలోపల నేనొక్కతనే కృశించేదాన్ని కదా...! నా సుఖదుఃఖాల వైపుకు కళ్ళను నిలపకనే వీడి పొట్టకు – నెత్తికి ఎక్కడ తక్కువ అవుతదో అని ఎంతెంతగానో ఆలోచనల్ని చేస్తుండేదాన్నికదా! నేను అంతగా కష్టపడింది దేనికి? ... దేనికి? మీరైనా చెప్పండి! నేను చస్తే బంగారపు గద్దె మీద (పాడెమీద) కూర్చోబెట్టబడి మరుభూమి (రుద్రభూమి)కి వెళ్ళాలనే అదంతట్నీ చేసానా? చెప్పండి... చెప్పండి మీరే...! ఇప్పుడు ఘనమైన మనిషినని నన్ను తీసుకెళ్ళేందుకు



మిమ్మల్ని పంపాడు కదా! చెప్పండి మీరైనా వాడికి... ఏమేమిగా కోరుకొన్నా నేను వెళ్ళేది లేదులే! వాడు నా కొడుకే కాదని భావిస్తాను ఇకముందు. నా కడుపున పుట్టలేదని, నేను బంజరు (గొడ్రాలు) స్త్రీ అనే భావించుకొంటానులే. నాకిప్పుడు ఎవర్నుంచి ఏమి కావాలి? వీడు నా కొడుకే అని భావించినందుకు నాకు వచ్చిన సుఖాలు ఏమిటి? ఇటువంటోళ్ళు పుట్టి పెరిగితే ఏమి ఫలం ఉంటది కన్నోళ్ళకు! పండు ముదుసల్ని నేను. దేహమంతా వంగిపోయింది; నడక తడబడుతుంది; చేతులు వణుకుతున్నవి; కళ్ళేమో మసకమసకుగా ఉంటవి! ఇటువంటి నైజస్థితిలో నేనిక్కడ తిరుగాడుతుంటే, వీడేమో బొంబాయిలో తాను మాత్రం సుఖభోగాలతో మెరుస్తున్నాడు కదా! ఎప్పుడైనా నా సుఖదుఃఖాల్ని చూసాడా....? ఉండనీ, నా బాధను అటు ఉండనీ, నేను నమ్మిన దేవుడే కఠిణుడు కదా..! ఉత్తిగనే మంది (జనం)తో చెప్పుకొంటే ఫలం ఏమిటి?.. నేను చచ్చి అనాథ శవంగా అయినా బాధేమి లేదు. రేపు నా శవాన్ని మున్సిపాలిటివాళ్ళు బరబరా లాక్కొని (ఈడ్చుకొని) వెళ్ళినా ఫర్వాలేదులే! నేనుమాత్రం మా కులంను చెడగొట్టిన ఆ తక్కువజాతి స్త్రీ ఉండే చోటుకు వచ్చేది లేదు...! నా కాళ్ళూ చేతులు సరిగా ఆడినంతవరకూ ఎవరి ఇంట్లోనైనా వంటల్ని చేసి కాలాన్ని నెట్టుకొంటానులే. వీడి డబ్బు వద్దు. వీడినుంచి భోజనం వద్దు! నాపాటికి నేను చల్లగా రామా...కృష్ణా అనుకొంటూ నా జీవంలోని ఆత్మ వెళ్ళిపోతే చాలు. ముఖ్యంగా నేను నమ్ముకొన్న దేవుడు కఠిణుడు...! అందుకు ఎవరేమి సరిజేస్తారు నా గ్రహచారంను...!!

అలాగున తనలో తనే మాట్లాడుకొంటూ ఉద్వేగంతో నుదురును కొట్టుకొంటూ, నేలకు చేతుల్ని ఆనించి కూలబడింది రమాబాయి. అప్పటికప్పుడే ఆమె కనులనుంచి నీళ్ళ బిందువులు బయటకు రాసాగినవి. గొళ్ళున ఏడుస్తూ ఇంకా ఎక్కువగానే తనని తనే నిందించుకోసాగింది. పాపం! ఆ ముదుసలి ఎనిమిది రోజులనుంచి జ్వరంతో బాధపడుతుంది. జ్వరానికి జతగా ఆమె మానసిక ఉద్వేగంలోని మంట జతగూడింది. అలాగున ఆమె ఉన్నప్పుడు బొంబాయినుంచి కేశవరావ్, రంగారావ్ ఆమెను చూసేందుకు వచ్చినప్పుడు ఆమెలో సంతోషంకు బదులుగా దుఃఖమే అధికమయ్యింది. రమాబాయి ఆవేశంగా అంటున్న మాటల నుంచి వాళ్ళలో అసహనం ఎక్కువైంది. కూర్చున్నోళ్ళు ఎలాగో సర్దుకుపోయి ఎదురురొప్పుల్ని వెడుతున్న ఆమెకు సపర్యల్ని చేయసాగారు. కేశవరావ్ డాక్టర్‌గార్ని పిల్చుకొచ్చేందుకని వెళ్ళాడు బయటకు. ఆ సందర్భకులిద్దరిలోనూ పరిస్థితి చేయిదాటి పోతున్నట్లుగా అన్పించసాగింది.

## 2

రమాబాయికి ఒకడే కొడుకు గోపాల్. అతను ఎం.ఎ పాసై బొంబాయిలోని ఒక కాలేజీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు. గోపాలుడి తండ్రి చేసిన అప్పుల మూలంగా ఆ తల్లీకొడుకు లిద్దరూ ఎన్నో రోజులవరకూ బీదరికంలోనే గడిపారు. అయినా రమాబాయి చాకచక్యంతో కొడుకును బాగా చదివించింది. కేశవరావ్, రంగారావ్ లాంటి స్నేహితుల సహాయం నుంచి గోపాలరావ్ తన బుద్ధిబలాన్ని జోడించి విశ్వవిద్యాలయంలోని పరీక్షలన్నిట్లోనూ డిస్టింక్షన్‌తో ఫస్ట్‌క్లాస్‌లో పాసైయ్యాడు. రమాబాయి వృద్ధురాలిగా ఉన్నా, కొడుకు భవిష్యత్‌లోని సౌభాగ్యంను కనులారా చూసి ప్రాణాల్ని విడుద్దామని మ్రొక్కుకొంటుండేది.

ఆమె కోరిక ఈడేరే అవధి (కాలం) ఒదిగి వచ్చింది. కొడుకు ప్రొఫెసర్‌గా అయినందున తన కష్టాలన్నీ ఒక కలే కదా అని ఆమె భావించుకోసాగింది. అదేదో అన్నట్లుగా ఆమెకు స్వర్గసుఖం మూడు అడుగుల దూరంలోనే ఉందన్నట్లుగా భావించుకోసాగింది. అయితే ఇప్పుడు జరిగిందేమిటో కదా....! ఎంతగానో సుఖసంపదలతో ఒదిగి ఉండే సకాలంలో ఆమె ఆశెలు మన్నుపాలైయ్యేటట్లుగా ఒక సంగతి జరిగింది కదా...! అందుచేత ఆమె గుండెను బాధుకొంటుంది. ఆమె జీవిస్తుంది కేవలం ఇప్పుడు మరణ మృదంగంను వినేందుకు మాత్రమేలే. సీత, దమయంతి మొదలైనోళ్ళు ఎన్నో కష్టాలకు గురైయ్యారని రమాబాయి పురాణ ప్రవచనాలనుంచి వినియున్నారు. అయితే ఇప్పుడు ఆమెలో తనకి కలిగిన దుఃఖం ముందే సీతా దమయంతిల దుఃఖం సరిసమానం కాదనేది ఆమెలో భావనగా ఉంది. అంతగా ఉన్న ఆ దుఃఖంలోని ఉద్వేగానికి గురైన రమాబాయి ఇప్పుడు పిచ్చిదానిలాగ ప్రవర్తిస్తుంది కదా...!

రమాబాయికి వచ్చిన కష్టం ఆమె దృష్టి నుంచి కల్పనాతీతంగా ఉందనేది నిజమే. తన రెక్కల కష్టంనుంచి పెరిగి పెద్దోడైన గోపాల్, తన సుఖదుఃఖాలను ఆవగింజంత పరిమాణంలోనైనా లెక్కించకనే, ఒక కిరస్తాని (క్రైస్తవ) స్త్రీని వివాహమాడుతాడని ఆమె కలలోనైనా, మనస్సులోనైనా ఊహించలేదు. ఆ పరిణయం ఆమె చెవిలో పడినప్పుడు, ఆమె అనుతాపానికి (కోపావేశంకు) అడ్డుకట్టే లేనట్లైంది. పెదాలవరకూ వచ్చిన అమృతధారలోని గుటక ఒక్కసారిగా నోట్లోకి జారకనే మాయమై పోయిందన్నట్లుగా ఆమెకు అన్పించింది. అందుచేత ఆమెకు తన జీవనంలోని సంధ్యాసమయం మేఘాలతో కప్పబడి మూసుకు పోయినట్లుగా భావించుకోసాగింది.

❀ ❀ ❀



గోపాల్ కలాశాలలో చేరినప్పుడు రమాబాయి వంటావిడ పనులను వదిలేసింది. ఆ ప్రొద్దుకు ఆ కుటుంబానికున్న ఋణభారం తీరిపోయింది. అంతేగాకుండా గోపాల్‌కు ఉపకారవేతనంకు జతగా అతను ట్యూషన్లు చెపుతుండటంతో కొద్దిగా డబ్బును మిగిల్చి తల్లికి పంపిస్తుండేవాడు. బొంబాయిలో గోపాల్‌కు సంపాదనపరంగా ఏ కష్టాలు ఉద్భవించలేదు. అందుచేత కొంతకాలం ఆ వృద్ధురాలికి కష్టాలు దూరం కాసాగినవి. మాతృవత్సలుడైన గోపాల్ వయోభారంతో నలుగుతున్న మాతృదేవత సుఖసంతోషాలకు తన జీవితాన్నే ముడిపెట్టాలని అనుకొంటుంది నిజమే కదా..! అయితే ఫ్లారెన్స్‌లోని ప్రీతి (ప్రేమ) ఒకటి అతనిలోని తల్లిని సుఖపెట్టాలనే కోరికను త్రప్పించి ఎక్కడెక్కడికో లాక్కెళ్ళుతుండేది.

గోపాలుడి పెళ్లి సంగతి రమాబాయి చెవికి చేరిన రోజునుంచి ఆమెకు కొడుకుమీద రోత కలిగి అతను పంపిన మనియార్డరు డబ్బును సైతం ముట్టుకోలేదు. బొంబాయి నుంచి వచ్చిన మనియార్డరు డబ్బు రెండుమూడు సార్లు అందుచేతనే వాపస్సై వెళ్ళిపోయింది. తల్లి చెంతకు వచ్చేదానికి బెదిరిన గోపాల్ కొన్ని సందర్భాలలో వేరేవాళ్ళ ముఖాంతరంగా తల్లికి డబ్బును పంపించాడు. అయితే దేనికీ, ఆ ముదుసలిలోని కోపం తగ్గనేలేదు. తల్లిలోని దుఃఖాన్ని అర్థం చేసుకొన్న గోపాల్ ఎలాగెలాగో తెరవెనుకన ఉండే, తల్లి మనస్సును పరివర్తించుకొనేందుకు నానా విధాలుగా ప్రయత్నిస్తుంటే, ఆ ముదుసలిలో కోపం – సంతాపం– పిచ్చితనం .... వీటికి జతగా హఠమారితనం కలగాపులగంగా అయ్యింది కదా.

❀ ❀ ❀

## 3

ఫ్లారెన్స్ కాన్వెంట్‌లో టీచింగ్‌ను ముగించి ఇంటికి చేరగా గోపాల్ ఇంకా రాలేదు. ఆమెకు ఏదోలాగ అన్పించి, తన పుస్తకాల్ని షెల్ఫ్‌లో పెట్టి కిటికి బయటకు వంగి ఉత్సుకంగా (కుతూహలంగా) చూడసాగింది క్రిందకు. ఆమె ఉన్న నాలుగు అంతస్తుల భవనం క్రింద ఉయ్యాల తొట్టిలో పడుకోబెట్టిన లాలిపాపలన్నట్లుగా 'క్వీన్స్‌రోడ్'లో మోటారు బండ్లు అటుఇటు విశ్రాంతే లేనట్లుగా దూసుకుపోతున్నవి. కుడిప్రక్కన కొద్దిదూరంలోనే 'చర్నీరోడ్'లో ఉండే అంధేరి స్టేషన్‌లో లోకల్ ట్రైన్‌కని నిరీక్షిస్తున్న జనం గుంపుగా ఉన్నారు. ఆ స్టేషన్‌కు కొద్దిదూరంలోనే లోకంలోని సుఖదుఃఖాల గొడవే లేనట్లుగా నటరాజు (శివుడు) తాండవిస్తున్నప్పుడు జతగా వచ్చే రుద్ర వీణానాదం లోని

తరంగాలన్నట్లుగా బ్యాక్‌బే (అరేబియా సముద్రం) నుంచి వస్తున్న అలలు ఎటేటో ఎగిసెగిసి తీరానికి తాకుతున్నవి. ఆ తీరం చెంతే 'చౌపాటి' లోని ఇసుక తిన్నెలమీద సాయంత్రంలో షికారుకని వచ్చిన జనసాగరంను సంతృప్తి పరిచేందుకు చిరుతిండ్లను అమ్మేవాళ్ళ కేకలు అస్పష్టంగా కలగలిసి పోతున్నవి. అలాగే విప్పారిన నేత్రాల్నుంచి ఆ బొంబాయిలోని జనసాగరం, వారి ఉరుకుల పరుగుల జీవితాన్ని చూస్తూ అక్కడే శిలలాగ నిల్చియున్న విల్సన్ కాలేజీలోని కట్టడాల్ని నిశ్చలంగా చూసింది ఫ్లారెన్స్.

ఆ పెద్ద కలాశాలకు చెందిన కట్టడాలు (భవనంలు) ఫ్లారెన్స్ కళ్ళలో పడిన తక్షణమే ఆ కళ్ళు వేటినో వెతుకుతున్నట్లుగా ఉన్నవి. కొద్దిసేపు ఆ భవనాల్నే రెప్పవాల్చకుండా చూస్తున్న ఆమె "ఎందుకింకా రాలేదు... ఎందుకింకా రాలేదు? " అనుకొంటూ మెల్లగా ప్రక్కనున్న గదికి వెళ్ళి డ్రెస్ విడిచి, చీర కట్టుకొని, నుదుట తిలకం పెట్టుకొని, చాయ్ చేయమని వంటమనిషికి ఆర్డర్ చేసి, మరొకసారి కిటికీనుంచి చూసి వచ్చింది. అయినా, ఆమె కళ్ళలో ఏదో కుతూహలం ఇకనూ ఉంది. గోపాల్‌కు చెందిన టేబిల్‌ను సర్దుదామని ఆమె చేస్తున్నప్పుడు, అక్కడున్న తన ఫోటోను చేతిలోకి తీసుకొని ఒక దరహాసం చేసింది. ఆ తర్వాత ఆమె కనులకు ఎదురుగా ఉన్నగోడలో వ్రేలాడదీసిన రమాబాయి ఫోటో వైపుకు చూపులు మరలినవి. ఫ్లారెన్స్ ఆ ఫోటో చెంతకు వెళ్ళి ఒక విధమైన కుతూహలం నుంచి నేరుగా చూస్తూ నిలబడింది. చూస్తుండగా "ఈమె కూడా ఒక భోళామనిషే" అనేమాట ఆమె నోటినుంచి జారింది.

❁ ❁ ❁

"ఫ్లోరా .. డియర్ ఫ్లోరా..."

"ఇదేంటండి, ఇంత ఆలశ్యం ఈ రోజున..?" ఆశ్చర్యంతో కూడిన కళ్ళను విశాలంగా చేసుకొని అతని దగ్గరకు వచ్చి, అతని చేతిలో ఉన్న టిఫిన్‌బాక్స్‌ను తీసుకొని, అతని కోటు, హ్యాట్ హ్యాంగర్‌కు తగలించుతుంటే, గోపాల్ బూట్లకున్న లేసును విప్పుతూ మాట్లాడసాగాడు.

"ఫ్లోరా....! ఈ రోజు లెటర్ వచ్చింది ధారవాడనుంచి.."

"ఎవర్నుంచి? కేశవరావ్ గారి నుంచేనా? ఏమని అన్నడట? తీసుకొని వస్తున్నారా?"

తన బ్రీఫ్‌కేసునుంచి ఆ లెటర్ తీసి ఫ్లారెన్స్ చేతిలో పెట్టూ "ఆ లెటర్‌లో ఒక షరతు ఉంది" అని అన్నాడు గోపాల్.



"ఏమిటి ఆ షరతు?"

"చదివి చూడు డియర్!"

ఫ్లారెన్స్ ప్రీతితో ఆత్రం ఆత్రంగా ఆ లెటర్‌ను చదివింది. తలను ఊపుతూ నవ్వింది. అయితే ఆ మరుక్షణాన్నే కొద్దిగా గంభీరురాలై "అలాగే కానీయండి, అలాగుననే చేయండి, ఆ షరతుకు (కండిషన్లకు) నేనెందుకు అడ్డు చెప్పేది...!" అంది ఆమె.

"అంటే... అంటే, ఆ కండషన్లకు ఒప్పుకొని పిల్చుకు రమ్మంటావా మా అమ్మను...!"

"ఎందుకు కాకూడదు. ఇన్ని రోజులు నా మూలంగా ఇంతగా కష్టాలు కలిగినవి కదా మీకు. ఇకనైనా మీ తల్లిగారు మీతో సుఖంగా ఇక్కడే ఉండేందుకు ఒప్పుకొంటే నేను అందుకు సిద్ధమైయ్యే ఉంటానులే. మరిక ఏమి చేయగలం! ముఖ్యంగా మీ సుఖమే నా సుఖం, గోపి....!" వణుకుతున్న ధ్వని నుంచి గోపాల్ చెంతకు చేరి అతని తలను తన హృదయానికి ఒత్తుకొని అతడి కేశాలను(జుట్టును) నిమిరింది. ఆమె భావాల్ని తెల్సుకొన్న గోపాల్ తలెత్తి చూశాడు ప్రీతిగా. ఆమె కళ్ళలో నీటి బిందువులు తేలాడుతున్నవి. మరిక ఏమి పలికేందుకు తోచనట్లుగా ఫ్లారెన్స్‌లోఉంది. ఫ్లారెన్స్‌ను ప్రేమగా ఇంకాస్త గట్టిగానే దగ్గరకు లాక్కొని, ఆమె వంటిని నిమురుతూ సంతోషాన్ని పొందాడు. కొద్దసేపు ఆ దంపతులిద్దరూ కారుమబ్బుల మాటున మెరిసే మెరుపులాగ దుఃఖాన్ని మరిపించే సతి – పతిగా కలయికతో ఒక విధమైన సంతోషాన్ని తెలిసో తెలియకో అనుభవిస్తున్నారు.

❁ ❁ ❁

గోపాల్ కావాలనే మాటల్ని మార్చాడు...

"ఫ్లోరా... నీకు సెలవు శ్యాంక్షన్ అయ్యిందా?"

"హ్యూం. ఈ రోజే ఆర్డరు వచ్చింది. అక్టోబరు పదినుంచి నాలుగునెలలు"

"ఐదునుంచి దొరికియుంటే మంచిదిగా ఉండేది; నీకు ఇప్పటికే నవమాసాలు నిండినట్లుంది; నువ్వు ప్రసవించే రోజుకు నాకూ పదిరోజులు సెలవు దొరకొచ్చు"

గోపాల్ మాట్లాడుతున్నప్పుడు ఫ్లారెన్స్ చాయ్‌ను తెచ్చింది. చాయ్‌ను త్రాగుతూ గోపాల్ ఒక విధమైన నిరుత్సాహంలో పడిపోయాడు.

"అలాగైతే ఫ్లోరా, ఈ విషయాన్ని ఎలాగున పరిష్కరించాలో తెలియట్లేదు కదా...!"

"ఏ విషయాన్ని గోపి?.... " వేరే ఏదో దాన్లో ఆలోచనను పెట్టుకొన్న ఫ్లొరెన్స్ నిరుత్సాహంగా అడిగింది. "ఔను... నేను నిన్ను వదిలేస్తేనే మాత్రం ఇక్కడకు వస్తానని మా అమ్మ షరతును పెట్టుంది కదా!"

ఫ్లొరెన్స్‌లోని కుతూహలం ఒక్కసారిగా బయటకు వచ్చిరానట్లుగా దోబూచులాడుతుంది. ఉత్తిగనే ఉమ్మిని మ్రింగుతూ తనే చాయ్ సామగ్రిని ఒకటొకటిగా మోసుకొని (తీసుకొని) పోయేదాన్లో నిమగ్నమైంది. ఫ్లొరెన్స్‌లోని భావాల్ని తెల్సుకొన్న గోపాల్ ఎంతో బాధనుంచి భయాన్ని చెందుతూ కూర్చున్న చోటునుంచి లేచి ఒక ప్రక్కన నిలబడి గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్‌ను వెలిగించి విషయాన్ని మెల్లమెల్లగా చెప్పసాగాడు. కొద్దిసేపైన మీదట ఫ్లొరెన్స్ లోపలినుంచి గోపాల్ వద్దకు వచ్చి మరొకసారి ఆ లెటర్‌ను చదవసాగింది. ఎన్నో విధాల విచారాలు ఆమె ముఖంలో నుంచి బయటకు వచ్చి మాయమైపోతున్నవి.

"గోపీ... ఏడో తారీఖున ధారవాడనుంచి బయల్దేర్తామని కేశవరావ్ రాసారు కదా...! వారు మీనుంచి మరు ఉత్తరాన్ని ఆశించినట్లుగా లేదుకదా...!"

'మిత్రులిద్దరూ ఏదో గూడుపుఠాణి చేసి మా అమ్మను మాయమాటలతో ఒప్పించి ఉండొచ్చు. కేశవరావ్, రంగారావ్... ఈ ప్లాన్ వెనుక ఉందుంటే, నేనిక ఏమి దిగులు పెట్టుకొనేది లేదులే. నువ్వు ఆ లెటర్‌లోని షరతును ఉత్తిగనే మనస్సులోకి నెట్టుగోకు! నన్ను చూసిన మీదట అమ్మకు నా మీద ఉన్న కోపం దిగిపోవచ్చులే... డియర్ ఫ్లోరా!" అన్నాడు అనునయంగా గోపాల్.

ఫ్లొరెన్స్ నుంచి మరో మాటే రాలేదు ఇప్పుడు. నిధానంగా అడుగుల్ని వేస్తూ పడుకొనేందుకు బెడ్‌రూమ్ వైపుకు వెళ్ళింది ఫ్లొరెన్స్.

"ఫ్లోరా... నా పర్స్‌లో ఏముందో చూడు సుమీ!"

బెడ్ రూమ్‌కు వెళ్తున్న ఫ్లొరెన్స్ ఆ మాటలకు ఆగి అతని కోటు జేబునుంచి డబ్బున్న పర్స్‌ను తీసి చూసింది. ప్యారడైజ్ టాకీసుకు చెందిన రెండు టికెట్లు ఆ పర్స్‌లో ఉన్నవి.

"ఏ సినిమాకు ఈ టిక్కెట్లు...?"

"సిటిలైట్స్...కు"

"ఔనా..! చార్లిచాప్లిన్ నటించిన సినిమా కదా... అది" ఫ్లొరెన్స్ ముఖంలో తక్షణమే దిగులు మాయమై ఉల్లాసంతో కూడిన మెరుపు ఒకటి మెరిసింది.

❀ ❀ ❀



## 4

"గోపాలా... ఓయ్ గోపాలా; ఆస్పత్రికి వెళ్ళి వచ్చావా?..." రమాబాయి క్రింద అంతస్తులోని మెట్లమీద నిలబడి కేక పెట్టింది. మరలా మరొకసారి గట్టిగా కేక పెట్టింది. అయితే పై అంతస్తులో ఉండే గోపాల్ నుంచి జవాబు రానేలేదు. రమాబాయిలో కొంచం కుతూహలం పుట్టింది. తడబడుతూనే ఒకొక మెట్టును ఎక్కుతూ పైకి వెళ్ళి చూసింది. గోపాల్ అక్కడ లేదు. అతనింకా బయటనుంచి రానేలేదని ఖాయంగా అనుకొని మరొక విధమైన కుతూహలంకు లొంగిపోయి అతనుండే పోర్షన్‌ను పరీక్షించసాగింది. ఆమె బొంబాయికి వచ్చి పదిరోజులు గడిచినా, ఒక్కసారి కూడా అతనుండే ఫ్లాట్‌ను చూడలేదు. బొంబాయికి ముట్టిన రెండుమూడురోజుల వరకూ ప్రయాణం నుంచి కలిగిన బడలిక వలన రమాబాయి కొద్దిగా నలతకు గురైంది. రమాబాయి బొంబాయికి వచ్చిన మీదట గోపాల్‌తో మాట్లాడుతుంది సైతం మూడు నాలుగు రోజుల నుంచి మాత్రమే కదా...!

అయితే ఇప్పుడు ఆమె గోపాల్‌కు చెందిన పోర్షన్‌లోకి మొట్టమొదటిసారిగా ప్రవేశించినప్పుడు (కుతూహలమే గాకుండా ప్రేగుబంధమూ పెనవేసుకుపోయి) మెల్లమెల్లగా అడుగుల్ని వేస్తూ లోపలికి వెళ్ళింది. ఒక విధమైన అంతఃకరణలోని ప్రీతినుంచి కొడుకు కూర్చుండే సిట్‌ఔట్‌ను; అతను అభ్యసించే స్టడీరూమ్‌ను; పడుకొనే బెడ్‌రూమ్‌ను ఒకటొకటిగా చూడసాగింది. వార్డ్‌రోబ్‌లో పేర్చిపెట్టిన రకరకాల దుస్తులు ఆమెకు ఒకొక రకమైన విస్మయాన్ని, సంతోషాన్ని కల్గించసాగినవి. స్టడీరూమ్‌లో నింపిపెట్టిన పుస్తకాల్ని చూసి రమాబాయి బిత్తరపోయింది. "ఎన్ని పుస్తకాలు చదువుతాడో.. నా చిట్టి తండ్రి గోపాల" అనుకొంటూ నోటిమీద వ్రేళ్ళను పెట్టుకొంది.

పడుకొనే గదికి (బెడ్‌రూమ్) వెళ్ళినప్పుడు గోపాలుడి పందిరి మంచం ఆమె మనస్సును ఎంతగానో ఆక్రమించుకొంది. ఆ పందిరి మంచాన్నే పదే పదే తట్టూ, ముట్టుకొంటూ "వారికీ ఇటువంటిదే సుందరమైన పందిరి మంచమే ఉండేది కదా.... దానిలాగనే, ఇదీ అందంగానే ఉందిలే. అయితే నా పతిరాయుడి మంచం ఇనుప పట్టీలతో చేయించినవి; గోపాలుడిదేమో ఇత్తడ్ని పొదిగిన మంచం పట్టీలు. అప్పటికాలంలోని ఆ పందిరి మంచాన్ని అమ్మకుండా ఉన్నట్లైతే, ఆ మంచం గోపాలుడికి వచ్చి యుండేది." అంటూ రమాబాయి మెరుస్తున్న ఆ పందిరిమంచం కాళ్ళను, పట్టీలను ఒక రీతినుంచి ప్రేమతో నిమిరింది. ఆ మంచానికున్న పొడుగాటి అద్దం నుంచి తన ముఖాన్ని చూసి విరగబడి నవ్వింది.

మరలా కోడలి గదిలోకి ప్రవేశించి అక్కడున్న 'మెహగని' 'రోజ్‌ఉడ్'లతో చేయించిన కుర్చీలలో కూర్చుని చూసింది. "గోపాలుడి తండ్రి చేయించాలి తన వారసుడికి అని అప్పటికాలంలో అనుకొన్న కుర్చీలు ఇవేనేమో" అని అనుకొంటుండగా ఎదురుగా ఉన్న గోడకు వేలాడదీసిన మాధవరావ్ (గోపాల్‌కు తండ్రి) గారి పెద్దఫోటో ఆమె కళ్ళలో పడింది. రమాబాయి చెంగ్‌నే లేచి ఆ ఫోటో దగ్గరకు వెళ్ళి చూసింది. పాతకాలంలోని (వెనుకటికాలంలోని) దృశ్యాలు ఆమె కళ్ళెదురుగా వచ్చి నిల్చినట్లైంది. రెప్పల్ని కొట్టకనే కళ్ళనుంచి కారుతున్న ఆనందభాష్పాల నుంచే కొద్దిసేపు ఆ ఫోటోనే చూస్తూ నిలబడిపోయింది. వయోవృద్ధురాలైన రమాబాయికి ఆ ఫోటోలో నడియవ్వనంలో ఉన్న పతిరాయుడు (మాధవరావ్) అచ్చుగుద్దినట్లుగా గోపాలుడిలాగనే కనబడిన దానికి రమాబాయి మరొకసారి గతించిపోయిన తన యవ్వనకాలంలోని జీవితాన్ని పునః గుర్తుకు త్రెచ్చుకొనేందుకు ప్రయత్నించింది. సాధ్యం గావట్లేదు ఆ మధురస్మృతులు విపులంగా. ఆ తీపి గుర్తులు కొద్దిగానే ఆమె మనోపటలం (మైండ్)లోకి వచ్చి "మన గోపాలుడు... మన పుత్రుడు..." అంటూ ఉద్వేగంతో బిక్కి బిక్కి చిన్నగా రోదిస్తూ ఒకట్రెండు కన్నీటిబొట్లను రాల్చుతూ మెల్లగా మరోప్రక్కకు తిరిగింది.

ఆ పెద్ద ఫోటోకు క్రిందనున్న మూలలో చెట్టుకొమ్మను అధునాతనంగా మార్చుకొన్న ఒక స్టాండ్‌లో వేలాడదీసిన గోపాలుడి టోపీలు (హ్యాట్లు) రెండూ రమాబాయి మనస్సును అదంతగా కదిలించలేదు. దొరల (ఇంగ్లీషోళ్ళ) టోపీనే పెట్టుకొంటాడు మా గోపాలుడు; ప్రొఫెసర్ అయ్యాడు కదా...! ప్రొఫెసర్‌గా అయ్యాడంటే మరిక ఇంగ్లీష్ దొరలాగనే కనబడాలి కదా?..! వటవటగా అంటూ ఆ రెండు టోపీలను చేతిలోకి పెట్టుకొని చూసింది. ఆ తర్వాత గోడకు చివర్న వేలాడదీసిన గోపాలుడి టెన్నిస్ వేషంతో ఉన్న ఫోటోను చూసి "అయ్యయ్యో... పాడు సచ్చినోడు! అడ్డలాగుతో ఉన్న దుస్తుల్ని ధరించాడు కదా!" అనుకొంటూ ముందుకే సాగింది.

మరొక ప్రక్కన గోడకు ఆనుకొనే ఉంది ఒక టేబుల్. ఆ టేబుల్ మీద రమాబాయి ఫోటో! రమాబాయి దాన్నే దీక్షగా చూస్తూ "నాదీ ఒక ఫోటోను పెట్టుకొన్నాడు కదా... పిచ్చి సన్నాసి...! ఎందుకో మరి.. ఫోటోకు అగ్గిని పెట్టనీ!!" అని గొణుక్కుంటూ మరలా ముందుకే నడిచింది. అంతలో గోపాలుడి టేబిల్ మీద జాగాను పొందిన మరొకటి వెండి ఫ్రేమ్‌తో కట్టించిన ఫోటో రమాబాయి కళ్ళలో పడి ఆమెను పట్టి పట్టి (లాగి లాగి) నిలపసాగింది. ఆమె దాని దగ్గరకు వెళ్ళి ఆ ఫోటోకు దూరంగా వంగి గట్టిగా కళ్ళను నిల్పిచూసింది. తక్షణమే "ఇదే... ఇదే.. భోసులాడి... సొగసుకత్తె... కిరస్తాని



యువతి" జుగుప్సతో అంటూ ఒక్కసారిగా వెనుకకు మరలి రూమ్‌కున్న తలుపు (డోర్) వద్దకు వచ్చింది విసురుగా.

తలుపు వరకూ వచ్చిన రమాబాయి గడపను దాటలేదు. కొద్దిగా తడబడింది. మరిక ఏమి మెరిసిందో వెనుదిరిగి వచ్చి కోడలి ఫోటోనే చూస్తూ నిలబడింది. కొద్దిసేపు అలాగే చూస్తూ మెల్లగా ఆ ఫోటోను చేతిలోకి తీసుకొని డోర్ దగ్గరకు వచ్చి వెలుతురులో (సూర్యరశ్మిలో) మరింత దీక్షగా ఆ ఫోటోను పరీక్షించసాగింది.

"చూడటానికి మాత్రం గౌరీదేవి లాగనే ఉంది ఈ యువతి" అనే మాట (వాక్యం) ఆమె నోటినుంచి జారిపడింది. అయినా తననుంచి జాలువారిన ఆ వాక్యంకు విరుద్ధంగా "ఈ సొగసులాడే కదా... మా కులాన్ని, ధర్మాన్ని... అంతట్నీ పాడుచేసిన పిచ్చి ముండ కదా" అంటూ ప్రతీకారంను తీర్చుకొనే ఆవేశంతో కంపించిపోతూ చేతిలోఉన్న ఫోటోను తీసుకెళ్ళి టేబిల్‌మీద రపీమని పడేసింది.

ఆ టైమ్‌కు (వేళకు) సరిగ్గా గోపాల్ లోనికి వచ్చాడు. అతను తలుపుచెంతన (సమీపాన) ఉన్నప్పుడే రమాబాయి ఆ ఫోటోను తన చేతులలో పెట్టుకొని "ఈ సొట్టముఖం ఫోటోను సరిగా కూర్చోబెట్టడానికి నా నుంచి కుదరట్లేదులే" అని గొణుగుతుంది వినబడసాగింది గోపాల్‌కు. పకాల్నే వస్తున్న నవ్వును ఆపుకొంటూ "దాన్నెందుకు ముట్టుకొన్నావు అమ్మా? మైలబడతావు! మైల అంటుకొంటది!... అది ఎవరి ఫోటో అని తెల్సుకొన్నావా...?"

"చాలు చాలులే సంబడం...? నాకంతా గుర్తేలే" రమాబాయి గోపాలుడి నుంచి వచ్చిన ధ్వనికి ఒక్కసారిగా బెదిరినా, స్థిమితంలోకి వచ్చి మాట్లాడింది... అలాగున.

"మరి, అలాగైతే.... నువ్వు కులభ్రష్టురాలివే కదా అమ్మా...!"

"వదిలేయ్ ఆ విచారాన్ని, ఫోటోను ముట్టుకొన్న దానికే కులం ఎక్కడైనా చెడిపోతదా...?"

"అలా కాదులే! మరి ఆ ముఖాన్ని చూస్తే ఏడేడు జన్మలకూ నరకమే అని అన్నావు కదా... అందుకే నేనంటుంది... ? ఇంత గాఢంగా ప్రీతి వచ్చిందా కోడలిమీద ఇప్పటికిప్పుడే!"

"ఫోటోను చూస్తేనే ఆమెను చూసినట్లుగా అవుతదా గోపాలా....! ఇకముందు చూసేది లేదు. నామీద ఒట్టు సుమీ. నా ఎదురుగా ఆ భోసులాడి మాటను ఎత్తితే... చూడు.... నేనంటూ తక్షణమే ధారవాడకు వెళ్ళిపోతాను...!"

"అలాగైతే, రేపుకాదు ఎల్లుండు.. బాలింతతనాన్ని ముగించుకొని ఆస్పత్రినుంచి డిశ్చార్చి అయ్యి ఇంటికి వస్తది కదా ఆమె...!"గోపాల్ కెలికే రీతిలో మాట్లాడాడు.

రమాబాయి దుఃఖానికి ఎల్లలే (హద్దులే) లేనట్లుగా ఉంది. మొగోడిలాగ ఆమె ఉండుంటే, ఆమెలోని కోపావేశంతోయున్న జ్వాలాగ్ని ఆమె నెత్తినే చీల్చుకొని గోపాల్‌ను దహించేదేమో! అయితే ఆమె మహిళ మరియు మాతృమూర్తి అయినందున ఆ కోపం ఆమె హృదయం నుంచి బయటకు వచ్చేలోపే కరిగి కన్నీరుగా ప్రవహించసాగింది. తన నుంచి జరిగిన దానికి గోపాల్ భయాన్ని పొందాడు.

".... అయ్యో.... గోపాలా...! నన్నెందుకు ఈ నరక కూపంకు త్రెచ్చిపడేసావ్! ధారవాడలో నేనెంతగా నెమ్మది, సుఖసంతోషాలలో ఉండేదాన్నో కదా....! నేను వెళ్ళిపోతాను అయ్యా... నేనిక్కడ ఉండలేను. ఇటు చూడు గోపాల... ఒకవేళ ఆమె నా కంటికి కన్పించిందో... నేను ఈ మేడ మీదనుంచే దూకి ప్రాణాల్ని పోగొట్టుకొని ఈ బొంబాయి నగరవాసులు మీ ఉభయుల ముఖాలకు పేడ కళ్ళాపును చల్లేటట్లుగా చేస్తాను!... నన్ను ... ఇంతగా కష్టపెట్టిన మీదట నా ఉసురు మీకు తగలకుండానే పోతదా?"

రమాబాయి చిటపటలాడుతూ ఆ పోర్షన్ నుంచి బయటకు వచ్చింది. వృద్ధురాలైన తల్లిలోని దుఃఖానికి గోపాల్ ఎంతగానో నొచ్చుకొన్నాడు. డోర్ వరకూ వెళ్ళిచూసాడు. రమాబాయి కళ్ళలోని నీటి బిందువులు ముసుకును కప్పినట్లుగా ఆమెకు దారి కనబడక తడబడుతూ ఒకొక మెట్టును దిగింది. గోపాల్ ఎంతోసేపు ఆ డోర్ చెంతనే నిలబడి తల్లికి కలిగిన దుఃఖాన్ని చూడసాగాడు. అతనిలో భరింపలేని వేదన ఉంది ఇప్పుడు.

రమాబాయి మెట్లను దిగుతున్నప్పుడు సగంలోనే ఆయాసమై, దాహంగా అన్పించి, ఒక మెట్టుమీద కూలబడి ఎదురు రొప్పుల్ని పెడ్తుంది. వెనుకకు మరలి చూసే ఎత్తుగడను చేయాలనుకొంది. అయితే అదెందుకో అక్కర్లేదని అన్పించి మిగిలిన మెట్లనుంచి క్రిందకు దిగసాగింది. గదికి చేరిన మీదట కొద్దిసేపు ఊపిర్ని సునాయాసంగా తీసుకొని పైకి చూసింది. గోపాల్ ఇకనూ తదేకంగా తననే చూస్తున్నదాన్ని గమనించిన రమాబాయికి ఇప్పుడు అదెంతగానో నెమ్మది కలిగింది. తడబడుతున్న ధ్వనినుంచే "గోపాలా... ఈ ప్రొద్దు నువ్వు భోజనం క్యారియర్‌ను త్రెప్పించకు. ఇక్కడే వంట చేసి పెట్తాను. భోజనంకు నా దగ్గరికే రా! నీ పుట్టినరోజు ఈ దినమే పుత్రా, ఆ...ఆ ...! ఈ విషయాల్ని నీకు చెప్పాలనే పైనున్న నీ పోర్షన్‌కు వచ్చాను బిడ్డా!"

గోపాల్ గలిబిలిగా 'హ్హుం' అన్నాడు. మరి కొద్దిగా అమ్మను ఏడిపించాలని అతని మనస్సు ఆరాటపడింది. అయితే అతని హృదయం అందుకు ఒప్పుకోలేదు.



## 5

గోపాల్ తల్లి చెంతకు భోజనానికి వచ్చాడు. రమాబాయి పీఠ వేసి కంచాన్ని పెట్టింది. గోపాల్ తలుపు దగ్గరే నిలబడి అడిగాడు.

"అమ్మా... లోపలికి రావచ్చా...?"

"రా... రా.. గోపాలా; ఎందుకు అలాగున అడుగుతున్నావు? శూన్యదృష్టినుంచి గోపాలుడ్ని చూస్తూ రమాబాయి అన్నారు ఆ విధంగా.

తన మాటలోని మర్మం తల్లికి గుర్తుకాలేదని భావించిన గోపాల్ మరింతగా తల్లిని రేగించేందుకు సిద్ధమై... "అమ్మోయ్, నీ దేవుడి మీద నా నీడ పడితే మైల అవుతదేమో? ఇక్కడే ఈ తలుపు చెంతే నా కంచాన్ని పెట్టరాదూ...?"

"పిచ్చి నాయనా... నీ నీడ పడితే దేవుడికి మైల అవుతదా? అలాగంటే, విమర్శగా చూస్తే దేవుడికి మైల ఎక్కడంటుతది?"

❁ ❁ ❁

ఎన్నోరోజులు (నెలల) తర్వాత గ్రామసీమల రుచులతో కూడిన తల్లి చేతి వంటకాలు దొరికినందున గోపాల్‌కు ఆ పూట భోజనం అమృతం లాగ ఉంది. తల్లి అతనికి ఎదురులో కూర్చుని అతను సాధారణంగా తినే దానికన్నా ఎక్కువ ఎక్కువగానే తినిపిస్తుంది. గోపాల్ కూడా ఆమె వడ్డించిన దాన్నంతా తింటున్నాడు ఆబగా.

"ఆస్పత్రికి వెళ్ళావా గోపాలా...?"

గసగసాలతో చేసిన పాయసం నోట్లోకి జారుతున్నప్పుడు తల్లి అడిగిన ఆస్పత్రి విషయం నుంచి గోపాల్‌కు నవ్వు వచ్చి నోట్లో ఉన్న పాయసం ఉదరానికి జారకనే ఉండిపోయింది. ఆ పాయసాన్ని త్రాగేదాన్ని నిలిపేసి

"హ్హుం, వెళ్ళాను; డాక్టర్లు, కాంపౌండర్లు,నర్సమ్మలు... అందరూ బాగానే ఉన్నారు."
"ఆపు, ఆపు... నీ హాస్యపు మాటల్ని! శిశువు ఎట్లాగుందని అడుగుతున్నా..."
"శిశువా; ఎవరి శిశువు? అక్కడ నూరారు మంది శిశువులు ఉన్నారు కదా...!"
మన శిశువు గోపాలా! మిగిలినోళ్ళ చింత (విషయం) నాకెందుకయ్యా....!"

"ఇప్పటికి ఆ శిశువు నాది అని ఒప్పుకొంటున్నావు కదా...! జాగ్రత్తగా ఆలోచించు, మరలా మైల గీల అంటావేమో కదా...! " గోపాల్ పాయసంను మరింతగా జుర్రుతూ

అరమోడ్పు కన్నులతో చిరునవ్వును చిందిస్తూ తల్లితో మాట్లాడుతున్నాడు. అయినా తన మాటలు తగ్గిపోయిన తల్లిలోని కోపాన్ని ఎక్కడ ఇంకాస్తగా రేగిస్తదేమో అనే భయం అతనిలో ఉంది ఇప్పుడు. అయితే ఈసారి మాత్రం రమాబాయి శాంత స్వభావురాలిగానే మాట్లాడసాగింది.

"ఆ శిశువు మనది కాదని నేను అన్నానా...గోపాలా! నువ్వు ప్రతిదానికి ఇలాగున కొంకి (వంకర)మాటల్ని మాట్లాడితే బాగుండదు! అడిగిన దానికి జవాబు చెప్పు!"

"ఎందుకమ్మా... మనమడి మీద అంత గాఢమైన ప్రీతి! బయల్దేరు. ఈ రోజు నిన్ను ఆస్పత్రికి తీసికెళ్ళి మీ మనమడ్ని చూపిస్తాను."

"నాకు కుదరదులే గోపాల! ఆ శనిదాని సంపర్కమే వద్దు! నా పాటికి నేను చక్కగా కృష్ణా...రామా అనుకొంటూ ఇక్కడే ఉంటాను."

గోపాల్ భోజనం ముగించి పైకిలేస్తూ "నా కంచాన్ని నేనే కడిగేసుకొంటానులే అమ్మా... మరలా నీకు మైల" అంటూ మాట్లాడాడు.

ఈసారి గోపాల్ నుంచి వచ్చిన కొంకు (వంకర) మాటలు రమాబాయిని కోపానికి నెట్టకనే అవి ఎక్కడికో వెళ్ళిపోయినవి దూదిపింజెలలాగ. గోపాల్ తల్లి ముందు ఓడిపోయాడు. "వద్దు... వద్దు, గోపాలా... నా భోజనం అయిన మీదట నేనే చింతపండుతో ఆ పళ్ళెం (కంచం)తో సహా మిగిలిన అన్ని పాత్రల్ని తోముతానులే. ఈ రోజు నీ జన్మదినం. నీ పాటికి నువ్వు హాయిగా సుష్టుగా తిని, త్రేపి లెగువ్. నువ్వు ఎంగిలి పడిన కంచాన్ని నేను కడిగితే మైల ఎందుకు అవుతది నాకు!"అంది ఆ మాతృమూర్తి.

చేతిని కడుక్కొంటున్నప్పుడు మరొకసారి కొంకు మాటల్ని మాట్లాడాడు గోపాల్.

"శిశువుకు ఏ పేరును పెట్టింది గుర్తేనా నీకు?"

"ఏమి పేరును పెట్టావు... గోపాల" ఒళ్ళు పులకరించగా ప్రేమతో అడిగారు రమాబాయి.

"జనకుడి (తండ్రి) పేరునే పెట్టాము అమ్మా....!"

వినిన తక్షణమే రమాబాయి కోపావేశాన్ని ఆపుకోకనే గర్జించింది.

"వారి పేరును ఎందుకు పెట్టావు? సంకరజాతోడిగా ఆ కిరస్తాని దానికి పుట్టినోడికి, వారి పేరును పెట్టొచ్చా... నీచుడా?..!"



"అదికాదమ్మా, నీ మనమడు పూర్తిగా మా నాయన (జనకుడు) లాగ ఉన్నాడు" అని కరణాపూరితమైన ధ్వని నుంచి గోపాల్ చెపుతున్నప్పుడు అతని బుగ్గలు సొట్టబడి సిగ్గుతో మెలిదిరిగాడు. గోపాల్‌లోని ఆ భంగిమలను చూచిన రమాబాయికి కోపం ఒక్కసారిగా పాతాళంకు జారింది. ఆమెలో ఆమెకే తెలియని వంశాంకురం ఒకటి మొలచి వేరును వేయసాగింది.

❁ ❁ ❁

## 6

వేరును వేస్తున్న రమాబాయిగారి వంశాంకురం చిగురులు తొడిగి కుదురుకొంటున్నప్పుడు, ఫ్లొరెన్స్ తన కుమారుడితో ఇంటికి తిరిగొచ్చి ఒక నెలమీద ఎక్కువైంది. గోపాల్ తన చిన్న కుటుంబంతో నాల్గో అంతస్తులో, రమాబాయి తన కుటుంబ సరంజామ (కుంపటి పొయ్యి, జొన్నరొట్టెల్ని ఒత్తుకునే పీట కర్ర, అన్నంను వండి వార్చేందుకు రాగిపాత్రలు, పూజాసామగ్రి, చిన్న ట్రంక్‌పెట్టెతో తనకు తానుగా మూడో అంతస్తులోని గోపాల్‌కే చెందిన మరో సింగిల్ బెడ్‌రూంలో ఉంటున్నారు.

తనకు చేతినిండా సంబళం (జీతం) వస్తున్నా తల్లి పిసినారిగానే జీవిస్తున్నదానికి ఎంతగానో నొచ్చుకోసాగాడు గోపాల్. అయితే ముదితనంతో ఉన్న తల్లి తన కళ్ళెదురే ఉందనేది ఒక సమాధానంను (నెమ్మదిని) కల్గిస్తుంది అతనికి. అయితే ఫ్లొరెన్స్‌కు తననుంచే వారిరువురి మధ్యన సుమధుర సంబంధం లేని దాన్ని ఊహించినప్పుడు ఆమెలో ప్రాణం పిండినట్లుగా ఉంటుండేది. భార్య బాధను చూసిన గోపాల్ ఇంకాస్తగా క్రుంగిపోతుండేవాడు (కలతచెందేవాడు).

అయితే రమాబాయి ఒక మట్టంలో (లెవల్‌లో) స్థితప్రజ్ఞలోని అలప్తత నుంచి తన జీవనంలోని ఒకొక రోజును దాటుతున్న (గడుపుతున్న) దన్నట్లుగా భావించుకోసాగింది. ఉషోదయంలో మేల్కొని "ఏడుకొండలవాడా... వెంకటరమణా... నారాయణా" స్తోత్రంను పఠించేది దిన నిత్యకృత్యంగా ఉంది. ఆ తర్వాత కసువు చిమ్మి, నీళ్ళను చిలకరించి ముగ్గును వేసేది, ఉపకరణాల్ని తొడిగి, శుద్ధ ఖద్దరుతో నేసిన నేతబట్ట ఇల్‌కల్ చీరను (మనకు గద్వాల చీర అన్నట్లుగా) ధరించి మడితో నీరును ఇంట్లో నింపుకొనేది, స్నానం (జళకం) చేసిన మీదట బియ్యం కడిగి ఎసరు పెట్టేది... ఆయా పనులను చేస్తూ హరిదాసులనుంచి ప్రసిద్ధి చెందిన హరినామ కీర్తనల్ని పాడుకొంటూ మధ్యమధ్యలో మంత్రాల్ని పఠిస్తూ (ఉచ్ఛరిస్తూ) తులసి చెట్టుకు నీరు పోసి నమస్కారాల్ని చేసేది ,

పొయ్యిమీద పెట్టిన బియ్యం ఉడుకుతున్నప్పుడు దాని ఎదురులో జపమాల పట్టుకొని కళ్ళను మూసుకొని వటవటగా దేవుడి గురించి పొగడుతుండేది. భోజనం అయిన మీదట కొద్దిసేపు విశ్రమించి ఆ తర్వాత గళగనాథుడి (బమ్మెరపోతన లాంటివారు) భాగవతామృతాన్ని చదువుతూ కూర్చుండేది. ఆ తర్వాత అలాగో ఇలాగో సాయంత్రంలోని చిన్న చితక పనుల్ని చేసి, రోటిలో పచ్చడ్ని నూరుకొనేది. గడ్డి నువ్వులనుంచి చేసిన కారంపొడిని అటుకుల ఉప్మామీద కొద్దిగా చల్లుకొని పెరుగుతో ఆ రాత్రి భోజనంను ముగించేది... మధ్యమధ్యలో నువ్వుల బెల్లంతో చేసిన పిండి ఉండల్ని తినటమో, లేకపోతే ఒక అరటికాయను తినో, రామా...కృష్ణా అనుకొంటూ నవ్వారు మంచం మీద పడుకోటం... ఇవండీ రమాబాయి గారిలో ఉన్న దినచరి. వీటన్నిటినీ పరిశీలనా దృక్కులనుంచి చూస్తుండే గోపాల్‌కు ఫ్లారెన్స్‌కు ఆమెలోని సరళ జీవనం ఎంతగానో విస్మయాన్ని కలుగజేస్తుండేది.

అయితే రమాబాయికి మాత్రం బొంబాయికి వచ్చినప్పటినుంచి తన జీవితం ఎటెటోగా పోతున్నట్లు అన్పిస్తుండేది. ధారవాడలో ఉషోదయాన పండిత హుచ్చాచార్యుడి దశమస్కంద పురాణ ప్రవచనం, మధ్యాహ్నంలో సీతారామాచార్యులనుంచి వచ్చే అరణ్యపర్వం, విరాటపర్వం లోని ప్రసంగాలు అప్పుడప్పుడు ఇక్కడ ఈ బొంబాయిలో ఆమెకు గుర్తుకు వచ్చి ఆమెను ఎక్కడెక్కడికో ఊహాలోకాలకు తీసుకెళ్ళి వదులుతుండేవి. ఊరిలో మధ్యాహ్నంలో జరిగే పురాణ ప్రవచనంను వినేందుకు రెండు గంటల ముందే బయల్దేరి భీమరాయన గుడి సింహద్వారం వద్ద కూలబడియున్నప్పుడు మార్తాండ భట్టుగారి వాగ్ఝరి, బోధరాయరగారి ఉపన్యాసథోరణి, కుసుమాకరశాస్త్రి తన మనమరాలికి మేలిమి బంగారంతో చేయించిన జడకుప్పులు, సుబ్బణ్ణభట్టుగారి అర్థాంగికి జరిగిన సీమంతంలోని వైభోగం, వదనాచారి కోడలు ప్రసవించినప్పుడు ఆ కుటుంబంతో కల్సి 'గుడగేరి' దేవస్థానంకు వెళ్ళింది; ఊరి పటేల్‌గారి అమ్మాయిని అల్లుడు వదిలేసిపోయింది, షావుకార్ మల్లన్న పటేల్ ఇప్పుడు చెడు సాంగత్యాల్ని వదిలేసి బుద్ధిగా ధర్మపత్ని జతగా జీవనయానంను చేస్తుంది; భోగం స్త్రీల సాంగత్యంకని తహతహలాడే పెద్దమఠంకు చెందిన రోత మనిషైన మధ్వాచారి... మొదలైన వివిధ రస రంజకమైన పాత సంగతులు ఒకటొకటే గుర్తుకొచ్చి ఆమె మనస్సులో సుడులుగా ప్రవేశించి; కొద్దిసేపు సంచరించి, ఆ మీదట చెల్లాచెదురైయ్యేవి. ఆయా సంగతులే కాకుండా అణ్ణాచారి గారి ఇంట్లో బానలు నిండా ఊరగాయి పచ్చళ్ళు పెట్టింది; కమలాబాయి గారి శిశువుకు అభ్యంజన స్నానంను చేయించేందుకని రెండురోజులకొకసారి వెళ్ళి వస్తుండేది; మల్లినమడుగు అంజనేయరెడ్డిగారి



ఇంట్లో పెసరపిండి, జీలకర్ర మిరియాలు శొంఠితో అప్పడాల్ని చేసి వచ్చింది ఇత్యాది ఇత్యాది సంగతులు మరల మరలా ఆమెకు గుర్తుకు వస్తుండేవి. ఇవే గాకుండా ధారవాడలోని ఇతర సంగతులు, పెళ్ళిళ్ళు, వచ్చిన కొత్త కోడళ్ళు ఎంతెంతగా రాగిబిందెల్ని, వంట సామానుల్ని తెచ్చింది; బారసాల ఉత్సవాలలో పిల్లలకు ఏయే పేర్లను పెట్టింది, తీరని కోరికలున్నవారు ఏయే గుడులకు ఏయే విధాలుగా మ్రొక్కుల్ని చేసుకొంది మొదలైన విషయాలు ఆమె తలలోకి జేరుతుండేవి.

అలాగున ఆమె ఉన్నప్పుడు, ఆమె (రమాబాయి) హృదయంలో వేరు ఒకటి లతలాగ పెనవేసుకొని పెరుగుతుండటం, రోజులు గడుస్తుంటే ఆ విషయంలోని విచారాలు ఒకటొకటిగా పెనవేసుకొని పీఠముడిలాగ నిలిచిపోయినవి. తన ప్రేగు బంధంలోని లతకు చివర్న అప్పుడే పూసిన సుమం (పూవు) ఒకటి ఆమె జీవనంలోని అంతరిక్షంనంతా ఘుమఘుమలను పెట్టుంది రమాబాయికి చూచాయిగా తెల్సి వచ్చింది. ఆ కోమల మనోహర సుమమే గోపాలకు చెందిన పాలబుగ్గల వసంత మాధవరావ్ కదా...!

❁ ❁ ❁

## 7

"ఫ్లోరా... ఈరోజు నువ్వొక్కదానివే భోజనం చేయాల్సి ఉంటదేమో" స్నానాల గదినుంచి బయటకు వస్తున్న గోపాల్ చిలిపిగా (తుంటరిగా) నవ్వుతూ మాట్లాడాడు.

'అదెందుకో... మీ తల్లిగారినుంచి మృష్టాన్నం ఎంతెంతగానో దొరుకుతుంది ఇప్పుడు మీకు" అని అంటూ దాది ఒడిలో ఉన్న బాబుకు చడ్డీని తొడుగుతూ మరలా జానీతో (దాదితో) "బాబును దూరంకు తీసుకొని వెళ్ళొద్దు! గ్యాలరీలోనే కుర్చీమీద కూర్చుని ఆడించు బాబును" అంది ఫ్లారెన్స్.

"మన వసంతుడు గ్యాలరీలోనే కూర్చునేందుకు ఆరాటపడుతున్నాడు కదా... ఫ్లోరా" తలను దువ్వుకొంటూ గోపాల్, పనిమనిషి జాని వసంత మాధవరావ్‌ను ఎత్తుకొని బయటకు పోతున్నదాన్ని చూసి అన్నాడు ఆవిధంగా.

"వసంతుడు ఆరాటపడుతుంది గ్యాలరీ కోసమని కాదులే డియర్; వాడి నాయనమ్మ కొరకే"

"అంటే...!"

"అంటే!! మీకు తెలియదు గోపి మీ తల్లి వసంతుడి జతగా ఆడుతున్న ప్రీతి (ప్రేమ) చేష్టలు. నేను ఆస్పత్రినుంచి వచ్చిన తరువాయి, జాని మన వసంతుడ్ని ఆ చక్రాల

కుర్చీలో కూర్చోబెట్టిన తక్షణమే మీ అమ్మ నిమిషానికి పదిసార్లు ఆ గ్యాలరి చెంతకొచ్చి చూసివెళ్తుంది. ఇప్పుడైతే ఊపిరితో సమానమన్నట్లుగా మనమడి చెంతకు వచ్చి వెళ్తుంది ఎక్కువైంది కదా...!"

అదే సమయానికి క్రిందనుంచి రమాబాయిగారి కేక విన్పించింది. "గోపాలా నువ్వు భుజించేందుకు సమయం ఇంకా నీకు ఉందుంటే, నేను భుజించినా ముందే?" అంటుంటే గోపాల్ డోర్ వరకూ వచ్చి క్రింద మెట్ల మీద నిల్చిన తల్లిని చూసి "అమ్మోయ్! నువ్వు భుజించవే... ఈ నెలలో రెండు ఏకాదశి ఉపవాసాల్ని చేసావ్ నువ్వు... నీదైనమీదటే నాకు వడ్డించు నిధానంగానే" అని అన్నాడు.

గోపాల్ ఆ విధంగా మాట్లాడుతున్నప్పుడు రమాబాయి దాది చేతులలో ఉన్న మనమడ్ని రెప్ప వాల్చకనే చూస్తుంది. గోపాల్‌కు వెనకన నిల్చిన ఫ్లారెన్స్, రమాబాయి గారు మనమడ్ని ప్రీతిగా చూస్తున్నదాన్ని చూసింది. లోపలికి వస్తున్నప్పుడు అర్థగర్భితమైన కొంటె చూపులనుంచి ఫ్లారెన్స్ చూస్తూ "అయ్యో... అయ్యయ్యో... మహిళలలోని ప్రేమపాశాలు" అంటూ మెల్లగా పలికాడు. అతని కొంటె చూపులు తన వక్షోజాలమీద నిల్చిన దాన్నుంచి ముసిముసిగా ఫ్లారెన్స్ నవ్వుతూ ముఖాన్ని మరల్చి జాని తోడమీదున్న బాబును చూస్తూ, "మొన్న... ఏదో తమాష జరిగింది మీకు గుర్తేనా గోపి?" అని అంటున్నప్పుడు ఫార్లెన్స్ ఆపుకోలేని నవ్వులో తేలిపోతుంది.

"ఏమిటి ఆ తమాషా....? ఏమైందో చెప్పు డియర్" అభ్యర్థించాడు గోపాల్.

నవ్వును ఆపి, కంటిలో నిల్చిన ఆనందభాష్పాల్ని చేతి రుమాలునుంచి తుడుచుకొని, మొన్న...మొన్న శనివారం నేను స్కూల్‌నుంచి రెండుగంటలు ముందే ఇంటికి చేరుకొన్నాను. అప్పుడు మీరు లేరు కదా... ఆ రోజు అంత శీఘ్రంగా (తొందరగా) నేను వస్తానని అత్తగార్కి ఏమిగుర్తు? ఈ కిటకీ చెంతన నిలబడి మీ అమ్మ జాని చేతులలో ఉన్న వసంతుడ్ని కళ్ళతో సైగల్ని చేస్తూ నవ్విస్తుంది. బాబు కేరింతల్ని పెట్టూ పడిపడీ నవ్వుతున్నాడు. నాకేమి గుర్తు ఆ ఇరువురి ఆట! తెలివితక్కువగా ధడధడా మెట్లను ఎక్కి వచ్చాను. నా బూట్ల శబ్దాలకు అత్తగారు కక్కాబిక్కి అయ్యి గోడను పట్టుకొని గలిబిలితో మన బెడ్‌రూమ్‌లో దాక్కొంది. ఎప్పటిమాదిరిగా నేను అక్కడికే పోయేదుంది. అయితే జరిగిందేమిటో చూచాయగా తెల్సింది నాకు! నేరుగా బాత్‌రూమ్‌కు వెళ్ళి దాని తలుపుకు ఉన్న తాళం కంతనుంచి చూస్తూ నిలిచాను. అత్తగారు బయటపడే ఉద్దేశంతో ఉత్తిగనే గోపాలా గోపాలా అంటూ నేను ఉన్న బాత్‌రూమ్ వైపుకు దొంగ చూపులతో చూస్తూ ఆత్రం ఆత్రంగా



బయటకు వచ్చి వసంతుడి చేతిలో జీడిపప్పుతో చేసిన హల్వాస్వీట్‌ను పెట్టి మెల్లగా జారుకొంది. ఒకట్రెండు మెట్లను దిగి, గట్టిగా క్యాకరించి, "ఏయ్, జానమ్మా. .... పేడ పిడకల్ని కట్టెల మండినుంచి తెచ్చి ఇవ్వమని చెప్పేందుకే పై పోర్షన్‌లో నువ్వు ఉన్న చోటుకు వచ్చాను..." అంటూ నాకు వినబడాలనే బిగ్గరగా ఆ వాక్యాల్ని చెప్పింది మీ తల్లి. ఆమె వెళ్ళినమీదట నేను బాత్‌రూమ్‌నుంచి బయటకు వచ్చాను. వారి మాటల్ని విన్న నేను, జానీ ఎంతో సమయం వరకూ నవ్వుకొంటూనే ఉండిపోయామండి అని చెప్పింది ఆ తమాషాను గోపాల్‌కు.

ఫ్లారెన్స్ అభినయపూర్వకంగా మాట్లాడుతుంటే ఆ దృశ్యాన్ని కళ్ళలో కల్పించుకొంటూ గోపాల్ ఆమెతో చేరి పొట్టచెక్కలయ్యేటట్టుగా నవ్వాడు. అయితే ఆ నవ్వు అతడి భుజాలమీదకు ఎగబ్రాకి, తర్వాత అతడి మస్తిష్కాన్ని (మెదడును) తాకి ఒక విధమైన కనికరం దానిలో కలగాపులగం అయ్యింది.

"అయితే ఇంకొక సంగతి నీకు గుర్తులేదు ఫ్లోరా! రోజూ నేను కలాశాలకు వెళ్తున్నప్పుడు నువ్వు వసంతుడ్ని ఎత్తుకొని క్రింది అంతస్తువరకూ నన్ను పంపేందుకు వస్తుంటావు కదా...! అప్పుడు నేను కావాలనే నిన్ను క్రింద మెట్టుమీద నిల్పి వసంతుడికి ముద్దుల్ని కురిపించి, నీకు షేక్‌హ్యాండ్‌ను చేసి వెళ్తుంటాను కదా... ఎందుకో తెల్సా నీకు? అప్పుడు మా అమ్మ కిటికీ చాటున నిల్చి నేను చేస్తున్నదాన్ని చూస్తుంటది" అని గోపాల్ చెపుతుండగా "అదంతా నాకు గుర్తే డియర్. మీరు వెళ్ళిన తదుపరి నేను కావాలనే వళ్ళును నాజూకుగా గభాల్నే తిరిగించి వారివైపుకు చూసి చూడనట్లుగా చేస్తూ వెళ్తాను. అప్పుడు అత్తగారి పరిస్థితి ఎలాగుంటుందంటే, క్రొత్తగా మనువాడిన ముగ్ధయువతి ధడాల్నే పతిదేవుడ్ని చూసి తత్తరపడినట్లుగా ఆమె స్థితి ఆ విధంగా ఉండి దొంగలాగ అడుగుల్ని వేస్తూ తన గదికి చేరుతుండేది. ఇక నేను స్కూల్‌కు వెళ్ళేటప్పుడు జాని వసంతుడ్ని మోసుకొని క్రింద దాకా వచ్చి వీడ్కోలును చెపుతున్నప్పుడు మరలా ఇదే నాటకం 'వన్స్‌మోర్' తరహాగా ఆమెకు ఉంటది కదా...." అంది ఫ్లారెన్స్

❁ ❁ ❁

భర్తతో వైవాహిక జీవనంలోని సుమధుర విషయాల్ని ప్రస్తావించుతున్నప్పుడు, అదెందుకో ఫ్లారెన్స్ కళ్ళు జాని (దాది)మీదకు మరలినవి. ఉదయంలో అరేబియా సముద్రంనుంచి వీస్తున్న తేలికపాటి హితగాలికి జాని మగత నిద్రలోకి జారింది. ఆమె (జాని) ఒడిలో బాబులేడు. ఫ్లారెన్స్ తక్షణమే బయటకు వచ్చి చూసింది. వసంత

బాల్కనిలో లేదు.జానీని లేపి అడగగా ఆమె బిత్తరగా అటుఇటు చూపుల్ని పారించింది. ఫ్లొరెన్స్‌లో కుతూహలం నుంచి కల్పన ఒకటి కల్గింది. ఫొరెన్స్ మెల్లమెల్లగా ఒకొక మెట్టునే క్రిందకు దిగింది. కిటికి అంచున మాటు (చాటు)గా నిల్చి అత్తగారు ఉండే గదిలోకి దీక్షగా చూసింది. బాబు అక్కడే ఉన్నాడు భద్రంగా. తక్షణమే గోపాల్‌ను పిలవమని జానీకి కనుసైగల్ని చేసింది. గోపాల్ దొంగ అడుగుల్నే వేస్తూ క్రిందకు దిగి వచ్చాడు. ఒక రకమైన కౌతుకం, ఇంకొక రీతిగా కుతూహలం మరలా మరొక విధంగా కనికరం, వేరొక రీతిలో విస్మయం... మరొకప్రక్క సంతోషం... ఆ భార్యాభర్తలిరువురికీ నోళ్ళు మూగబోయి, ఆ కిటికీ మాటు (చాటు)నే నిల్చి చూడసాగారు.

ఆ రోజు దీపావళికి ముందు వచ్చేటి ద్వాదశి అయినందున గోపాల్ భోజనానికి వస్తాడని రమాబాయి రుచికరంగా ఎన్నో భక్ష్యాల్ని చేసింది. దీపావళి పండుగకూ కావాల్సి ఉంటవని బెల్లం పాకంతో పాకంగారెల్ని చేసింది ఆ తల్లి. తలుపుకు సమీపంలో గోపాలుడికి కంచం వేసి, తనూ ఆ కంచంకు కొద్ది దూరంలోనే తన విస్తరను వేసుకొంది. ఆ పక్వాన్నంలోని రుచి సువాసనల్ని వేస్తుంది. శిశువైన వసంతుడు నాయనమ్మ గదిలో మధ్యలో కూర్చుని ఎదురుగా ఉన్న రమాబాయి గార్కి చెందిన కంచుగంటను, ఇత్తడి ప్రమిదల్ని తన కుడి చేతినుంచి అటుఇటూ విసురుతూ, ఎడం చేతినుంచి పాకం గారెను చిందరవందరగా చేస్తూ పెదాలకు ముక్కుకు గొంతుకు మెడకు పొట్టకూ ఆ పాకం గారెలోని బెల్లం రసాన్ని (పాకంను) పూసుకొని తన ఆటలో (చేష్టలో) మునిగి తేలుతున్నాడు.

రమాబాయి సూర్యనమస్కారాల్ని చేసి ముగించిన మీదట పదార్థాల్ని వడ్డించే ముందు వసంతుడి వద్దకు వచ్చి చూడగా "అయ్యో వసంతా!" అని అంది. బాబు ముఖాన్ని పైకెత్తి నాయనమ్మను కొంటెగా (చిలిపిగా) చూసాడు. రమాబాయి మరింతగా ముందుకు వంగి "ఎంతటి పాడుపిల్లోడు కొంటె పిల్లోడు... నా బంగారం! ఛీ... నిన్ను నిన్ను నిన్ను.. మూతంతా పూసుకొన్నావు కదా... గదంతా పాకంలోని రసంతో జిడ్డుజిడ్డుగా చెల్లాచెదురై పడియుంది గారె తుంపులు!.... ముందు నీ నోరును, దేహాన్ని కడుగుతా మంచిగా!" అంటూ మనమడి కుచేష్టను ముద్దుచేష్టగానే భ్రమించుకొన్నప్పుడు ఆమె నరనరాలలో ప్రీతి నిండుకు పోయి మనమడి పాల బుగ్గల్నే పిండాలని ఆత్రుత పడినవి ఆమె చేతులు. నాయనమ్మ మాటల నుంచి ఏమిటో తెల్సుకొన్నోడిలాగ బాబు తన చేతుల్ని ఊపి నవ్వసాగాడు. తను మడిలో ఉన్నదాన్నే గుర్తించిన ఆమె చాపిన తన చేతుల్ని వెనక్కి తీసుకొని "తుంటరోడు! ముట్టుకొనేందుకు వస్తున్నాడు" అని గొణుగుతూ వెళ్ళి తన



విస్తర ముందు కూర్చుని భోజనం తినేందుకు సిద్ధమైంది. ఇదంతట్ని చూస్తున్న ఆ దంపతులిద్దరూ ఒకరి ముఖాన్ని మరొకరు చూసుకొంటూ సప్పుళ్ళను చేయకనే నవ్వుకోసాగారు. వసంతుడి చెలగాటం, తుంటరి ఆట ఇకనూ నడుస్తూనే ఉంది. అటు ప్రక్కన రమాబాయి గారి భోజన సేవ మెల్లగా సాగుతుంది. అయితే ఆమె చిత్తం భోజనం మీద ఉన్నట్లు లేదు. తింటున్న ప్రతి ఒక ముద్దా ఒకొక విచారంలోని భారాన్ని మోసికొన్నట్లుగా కనబడుతుంది. నిమిష నిమిషానికి ఆమె వెనుదిరిగి ఆటలో మునిగిన మనమడ్ని, భావనల భారం నుంచి కూలిపోతున్న కనుల నుంచి నిరీక్షిస్తుండగా, నోటిలోకి వేసుకొన్న ముద్దను మ్రింగేదాన్ని ఆమె మరచిపోతుంది. అప్పుడు చేతిలో ఉన్న ముద్ద చేతిలోనే ఉండిపోయి విడిలిపోతూ (జారిపోతూ) మరలా విస్తరలోకి పడుతుంది. రాగారాగా విస్తరలోని పదార్థాలకని చేతిని అటుఇటు తడబడుతూ పెట్టున్న దాన్ని చేయసాగింది. అప్పుడు ఆమె దృష్టి ఏదో తెలియని గోపాలుడి సుఖసంసార నౌక మీదకు మరలసాగింది. ఆమె కనులనుంచి భాష్పాలు బయటకో –లోనికో – పడిన వాట్ని తెలుసుకొనేది ఎవరి తరంగా ఉంటది!!!

అలాగున ఉన్నప్పుడు తన పాలుకు వచ్చిన గారెలోని తుంపును సగమే తిని మిగిలిన సగాన్ని అటుఇటు విసిరి చేతిని ఖాళీగా చేసుకొన్న వసంతుడి కణ్ణు రమాబాయి గారి విస్తరమీదకు మరలింది. బాబు మెల్లమెల్లగా బుడిబుడి అడుగుల్ని వేస్తూ ఆమె సమీపానికి వెళ్ళి సాష్టాంగంగా పడిపోయి కుడిచేతిని చాపి విస్తరలోని పెరుగు వడను (గారెను) లాక్కొన్నాడు. తన విస్తర చెంతకు ఏదో ప్రాణి ప్రాకుకొని వచ్చినదని రమాబాయి బెదురుగా చూచింది. బాలుడి చేయి అది! ఆమె ధడాల్నే జరిగి మనమడ్ని తీక్షణమైన దృక్కులనుంచి బెదిరింపు ధోరణితో చూచింది. పెరుగు వడను త్రుంచేందుకు ప్రయత్నిస్తున్న వసంతుడు ఆమె చూపులకు బెదరలేదు. పైపెచ్చు బోసిగా నవ్వాడు. అలాగే కళ్ళలో చిలిపితనాన్ని నింపుకొని కనికరంగా రమాబాయి ముఖాన్నే నేరుగా చూస్తూ నవ్వుల దొంతర్ని విప్పసాగాడు. ఆ చేష్టలోని తాకిడికి చిక్కిన రమాబాయిలో ఒక నిమిషం ఉద్వేగం కలిగి, మరు నిమిషంలో అనురాగంగా మార్పును చేసింది. అంతలోపు వసంతుడు తన నవ్వులనుంచి మెల్లగా పద్తూ లేస్తూ ఎలాగో నిల్చి ముందుకొచ్చి రమాబాయి వెన్ను (వీపు)ను పట్టుకొనే నిలబడ్డాడు గట్టిగానే.

రమాబాయి ఇక ఆపుకోలేక "ఎంత తుంటరోడు(కొంటెగాడు) మా ఇంట్లో జన్మించాడు కదా..." అని అనుకొంటూ ఎంగిలి చేతినుంచే చెంతనున్న మనమడ్ని ఒత్తుకొని పట్టుకొంటూ, తన ఎదురులో నిలబెట్టుకొంది. ఆమె హృదయంలో దాగికొనియున్న

ప్రీతి బట్టబయలై బయటకు వస్తుండగా మనమడ్ని వాటేసుకొని ముద్దాడాలి అని తన పెదాల్ని తెరవగా, తన నోట్లోకి దూరుకోలేక ఉన్న పెరుగువడ (గారె) ముక్కను వసంతుడు నాయనమ్మ నోట్లోకి నెట్టాడు. ప్రేమపాశంలో గడియారపు లోలకంలాగ అటుఇటు త్రేలాడుతున్న (ఊగుతున్న) రమాబాయి ఎందుకో దొంగ చూపులతో అటు ఇటు చూస్తుండగా, ఆ పెరుగు వడలోని చూరుభాగం ఆమె గొంతులోనుంచి కడుపుకు జారి కనుమరుగైంది.

రమాబాయిలో ఉన్న ఆ సందిగ్ధావస్థలోని దృశ్యాన్ని చూసి సంతోషపడిన ఆ మనమడు అట్టహాసంగా నాయనమ్మ భుజాలమీద చేతుల్ని ఆనించి ఊగసాగాడు. అప్పటివరకూ ఉత్సాహమే లేకుండా జీవిస్తున్న రమాబాయిలోని జీవనంకు ఏదో 'స్విచ్'ని ఒత్తినట్లుగా అయ్యింది. అప్పుడు ఆమె ఆ ముగ్ధబాలుడ్ని హృదయానికి ఒత్తుకొని ముద్దులవానను కురిపించసాగింది. జీవన సంధ్యాసమయ కాలంలో లీనమైపోవాలని అశ్రుతపడిన ఆమె, ఇప్పుడు నవోత్సాహంగా తన ప్రీతిలోని నీటిధారను చిమ్మసాగింది రౌద్రంగా. రమాబాయి ఆ విభ్రమంలోని సంభ్రమంలో ఉన్నప్పుడు కిటికి బయటనుంచి ఒక దొంగ ధ్వని వినబడింది. "అ బ్రాహ్మణ్యం శాంతం, పాపం!" ధ్వని వస్తున్న వెనకనుంచి గోపాల్ లోపలికి వచ్చి చేతుల్ని తట్టుకొంటూ, ఎగురుతూ, కేకల్ని పెడ్తూ నవ్వుతున్నాడు. ఫ్లొరెన్సూ లోనికి వచ్చి తలుపు చెంత నిలబడింది.

రమాబాయి గోపాల్ నుంచి వచ్చిన ధ్వనికి బెదిరింది. పద్నాలుగు లోకాలనుంచి వాటి తలలను దాటి ఆనందలోకంలోని ఆకాశం అంచుకు త్రాకి ఎగురుతున్న ఆమె హృదయంమందిరంలోని ప్రేమపక్షి తక్షణమే రెక్కను తెగగొట్టుకొని పాతాళంకు జారిపడినట్లుగా అయ్యింది. ఆమెకు వెమ్మటే తానున్న సన్నివేశంలోని అర్థమే తెలియట్లేదు. తన నుంచి ప్రేమను దోచేందుకు (కబళించేందుకు) పొంచియున్న గోపాల్‌ను అర్ధ నిమిలిత నేత్రాలతో పిలిపిలిగా చూడసాగింది ఆ మాతృమూర్తి. ఆమెను గట్టిగా వాటేసుకొనియున్న వసంతుడు పట్టును జార్చుకొని ఆమె తొడమీద పడ్డాడు.

తననుంచి వస్తున్న నవ్వులతో మునిగిన గోపాల్‌కు ఇప్పుడు జరిగినది అర్థం గావట్లేదు. అతని నుంచి వస్తున్న నవ్వులాట నుంచి రమాబాయిలోని చైతన్యం మెల్లగా చలించి (కదిలి) ఎచ్చరికను (జాగృతిని) పొందసాగింది. అప్పుడు గోపాల్ మరొకసారి తల్లిని కెణకసాగాడు. "క్రైస్తవుల చేతినుంచి (సంకరజాతోడి చేతినుంచి) తిని కులాన్ని చెడుపుకొన్నావు కదా... అమ్మా!"



మెల్లమెల్లగా మనస్సులోని చీకట్లు తొలగి వెలుగు వస్తుండగా, రమాబాయి స్థిమితాన్ని పొంది మాట్లాడసాగింది. "కులాన్ని చెడగొట్టుకొన్నదేముంది ఇక్కడ గోపాలా? నవజాత శిశువు దేవుడిలాగనే కదా..." అలాగున మాట్లాడుతున్నప్పుడు తన తొడమీద జారిపడిన మనమడ్ని గుర్తుకు తెచ్చుకొని వసంతుడ్ని మరలా ఒడిలోకి లాక్కొని "నా వసంతుడే వీడు; నా గోపాల కిట్టయ్యే వీడు" అంటూ మరలా మరలా ఎన్నోసార్లు ముద్దించింది మనమడ్ని. ఆ చేష్ట ఆమె హృదయంలోని గోలగుమ్మటంలో నూరు నూరుసార్లు మారు ధ్వనులను చేస్తూ మార్మోగుతుంది.

ఆ దృశ్యాన్నంతా చూస్తున్న ఫ్లొరెన్స్‌కు రమాబాయి హృదయసాగరంలోని ప్రేమవీచికల నుంచి అనురాగంతో పెద్దదైన ఆకుమీద (వటపత్రం) పవళించిన అనంత లీలావిలోలమైన తన శిశువు అసంఖ్యాకమైన రూపాలను ధరించి త్రేలాడుతున్నది కనబడసాగింది.

❀ ❀ ❀

తల్లిలోని ఆ విధమైన స్థితిని చూసిన గోపాల్ "అమ్మా! నేనూ నీ బిడ్డనే అనేది నువ్వు మరవొద్దు. ఇంతే! నువ్వు అలాగుననే తెల్సుకొనేందుకు సిద్ధంగా ఉండు!!

రమాబాయి మరుమాటను ఎత్తలేదు. కళ్ళను విశాలంగా చేసుకొని ఒకసారి ఫ్లొరెన్స్‌నూ మరొకసారి మనమడ్ని మార్చిమార్చి చూస్తూ ఆ చూపులనుంచి ఒక స్వామ్యాన్ని (పోలికను) కనుగొనేందుకు ప్రయత్నించింది.

## 8

మరుసటి రోజు నరకచతుర్దశిలో ఉదయాన్నే రమాబాయి ఆరతిని పెట్టేందుకు ఏర్పాట్లను చేసింది. ఆరోజు ఆరతికి ముత్తైదువు ఫ్లొరెన్సే. అదంతా ఫ్లొరన్స్‌లో ఏదో విచిత్రాన్ని కల్గించిందని చెప్పొచ్చు. రమాబాయి గారి హృదయమందిరంలో తను చూచిన దివ్యజ్యోతికి నమోనమః అని అనిన ఫ్లొరెన్స్ ఏ కార్యాన్నైనా అత్త ఆజ్ఞాపిస్తే చేసేందుకు సిద్ధమైంది.

"గోపాలా.. రారో ఇక్కడికి" అంటూ తన పాత ట్రంక్‌పెట్టెకు ఎదురులో కూర్చుని రమాబాయి కేకను పెట్టింది. "నీ భార్యతో దీన్ని కట్టుకోమని చెప్పు.... ఆరతిని పడుతున్నప్పుడు..." అంటూ తను అప్పటివరకూ ఎంతో ప్రీతితో గోపాలుడి కాల్పనిక (కాబోయే) భార్యామణికని దాచిన జరీపట్టుచీర నొకదాన్ని బయటకు తీసింది.

వసంతుడికని తన చిన్ననాటి కాలంనుంచి భద్రంగా దాచిపెట్టిన ఆటసామానులను బయటకు తీసింది.

తను ఇచ్చిన పట్టుచీరను, తనకెంతగానో విచిత్రంగా అన్పించినా, ఫ్లొరెన్స్ ఆచీరను సుందరంగా కట్టుకొని, ఉయ్యాలలో పడుకోబెట్టిన తన మనమడ్ని ఎత్తుకొని వచ్చినప్పుడు ఆ కిరస్తాని (క్రైస్తవ) స్త్రీ తన కోడలేనా అనే సంభ్రమం రమాబాయికి కలిగింది. కోడల్ని మనమడ్ని వాత్సల్యంతో చూస్తూ.... "అవును గోపాలా, నువ్వు ఏదో పేరుతో ఈమెను పిలుస్తుంటావ్ కదా! నాకు రావయ్యా అటువంటి పేర్లను ఉచ్చరించేందుకు (పలికేందుకు). నేను పిలిచేందుకు వచ్చే మన పూర్వీకుల పేరునే పెట్టకూడదా ఈమెకు? అంది రమాబాయి.

"అమ్మోయ్! నువ్వే పెట్టుకోవే. ఏ పేరును పెట్దాం..?"

"సుమిత్ర అనే పేరును పెట్టు. దివంగతురాలైన నా చెల్లెలు పేరు అది."

"పేరు మాత్ర భలేగా సుందరంగా ఉందిలే" అంది ఫ్లొరెన్స్ బాబును మొగుడి చేతికిస్తూ.

❁ ❁ ❁

ఈరోజు రమాబాయి గారికి నయన మనోహరంగా ఉండేటట్లుగా, గోపాల్‌కు వసంతుడికీ సుమిత్ర (ఫ్లొరెన్స్) నుంచే ఆరతి నడిచింది. రమాబాయి గారు గోకులంలోని పాటల్ని శ్రావ్యంగా ఆలపించారు (పాడారు). పాట మధురంగా ఆమె నోటినుంచి జాలువారుతుంటే అందుకు జతగా ఆమె కనుకొనల నుంచి ఆనందభాష్పాలు బొటబొట కారసాగావి.

❁ ❁ ❁

(కృష్ణకుమార్ కల్లూర్‌గారు ధరావాడలో 21-02-1908న జన్మించి, స్వస్థలంలో మెట్రిక్ పరీక్ష పాసైనమీదట బెంగాల్‌లోని శాంతినికేతనంలో డిగ్రీ చేసి, ఆ పిమ్మట బొంబాయి విశ్వవిద్యాలయంలో లిటరేచర్, సోషియాలజీలో డబుల్ ఎం.ఎ చేసి, ఆ తర్వాత లండన్ విశ్వవిద్యాలయంలో శిక్షణ శాస్త్రంలో డిస్టింక్షన్‌తో పాసై బొంబాయి ప్రావిన్స్ మరియు బరోడా సంస్థానంలో ఎన్నో విద్యాలయాలలో ప్రాంశుపాలుడు (ప్రిన్సిపాలు)గా గడిపారట. బెంగాలి, గుజరాతి, మరాఠి, హిందీ, ఆంగ్ల భాషలలో ప్రావీణ్యం ఉన్నందున ఆయా భాషలలోని అనేక ఉత్కృష్టమైన కథల్ని కన్నడంలోకి అనువదించారట.



1932లో రచించిన ఈ కథ 1934లో ప్రకటించబడింది. కర్నాటకరాష్ట్ర మొత్తంలో శుద్ధమైన కన్నడభాషను మరాఠి ప్రభావంతో ధారవాడ జనులు ఆ కాలంలో మాట్లాడుతున్నందున మరియు బెళ్గాం, హుబ్లి - ధారవాడ్, బీజాపూర్, ఉత్తర కన్నడ జిల్లాలు బొంబాయి ప్రావిన్స్‌లో ఇంగ్లీషువారి ఏలుబడిలో ఉన్నందున బొంబాయి నగర సంస్కృతి ఈ కథలో ప్రస్ఫుటంగా కనబడుతది మనకు. రమారమి ఎనభై సంవత్సరాల క్రితం అప్పుడే వికసించుతున్న కథాప్రక్రియలోని మలుపులు మరియు తల్లి ప్రేమపాశంలోని మధురిమలు అనువాదకుడ్నైన నన్ను ఎక్కడెక్కడికో తీసుకొని వెళ్ళినవి. హైద్రాబాద్ - కర్నాటకలోని భాగమైన రాయచూరు జిల్లాలో గడిపిన నాకు మిశ్రమ సంస్కృతి ప్రభావం విశేషంగా ఎక్కడున్నా (నేను) ఆకర్షించబడుతున్నందున, ఈ కథను ఎంతో శ్రద్ధతో, శ్రమతో అనువదించినాను.

17/08/2009

❁ ❁ ❁

# చెదలు

తను చచ్చేనాటికి ఆరు సంవత్సరాల ముందే ఆ పందిర్ని వేసాడు ద్యావప్ప. ఇప్పుడు ద్యావప్ప చనిపోయి నాలుగు సంవత్సరాలైంది. అందుచేత ద్యావప్పలాగనే ఆ పందిరి ఆయుష్యు తీరిపోతూ పందిరికి వేసిన కప్పు చీకిపోయి అస్థిపంజరం లాగ ఉండిపోయింది. అక్కడక్కడ పందిరి మీద ఉన్న కట్టెలు (బొంగులు) భారాన్ని మోయలేక నేలకు వాలేందుకు సిద్ధమై ఉన్నవి. పందిరికని నాటిన గుంజలను తొలుచుకొని, వాటినే నివాసస్థానం చేసుకొన్న చెదపురుగులు గుయ్యిమంటూ లోనికి బయటకు వస్తున్నవి.

ఊరి ముందున్న బావికి నీటికని వచ్చేజనం, పక్క ఊళ్ళనుంచి వచ్చేవాళ్ళ దిష్టికి గురై చిక్కిన ఆ పందిరికి చెడుకాలం వచ్చిందేమో, ఒక రోజు ఉదయాన గోరడు దానికి అంటిన చెదల్ని పెద్ద బుట్టలో నింపి తిప్ప గుంటకు వేసాడు. మోకాలుతో చీకిపోయిన కట్టెల్ని విరిచి వేయసాగాడు. చెదలు పట్టిన కట్టెల్నుంచి తెల్లటి పొట్టు గోరడి ముఖానికి తగులుకొని అతని రూపమే వేరొక రీతిగా కనబడింది. శత్రువుల్ని ఎదుర్కొన్న సైనికుడి లాగ ఆ పందిర్ని పీకి పాతరేసాడు. బావికి సమీపంలో ఉన్న ఇల్లు అవటం చేత నీళ్ళకని వచ్చినోళ్ళు పందిరి నేలమట్టం అయినదానికి కారణాల్ని అడుగుతుంటే 'నేను పందిర్ని పీకలేదు... కుక్కలు పోట్లాడుకొంటూ పందిర్ని పాడుచేసాయి" అని నత్తినత్తిగా చెప్పాడు. నేను పీకలేదు అని చెప్పే గోరడి మాటలలోని అసలు గుట్టు ఏమై ఉండొచ్చు?

ఒకరోజు సాయంత్రం వేళలో మారెమ్మగుడి అరుగుమీద జనం కూర్చొని ఉన్నారు. ఒక చివరిలో గోరడు కూర్చున్నదాన్ని చూసిన కాగరదనద బసవ ఎక్కడికో పరిగెత్తికెళ్ళి, రాళ్ళలో దాగియున్న ఒక పెద్ద కప్పను పట్టుకొని గోరడికి తెలవకుండా అతని ధోవతి అంచులకు కట్టాడు. అంతటికే వదిలేస్తే ఏమైయ్యేదో ఎవరికి తెలుసు."ఏ గోర మీ అమ్మ పిలుస్తుంది చూడు" అని అనటం, బసవడి మాటలు పంచాక్షర మంత్రాల లాగ గోరడి చెవులకు తాకి, కూర్చున్న జాగనుంచి లేచి ఒక అడుగు వేసాడు. ధోవతికి కట్టిన కప్ప ఆ ఒక అడుగుకే తొడకు తగిలిందే తడవుగా భళ్ మంటూ ధోవతిలోనే ఉచ్చ పోసుకుంటూ, ఎదురుగా ఉన్న జనాన్ని మారెమ్మ జాత్రకని వదిలిన దున్నపోతు లాగ తొక్కుకుంటూ, పడుతూ, లేస్తూ అతని ఇంటికి ఉన్న పందిరి గుంజలకు ధడాల్నే తగిలి వెనక్కు పడ్డాడు. ఆసరాకు నిలిచిన పందిరి విరిగి పడిందనే భయంతో తల్లైన కెంచమ్మకు బెదిరి జనంముందు ఏదేదో కట్టుకథను అల్లసాగాడు (చెప్పసాగాడు).



గోరడికి జీవితంలోని పావుభాగం వయస్సు ఉడిగిపోయింది. చిన్నప్పుడే కెంచమ్మ కొడుకుకు పెళ్ళితంతును జరిపించింది. ఇతని భోళాతనంను చూచిన భార్య యుక్తవయస్సులో గోరడ్ని వదిలి వేరొకడితో లేచిపోయింది. ఇప్పుడు కెంచమ్మకు వయస్సులో ఉన్న కొడుకు చక్కగా బతికేది సాధ్యంగావట్లేదు అనే దిగులుతో ఉంటుండేది. గోరడు ఊర్లోని పెద్దఖామందు ఇంటిలో చిన్న చితకా పనుల్ని చేస్తూ దాన్నుంచి పొందిన తిండిని తల్లితో పంచుకొని తింటుండేవాడు. ఊర్లోని జనం చిన్నచితకా పనుల్ని చెప్పితే కాదు కూడదని ఎదురు చెప్పేవాడు కాదు.

ఒకరోజు బెట్టప్ప పొలంలో గొర్రుతో విత్తేందుకు సహాయం కోసమని గోరడ్ని పిలుచుకొని వెళ్ళాడు. గోనాబాయి కందిగింజల్ని వేయటం, బెట్టప్ప జొన్నగింజల్ని వేస్తున్నాడు. గొర్రు వెళ్తుంటే ఆ సాళ్ళలో మరో ఇద్దరు పనివాళ్ళతో గోరడు ఎరువు మందుల్ని (17+17+17) వేస్తున్నాడు. భూమి మంచి పదునులో ఉంది. పని నడుస్తుంటే గొర్రుకున్న రంధ్రాలు మట్టితో పూడుకు పోవటం చేత పని నిధానంగా సాగుతుంది. గోరడి వడిలోంచి ఖరీదైన సర్కారి ఎరువు (17+17+17) సరిగా పడకపోవడం, అతని వడిలో ఉన్న ఎరువు ఖర్చుగాకుండానే గొర్రు సాళ్ళలో పడక బయటెక్కడెక్కడో పడుతుండటం, దాన్ని చూచిన బెట్టప్ప పైత్యం నెత్తికి అంటుకొని చంద్రాకోలుతో గోరడిమీద గట్టిగా రెండేట్లు వేసాడు. బెట్టప్ప నుంచి పడిన చంద్రాకోలు దెబ్బలకు బెదిరిన గోరడు ధోవతిలోనే మలాన్ని పారుకొన్నాడు. వణుకుతున్న గోరడి భయాన్ని చూడలేని గోనాబాయి బెట్టప్ప కాళ్ళముందు పడి గోరడ్ని రక్షించి ఇంటికి పంపింది.

గోరడు పుట్టిన లగాయితు తల్లైన కెంచమ్మ చీరకొంగునే పట్టుకొని పెరిగి పెద్దయ్యాడు. బయట ప్రపంచంలోని కనిష్ఠ జ్ఞానం అతనికి అబ్బలేదు. పాలు అని విషాన్ని ఇచ్చినా తాగే అమాయకుడు అతను. ఒకరోజు 'ముందరిగి' పట్టణంలోని టూరింగ్ టాకీసుకు రాజకుమార్ నటించిన 'గంధదగుడి' అనే పేరుగల సినిమా వచ్చింది. ఊరంతా ఎడ్లబండ్లను ఒకదానివెనుక ఇంకొకటిగా కట్టుకొని ఆ సినిమాను చూడాలనే ప్రయత్నంలో ఉన్నారు. గోరడు "నేనూ ఆ సినిమాను చూడాల్సిందే" అని కెంచమ్మతో హఠాన్ని చేసాడు. "అందరితో కలసి వెళ్ళివస్తాడులే కెంచమ్మా.... బయటి ప్రపంచం గుర్తు అవుతదిలే" అని చుట్టుప్రక్కలోళ్ళు చెప్తే కెంచమ్మ సరేనని భూఖామందు బండిలో అతడ్ని ఎక్కించింది. జనం అంతా టికెట్లను తీసుకొని హాల్లోకి వెళ్ళారు. గోరడులోనికి వెళ్ళి ఒక కుర్చీలో కూర్చున్నాడు. "నమో వెంకటేశ.... నమో తిరుమలేశా..." అనే పూజాశ్లోకం ముగిసి రాజకుమార్ సన్నివేశ ఆగమనంకు చెందిన మొదటిరీలు అయ్యి, రెండోరీలు మొదలై

అడవిదృశ్యాలు కనబడటం, అడవికి చెందిన పులి తెరమీద ప్రత్యక్షమై పెద్దగా గాండ్రింపు పెట్టటం, దాన్ని చూసి, దాని శబ్దాల్ని విన్న గోరడు "ఇక నేను బతికేది లేదు" అనేదాన్ని ఖాయం చేసుకొని, కూర్చున్న కుర్చీలోంచి సర్రునే లేచి "జంతువు వచ్చింది నాయనో" అంటూ పెద్దగా అరుస్తూ పరిగెత్తి ప్రవేశ ద్వారానికి తగిలాడు. గోరడి భారానికి తట్టుకోలేక డోర్ విరిగి అల్లంత దూరాన 'ధబ్'మని పడింది. గోరడు ఒకటే భయంతో బయటకి పరుగును లంఘించసాగాడు. ఏదో కీడు జరిగిందని భయపడిన జనం "జీవం ఉంటే చాలు" అని ఒకరిమీద ఒకరు పడ్తూ, లేస్తూ విరగదొక్కుకొని బయట పడ్డారు. ఊరోళ్ళకు గోరడ్ని వెతికి పట్టుకొని తిరిగి స్వగ్రామం చేర్చేదే పెద్ద సాహసంగా అయ్యింది. అప్పటినుంచి గోరడ్ని జంతువు అనే అడ్డపేరుతో పోకిరీలు పిలిచేవారు. గోరడికి జంతువు అని అంటే నిప్పును నెత్తిమీద పెట్టినట్లుగా కోపం వచ్చేది.

ఆ సంవత్సరం ఆ సీమకు కరువొచ్చింది. ఒక పొద్దు తిండికీ జరగని క్షామం అది. జనానికి చేసేందుకు పనిలేదు. సాకిన పశువులకు మేత, నీరు లేకపోవటం చేత అవి కటికోళ్ళకు బలైనవి. వందల సంఖ్యలో పశువులు చనిపోయినవి. వానలు లేవు. నెర్రెలు కొట్టిన భూములు బీళ్ళయినవి. ఇక్కడుంటే బతుకు బండి సాగదని వలసపోవటానికి సిద్ధమయ్యారు. కాఫీ పంటలకు ప్రసిద్ధిగాంచిన మలెనాడుకు తరలిపోవటానికి ఏర్పాట్లను చేసుకొంటుంటే, ఊరికి ఊరే వలస పోయేదాన్ని చూసిన గోరడికి ఏమి తెల్సిందో ఏమో తల్లైన కెంచమ్మతో తగాదాపడి తనూ వెళ్తానని హఠాన్ని చేసాడు. తీసుకొని వెళ్ళకండి అని కెంచమ్మ ఊరి జనానికి నమస్కారాల్ని పెట్టింది. తల్లి మాటలకు ఊర్లోని జనం తనని తీసుకెళ్ళకుండా పోతారేమోననే భయంతో ఊరిని వదిలి పక్కదారులను పట్టి,ఊర్లోని జనం కోసం కాచుకొని కూర్చున్నాడు బుద్ధ భగవానుడిలాగ. కొడుకు మొండితనానికి లొంగిన కెంచమ్మ కొడుకును మంచిగా చూసుకోండి అని ప్రార్థించింది వాళ్ళను. గోరడ్ని ఆ పరదేశంకు తన ఊరోళ్ళతో సాగనంపిన తర్వాత కెంచమ్మకు దుఃఖమే దుఃఖం. "కొడుకు తెలివైనోడు కాదు. దూరదేశంలోని ఏదైనా మోటారుశకటం క్రిందపడి అంగవికలుడైతే ఆ తర్వాత నేనేమి చేసేది" అని కొడుకు మీద దిగులుతో కాలాన్ని గడపసాగింది.

జేష్టమాసంలోని కారపౌర్ణమి వచ్చిందంటే గోరడికి భలేపండగగా ఉండేది. పండుగకు ముందు నాగలిని కట్టేందుకు కొత్తగా ఎన్నిగిత్తలు వ్యవసాయానికి జమ అయినవో అనేది లెక్కపెట్టి కామందుకు ఆ లెక్కను అప్పగించేవాడు. ఆ పౌర్ణమి రోజు కామందు కొట్టంలోని కోడెగిత్తల కొమ్ముల్ని కడిగి ఆ కొమ్ములకు పసుపు, సున్నం పూసి సాయంత్రం



ఐదుగంటలకు ఎద్దుల ఊరేగింపుకు కామందు ఎడ్లను సిద్ధం చేసేవాడు. అలంకరించిన ఎద్దుల్ని గిత్తల్ని ఊరి మధ్యలో నాటిన రెండు స్థంభాల దగ్గరకు వాటిని తోలుకెళ్ళటం ... ఎద్దులు, గిత్తలు ఆ రెండు స్థంభాలకు వేపమండలతో తోరణంగా వేళ్ళాడగట్టిన ఎండుకొబ్బరి, బెల్లం, వేయించిన శెనగల మూటను ఆ తోరణంకు గట్టిగా వ్రేళ్ళాడదీయటంతో ఆ ఎద్దులు ఆ తోరణాన్ని ఆ రెండు స్థంభాల నడుమ రైతాంగ వర్గానికి శుభం కలగాలని అడుగుల్ని వేపించి, వాటి ఎత్తుకు దరిదాపులో ఉన్న ఆ తోరణాన్ని ఆ ఎద్దులు, గిత్తలు తెంపుకొని పోయేది ఒక ఆచారంగా జరిపించేవాళ్ళు ఆ ఊరిలోని జనం. తోరణంకు వేళ్ళాడదీసిన ఆ పెద్ద మూటంటే గోరడి లాగానే ఊర్లోని జనానికి భలే ఆశగా ఉండేది దానిమీద. ఒక సంవత్సరక్రితం నల్లటి కోడెగిత్త ఆ రెండు స్థంభాల్ని దాటక మునుపే అక్కడ చేరిన జనాన్ని చూసి బెదిరిపోయి, ముందే ఇంకేంటి అది (గిత్త) ఆ స్తంభాన్ని దాటింది అని అనుకొంటూ గోరడు పిర్రకు తేలుకుట్టితే బాధతో అరిచి పరిగెట్టినట్లుగా రణ్ అని ఎగిరి ఆ స్తంభానికున్న మూటమీద చేతిని పెట్టాడు. అంతలో బెదిరిన కోడెగిత్త కాలును త్రొక్కితే గోరడికాలు విరిగింది. అయినా గోరడికి ఆ కొబ్బరి, బెల్లం మూటమీదే ధ్యాస, చపలం తక్కువ కాలేదు. ఇంకా చెప్పాలంటే వెనకటి కాలంలో కోడెల్ని ఊరేగించేటప్పుడు గోరడి సంతోషానికి అడ్డు అదుపు లేకుండానే ఉండేది. తనే కోడెగిత్తలాగ, తన చుట్టూ డప్పు, డోళ్ళ వాయిద్యాలతో వాటి శబ్దాల లయకు అదే రీతిగా అడుగుల్ని వేసేవాడు. వాళ్ళ వీళ్ళ దగ్గర క్వార్టర్ మట్టంలో సీమసారాయి త్రాగి, నిషా దిగేంతవరకు ఎగురుతుండేవాడు. వంటినిండా గులాముతో నాట్యం చేస్తుంటే కెంచమ్మకు తన కొడుకు నటరాజ లాగ కనబడి కంటిరెప్పల్ని కొట్టకుండానే సంతోషంతో చూసేది.

అయితే ఈ సంవత్సరం కార పౌర్ణమికి గోరడు లేనందు చేత ఊరేగింపుకు కళే రాలేదు. కొబ్బరి, బెల్లం మూటను గుంజుకునేదానికి అంత పోటీలేదు. కెంచమ్మ ఈ రోజు వేసిన తలుపుల్ని తెరవనే లేదు. జాదర తిమ్మి గోరడ్ని జ్ఞాపకం చేసుకొని కన్నీళ్ళను పెట్టుకొంది. పోయిన సంవత్సరం గోరడు తన గెంతులకు, చిందులకు జనం దిష్టిని తగిలించుకొని కాలును విరగగొట్టుకొన్నాడు. ఊరి జనాన్ని ఏమార్చి అమాయకుడు, బలిష్టుడైన గోరడ్ని కామకేళిలో దించి తన దేహాన్ని ఫలప్రదం చేసుకొన్న వైనం గుర్తుకు వచ్చి ఆమె వక్షోజాలు ఉబ్బసాగాయి.

కార పౌర్ణమి ముగిసినా ఊర్లోని రైతులు భూమిలో గింజల్ని వేయలేదు. ఎండలమ్మో ఎండలు నెత్తిని కాలుస్తున్నవి. ఊర్లోని జనం పెద్ద కరువు వచ్చిందని ఖాయపరచుకొని,

భూమిలో సేద్యాన్ని వదిలి పత్రేశ్వర గుడిలో చేరి రాజకీయాలు , నాయకుల భవిష్యత్ రేఖల్ని దిద్దేందుకు సమాయత్తమయ్యారు. ఎం.ఎల్.ఏ.లు మంత్రులు నగరాల మీద దృష్టిని పెట్టుకొన్నట్లు పల్లెటూళ్ళంటే దేహాలకు ముళ్ళు గుచ్చుకొన్నట్లుగా ఇటువైపు చూడటమే మానేసారు. బి.సి.పాటిల్ ఎం.ఎల్.ఏ. అయిన కొత్తలో ఈ ఊరికి రావటం, గుడి నిర్మాణానికని ఒక లక్ష స్యాంక్షన్ చేయిస్తానని వాగ్దానం చేసి మరిచింది, గుడికోసమని తమందరం బలవంతం చేస్తే గుడికి వచ్చి ప్రదక్షిణం చేయటం, అందుచేత ఏమైనా సహాయం చేస్తాడేమో గుడికి అనేది వాళ్ళందరిలో నిలిచిపోయింది ఆ భావన.

మొదలే కొండగుట్టలకు ఆనుకొని ఉండే ఊరు అది. గాలి వేగంగా వీయటం, ఎండలు తగ్గకపోవటంతో మలమల మాడుతూ జీవితాలకు నెమ్మదే లేనట్లైంది. మొదలే దమ్మిడీకి కొరగాని వృద్ధురాలైన 'బుళ్ళార భద్రమ్మ' వడదెబ్బకు గురైతే ఆమె సేవకని చెన్నమ్మ ముందుకొచ్చింది. ఊరిమందిని గుర్తించటం చేతగావట్లేదు భద్రమ్మకు. ముదుకప్ప ముసల్ది ఈరోజో, రేపో గుటుక్మనే లాగుంది అని అనటంతో చెన్నమ్మ సైకిల్ను ఇప్పించి డాక్టర్ను పిలుచుకొని రమ్మని ముదుకప్ప చేతిలో ఐదురూపాయలను పెట్టింది. మరుదినం ఉదయానే వచ్చిన డాక్టర్ రాత్రి వరకు అక్కడే ఉండి ఘనమైన వైద్యాన్ని చేసినా భద్రమ్మ బతకనే లేదు. ఆ రాత్రే భజనా మండలి సభ్యులొచ్చారు.

అశాశ్వతమైన జీవం ఇది...

ఎట్లా జీవిస్తే ఏమిటి....

జీవితం క్షణభంగురమే కదా.. అంటూ శాంతవీరప్ప బృందం రాగం, తాళంతో భజన మరియు దానితో సురాపాన సేవనంతో ఆ రాత్రి గడిచిపోయింది. సూర్యోదయం అవ్వటంతో భద్రమ్మకు చందాలేసుకొని శవసంస్కారాల్ని చేసారు.

మూడునెలలక్రితం రజకుడు చచ్చినప్పుడు శవం ముందున్న పచ్చికొబ్బర్ని తిని డోళ్ళను కొట్టిన యువకుల గుంపుకు ఈ రోజు మరొక పండుగగా వచ్చింది. తమ గుంపులో పెద్దనాయకుడిగా ఉండే గోరడి గైరుహాజర్ని గుర్తుకు తెచ్చుకొని మరింత సంతోషాన్ని పొందారు. గోరడుంటే అతని ఆజ్ఞలలో ఉండే గుంపు ఇప్పుడు సర్వస్వతంత్రులైయ్యారు. ఊరి ముందున్న బావి దగ్గర మకాం పెట్టటం, బంధువులు వస్తుంటే దాన్ని శవం దగ్గరున్నోళ్ళకు చెప్పటానికని ఉరుకులు, పరుగులు పెట్టటం, వచ్చిన బంధువులు పూజాశ్రాద్ధాన్ని ముగించి బయటకు వచ్చిందే ఆలశ్యం అన్నట్లుగా పోటాపోటీగా టెంకాయ చిప్పల్ని లాక్కొనేది, ఆ శవం బయటకు అంటే రుద్రభూమికి చేరేవరకూ ఈ గుంపులోని వాళ్ళు ఈరకంగా ప్రవర్తించేవారు.



బుళ్ళార భద్రమ్మ శవాన్ని తగలపెట్టిన జనం ఇళ్ళకు చేరేటంతలో పిచ్చి ముండాకొడుకైన సంక్లెప్పడి తలలో చెద పురుగులు చేరి గుడిని పడగొట్టి కొత్తగా కట్టే ఆలోచనలు రావటం, తన తోటోళ్ళైన తాగుబోతు కొడుకులతో చేరి ఆ గుడిని కూలగొట్టాడు. ఇప్పుడు 'పత్రేశ్వర' గుడి పశువుల కొట్టంగా ఉపయోగపడసాగింది.

కెంచమ్మ మదిలో కొడుకైన గోరడి భావాలే ఎక్కువై, అతడు తిరిగివచ్చేదాన్ని నిరీక్షించసాగింది. ముద్దప్ప పనికోసమని ఆసీమకు కుటుంబంతో వలసవెళ్తే అక్కడే అతని కూతురు సమర్త (రజస్వల) అయ్యింది. అతను ఊరిలో రజస్వల అయితే జరిపే విందుకని కుటుంబంతో తిరిగి ఊరికి వచ్చాడు. వలసవెళ్ళిన జనం అంతా మాఘ పంచమికి తిరిగొస్తారని కెంచమ్మ చెవిన వేసాడు. అప్పుడు మాత్రమే కెంచమ్మ నెమ్మది పొందింది. రెండువారాలలో మాఘపంచమి వచ్చేది ఖాయం అయ్యినా అంతవరకు ఎదురుచూసేది భలే కష్టంగా ఉంది కెంచమ్మకు. ముద్దప్ప ఇంటికి పూటకు మూడుసార్లు వెళ్ళి వస్తుండేది కొడుకు క్షేమసమాచారాలకని. పంచమి మూడురోజులలో వస్తది అనేటప్పుడు గోరడి గుంపు కాఫీసీమనుంచి ఊరుకు వచ్చారు. కెంచమ్మకు కొడుకు ఇంటికి వచ్చింది చూసిన సంభ్రమం ఆ దినమే ఆ సీమకు వానలు వచ్చినట్లుగా సంతసాన్ని కలుగజేసింది. ముప్పై సంవత్సరాలోడైన గోరడు మూడునెలల పసికూనలాగ తల్లి ఒడిలో కూర్చున్నాడు. మరుదినం గోరడు ఊర్లోకి వెళ్ళి చూస్తే గుడి మాయమైనదాన్ని రాళ్ళు-రప్పలతో ఆ గుడిజాగాను చూసాడు. ఆ రాళ్ళలోనే ఆ దృశ్యాలను చూసి, కళ్ళు తిరిగి అక్కడే కూలబడ్డాడు. ఊరిలో శక్తికి మీరి పత్రేశ్వర గుడిలో కసువును చిమ్మి చాకిరీ చేసిన గోరడికి బాధ కలిగి కూర్చొన్న రాతిని ముట్టి చూసాడు. మన్నును ముష్ఠిలోకి తీసుకొని కళ్ళకు తాపించుకొన్నాడు. లేచి దేముడి మూర్తి చెంతకు చేరాడు. పశువులకి ఆసరాగా నిలిచిన ఆ స్థలంలోని పత్రేశ్వర విగ్రహం మీద చేతుల్ని ఆడించాడు. ఎండకు రక్షణలేక ఆ విగ్రహం, నీరులేక నెర్రెలు బారిన ఊరి చెరువులాగ కనబడింది. ధూప, దీపారాధన లేకుండా ఆ విగ్రహాన్ని అలాగునే వదిలేసిన ఊరిజనం మీద మరియు అప్పుడే అక్కడకు రాబోతున్న భూకామందు మీద ఏదో పట్టరాని కోపం వచ్చినట్లుగా ముఖాన్ని మాడ్చుకొని అక్కడ్నుంచి బయటపడ్డాడు.

గోరడు కాఫీ సీమనుంచి వచ్చినదాన్ని విన్న ఆ ఊరిలోని యువకులంతా అతని ఇంటికి వచ్చి వరుసగా అతనెదురు నిలబడ్డారు. వచ్చినోళ్ళ తదేక తన్మయదృష్టిని చూసిన కెంచమ్మకు కడుపు మండి గోరడ్ని దబదబా లాక్కొంటూ వంటజేసే పొయ్యిముందు నిలబెట్టి ఆవాలు, ఉప్పు, ఎండుమిరపకాయల్ని అతని చుట్టూ త్రిప్పి నిప్పులో వేసింది

వాటిని. నిప్పులకు తగిలిన ఉప్పు, మిరపకాయలు చట్– పట్– టణ్ అనే శబ్దాల్ని విన్న గోరడు ఒకే గెంతుతో బయట ఉన్న గుంపుకు చేరాడు. పనికని వెళ్ళి క్షేమంగా తిరిగొచ్చిన గోరడ్ని చూసిన ఊరిజనం కళ్ళకు అతనొక క్రొత్త పురుషుడిగా కనబడసాగాడు. ఊరిలోని జనం కాఫీ సీమ ఎట్లాగుంది అని గోరడ్ని అడిగితే.... "భలే మస్తుగుందిలే ఆ సీమ" అని చెప్తూ ధోవతిని సరిచేసుకొన్నాడు. ఊరిలోని జనానికి అతడ్ని చూచిందే ఒక పెద్ద పండుగలాగ ఉంది.

ఉదయాన్నే ఇంటినుంచి బయటపడిన గోరడు ప్రొద్దుగుంకుతున్నప్పుడు ఇంటికి తిరిగొచ్చాడు. గోరడి రాకకోసమే ఎదురుచూస్తున్న కెంచమ్మ క్యాకరించి ఉమ్మేసినట్లుగా చీత్కారంతో అతని ముఖాన్ని దిట్టంగా చూసింది. తల్లి నుంచి వచ్చిన తీక్షణ చూపులకు గోరడు కుక్కపిల్లలాగ తల్లిని తప్పించుకొని లోనున్న తలుపుల మూలకు చేరి ఒదిగి నిలబడ్డాడు. "బేవర్సి... కోడెగిత్తకు ముగుతాడు లేదులే. అచ్చోసిన ఆంబోతులాగ చెడు తిరుగుళ్ళను చేస్తున్నావు కదా. ఈ జన్మకు నీకు బుద్ధిరాదు" అని తిట్టూ లోనికి వెళ్ళింది. గోరడు తలమీద చేతుల్ని ఆడించుకుంటూ తల్లి వెనకాలే వెళ్ళాడు.

నాగులపంచమి పండుగ. వలస వెళ్ళి పనుల ద్వారా సంపాదించుకొన్న జనానికి మాత్రమే పండుగ కళను కురిపించింది. కొత్త బట్టల్ని ధరించుకొన్నోళ్ళ ముఖాలలో వెలుగులు విరజిమ్ముతుంటే, వానలు పడక ఉన్న ఊరును, పొలాన్ని వదలలేని రైతాంగంలో దిగులు ప్రస్ఫుటంగా కనబడసాగింది. పండుగ సందర్భంగా ఊరిలో ఉన్న మర్రిమానుకు ఉయ్యాలను కట్టారు. ఆడోళ్ళు, మగోళ్ళు ఉయ్యాలలో ఊగేటందుకు వరుసకట్టి బారుగా నిలబడ్డారు. వేరేచోటనుంచి చింతమానుల నడుమ ఒంటరిగా వస్తున్న గోరడ్ని చూసిన పోకిరిగాళ్ళకు గోరడ్ని ఉయ్యాలలో ఎక్కించి గట్టిగా ఊపే కోరిక బలంగా నాటింది. వాళ్ళలో నలుగురు పోకిరిగాళ్ళు గోరడి దగ్గరకు వచ్చి "ఉయ్యాలాట ఆడుదువుగాని రా..." అంటూ పిలవటంతో, "నేను రాను... నేను రాను" అని గోరడు అంటుంటే, సంవత్సరానికొకసారి వచ్చే ఈ ఉయ్యాలాటను ఆడాల్సిందే, ఆడలేను అని అనకూడదంటూ గోలపెట్టారు. పోకిరిగాళ్ళు వదలరని ఖాయం చేసుకొన్న గోరడు, వాళ్ళనుంచి తప్పించుకోవాలనే ప్రయత్నం చేయగా, ఆ నలుగురు గోరడ్ని అమాంతం ఎత్తుకొని ఉయ్యాలలో నిలబెట్టి, జోరుగా నాలుగు ఊపుల్ని ఊపి, చేతుల్ని వదిలి హుషారుగా కేకల్ని వేసారు. వేగాన్ని పెంచు, జోరు పెంచు అని ఆ పోకిరీలు అంటుంటే, గోరడు వాళ్ళ మాటలకు స్పందించి ఊపు వేగాన్ని జోరుగా పెంచాడు. జోరుగా, హూషారుగా ఉయ్యాల్ని ఊగుతున్న గోరడితో, మొగోడిలాగ త్రాళ్ళను వదిలి చప్పట్లను



కొట్టు అంటూ క్రిందున్న ఆ పోకిరిగాళ్ళు అనటంతో అమాయకుడైన గోరడు త్రాళ్ళ మోకుల్ని చేతి పట్టులనుంచి వదిలి చేతులతో చప్పట్లను కొట్టే ప్రయత్నంలో పట్టుతప్పి చచ్చాన్రో నాయనో అంటూ ఢభీల్నే క్రింద పడ్డాడు. ఇంకేంటి గోరడు చచ్చిపోయాడు అనే భయంతో, జనం వెళ్ళి చూస్తే గోరడు శవంలాగి పడి ఉన్నాడు. ఎత్తి కూర్చోబెట్టుదామన్నా కుదరటం లేదు. నలుగురు అతడ్ని ఎత్తుకొని కెంచమ్మ ఇంటికి మోసుకొని వచ్చి ఇంటి అరుగుమీద పడేసారు. గోరడి అవస్థను చూసిన కెంచమ్మ గుండె బాదుకొంది. వాళ్ళ వీళ్ళ దగ్గర పనిచేస్తూ తన ఉదరాన్ని నింపుతున్న కొడుకు ఈ విధంగా ఉయ్యాలనుంచి జారిపడి, లేవలేకున్న స్థితికి ఆమె రోదించసాగింది. చీకట్లు ముసిరినవి అంటే రేజీకటి రోగానికి తగులుకొన్న కెంచమ్మకు ఇప్పుడు పొట్టకు ఒక ముద్ద దొరికేదే దుస్తర (కష్టం) మైంది.

క్రింద పడిన దెబ్బల మూలాన గోరడు ఆ రాత్రంతా మూలుగుతూనే ఉన్నాడు. కొడుకు బాధను చూడలేక నిద్ర, నీరు, ఆహారాన్ని మరిచిన కెంచమ్మ కొన్నిరోజులకే ప్రాణాన్ని వదిలింది. బలిష్ట జీవమైన గోరడు ఎట్లాగో బతికాడు. తల్లి చనిపోయాక అతను మరింతగా దిగులు చెందాడు. రెండు మూడు నెలలైన తర్వాత కాళ్ళు, చేతులు యథాప్రకారం పనిచేయసాగాయి. మనుష్యుల సంబంధాలే తన ఈ పరిస్థితికి కారణమైనా, వాళ్ళ వీళ్ళమీద నిష్ఠురభావాలు అతని మనస్సులో ఉదయించలేదు. తన బాధలలోనే తన మనస్సును లీనం చేసుకొని, ఇంకొకళ్ళకు తెలవనట్లుగా ఆ బాధల్ని ఎదిరించేవాడు. చచ్చేముందు కెంచమ్మ, తనలో తానే బాధను దిగమింగుకొని నవ్వు ముఖంతో ఉన్న గోరడ్ని చూసి, కొడుకు బాధ తనకొచ్చినా బాగుండేది. ఈ ముసలి జీవం ఉంటే ఎంత, పోతే ఎంత అని గొణుగుతుండేది.

రాత్రి నిద్ర పట్టక గోరడు మంచంమీద అటూ ఇటూ పొర్లాడాడు. 'ఈ ఇంటికి ఆవరించిన ఈ చీకటి తన బతుకుకు అంటిన చీకటి ఒకటేలే" అని అనుకోసాగాడు. కప్పుకొన్న తలపాగాకు నూటొక్క చిరుగులు. బతుకుకు చెదలు పట్టింది అని అతనిలో కలగసాగింది. తలపాగా చిరుగుల నుంచి మనస్సు జారుకొని పోతుంటే, జీర్ణమైన గుడిరాళ్ళ దగ్గరకు వచ్చి కూర్చొని తన కథను విప్పుకోసాగాడు.

వేరే ఒకామెతో సాంగత్యాన్ని పొందిన తన తండ్రి ద్యావప్ప తల్లైన కెంచమ్మతో బతుకు బండిని సరిగా లాగలేదట. పగలు పన్నెండు గంటలు పొలంపనుల్ని చేయటం, రాత్రైతే భర్త నుంచి వచ్చే అగచాట్ల వలన పస్తులుండటం, రోగంబారిన, మైలబారినా పడినా పనులు చేయటం తప్పలేదట తల్లైన కెంచమ్మకు. కెంచమ్మ ప్రసవించి వారం

కాలేదట. పసికూనను తీసుకెళ్ళి వేరేచోట ఉందు అని తన తండ్రి దౌర్జన్యంతో ఇంటినుంచి బయటకు గెంటాడట. కెంచమ్మ పసికూనను ఒడిలో వేసికొని, నా మొగుడికి బుద్ధి చెప్పండి అని ఊరిజనం చేతులు, కాళ్ళను పట్టుకొని దీనాలాపంతో ప్రార్థించిందట. అయితే అందరికీ బుద్ధిని చెప్పే ఊరి జనం మొరటోడైన కెంచమ్మ భర్తకు బెదిరారట.

పసికూనను తీసుకొని పరదేశంకు కెంచమ్మ ఎట్లా వెళ్ళగలదు? వాళ్ళ వీళ్ళను ప్రార్థించి పత్రేశ్వర దేముడి గుడిగోడకు ఆసరాగా ఇష్టంలేని ద్యావప్పతో చిన్న పందిర్ని వేయించి, ఆమె బతుకుకు కొంచంగా సహాయపడ్డారట ఊరిజనం. తల్లి కాయకష్టంతో, గారాబంగా పెరిగిన గోరడు (తను) బుద్ధివంతుడు కాలేదు. బలిష్టంగా పెరిగినా కొడుకు బుద్దివంతుడు కాలేదు అనే చింతతో కెంచమ్మ ఉన్నా, బతుకు ఆసరాకు ఒక వారసుడు ఉన్నాడులే అని గోరడ్ని (తనని) కంటికి రెప్పలాగ చూచింది తల్లి.

భర్త గతించిన తర్వాత కెంచమ్మ తన మెట్టినింటికి వచ్చింది. వయస్సుకు వచ్చిన కొడుకుకు కెంచమ్మ ఒకామెను వెతికి పత్రేశ్వరదేముడి జాతరలో పెళ్ళిని జరిపించింది. సంవత్సరం గడవక ముందే హుషారైన ఆ పిల్ల వేరొకడితో ఊరును వదిలి లేచిపోయింది. దీనిచేత గోరడి మనస్సుకు ఏమి పరిణామం కలగలేదు. భార్య తనని వదలివెళ్ళిన దాన్ని గుర్తుకు తెచ్చుకొంటున్నప్పుడు గోరడు వేదాంతిలాగ అవ్వసాగాడు. పుట్టేది, గిట్టేది అందరికీ అన్ని కాలాలలో నడిచేది ఖాయమే. నేను నా జీవనంలో క్రొత్తగా ఏమి నేర్చుకోలేదు. నా తల్లి నా నుంచి ఏమి ఆశించలేదు. ఎందుకు ఇట్లైంది? నేను మంచోడినా లేక చెడ్డోడినా? జగత్తులో కొంతమంది పుణ్యఫలం వలన చచ్చి బతుకుతారట! అమ్మ పాలికి నేను ఏమై ఉంటాను. దేముడు అనే దేముడ్ని తమ మనసుల బయటనే ఉంచి తమలో తామే జీవనాన్ని నడిపే జనమే ఇప్పుడు ఈ కలికాలంలో ఎక్కువగా ఉన్నారు కదా! అంతోళ్ళ మధ్య నేను బతకలేనా? అమ్మ తన జీవనంలో ఎంతెంత కలలను కట్టుకొంది. నేను ఇట్లా ఎందులకు ఆమె కట్టుకొన్న కలలను భగ్నం చేసాను? జగత్తు విశాలమని అంటారు. దానిలోనే నేను నిజమైన బతుకును సంపాదించాలి. బతుకు అందరికీ సమానం అని బసవేశ్వరుదు చెప్పింది నాకెందుకు ఆ సుమధుర బతుకు దొరకలేదు? నేనేమి తప్పుజేసాను? ఊరోళ్ళందర్ని నావాళ్ళు అని అనుకొంటుంటే నా భార్య, నా తల్లి నా నుంచి దూరం అయ్యింది ఎందులకు? జనం జాణతనానికి నేను ఎచ్చరికను పొందలేదు? అమ్మ అంతఃకరుణతో ఉన్న ప్రేమ నన్ను అమాయకుడిగా చేసింది. నేను బతుకును నేర్వలేదు. బతికే జనం మధ్య నేనేమి పొందానో తెలవదు. మంచి జనం చచ్చి బతికితే నా తల్లి ఇంకా బతికి ఉందేదేమో. అమ్మ ప్రేమ నా మీద ఇంకా



సజీవంగా ఉందేమో. తల్లిని వెతుక్కొంటానని గోరడు తలపాగాను సరిజేసుకొంటుంటే అది క్రిందకు జారింది. సూర్యోదయం అవ్వటంతో గోరడు బయటకు వచ్చాడు. దేహం జడత్వంగా మారింది. ఒళ్ళు విరుచుకొని పైకి లేచాడు.

ఇంటిముందున్న దారి మౌనంగా ఉంది. ఆరోజునుంచి అతని ఇంటివైపుకు ఎవరూ రాలేదు. స్నేహితులుగా ఉన్న పోకిరీలు, తన శ్రమశక్తిని దోచుకొనే భూ కామందు, వాళ్ళతో పెనవేసుకొన్న అమాయక అనుబంధం ఇప్పుడు తీరిపోయింది. వాగు అంచున దాని బారుకూ గోరడు తన కొత్త బతుకును వెతుకుతూ వెళ్తున్నాడు దూర దూర తీరానికి.

(కన్నడ భాషలో ఈ కథను 'గెద్దలు' అనే పేరుతో రచించిన వారు శ్రీయుతులైన ఉమేశ తిమ్మాపురగారు. 02-07-2006న కన్నడప్రభ తన పాఠకుల కొరకు భానువారం ప్రచురించే విశేష సంచికైన సాప్తాహిక ప్రభ నుంచి ఈ కథను అనువాదం కొరకు స్వీకరించడమైనది.

అనువాదం చేసినవారు : శాఖమూరు రామగోపాల్)

❁ ❁ ❁

# కంటినిండా అదే కల

అటక మీదున్న చెక్కపెట్టెలో, భద్రంగా ఉంచబడిన పట్టుచీర మీదే గంగవ్వ మనసు అన్నివేళలలో నిమగ్నమై ఉండేది. తన భర్త మహదేవప్ప సంపాదించిన పొలం – ఇల్లు ఇప్పుడు ఆమెకు అవసరం లేని వస్తువులే. సంతానం పెద్ద ఇంటిని విభజనం చేసుకొని గోడను కట్టినప్పుడే ఆమె మనస్సులో గోడే కట్టబడినట్లైంది. “కొడుకులు కోడళ్ళు అని అనుకొంటే రోత కలుగుతుంది.” అని ఎన్నోసార్లు ఊరి జనానికి వినబడేటట్లుగా అరుగుమీద కూర్చుని అంటుండేది.

గంగమ్మ ఇంటిముందున్న అరుగుమీద కూర్చుంది అని అంటే, ఇక ఆమె తన పట్టు చీర పురాణాన్ని మాట్లాడేందుకు ప్రారంభిస్తది అనేదాన్ని అర్థం చేసుకొన్న ఊరిజనం, ఆమె మాటలకు ముందే వేరే విచారం వైపుకు ఆమె జ్ఞానాన్ని మరల్చేందుకు ప్రయత్నించే వాళ్ళు. గంగమ్మగారి పట్టుచీర విచారం ఇప్పటి పోకిరీలకు పాతకాలం నాటి కథలాగ కన్పించేది. ఈమె కథను విన్న పాతతరం వాళ్ళకు అదొక వెనుకటి కాలంలోని సహజ కథలాగ అన్పించేది. “పదహారు మూరల పట్టుచీర గంగమ్మగారి ఇల్లెక్కడ?” అని ఆమె ఇంటి విళాసాన్ని వెతుక్కొని వచ్చేవాళ్ళ మూలంగా, ఆమె చీర చుట్టుప్రక్కల పల్లెల్లో కూడా ప్రసిద్ధం అయ్యింది.

ఊరిలో జరిగే వివాహాలు, నిశ్చితార్థాల సమారంభాలలో గంగమ్మగారి పట్టుచీరను కట్టనోళ్ళు ఎవ్వరంటే ఎవ్వరూ లేనేలేరు కదా! వివాహానికి జమైన స్త్రీలు తళతళలాడే జరీచీరను తెచ్చుకొన్నా, గంగవ్వ చీరమీదే ఒక కన్నును నిలిపేటోళ్ళు. తెచ్చిన ఫ్యాషన్ చీరను పెళ్ళికూతురుకు కట్టేదానికన్నా, గంగవ్వగారి పట్టుచీరనే కట్టబెడితే బహు చక్కగా ఒప్పుతది అంటూ అక్కడికి వచ్చిన స్త్రీలంతా, ఆమె చీరను పలురకాలుగా వర్ణిస్తూ, తాము కూడా తమ వాళ్ళకు శుభకార్యంలో ఆమె చీరను కట్టబెట్టిందాన్ని, కట్టుకొన్నదానిని గుర్తుకు తెచ్చుకొనేవారు.

గంగమ్మగారి చీర అంటే ‘వివాహ శాస్త్రంలోని చీర” అని పిలవబడుతుండేది. పది మంది చూసేది, అందరికీ అక్కరయ్యే ఆ చీరను గంగమ్మ కళ్ళలో వత్తులు వేసుకొని శుభ్రంగా ఉంచేది. వివాహంకు, నిశ్చితార్థంకు చీరను పొందేందుకని వచ్చినోళ్ళతో తనూ జతగా వెళ్ళేది. చీరను కట్టుకొన్న ఆ యువతి అందచందం, ఒయ్యారాన్ని చూసి ఆ యువతి కుబుచంను చేతులతో ఆప్యాయంగా తడిమి, మెటికల్ని విరుస్తూ, నూరు కాలాలు జీవించుతల్లీ అంటూ దిష్టిచుక్కను పెట్టేది. చీరను కట్టుకొన్న ఆ పెండ్లి కూతురుతో అప్పుడప్పుడు నూనె, పసుపు – కుంకుమల నుంచి చీర పాడౌతది అనే ఎచ్చరికల్ని పాటించేదాన్ని మళ్ళా మళ్ళా చెప్పేది. తనే పెండ్లికూతురు చెంత నించొని, శాస్త్రాన్ని చేయించేటోళ్ళకు శుభసూచనలను ఇస్తుండేది. ఇచ్చిన చీరను ఇచ్చినట్లుగా పునః ఇంటికి చేరేవరకూ ఆమె కళ్ళలో ఆ చీరదే చింతగా ఉండేది. ఆ చీరను కట్టుకొన్న ఆ యువతి సంభ్రమం, సంతోషం, ఉల్లాసం అక్కడ జమైనోళ్ళకు ఆశ్చర్యాన్ని పుట్టించేది. గంగమ్మగారి చీరను ఏ స్త్రీ కట్టుకొన్నా ఆ చీర ఆ స్త్రీ వంటికి ఒప్పుకుపోయే గుణం, దానికున్నజరీ ఇప్పుడు అదేవిధంగా నేసేటోళ్లు ఎక్కడ ఉంటారు అనే ప్రశ్నా తలెత్తేది. ఈ కాలంలో ఎనిమిది మూరల చీరను కట్టేదే ఆడోళ్ళకు కష్టం అని అనుకొంటుంటే, గంగమ్మ ఇప్పటివరకూ ఆ చీరను భద్రంగా పెట్టుకొంది అని భావిస్తే ఆమె జాగరూకత ఎటువంటిది అనేది ఊరంతటికి గుర్తేలే.

చీరల వ్యాపారి ‘కొడియాల గిణిస్వామి’ ఎంత పనోడో! గంగమ్మగారి చీరను ఏ గడియలో నేసి దాన్ని అమ్మాడో గుర్తే లేదు కదా! ఆ చీర ఇప్పటికీ అన్ని వివాహాలకు ‘దానం చీర’ అని పిలువబడుతుండేది. తళతళలాడే చీరలు పేటకు ఎన్ని వచ్చినా గంగవ్వగారి చీరనే కట్టించేది ఊరంతటికి సాంప్రదాయంగా మారింది. పెళ్ళిళ్ళ మాసంలో ఊర్నించి వేరొక ఊరికి చీరతో బిజీగా ఉండి, ఇచ్చిన చీరను మళ్ళా పొందేవరకూ పెళ్ళిపందిరిలో కాచుకొనే కూర్చుండేది. గంగమ్మకు ముదితనం ఆవరించిన తర్వాత ఒక వివాహానికైతే 25 రూపాయలు, నిశ్చితార్థంకు అయితే పదిరూపాయల గౌరవ రాజధనంతో పాటు ఆకువక్కల్ని సంభావనంగా ఇచ్చి గంగమ్మను గౌరవంగా సాగనంపేవారు. గంగమ్మ కోడళ్ళు పట్టుచీరను కట్టుకొని పుట్టింటికి పోయి వస్తుండేవారు. పుట్టింటినుంచి తిరిగొచ్చిన సంభ్రమంలో “ఈ చీరను మా ఊరిలోని జనం వేనోళ్ళ పొగిడారు” అనేది గంగమ్మ చెవులకు తాకితే, ఆమె ఆ చీరను గురించి వచ్చిన ప్రశంసావాక్యాల మొగ్గలు పూవులై రేకుల్ని విప్పినట్లుగా ఆమెలో సంభ్రమాన్ని కలిగించేవి. మనుమరాలు కోమల “అవ్వా నాకు ఈ చీర నుంచి లంగా ఓణి కుట్టించి ఇవ్వవా” అని చీరను చూసినప్పుడల్లా పదేపదే చిన్న శిశువులాగ పీడించేది. మనుమరాలు కోమల మీద అనురాగం ఉన్నా,చీర మీద వ్యామోహంను వదులుకోలేక ఆ మాటల్ని విన్నప్పుడల్లా చివాల్నే శివమెత్తిన దానిలాగ కోమలను బలంగా తన నుంచి నెట్టేసేది. పెట్టెలో భద్రంగా మడచి ఉంచిన ఆ చీర వైపుకు కోమలను రానీయకుండా జాగ్రత్తను పొందేది.

నిండు సంసారం అనే కల్పనను ఊహించిన గంగవ్వ ఇల్లు రెండు భాగాలై, ఇద్దరు కొడుకులకు పంచి, తను అరుగుకు అంటుకొని ఉండే చిన్నగదిలో తన పొయ్యిని అమర్చుకొంది. భర్త సంపాదించిన ఒకటిన్నర ఎకరాల్ని ఇద్దరు పిల్లలకు పంచి, తను చస్తే తిథి – కర్మకాండకని పది సెంట్ల భూమిని ఆ కొడుకుల్నుంచి పొందింది. విధవలకని దివంగత దేవరాజ్ అరసు కాలంలో ప్రభుత్వం నుంచి ప్రవేశపెట్టబడిన విధవల మాసభత్యం, ఇంటి ఆవరణలోని రెండు కొబ్బరిచెట్ల కాయలు, చీర నుంచి వచ్చే గౌరవధనం ఈమె సంసారాన్ని తన కొడుకుల సంసారం కన్నా మిన్నగా ఉంచబడింది.

గంగవ్వ తన భర్త మహదేవప్ప చచ్చే సమయానికే కోడళ్ళు – కొడుకుల్నుంచి అనుభవించాల్సిందంతా అనుభవించి, “చాలయ్యా... దేముడా! ఈ సోమరి కోడల్ని ఎక్కడ్నుంచి పంపించావు స్వామి” అని నడుమ లోగిలిలో కూర్చుని గుండెని బాదుకొంటూ ఏడ్చింది. “ఎందుకమ్మి అలాగున గుండెను బాదుకుంటావు. ఇంకా జీవముందిలె. శక్తిని తెచ్చుకొని నిన్ను సరిగానే సాకుకుంటానులె” అంటూ బక్కచిక్కిన దేహంతో లేచి, ఆయాసంతో దగ్గుతూ, రొప్పుతూ తనింకా జీవించి ఉన్నానులె అనే భరోసాను ఇస్తున్న భర్త మాటల్ని విని వెక్కి వెక్కి ఏడుస్తూ, “అయ్యో.... నా దొరా... ఆ దేముడు నీకెంత రోగాన్ని కలిగించాడు కదా!” అంటూ దేముడి పటం వైపుకు చేతుల్ని ముడిచి “దేముడు నీకు ఆయుష్యును ఇచ్చి కాపాడనీ” అంటూ కళ్ళు మూసుకొని నిలబడి ప్రార్థించేది.

క్షయ మహదేవప్పను పూర్తిగా ఆక్రమించి శరీరాన్ని కృశింపజేసింది. ఒకదినం ఊపిరి పీల్చుకొనేది సాధ్యంగాక మహదేవప్ప పడుకొని ఉన్న జాగాలోనే శివసాన్నిధ్యాన్ని పొందాడు. మహదేవప్ప చనిపోయిన తర్వాత ఒంటరిగానే మొత్తం సంసారాన్ని సంభాళించే అవసరం కలిగింది. కోడళ్ళకు అత్త సంసారాన్ని నడిపేది ఇష్టం కాలేదు. విసుగుతో బాధ్యత గురించి గంగవ్వ అనే మాటలు కోడళ్ళ గుండెలకు గుచ్చుకొనేవి. పెద్దకోడలైన మంజుళ రెండోదైన రాధ మొదటి కొడుకైన మహరాయ, రెండోవాడైన ముకుందను వాళ్ళ వాళ్ళ చీర కొంగులకు కట్టుకోవడం చేత “నా సంతానం నా మాటల్ని లక్ష్య పెట్టడం లేదు” అనే దాన్ని గంగవ్వ ఇంటిముందు వెళ్తుండేవాళ్ళకు చెప్పుకొంటూ, తనకు దాపురించిన స్థితిగతుల్ని ఏకరవు పెట్టుండేది.

“రమణులు తమ జీవితాలలో ప్రవేశించిన పిమ్మట, కన్నతల్లిని గడ్డిపోచలాగ భావించారు కదా కొడుకులు?” అంటూ గొణిగిన గంగవ్వ “రెండు మూడు పదుల సంవత్సరాలు పిల్లలతో కాలం గడిపే కల ఫలించనే లేదు కదా!” అని భావించి ఊరి ప్రముఖుల్ని ఒకచోట జమచేసి, ఆస్తిలో పాలును న్యాయంగా జరిపించి, “ఇకముందు



మీ జీవనం మీదే. జాగ్రత్తగా బతకండి. మీరు ఉన్నతానికి చేరేదాన్ని కళ్ళనిండా చూస్తాను. మీరు చెడితే నేను చూడలేను, బతకలేను” అని దీవించి వెక్కివెక్కి ఏడ్చింది గంగవ్వ.

విభజనాన్ని (పాలును) పొందే ముందు ఇంటిలో అంటుకొన్న రోషావేశాలు సులభంగా ఆరిపోలేదు. ఒకరి తర్వాత ఇంకొకరికి రోగం రొప్పులు. ఇల్లంతా స్మశాన వైభోగం పొంది ఉండేది. మూడు, నాలుగు రోజులకు తలనొప్పో లేక జ్వరమో, నెలకు రెండుసార్లు ముట్టు అయినట్లు కూర్చుండే కోడళ్ళు, వీటన్నిటికి జిల్లాకేంద్రమైన మండ్యకు పోకుండానే, ఊరికి ఠంచన్‌గా వచ్చి విధికార్యాన్ని ముగించే నర్సమ్మ రంగమ్మ మాత్రలే వీళ్ళకు సరిపోయేవి. గంగమ్మ మనసులో “నేనొకతే వీళ్ళతో ఉంటే వీళ్ళ గంటుమూట ఏమిపోతది? ఈ ముసల్ది అక్కరలేదు అని అన్పించిందేమో. కలియుగంలోని కోడళ్ళకు అత్త–మామ వయసైనోళ్ళు అక్కరలేదు. వీళ్ళ పిల్లలకూ పెళ్ళై కోడళ్ళు వస్తే వీళ్ళూ నాలాగనే అత్తలు కారా? అప్పుడు నా కష్టం వాళ్ళ గమనానికి రానట్లుగా దేముడు చేస్తాడా?” అని తన మనసులోనే గొణుక్కుంటూ, తన సహవయస్కురాలైన నాగమ్మ, పున్నమ్మ, రామలక్ష్మమ్మలు తనతో ఆకు – వక్కల సేవనంకు ఇంకా రాలేదు కదా అని భావిస్తూ, వారు వచ్చే దిక్కునే చూస్తూ కూర్చుండేది.

గంగమ్మ దిన నిత్యం కట్టుకొనేందుకని కొడుకులు చెరొక నేత సాదా చీరల్ని కొనిస్తే, ఆ పదహారు మూరల రెండు చీరెల్ని పట్టుచీరకు సహవాసంగా ఆ చెక్కపెట్టెలోనే దాచిపెట్టింది. పెట్టెలో దాచిన ఆ రెండు సాదాచీరల్ని కట్టుకోకుండానే, పాత చీరనే కట్టుకొంటూ కాలాన్ని గడుపుతున్న అత్తతో కోడళ్ళు “నీ శవానికి కట్టబెట్టేందుకొకటి, నీ తిథికర్మకని ఇంకొకటి దాచుకొన్నావు కదా! నువ్వు చచ్చే సమయంకు ఆ చీరల్ని ధరించి చావు” అంటూ వినికిడి లోపంతో ఉన్న ఆమె చెవుల చెంతకు వచ్చి గట్టిగానే చెప్పేటోళ్ళు.

గంగమ్మ కోడళ్ళ మాటల్ని విని “మీ అంత కలియుగంలోని స్త్రీలు ఈ లోకానికి మంచిదికాదు. మా పాతకాలంలోని మహిళలు అంటే ఎట్లాగుండేవారు!” అంటూ ఒక గంటకూ ఎక్కువగా ఉదాహరణలతో చెప్పేది. ఆరు మూరల చీరల్ని కట్టుకొని వళ్ళు చూపిస్తూ, నడుం త్రిప్పుకొంటూ తిరిగే ఆడోళ్ళను అరుగుమీద నుంచే గుర్తించి “అమ్మమ్మా.. స్త్రీ జన్మ పాడైంది కదా!” అంటూ ఆకువక్కల రసాన్ని ఉమ్మి తన పాతకాలంలోని జ్ఞాపకాల్ని తిరిగి విప్పేది. గంగమ్మ చూపుల్ని చూసిన ఈ కాలంలోని స్త్రీలు “ఈ ముదిముండ ఇంకా సావనే లేదుకదా! మేమేరకంగా ఉంటే ఈమెకేమి నష్టం” అని అంటుండేవాళ్ళు. అట్లా అన్న స్త్రీల ముందు “అమ్మీ.. స్త్రీ జన్మ అని అంటే నీదొక్కటే కాదది. వంటినిండా

బట్ట ఉండనీ. ఇట్లా ఉంటే శివుడు మెచ్చుతాడా. ప్రాయానికొచ్చిన మగపోరల కామచేష్టలకు గురి అవుతారు కదా" అంటూ కూర్చున్నచోటే చేతి ఊత కర్రను బలంగా తట్టి ఎచ్చరిస్తుండేది.

గంగమ్మ భర్తకు ఉబ్బసం, దగ్గు ఎక్కువై పెద్దాసుపత్రికి బండిమీద వేసుకొని వెళ్ళి డాక్టరుకు చూపించినప్పుడు "అమ్మా ఒక వారం అయినా ఆసుపత్రిలోనే ఉండాలి" అని డాక్టరుబాబు చెప్పితే "నా భర్త ఇక్కడుంటే నయం అవుతాడు అని మీరంటే సరె... సరే" అని బదులు చెప్పి దేముళ్ళను స్మరిస్తూ ఆ పెద్దాసుపత్రిలోనే ఉందామె.

మిరియాలు–శొంఠితో చారు, రాగిముద్ద, చింతతొక్కు, కరివేపాకు కారం, గడ్డినువ్వులపొడి, తోటకూరకాడలతో చేసిన పులుసు, అప్పుడే చిలికిన వెన్న, వీటితో తిన్న శరీరానికి ఏ రోగం అంత సులువుగా ప్రవేశించదులే. వంటికి చేతులకు నొప్పి వచ్చినా వేడివేడిగా రాగిముద్దల్ని నల్లగారం, వెన్నతో తింటూ చెమటల్ని కక్కితే ఎంతరోగమైనా పారిపోవాల్సిందే అనేదాన్ని నమ్మిన గంగమ్మకు పెద్దాసుపత్రిలో ఇచ్చే సత్తుపళ్ళెంలోని అన్నం, నీళ్ళచారు, పాలు, బ్రెడ్ సహించక తన భర్తకన్నా ఎక్కువగా తగ్గిపోయిన గంగమ్మను చూసినోళ్ళు "గంగవ్వకూ భర్త రోగం అంటుకొని ఉండొచ్చు" అని భావించసాగారు. భర్త ఉపచరిలో ముఖ్య బాధ్యతను తీసుకొన్న గంగమ్మ తనమీద కూడా అంతే శ్రద్ధను వహించినందువలన "రోగం నీకు అంటలేదులే" అని డాక్టరు బాబుచెప్పిన మీదట జనం నోళ్ళు మూతబడినవి.

"మామకున్న రోగం (క్షయ) మా అత్తకూ అంటిందిలే" అని కోడళ్ళు భావించి ఆమెను ఆమెకిచ్చిన జాగాలో మాత్రమే తిరగనిచ్చేటోళ్ళు. ఇల్లంతా కలియ తిరుగుతుండే ఆమె కోడళ్ళ మాటలకు బెదరి తనకిచ్చిన జాగవరకే సర్దుకొని నడిచేది. అక్కడే కూర్చుండేది. అక్కడే తిని విస్తరాకును మడిచేది. తనపెట్టె ఉండే అటకను ఎక్కటానికి అప్పుడప్పుడు సరిహద్దును అతిక్రమించేది. తన కోడళ్ళ నెమ్మదితనానికి భంగం రాకూడదనే మసులుకొనేది.

పెట్టెలో సుభద్రంగా ఉంచిన తన పట్టుచీరను పదేపదే చూడాలనే కోరికతో అటకమీదకు ఎక్కేది. ఆ పెట్టెలో పట్టుచీరకు జతగా జోడించబడిన చిరుగుల రవికెను, పదహారు మూరల ఆ రెండు సాదాచీరలు, ఆకువక్కల్ని సున్నంతో జమచేసి మిశ్రమంగా ఉండల రూపంలో కొట్టేందుకు అనువైన సూక్ష్మరోలు – రోకల్ని (నునుపైనశిలతో చేసినవి), తన ముఖంలో ముడతలు పడిన గీతల్ని లెక్కవేసి చూపించే చిన్న అద్దాన్ని ఆ పెట్టెలోనే దాచుకొనేది గంగవ్వ.



తనకు ఇచ్చిన ఆ జాగాలోనే వంటపొయ్యిని ఏర్పాటు చేసుకోవడంచేత, ఆ గది పొగబారి నల్లటి దెయ్యం లాగ కనబడినా, గంగవ్వ ఆ జాగానే ప్రేమతో చూసుకొనేది. ఆ చిన్న అద్దంలో కనబడిన తన ప్రతిబింబాన్ని చూసుకొంటూ గతించిన జ్ఞాపకాల్ని కళ్ళ ముందుకు తెచ్చుకొని మిగిలిపోయిన ఒకట్రెండు దంతాలు బాధిస్తున్నా, నోరును తెరిచి నిండుగా నవ్వుకొనేది. అద్దంలోన కూడా నవ్వినట్లుగా కనబడిన తన ముఖాన్ని చూసి "ఇదొకతి.. నా సవతి.. నేను నవ్వినట్లే నవ్వుతది. నా ముఖానికున్న ముడతల్ని లెక్కవేసి నన్ను పరిహాసం చేస్తది" అంటూ తనని తనే పరిహసించుకొంటూ, దభాల్నే పెట్టె మూతను మూసి, వేగంగా అటకనుంచి దిగి, బయటున్న అరుగు చెంతకు చేరి, కూర్చుని, ఆకాశం వైపుకు ముఖాన్ని పెట్టి, తను అద్దంలో చూసిన తనదే అయిన భావనలను విప్పుకొంటూ ఒక్కతే నవ్వుకొనేది.

మండువా నడుమ లోగిలిలో స్తంభాల తీగలకు వేళ్ళాడదీయకుండా ఉంచిన తడిచీర గబ్బు వాసనను వేస్తుంది. ఆ వాసనకు జమైన సూక్ష్మజీవులు శబ్దాలతో గుంయ్ మంటున్నవి. వాసన ఇల్లంతట్నీ కమ్ముకొన్నా, కోడళ్ళు ముక్కుల్ని మూసుకొని అక్కడక్కడే తిరుగుతుండేవాళ్ళు. ఆ చీరను గంగవ్వ కుంకుడుకాయలతో వారస్నానం చేసి, ఆ తర్వాత నీళ్ళలో తను కట్టుకొన్న చీరను జాడించి ఒక వారం గడిచినా, దానిని ఆమె సరిగా ఆరవేయనందున దాన్ని పరిశుద్ధంగా ఎండబెట్టేందుకు ఆ కోడళ్ళు ముందుకు రాకపోయేటప్పటికి, గంగవ్వకు వాళ్ళ ఉదాసీనం నచ్చలేదు. వారం నుంచి పొడిగా మారని ఆ చీర దుస్థితి చూసి, సహించుకోలేని గంగవ్వ "ఎన్నిరోజులుగా ఆ చీర అలాగున పాడైపోవాలి. ... ఆరేస్తారా లేదా?"అనేదాన్ని తన కొడుకులకు చెప్పాలి. దీనికి వారు ఒప్పుకోకపోతే, ఊరిలోని నలుగురు ముఖ్యస్తులైనోళ్ళను పిలిచి, వాళ్ళకు తన చీరకు పట్టిన గతిని చూపి "మీ అమ్మ చీరను మీ అర్ధాంగుల నుంచి బాగుచేసి, ఉతికించి, మడతను పెట్టించకుండా అట్లా దానిని చీకనిస్తారా" అనే హితబోధల్ని చేయించేందుకని గంగమ్మ నడుం బిగించి నడువీధికి వచ్చి నిలిచింది.

'నేను కని, మోసి, బట్టల్ని కట్టించి సాకిన నా పిల్లలు, నేనే ఏరికోరి తెచ్చిన కోడళ్ళు, నా చీరను శుభ్రం చేయకుండా ఉన్నారు కదా! నన్ను అణగదొక్కుతున్నారు కదా! రోసం, మీసం లేని నా పిచ్చి కొడుకులకు, ఆ సోమరి కోడళ్ళకు బుద్ధిని చెప్పించాలి' అని భావిస్తూ ఊరి దొర ఇంటికి వెళ్ళి వచ్చిన గంగవ్వకు, తనముద్దుల కోడళ్ళ నుంచి వచ్చిన ప్రత్యుత్తరం ఆమె గుండెల్ని కలచివేసింది.

"మామ చనిపోయిన తర్వాత నీకు అంటిన రోగం సామాన్యమైంది కాదులే. ముట్టుకున్నా, నీనుంచి వాసన ముక్కులకు తగిలినా మాకు అంటుకొంటే నీలాగనే మేమూ చనిపోతాం. నీ చీరనుగాని, నువ్వు కట్టుకొనే ఆ పదహారు మూరల సాదా ఖద్దరు పంచెల్ని గాని, దాన్ని ఎత్తి, బండకు కొట్టి, జాడించి, ఆరవేయాలంటే గాడిదను ఎత్తి కుదేసినట్లౌతది. మా భుజాలకు నీకున్న శక్తిలేదులె. నీ చీరను ఉతికి, ఆరేయాలంటే ఊరిలోని రజకులకు ఇచ్చి, చవుడు మణ్ణుతో ఉన్న బానలో దాన్ని ఉడికించి, పరిశుభ్రం చేయించుకో. మా ముట్టు బట్టల్ని అలాగే ఉతికించుకొంటాము" అంటూ గంగవ్వ ముఖానికి కొట్టినట్లుగా పెద్దకోడలు మంజుళ చెప్పిన మాటలకు, చిన్న కోడలైన రాధ 'సుంయ్' మంటూ జతైన వైనానికి, గంగవ్వ హృదయంలో మడుగుగట్టిన కన్నీరు కట్టలు త్రెంచుకొని ప్రవహించి, ఆమె చీరచెంగును తడపి ముద్ద చేసింది.

రౌద్రంతో ఎర్రబారిన నేత్రాలనుంచి కోడళ్లను దహించాలి అనేంత కోపం గంగవ్వ నెత్తికి అంటుకొంది. "ఇంత కోడళ్ళను ఎక్కడ్నుంచి ఇప్పించావు శివనే" అంటూ తన ఈడామైన పున్నమ్మతో చెపుతూ కన్నీరు పెట్టుకొంది గంగవ్వ. తన అత్త చచ్చే చివరి దినాలలో, ఆమెను దేవతామూర్తి అని భావిస్తూ, తనే మలమూత్రాల్ని అత్త మంచంలోనే పోసుకున్నా అసహ్యపడకుండానే, అత్త శరీరాన్ని శుభ్రం చేసి, మంచంమీద మెల్లగా పడుకోబెట్టి సేవచేస్తే ఆ అత్త తనను "ఏ బంగారు తల్లి కన్నదో ఇంతామెను" అంటూ వాటేసుకొని గళాగళా ఏడ్చింది గుర్తుకు రాసాగింది.

గంగవ్వ భర్త ఇచ్ఛానుసారం నడుస్తున్నందు వలన వాళ్ళిద్దరిలో ముసలితనం వరకూ పొరపొచ్చాల్ని చూసినోళ్ళు ఆ ఊరిలో ఎవరూ లేరు. "జీవన నౌకను నడపాలి అంటే గంగవ్వ – మహదేవప్ప తరహాగా ఉండాలి. ఎప్పుడైనా ఆ దంపతులు పోట్లాడుకున్నారా" అని అనుకొనేవాళ్ళు. ఈమె అందాన్ని పగలూ –రాత్రి చూసినా చాలని మహదేవప్ప తనెక్కడున్నా సాయంత్రం వేళకు గంగవ్వ ఒడిలో చేరి సేదదీరేవాడు. గంగవ్వ పొద్దు అవుతుంటే మహదేవప్ప ఇంకా రాలేదు ఏమిటబ్బా అనుకొంటూ అతని రాకకోసం గడప ముందే నిరీక్షించేది. లేనిదానికి ఆరాటం చెందకుండా, ఉన్నదానిలోనే సంతృప్తి సుఖజీవనాన్ని పొందే వీరి చిన్నసంసారం, ఊరోళ్ళకు ఒక మాదిరి (మోడల్)గా ఉండేది. పెళ్ళికని తెచ్చిన పట్టుచీర తేలికైన ఆకాశం రంగుతో, మధ్య మధ్య పూలరేకులతో నేసిన కలువ పుష్పాలతో చీర అంచులు, చెరగుకున్న కుచ్చులు, జరి, చేతికి సరిపోయేటంత పెద్ద బోర్డరు, ఇవన్నిటితో వెండి పోగులతో నేయబడింది. ఊరికి అప్పుడప్పుడు బట్టల్ని అమ్మేందుకు వస్తుండే 'కొడియాలద గిణిశెట్టి' , ఊరిలో ఎవరికైనా శుభకార్యాలు ఉంటే చీరల్ని స్వయంగానే నేయించి త్రెచ్చి అమ్మేటోడు ప్రామాణికంగా.



మాంగల్యధారణ దినం గంగవ్వ కట్టిన పట్టుచీర మహాదేవప్ప కళ్ళను పక్కకు తిప్పుకొనేటందుకు చాలదన్నట్లుగా ఆ చీరలో ఆమె ఎంతో సుందరంగా కనబడింది. తాళికట్టిన తర్వాత ఆమెను మెట్టినింటికి తీసుకొని వచ్చేవరకూ , తనలోపల దాగిన భావనలు ఉక్కి ఉప్పొంగినా, శోభనం దినాన ఆ రాత్రిలో కుండపోత వర్షంగా కురిపించాడు ఉరుముల సమేతంగా. ఆ వర్షంలో గంగవ్వను ప్రీతి అనే మహామడుగులో ముంచి, మునకలేసాడు.

గోధూళి సమయంలో వీచే చల్లటి గాలులలో పున్నమ్మ, నాగమ్మ, రామలక్ష్మమ్మలతో పొలంకు వెళ్తుంటే గంగవ్వ తన పట్టుచీరలోని సొగసును విశ్లేషణలతో చెప్తూ ఆ సుసమయంలో ప్రకృతిలో విలీనమయ్యేది. మహదేవప్ప నుంచి జాలువారిన ప్రీతి సాగరాన్ని అమాయకంగా విడమరచి చెప్పేది తన స్నేహితురాండ్రతో.

తెల్లటి ఆకాశం లాంటి శుభ్రమైన మనస్సును పొందిన గంగవ్వ పెళ్ళైన కొత్తలో ఊరిజనంకు ఆ పట్టుచీరలో దేవతామూర్తిగా కనబడేది. పున్నమ్మ, నాగమ్మ, రామలక్షమ్మలతో అప్పుడు కట్టిన చెలిమి ఇప్పటికీ దూరం గాకుండా గాఢంగా పెనవేసుకొని ఉంది.

మహదేవప్ప చనిపోయిన తర్వాత కొడుకుల్నుంచి వచ్చిన రెండు కొత్త చీరలు ఆ చెక్కపెట్టెలోనే ఉండిపోయినవి. రోజు కట్టుకొనే చీరలు కాలం గడిచే కొద్ది జీర్ణావస్థకు చేరుకొన్నా, ఆ చిరుగులు మీద కుట్లను వేసి వాటినే ధరించేది. పెద్ద కోడలు చిరుగులు పడిన చీరను "మళ్ళీ కుట్టేది చాలులే" అని పెట్టెను బలవంతంగా తెరిచి రెండు చీరల్నీ టైలర్ రంగరాజు చేతిలో పెట్టి ఎనిమిది ఎనిమిది మూరలుగా కత్తిరించి తెచ్చి గంగవ్వ చేతిలో పెట్టింది. రెండు చీరలు నాలుగు చీరలుగా మారి, దిన అవసరంకు వాటిని కట్టుకొనేటప్పుడల్లా, తన కోడలు చేసిన ఘనకార్యాన్ని వ్యంగ్యంతో పొగిడేదాన్ని మరవలేదు గంగవ్వ.

"ఇవ్వాళో, రేపో చచ్చేమునుపే ఆ పట్టుచీరను భద్రంగా ఉంచి ఎవరికి కట్టబెడ్తావు" అని ఎన్నోసార్లు ప్రశ్నెలను వేసి విసిగిపోయిన కోడళ్ళు "మాకు కట్టుకొనేందుకు దానిని ఇవ్వకపోతే సరే... పాత జరీ చీరలకు స్టీలు సామాన్లు ఇచ్చేటోడికి ఆ జరీ అంచును కత్తిరించి ఇస్తే, ప్రతిదినం ఉపయోగానికి కావాల్సిన సామాను, జతగా కోమలకు లంగా, ఓణి, చుడీదారును ఖరీదించేంత డబ్బు దొరుకుతది" అని పెద్దకోడలు మంజుళ పదేపదే గంగవ్వ చెవులు బద్దలయ్యేటట్లుగా చెపుతుంటే, గంగవ్వలోని హృదయం రగిలి కోపాన్ని పొంది "నేను చచ్చినా సరో, నా చీరను నాతోపాటే దహించండి.... నేను స్టీలుసామానోడికో,

లేక ఖరీదైన పాత పట్టుచీరల్ని కొనేటోడికో ఇచ్చేదిలేదు... అది నా భర్త కొనిచ్చిన ప్రీతి పట్టుచీర" అంటూ తన మసకబారిన నేత్రాల్ని ఆకాశం వైపుకు మరల్చి కటువుగానే బదులిచ్చేది.

తేలాడే మబ్బులు ఒకదానితో ఇంకొకటి జతగూడి మాట్లాడుకొంటున్నవి అన్నట్లుగా గంగవ్వ ఒకొక మేఘ మాలికలో తను మరియు మహదేవప్ప కూర్చుని ఉంటే "చీరను ఇంకా ఎన్నిదినాలు భద్రంగా కాపాడుతావో, అంత వరకూ నా హృదయంలో నువ్వు పదిలంగా ఉంటావులే" అని మాట్లాడినట్లుగా భావించేది గంగవ్వ. తనగదికని వేసుకొనే తాళం కప్పను ఇప్పుడు తన చెక్కపెట్టెకు వేయసాగింది గంగవ్వ అభద్రతా భావంతో.

గంగవ్వ చెక్కపెట్టెకు తాళం వేసి ఆ గదికి ఎవరూ చొరబడేందుకు లేనట్లుగా కాపలా లాగ అక్కడే కూర్చుండేది. మనుమరాలైన కోమల రవ్వఉండ, పటికబెల్లం, కొబ్బరి ఉండలు తినేందుకని గంగవ్వ గదినుంచి మెల్లగ తలుపును తెరిచి లోనికి వెళ్ళేందుకు సాహసం చేస్తుంటే తలుపులు కిర్ కిర్ మనే శబ్దాల్ని చేస్తుండేవి. ఏభై సంవత్సరాల క్రితం మహదేవప్ప కట్టించిన ఆ ఇల్లు ఇప్పటికీ సుదృఢంగానే ఉంది. ఎన్నోసార్లు తలుపుల కీళ్ళకు ఆముదాన్ని వేయించినా, ఆ కాలం నాటి తలుపులు కిర్‌మనే చప్పుళ్ళను వదిలేది లేదు కదా అని కోమల భావిస్తుండేది.

కోమల నాయనమ్మ చీరను దొంగిలించైనా లంగా, ఓణి కుట్టించుకోవాలి అనే కల తనకు ఇప్పటికీ ఫలించనే లేదు అనేది హృదయంలో బాధను పుట్టించేది. అవ్వ గది చెంతకు పిల్లి అడుగుల్ని వేసి, తలుపుల్ని తెరుస్తుంటే ఆ కిర్ చప్పుళ్ళకు "ఎవరమ్మీ అది.... తలుపుల్ని తెరుస్తున్నారు" అంటూ కూర్చున్న చోటునుంచే ఊతకర్రను గట్టిగా కొడ్తూ గదరించేది గంగవ్వ. ఆమె ఊతకర్ర దెబ్బలను తప్పించుకొంటూ దొంగ అడుగుల్ని వేసినట్లుగా కోమల అక్కడ్నుంచి జారుకొనేది. ఇంటిముందున్న రాస్తాలో పాత్రల్ని అమ్మేటోళ్లు వస్తుంటే, పోతుంటే తన వినికిడి లోపించిన చెవుల్ని సరిప్రయత్నంలోకి తెచ్చుకొంటూ, వాళ్ళు ఇంటివైపుకు రానట్లుగా దూరం నుంచే చేతి సంజ్ఞల్ని చేసి వాళ్ళను ఆ ఇంటి ముందునుంచి పారదోలేది. గంగవ్వ కుదిరే వ్యాపారంకు అడ్డుపడేదాన్ని తెలుసుకొన్న బేరగాళ్లు, "గంగవ్వా.... నీ చీరను పుణ్యానికి ఇచ్చినా మేము తీసుకోములే" అని అనేవారు. వాళ్ళు చెప్పే మాటలు గంగవ్వకు నమ్మకాన్ని పుట్టించినా "మిమ్మల్ని ఎలాగున నమ్మేది" అని అపనమ్మకంతో మరుప్రశ్నెల్ని వేసేది.

కోమలకు స్నేహితురాండ్రైన గాయిత్రి, సుమ, రాజేశ్వరి మొదలైనోళ్ళు తమతమ నాయనమ్మల చీరల్ని లంగా, ఓణి, చుడీదార్‌గా కుట్టించుకొన్నప్పుడల్లా వాళ్ళను గంగవ్వకు



చూపెడ్తూ, "నాకు నీ చీరను ఇవ్వు.... వాళ్ళలాగ నేనూ కుట్టించుకొని, వాటిని ధరించి మిలమిల మెరుస్తాను" అని హఠం చేసేది. "మీరు కుట్టించుకొన్నవాటికన్నా, నేను కుట్టించుకోబోయే మా నాయనమ్మ చీర ఇంకా గొప్పదిలే" అని ఎన్నోసార్లు తన చెలికత్తెలతో వాదించేది కోమల.

నాయన వెనుకెప్పుడో జాతరకని వెళ్ళినప్పుడు కొనితెచ్చిన రెండు చుడీదార్లు రంగులు వెలిసిపోయి, "ప్రతిదినమూ నాయన్ని క్రొత్త దుస్తుల్ని కొనివ్వండి" అని అడుగుతుంటే నాయనేమో కరువు – కాటకం, అకాల వర్షాల మూలాన ఆ కోరికను పెడచెవిన పెట్టేవారు. తండ్రి ఉదాసీనం గురించి కోమల తన స్నేహితురాండ్రతో కన్నీరు పెట్టుకొని తన దీనావస్థను చెప్పేది. నాయనమ్మకు గుర్తుకాకుండా ఆ పట్టుచీరను దొంగిలించి, దాన్నుంచి లంగా, వోణి, చుడీదారును కుట్టించుకొని, ఆ దుస్తులలో మెరిసిపోవాలి అనే కలల్ని కనేది కోమల. కోమలను ఆప్యాయంగా దగ్గరకు తీసుకొని "నీ పెళ్ళి అయినప్పుడు, నీకు ఆ చీరను కట్టబెట్టి, ఆ సంతోషాన్ని చూసి శివైక్యం చెందుతాను... అప్పటివరకూ నీకు ఈ చీరను ఇచ్చేదిలేదు" అని చెప్పి తన గతకాలపు స్మృతుల్ని విప్పుతుంటే, ఆ స్మృతులలో చిక్కటానికి ఒప్పుకోని కోమల మెల్లగా ఆవిడ్నించి జారుకొనేది.

నాయనమ్మ దృష్టిని మరల్చి అటక ఎక్కి ఆ చెక్కపెట్టెను పొందే వైనం ఎట్లాగబ్బా అని తన స్నేహితురాండ్రతో చర్చించి ఒక తీర్మానానికి వచ్చింది కోమల. నాయనమ్మ తలుపుల్ని వదిలి దూరానికి పోదు. తలుపుల్ని తెరిస్తే అది కిర్ చప్పుళ్ళను చేయకమానదు. అవ్వ ఈ వయసులో చీరను పెట్టుకొని ఏంచేస్తది. అది (చీర) పెట్టెలో పాతబడిపోయేదాని కన్నా, నాకే ఇచ్చి కుట్టిస్తే, వాటినే ధరించి నీ ముందే తిరుగుతాను కదా అని అవ్వ చెరగును పట్టుకొని అడిగితే అవ్వ మనసు వెన్నలా కరగట్లేదు కదా! నా మీద అవ్వకు ప్రీతిలేదేమో అని ఖిన్నబోయింది కోమల. అవ్వకు చీరను నాకిచ్చేందుకు ఎందుకో మనసు రావటం లేదు అని తనలో తనే ప్రశ్నించుకొన్న కోమల, ఇంతవరకూ అటకను ఎక్కేందుకు సాధ్యం కాకపోవటాన్ని స్మరించుకొంది. మళ్ళా మళ్ళా అటకను ఎక్కే ప్రయత్నంలో అపజయాన్ని పొందిన కోమల, చివరి ప్రయత్నంగా కళ్ళనిండా అదే కలల కోరికల్ని నింపుకొని, అటకను ఎక్కాల్సిందేనని తీర్మానించుకొంది.

(కన్నడంలో 'కణ్ణు తుంబా అవే కనసుగళు' అనే కథను రచించినవారు సంతె కసలగెరె ప్రకాష్‌గారు. 26-11-2006న ఈ కథను తెలుగులోకి అనువదించాను.)

❁ ❁ ❁

# సంగనగౌడ మరియు సబర్మతి

అహ్మదాబాద్ నగరంలోని ఔటర్ రింగ్‌రోడ్డు అంచులలో ఉన్న ఫైవ్‌స్టార్ హోటల్ నుంచి బయటకు వచ్చిన సంగనగౌడ రిక్షా ఎక్కి సబర్మతి నది ఒడ్డున ఉన్న గాంధి ఆశ్రమానికి చేరేటప్పటికి సూర్యుడి తీక్షణత తగ్గిపోయే సమయం దగ్గర పడింది. తీవ్రమైన ఎండలు ఇంతకు మునుపే కురిసిన అకాల వర్షాల వలన మరియు ఉప్పొంగి ప్రవహించిన సబర్మతి నది మూలాన అహ్మదాబాద్ నగరం చల్లబడింది. అక్కడక్కడ పచ్చదనం చిగురులు తొడిగి భూమి నుంచి బయటకు రావటానికి ప్రయత్నిస్తుంది. ఆశ్రమం ముందున్న విశాలమైన రోడ్డుకు ఇరువైపులా పెంచబడిన చెట్లు వానల మూలంగా కడిగినట్లై మిలమిల మెరుస్తున్నవి. వివిధ నమూనాల చెట్లు బాపూజి జ్ఞాపకాల్ని మోస్తూ, నిశ్శబ్దంగా ఆశ్రమం ముందు పవళించాయి. ఆశ్రమానికి చేరిన సంగనగౌడ భావపరవశంతో నిలబడిపోయాడు. గాంధీజీ పాదస్పర్శ నుంచి పునీతం అయిన ఆ నేలను ముట్టి నమస్కరించాలి అని ఒక నిమిషం మనస్సులో అనుకొన్నా, తనలాగనే ఆశ్రమాన్ని చూడటానికి వచ్చిన అనేక యాత్రికుల ముందు తన భావనలను నియంత్రించుకొని ముందుకు నడిచాడు.

ఆశ్రమ ప్రవేశానికి ఏమైనా టికెట్ కొనాలేమో అనుకొంటూ టికెట్లను అమ్మే కౌంటర్ కోసం వెతికి, ఉచిత ప్రవేశం అనే ఫలకాన్ని చూసి చకితుడయ్యాడు. ప్రవేశ రుసుం లేకుండానే దేశపిత ఆశ్రమాన్ని ఫ్రీగా చేసిన విధానానికి సంగనగౌడ సంతోషపడ్డాడు. ప్రవేశద్వారం దగ్గర ఆశ్రమంలో గాంధీజీకి ఉన్న అనుబంధం గురించి వ్రాసిన ఫలకాన్ని నిధానంగా గౌడ చదవసాగారు. 1918 నుంచి 1920 వరకు దేశపితకు నివాస స్థానం అయ్యి, రాజకీయ జీవనంలో ముఖ్యభవనంగా అయ్యి, దేశచరిత్రలో పాలుపంచుకున్న ఈ ఆశ్రమం గౌడ నేత్రాలకు దేదీప్యమానంగా కనబడింది.

సంగనగౌడది స్వాతంత్ర్య పోరాటగారల వంశం. సంగనగౌడకు తాతైన బసనగౌడ పక్కా గాంధి అనుచరుడిగా కొంతకాలం సబర్మతి మరియు వార్ధా ఆశ్రమాలలో కాలాన్ని గడిపారు. గాంధీజి నుంచి స్వాతంత్ర్య మరియు సమాజసేవా దీక్షల్ని పొందారు. ఇందుచేత బసనగౌడ ప్రత్యక్షంగా స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని జైలు వాసాన్ని అనుభవించారు. 1924లో బెల్గాంలో జరిగిన కాంగ్రెస్ మహాసభలలో గాంధీజీ వచ్చియుండటం చేత ఎక్కువ అనుచరగణంతో బసనగౌడ గ్రామాన్ని సందర్శించి, వారి ఇంటిలోనే విడిది చేసాడు. తమ ఊరు ఆ కారణం చేత ఆంగ్లేయుల కంటికి సింహస్వప్నమైంది. ఆంగ్లేయులకు విరుద్ధంగా ఎక్కడా నడవనటువంటి విధ్వంసక కృత్యాలు నడిచి తమ ఊరు దేశ స్వాతంత్ర్య చరిత్ర పుటలలో విశేషంగా ఉల్లేఖించపడింది సంగనగౌడకు బాగా గుర్తే. గాంధీజీకి ప్రియ విషయాలైన హరిజనోద్ధారం, ఖాదీని వాడటం, కుటీర పరిశ్రమలకు తమ ఊరు చుట్టుప్రక్కల పల్లెలకు ఒక మాదిరి అయ్యి నిలిచింది ఆ కాలంలో. గౌడ తాత ఆ ప్రాంతంలో పెద్ద నాయకుడిగా ఉండి స్వంత ఆస్తి, బతుకును ఉపేక్షించి గాంధీజి తత్వప్రచారాలకు ఊరూరూ తిరుగుతూ జనాందోళనను నడిపించారు. దేశం కోసం జైలు జీవితం, దాని ద్వారా దేహాన్ని అర్పించుకొన్నారు. తాతగారి కాలంలో వాడిన చరకా, బట్టల్ని స్వయంగా తయారుచేసుకొనే చేనేత మగ్గాలు మొదలైనవి గౌడ గారి ఇంటిలో జ్ఞాపకాల కోసం ఇప్పటికీ భద్రంగా ఉంచబడినవి.

సంగనగౌడ తండ్రి లింగనగౌడ కూడా ఆయన తండ్రి అయిన బసనగౌడ గారి దారిలోనే నడిచి, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బెల్గాం తాలూకా మరియు జిల్లాలో ముఖ్యనాయకుడిగా చెలామణి అయ్యారు. ఆ కాలం లోని తాలూకాబోర్డ్ అధ్యక్షుడై తమ స్వచ్ఛ, శుద్ధ రాజకీయ బతుకుకి పేరు గడించాడు. జిల్లా ముఖుండుడై రాష్ట్ర మట్టంలో ఆ కాలంలోని వివిధ ప్రాంతాల నాయకులతో సంపర్కాలను పొంది ఉండేవారు.

సంగనగౌడకు రాజకీయమంటే విరక్తి భావం ఉండేది. ధారవాడ కృషి విశ్వవిద్యాలయం నుంచి వ్యవసాయ పట్టభద్రుడై, సరకారి చాకిరికి చేరకుండా తండ్రి లింగనగౌడ మరణానంతరం జమీన్ భాద్యతల్ని చూసుకొంటూ రాజకీయాలకు దూరంగా ఉండేవాడు. ఎందుకో తాత, తండ్రి సార్వజనిక జీవనం సంగనగౌడకు రక్తగత కరగతం కాలేదు. అయినా గ్రామంలోని జనం పట్టుబట్టి ఒక పర్యాయం అతడ్ని గ్రామ పంచాయితి అధ్యక్షుడిగా చేసారు. సంగనగౌడ తన అధ్యక్ష పదవికాలంలో, తనలాగే ఎన్నికైన ప్రతినిధుల్ని, ప్రజాపరిపాలనా సంస్థల్ని బహు దగ్గరనుంచి నిశితంగా చూసారు. ఈ వ్యవస్థ సరిగా లేదనిపించి అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చి తెరమరుగయ్యారు. తర్వాత వ్యవసాయం మీద పూర్ణ గమనాన్ని కేంద్రీకరించి పలుప్రయోగాల్ని చేసి ఆ ఏరియాలో ఆదర్శ, ప్రగతిపర రైతుగా గుర్తుంచుకోబడ్డారు. రైతుగానే పూర్ణ సమయాన్ని వెచ్చించటం చేత సంగనగౌడకు రాజకీయంగాని, మరొకటిగాని ఆసక్తిని కలిగించలేదు. తను,తనకుటుంబం, తన స్నేహితులతో గౌడ ఆరామంగా ఉన్నారు. అయితే ఎలెక్షన్లు వస్తే అన్ని పక్షాలోళ్ళు ఆ ప్రాంతంలోని ఓట్ల కోసం సంగనగౌడ ముందు మోకరిల్లేవాళ్ళు.

ఇట్లా రాజకీయాల్నుంచి దూరంగా ఉన్న సంగనగౌడ ఇప్పుడు గాంధీజీ ఆశ్రమం ముందు నిలబడింది ఒక శాసనసభ్యుడి రూపంలో. పోయిన ఎలెక్షన్‌లో రాష్ట్ర రాజకీయం విచిత్ర మలుపుల్ని పొంది, ముఖ్యరాజకీయపార్టీ నుంచి వద్దు, వద్దంటున్నా పార్టీ టికెట్ సంగనగౌడను వెతుక్కొని వరించింది. రాజకీయం వద్దు అని ఇంటిలో హాయిగా కూర్చొన్న గౌడకు ఆయన నామబలం, విద్యాబలం, పూర్వీకుల చరిత్ర, స్వచ్ఛమైన కౌటుంబిక రైతు జీవనం ఒక పెట్టుబడిగా ఆ ముఖ్యపార్టీ పరిగణలోకి తీసుకొంది. పైన చెప్పిన అంశాలే గౌడకు ఎలెక్షన్‌లో ఎంత సహాయపడిందో తెలవదు. ఎలెక్షన్ ప్రచారంలో ఒకరిమీద ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం, కుల లెక్కలు, వివిధ రకాల ఆశెలతో ఓట్లున్న వారిని ప్రసన్నం చేసుకొనే అన్ని పనులలో సరైనంత దూరంలోనే ఉన్న సంగనగౌడ ఎనిమిది మంది పోటీదారుల మధ్య తక్కువ డబ్బు శ్రమతో గెలవటం, రాష్ట్రరాజకీయ ఇతిహాసంలో ఒక రికార్డ్‌నే సృష్టించింది. అయితే సంగనగౌడకు అసహ్యాన్ని ఇచ్చింది ఏమిటంటే ఎలెక్షన్ అయిన తర్వాత నడిచినటువంటి రాజకీయ దొమ్మరాటలు.

ఎలెక్షన్‌లో ఏ పార్టీకి స్పష్టమెజారిటీ రానందున సర్కార నిర్మాణానికి వివిధ పార్టీలు అనుకూల సింధు ఒడంబడికెల కోసం ప్రయత్నాలు చేయటం, మొదట ఆజన్మ శత్రువులుగా ఉన్న వ్యక్తులు, పార్టీలు అధికార పీఠాన్ని అధిరోహించటానికి అప్పటికప్పుడే సమాన మనస్కులై మసలుకోసాగారు. ఆయారాం, గయారాం అనే మాటలు వినబడసాగినవి. సంగనగౌడ ఇవన్నిటిని చూసి రోసిపోయాడు. ఆయన ఈ దొమ్మరాటలలో అసహాయకుడైయ్యాడు. పార్టీనే బలపరచాలి. పార్టీ అధికారాన్ని చేజిక్కించుకొనేదానికి త్యాగం, బలిదానం అనేటువంటి మాటల్ని చెప్పసాగింది. పార్టీల బలాబల, అంకె సంఖ్యల పీకలాటం మొదలైంది. వాద, ప్రతివాదాలు నడవసాగినవి. బలప్రదర్శనకు తేది ఖరారై 8-10 దినాల గడువు ఇవ్వటం అయ్యింది. ఈ అవధిలో పార్టీ శాసనసభ్యుల్ని ఐక్యంగా ఉంచటానికి, తమ పార్టీయే అధికారంలో ఉన్న వేరొక రాష్ట్రానికి పంపే ఏర్పాట్లు నడిచినవి. అందుచేత ప్రత్యేక విమానంలో సంగనగౌడ తమ పార్టీ శాసనసభ్యుల గుంపుతో అహ్మదాబాద్‌కు తరలించబడ్డాడు. "నన్ను వదిలేయండి. మీరు పిలిచినప్పుడు బల ప్రదర్శనానికి హాజరై ఓటు వేస్తాను" అని గౌడ తమ పార్టీ ముఖ్యులకు చెపితే, ఆయన మాటలను ఎవరూ ఖాతరు చేయలేదు. గుంపులో ఇష్టంగాని మనసుతో ఆయన ఏకాంగి అయ్యాడు.

అహ్మదాబాద్‌కు చేరిన తర్వాత ఆ రాష్ట్రానికి అతిథులుగా మునిగిపోయారు ఎమ్.ఎల్.ఎ.లు. సీనియర్ల నుంచి ఆ క్రొత్త రాజధాని నగరంలో రాజకీయ ఆట, పాత, మందు పార్టీని జూనియర్‌లకు పరిచయం చేసారు. కొంతమంది సమీపంలో ఉన్న మౌంట్ ఆబూ, ఉదయపూర్ కోట వీక్షణానికి మోజుగా బయల్దేరారు. వీటన్నిటికి దూరంగా ఉన్న సంగనగౌడ తండ్రి, తాత నుంచి వచ్చిన వారసత్వ సంస్కార భావం చేత ఎంతో కాలం నుంచి గొప్ప కోరికగా మిగిలిపోయిన సబర్మతి ఆశ్రమ దర్శనం ఆయన మనస్సులో నిండిపోయింది. గాంధీజీ రాజకీయ జీవనంలో మహత్తర పాత్రను పోషించిన సబర్మతి ఆశ్రమ ఆకర్షణముందు సంగనగౌడకు మిగిలిన అన్ని మోజు ఆకర్షణలు అల్పంగా కనబడినవి. వేరే ఆకర్షణలకు మనసును పారవేసుకొనే విచలిత మనోభావం గౌడలో లేనేలేదు. కొత్త రాజకీయ వరసలుగాని, అప్పటికప్పుడే ఉదయించిన రాజకీయ నాయకులుగాని సంగనగౌడను ముట్టేదే లేదు. ఆయన ధృఢవ్యకిత్వం ముందు మిగిలిన విషయాలు క్షుల్లకమైనటువంటివిగా అయినవి.

ప్రశాంతమైన ఆశ్రమ ఆవరణలో ఒక్కొక్క అడుగే వేస్తూ, చుట్టూరా గమనిస్తూ గౌడ ఆ పావన క్షేత్రాన్ని హృదయంలో, కళ్ళలో, మెదడులో నింపుకోసాగారు. గాంధీజీకి నివాసమైన కుటీరంకు మొదలు అడుగుల్ని వేయసాగాడు. మందగమనంతో ప్రవహిస్తున్న సబర్మతికి ఎదురుగా నిర్మించిన మహాత్ముడి కుటీరం దగ్గరకొచ్చి నిలిచారు గౌడ. సాధారణ నాటు పెంకులతో కట్టబడిన ఆ కట్టడం బాపూజీకి సుమారు ఒక పుష్కరకాలం నివాసస్థానమైంది. దేశ రాజకీయాలకు, స్వాతంత్ర్య పోరాటాలకు అది కేంద్ర బిందువు అయ్యింది. బాపూజి పెద్ద చిత్రపటం ఆ కుటీరం ముందున్న మధ్యభాగంలో ఉంచబడింది. వరండాలో ఒక ప్రక్కన గాంధీజీ కూర్చొని చరకానుంచి నూలు వడికే చోట ఒక ఖాదీదారి వ్యక్తి ఇప్పుడూ అక్కడే కూర్చొని నూలును వడుకుతున్నాడు. సంగనగౌడ చెప్పుల్ని విడిచి, మెల్లగా మెట్లను ఎక్కి గాంధీజి పటానికి నమస్కరించాడు. నూలును వడుకుతున్న వ్యక్తి గౌడ నుంచి వివరాల్ని అడిగి, గాంధీజి గురించి కుటీరంతో ఆయనకున్న అనుబంధం గురించి సమగ్రమైన వివరాల్ని వివరించాడు. వరండాకు ఆనుకొని ఉన్న గదిలోనే గాంధీజి దేశానికి చెందిన గణ్యవ్యక్తులను కలుసుకొంటుండేవారు. దేశానికి సంబంధించిన రాజకీయ తీర్మానాలు సాధారణమైన ఆ పది అడుగుల గదిలోనే జరుగుతుండేవి. దేశ విదేశాలకు చెందిన అనేక మహనీయులు గాంధీజీకి ఎదురుగా పద్మాసనం వేసుకొని, మాట్లాడి మార్గదర్శనం మరియు సలహాలను తీసుకొనే వారట. కొంతమంది విదేశీ గణ్యవ్యక్తులు గాంధీజీ చింతన, ఆయన అంతరంగ బహిరంగాల్ని తెలుసుకోవాలనే ఉత్సుకతను ప్రదర్శించేవారట. వరండాను దాటి కుటీరం వెనుకకు పోతే అక్కడ ఒకవైపున గాంధీజీ నిద్రించే గది, ఆయన తన నిత్యకర్మలకు వాడే పరికరాలను చూసి గౌడ

పుళకితమయ్యాడు. కుటీరం మధ్య కొంత ఖాళీ, దాని తర్వాత వంటగది, కస్తూర్బా సామ్రాజ్యం, అక్కడున్న వంటపాత్రలు అవన్నీ సరళమైన శాఖాహారానికి ప్రతీకంగా ఆ కుటీరం గౌడ మనస్సును ఆహ్లాదపరిచింది.

చిన్న వయసులోనే గాంధీజీని వివాహం చేసుకొని, ఆయన దేశం కోసం పోరాడే సంకల్ప మనోభావాలకి తన సంయమ, ఓర్పు నేర్పులతో గాంధీజీతో సమంగా తన అంతరంగ – బహిరంగాల్ని ఉన్నతం చేసుకొని, ఆయన సార్వజనిక, వైయక్తిక జీవనానికి చేదోడుగా నిలిచిన దేవతామూర్తి కస్తూర్బా వ్యక్తిత్వం గౌడకు మొదట్నుంచి విశేషమైన (ఆమె అంటే) భక్తి మదిలో ఉండేది. కఠోరమైన ఆశ్రమ నియమాల్ని కస్తూర్బా మాతృహృదయం మృదువుగా సరళం చేసేదట.

కుటీరాన్ని మళ్ళీ మళ్ళీ చూసి హృదయంలో పదిలం చేసుకొని, బయటకు వచ్చిన గౌడ, నది ఒడ్డుకు ఆనుకొని ఉన్న ఆశ్రమంకు చేరిన ప్రార్థనా స్థలానికి వచ్చారు. నది బారుకూ ఆశ్రమానికి రక్షణగా ఎత్తైన గోడ ఉంది. అక్కడక్కడా దిగిపోవటానికి మెట్లున్నవి. దిన నిత్యం సూర్యోదయ, సూర్యాస్తమయాలలో ఆశ్రమవాసులు అక్కడకు చేరుకొని, గాంధీజీకి ప్రియమైన “రఘుపతి రాఘవ రాజారామ్, వైష్ణవ జనతో...” భజన గీతాన్ని పాడే విధం గౌడకు కన్పించింది. గాంధీజీ ప్రభావానికి లోనైన స్వయం సేవకులు తమ జీవాన్ని దేశం కోసం ముడిపెట్టి, స్వాతంత్ర్య సేనాని ట్రైనింగ్‌ను పొందిన ఆ కాలంలోని తమ తాత నడిచిన ఆ భూమి గౌడకు చాల ప్రియాన్నే కలిగించింది. కొంచం దూరంలోనే ఉన్న వినోభావే కుటీరాన్ని చూసిన గౌడ భావోన్మాదానికి లోనైయ్యారు. వినోభా తీవ్ర అస్వస్థతతో మంచాన పడితే ఆయన శుశ్రూషలో పాలు పంచుకొన్న గాంధీజీ భావ చిత్రం గౌడ మనస్సును కలిచింది. “రోగిగా ఉన్న మానవుడి సేవే మాధవసేవ” అనే బాపూజి సూక్తి ఆశ్రమంలోని అందరి మీద ప్రభావాన్ని కలిగించేదట. ఆశ్రమానికి చెందిన ఇంకొన్ని వివరాల్ని అడిగి తెలుసుకొని, ప్రతిదానిని కుతూహలంతో చూసి, ఆశ్రమానికి చేరిన పాఠశాల, స్వ ఉద్యోగ కేంద్రాన్ని గమనిస్తూ, ఆ ప్రక్కనే ఉన్న వస్తు సంగ్రహాలయ గదికి వెళ్ళాడు గౌడ. ఆ గదిలో బాలుడి మనస్తత్వంతో ప్రతిదాన్ని నిశితంగా వీక్షించాడు. ఆ మ్యూసియంలో గాంధీజీ బాల్యం నుంచి మొదలైన జీవనం, వృత్తిజీవనం, రాజకీయ జీవనంలోని వివిధ మలుపుల్ని ఆసక్తితో గమనించాడు. బాపూజి రచించిన కొన్ని రచనలు గౌడను ఏవేవో లోకాలకు తీసుకొని వెళ్ళినవి. బాపూజి అంతిమయాత్రలోని బృహత్ చిత్రం గౌడను నిశ్చక్తుడ్ని చేసింది. గాంధీజీ జీవనం గౌడకు తెలియనిది కాదు. అయితే గాంధీజీ నడచిన ఆ నేలలో ఊపిరిని పీల్చుకొన్న ఆ వనంలో గాంధీజీని గురించి తెలియజెప్పే వివిధ చిత్రాలు, రాతలు, సూక్తులు గౌడమీద విశేష ప్రభావాన్ని చూపాయి. మోహనదాస్ గాంధి మహాత్మాగాంధిగా మారిన వైనం గౌడ మనసులో ప్రత్యక్షంగా ఈ దినం నాటింది. రెండు గంటలు కూలంకషంగా ఆ మ్యూసియంను చూసి, ఒకట్రెండు ఫోటోలను, పుస్తకాల్ని ఖరీదించి, కొంచం విశ్రాంతికని ఆ మ్యూసియంలో ఉన్న బెంచిమీద గౌడ కొద్ది నిమిషాలు కూర్చొండిపోయాడు. ఆశ్రమాన్ని చూడటానికి దేశం నలుమూలల నుంచి, నానా భాషల్ని మాట్లాడే జనం వచ్చియున్నారు. అందరికీ గాంధి తమ వాడే అనే భావన వాళ్ళలో కలిగియున్న దాన్ని సంగనగౌడ గమనిస్తూ కూర్చున్నాడు.



1930లో ఒకరోజు దండియాత్రకని సబరమతి ఆశ్రమం నుంచి వెలుపలికి వచ్చిన గాంధీజీ, స్వరాజ్యం రాకుండానే పునః ఆశ్రమానికి వెనుదిరిగి వచ్చేదిలేదు అని శపథం చేసి వెళ్ళిన లగాయితు మళ్ళా ఆశ్రమానికి రానేలేదు. దేశానికి స్వాతంత్ర్యం లభించిన తర్వాత ఆశ్రమానికి తిరిగి రావటానికి ఆయనకు టైమ్ ఎక్కుడుంది? ఇంకొంచం కాలం బతికి ఉంటే వచ్చి ఉండేవారేమో అని అనుకొన్నాడు గౌడ. మీ జీవన సందేశం ఏమిటి అని అడిగిన పత్రికా విలేఖరులకు “నా జీవనమే నా సందేశం” అని చెప్పిన గాంధీజీ మాటల్ని గౌడ జ్ఞాపకం చేసుకోసాగాడు. గాంధీజీ సందేశం మనకు సరిగా తలుపలేదెందుకు? గాంధీజీ సందేశాలు అనుసరించనటువంటి అవాస్తవ సందేశాలా? ఈ ఏభై సంవత్సరాలలో మనం గాంధీజీ నుంచి ఎంతదూరంగా జరిగామో అని గౌడ బాధపడసాగాడు. గాంధీజీ సందేశాలు సామాన్యులను వదిలి, సార్వజనిక జీవనంలోని ప్రజానాయకులకైనా ఎందుకు చేరలేదు? ఆ సందేశాలు, ఆదర్శాలు ఆచరణీయకార్యాలు కావా? సరళ శుచి నడత, నుడి రుజుత్వమార్గాలు అవాస్తవ ఆదర్శాలుగా ఎట్లాగ అవుతాయి? అవి మనకు అపథ్యం అయిన కారణం ఏమిటంటే సరళత నుంచి విముఖుల మవ్వటం చేతే అవి మనకు దూరం అయినవి. సరళత్వ, సహజత్వ బతుకుకు మనం దూరం అవుతున్నామా? అధికారంమీద ఆశ, లాలస మూలాన దేశం నలుదిక్కులా నైతిక అథః పతనానికి కారణమైనదాన్ని గురించి గౌడ బాధపడసాగాడు. సత్యం నెత్తిమీద బాదుతూ, నిత్యం అబద్ధపు ప్రసంగాల్నే పంచుతూ, వామ మార్గంలోనే అధికారాన్ని చేజిక్కించుకొని, దాన్ని పదిలం చేసుకొనే విధం గౌడకు జుగుప్సనే పుట్టించింది. నైతికంగా శిథిలమైనజనం, జన ప్రతినిధులు దేశాన్ని ఎక్కడవరకు, ఎట్లాగ ముందుకు నడిపిస్తారో అని మథనపడుతూ, ఒక నిమిషం తనమీద తనే అసహ్యాన్ని కలిగించుకొన్నాడు. ఎలెక్షన్‌లో గెలిచి ఒక ప్రజాప్రతినిధిగా తను చేస్తున్నది ఏమిటి? తన నియోజకవర్గంలో ఎన్ని సమస్యలు లేవు. తాగటానికి నీరు, రోడ్లు, శౌచాలయం, పాఠశాలల కొరతలతో నిండిన

తన గ్రామాలు గౌడకు గుర్తుకు రాసాగినవి. అపారమైన నిరీక్షణలతో తమ సమస్యల పరిహారానికై ఎదురుచూస్తున్న జనం మరియు వాళ్ళ విజ్ఞాపనా పత్రాలు కళ్ళెదురుగా వచ్చి నిలబడినవి గౌడకు. పార్టి సమిష్టి తత్వాన్ని ప్రదర్శించేదానికి ఇంతదూరం రావాల్సిన అగత్యం ఉందా? అక్కడే ఉంటే బేరసారాలు జరిగి సంతలో అమ్ముడుపోయే సరుకేనా తను? తనెందుకు వీళ్ళను అనుసరించి ఇక్కడకు వచ్చిన దానిమీద గౌడ వ్యాకుల పడ్డాడు. మ్యూసియంలోని వివిధ భావ – భంగిమలతో ఉన్న గాంధీజీ విగ్రహాలు, ఫోటోలు గౌడను వేదించసాగాయి. బోసి నవ్వుల్ని కురిపిస్తున్న ఒక ఫోటో గౌడను బాగా కదిలించివేసింది. గాంధీజీనే తనకు ఏదో చెపుతున్నారు అని గౌడకు భ్రాంతిని కలిగించింది. "అయ్యా... సంగనగౌడ.. విచారాన్ని వదిలేయి. నీ ఆత్మసాక్షికి అనుగుణంగా నడుచుకో. మీ తాత, మీ తండ్రి ఎట్లా నడుచుకొన్నది నీకు గుర్తులేదా? ఈ క్లిష్ట సమయంలో నీ పూర్వీకులు ఎట్లా నడిచారో అట్లానే నువ్వు నడువు... సమాజసేవకని ఎన్నికైయ్యావు కదా... దానిలోనే రుజుమార్గంలో ముందుకు సాగిపో... నువ్వు ఉండేది ఈ స్థలం కాదు... దారి తప్పమాకు" అన్నట్లుగా ఉంది గాంధిగారి ఉపదేశం.

సంగనగౌడ కూర్చొన్నబెంచి నుంచి దఢాల్నేలేచి నిలబడ్డాడు. తన కర్తవ్యాన్ని మరచి ఇక్కడకు రావడం సరైంది కాదు. జన ప్రతినిధిగా తన జవాబ్దారిని మరచినందుకు గౌడ తనను తనే నిందించుకొన్నాడు. తన స్వక్షేత్రానికి వెమ్మటే వెళ్ళాలి అనే నిశ్చయంతో ఆశ్రమం నుంచి బయటకు వచ్చాడు. ఎవరేమైనా అనుకోని...చేసుకోని... పిలిచినప్పుడు వచ్చి బలప్రదర్శన వేళ హజరవుతాను అని చెప్పి ఊరికి తిరిగి వెళ్ళేదానికి నిర్ణయాన్ని తీసుకొని, ఆశ్రమం నుంచి రిక్షాబాడుగను మాట్లాడుకొని తిరిగి పంచతారా హోటల్ (ఫైవ్‌స్టార్ హోటల్) కు చేరాడు. ముంబైకి వెళ్ళి, అక్కడ్నుంచి బెల్గాం చేరే దాని కోసం అదే రాత్రికి చిక్కే బస్, రైల్ కోసం గౌడ రిసెప్షన్ కౌంటర్‌లో ఎంక్వైరి చేసి తన గదికి వెళ్ళాడు. బట్టల్ని బ్యాగులో వేసుకొని సహచర ఎమ్.ఎల్.ఏ.ల కళ్ళకు కనబడకుండా, ఎవరికి వాళ్ళు తమదే అయిన మోజు జీవనంలో మునిగి ఉండటం చేత, గౌడ ఒక లెటర్ వ్రాసి తమ లీడర్‌కు ఇవ్వండి అని చెప్పి తను వెళ్ళేదాన్ని రిసెప్షన్ సిబ్బందికి చెప్పి అంతిమంగా ఆ నగరానికే వీడ్కోలు చెప్పటానికి తన రూంనుంచి క్రిందకు దిగివచ్చాడు. సంగనగౌడ బ్యాగుతో మరియు ఆయన వెళ్ళే ఆత్రాన్ని (హడావుడి) గమనించిన హోటల్ సిబ్బంది మరియు బయట కాపలాకు నియోగించబడ్డ పోలీసులు చురుకైయ్యారు. సంగనగౌడ తను వెళ్ళే విషయాన్ని చెపుతుంటే పోలీస్ అధికారి ముందుకు వచ్చి "సర్... క్షమించండి.. మమ్మల్ని ఇక్కడ కాపలాకు నియమించారు. ఎమ్.ఎల్.ఎ.ను ఈ విధంగా



ఒంటరిగా పోయేదానికి మమ్మల్ని అనుమతించరు. మాకు స్ట్రిక్ట్ సూచనలు ఉన్నవి... పై నుంచి ఆదేశాలు ఉన్నవి" అని వినయంగా హిందీ భాషలో చెప్పాడు. అతనితో ఒక అరగంట వాగ్వాదాన్ని చేసాడు గౌడ. తననుంచి వచ్చిన వివరణ వ్యర్థం అయ్యింది గౌడకు. మితిమీరితే బంధనానికి లోబడేది సూక్ష్మంగా తెలిసి రాసాగింది. బలవంతంగా, మొండిగా బయటకు వెళ్తే, తనను దైహికంగా కూడ బంధించే వరస ఆ పోలీసుల మాటలలో కనబడింది. వేరే ఉపాయం కనబడక నిస్సహాయకుడై గదికి తిరిగివచ్చిన సంగనగౌడ ఉస్ అంటూ నిట్టూర్పులు వదులుతూ గాలినే గుద్దుతూ, కుర్చీలో చతికిలపడ్డారు.

(కన్నడంలో ఈ కథను 'సంగనగౌడరు మత్తు సబరమతి' అనే పేరుతో రచించినవారు శ్రీయుతులైన వెంకటేశ మాచకనూర్ గారు. కన్నడప్రభ నుంచి 11-06-2006న ఈ కథను స్వీకరించి అనువాదం చేయటమైనది)

❁ ❁ ❁

# ఎర్రటి నీళ్ళు

వేలు పిళ్ళై గాంధి విగ్రహం ముందు తన ఆస్తిని మరియు అస్థిత్వాన్ని శాశ్వతం చేసుకోవటానికి సత్యాగ్రహం చేస్తూ కూర్చున్నాడు.

అతని మీద కొన్ని ఆరోపణలు ఉన్నవి. ఏదేదో పార్టీకి, సంఘాలకు అమ్ముడు పోయిన వేలుపిళ్ళై, డబ్బు మూటల వెనకాలే తచ్చాడేవ్యక్తి అనే ఒక ఆరోపణ ఉంది. అతనికి సంఘ అస్థిత్వం మీద భాధ్యతలేదు. ఎం.ఎల్.ఎ. ఇచ్చిన వాగ్దానాన్నే నమ్మి ఈ రకంగా సత్యాగ్రహానికి సిద్ధమయ్యాడు.ఎప్పుడూ అతని వెన్నంటి ఉండే వందలమంది బస్తీజనం ఇప్పుడు అతనితో కలవటం లేదు.

గాంధివిగ్రహం మీద వాలిన కాకి తన ముక్కును సాగదీసుకొంటూ ఏదో కారణానికి అటు ఇటూ త్రిప్పుకొంటుంది. తన పరివారాన్ని "రండి ఇక్కడొకాయన ఎట్లా ఒంటరిగా కూర్చొన్నాడో చూడటానికి రండి అన్నట్లుగా కా... కా...కా..." అంటూ అరుస్తుంది. అంతగా అభివృద్ధి చెందని (జిల్లాకలెక్టర్ ఆఫీసుకు ముందున్న) పార్క్‌లో, పచ్చదనాన్ని పొందిన లాన్‌లో కొంతమంది సోమరిపోతులు వేరుశెనగకాయల్ని అక్కడే పోగుగా పెట్టుకొని ఒక్కొక్కటే తింటూ కాలక్షేపం చేస్తున్నారు. చెట్లచాటున కూర్చొన్న యువప్రేమికులు ఎర్రటి చెంపలకు పెదాల్ని అద్దుతూ చిన్నగా ముద్దుగా మాట్లాడుకొంటూ, ముందేమి చేయాలి అనే దాన్లో మనస్సులను గట్టి చేసుకోవటం, ఇంత సుఖం ఇక చాలు, రేపటి పాటు రేపే అని జారుకొంటూ తమ దుస్తులకు అంటుకొన్న దుమ్మును దులుపుకొంటూ వెళ్తున్నారు.

'అంతటిని అనుభవించాము. ఇక చాలులే' అని అనుకొన్న రిటైర్డ్ ఉద్యోగస్తులు భగవద్గీతను పారాయణం చేస్తున్నాయన ముందు విశ్రాంతిగా కూర్చుని బతుకులోని సార్థకాల్ని గురించి గుణగానం చేస్తూ, తాము పోగొట్టుకొన్నదాన్ని పునఃవిమర్శకు గురి చేసుకొంటున్నారు. కాకి ఒకటి గాంధితాత చేతిలో ఉన్న ఊతకర్ర మీద కూర్చొని, ఒంటికాలుతో నిలబడడానికి సర్కస్ చేస్తుంది. మిగిలిన కాకులు దాని వరసను చూచి, చెట్లకొమ్మలమీద కూర్చొని ఎగతాళికో, సంతోషానికో లేక దాని అవస్థకో కా... కా...కా... అంటూ అరుస్తున్నవి. త్రివర్ణ పతాకం కలెక్టరాఫీసులోని ముఖ్యగోపురం మీద నిధానంగా వీస్తున్న గాలికి రెపరెపలాడుతుంది.



వేలుపిళ్ళై సత్యాగ్రహం గురించి నిన్నటి పత్రికలలో ప్రకటించిన సమాచారం జిల్లాధికారికి చేరింది. అయితే ఆయన ఇంకా ఆఫీసుకు రానేలేదు. ఒక కానిస్టేబుల్ ఇతని ధర్నా మూలాన రాబోయే అనాహుతాన్ని ఎదుర్కోటానికని ముందే లాఠీని పట్టుకొని లోకం పోకడల మీద తనదే అయిన దృష్టిని నిలిపాడు. స్థానిక పత్రికా విలేకరులు, లోకల్ చానెల్ న్యూస్ నెట్‌వర్క్ సిబ్బంది తమ కెమెరాలతో అక్కడ ప్రత్యక్షమయ్యారు. కెమెరాల ముందు "గాంధీజీకి జై" అని మూడుసార్లు అరిచాడు వేలుపిళ్ళై. అతని అరుపులు తప్పితే మరెవరి అరుపులు, కేకలు అక్కడలేవు. "కావాలి.. కావాలి.. న్యాయం కావాలి" ''ఎంతవరకీ పోరాటం అంటే... గెలిచేవరకూ పోరాటమే'' అంటూ గొంతు చించుకొంటున్నాడు వేలుపిళ్ళై.

ఈవెనింగ్ ఎడిషన్ పత్రికలలో వేలుపిళ్ళై ప్రతిభటన మరియు దాని ఉద్దేశం స్పష్టంగా ప్రకటించబడింది. స్లం (మురికివాడ) లోని నాలుగో ఫేజ్‌లో నివాసి అయిన వేలుపిళ్ళైకు 20×30 అడుగుల ఇంటిపట్టాను అప్పటికాలంలోని ఎం.ఎల్.ఎ కలెక్టర్‌గారి సమక్షంలో హక్కుపత్రాన్ని ఇచ్చి ముందొచ్చే ఆరునెలల లోపే పక్కాఇళ్ళను నిర్మించి ఇచ్చేదానికి నావంతు కృషిని చేస్తాను అనే వాగ్దానాన్ని ఇచ్చి వెళ్ళాడు.

బస్తీలో వందలమంది గుడిసెలేసుకని పది – పదిహేను సంవత్సరాల్నుంచి అక్కడే ఉంటున్నారు. వానాకాలం వచ్చిందంటే మొత్తం నగరానికన్నా ముందే ఈ మురికివాడకే దాని జోరు మొదలే తట్టుతుండేది. వానొచ్చిందంటే ఇంతవరకు ప్రవాహం తట్టుతది అనేది ఈ బస్తీలోని జనానికి ముందే అర్థమవ్వుతుండేది. చిటపట చినుకులు పడుతున్నవి అనే మాటలు వినబడితే చాలు అన్నాన్ని, చారును, తొక్కును ఉప్పు,మిరప, చింతపండును ఎత్తైన ఉట్లలో పెట్టుకొని భద్రపరిచే విధం ఆ జనానికి మొదటిపనిగా ఉండేది. చూరును భద్రంగా చేసుకొనేదాన్ని వాళ్ళు మొదట్నించి గురి చేసుకోలేదు. ఆకాశాన్నే చూరుగా, భూమాతనే పందిరిమంచంగా చేసుకొని ఎంత బారుకైనా సరేలే అని కాళ్ళను చాపుకొని నిద్రలోకి ముందస్తుగా జారేవాళ్ళు.

మొన్నటి తీవ్రమైన ఎండలకు ఎండిపోయిన గుడిసెల మీద సుడిగాలి ఒకటి ఆర్భాటంగా వీసింది. వీసినగాలి ఊరికినే వీస్తే బాగుండేది. సుడులు సుడులుగా చుట్టుకొంటూ, కొద్దిదూరంలోనే ఉన్న బహుళ అంతస్తుల కట్టడాల్ని కాని, కోట్లలో నిర్మితమైన (gated comunity) సముచ్చయ స్వేచ్ఛా భవనాల్ని కాని ముట్టేందుకు ధైర్యం చాలక, కేవలం వాటి తలుపుల్ని, కిటికీలను అల్లాడించి, నట్టనడుమ దారిలో

శివమెత్తిన మారెమ్మ అరిచినట్లుగా దుమ్ము, ధూళిని రేపుతూ అప్పటి వరకూ నెమ్మదికి గూడైన గుడిసెల్ని పిల్లలాటలలో వస్తువులాగ పీకేసి సర్వనాశనం చేసింది ఆ సుడిగాలి.

బస్తీలోని పిల్లలు కర్ర – బిళ్ళ ఆటను ఆడుతున్నారు. చిన్నకర్రను పట్టుకొని గుంతమీద పెట్టిన బిళ్ళను నెట్టటం, అది చిక్కి దాన్ని మిగతా పోరలు గుంతదగ్గరకు విసిరితే ఒకడు దాన్ని కొట్టడం, అది వేగంగా రోడ్డుకు ఆవలివైపున పడితే దాన్ని తీసుకురావటానికి ఫ్లోరిన్ పీడితుడైన పిల్లోడు వయోవృద్ధుడిలాగ ఎముకల గూడైన దేహంతో కుతకుతకాలుతున్న డాంబరు రోడ్డు ఆవల ఉన్న గుడిసె మీద పడిన ఆబిళ్ళను తీసుకురావటానికి శతప్రయత్నం చేస్తున్నాడు.

సుడులు సుడులుగా ఆకాశం – భూమికి మధ్యలో తిరిగే బొంగరంగా వచ్చిన గాలి అక్కడున్నోళ్ళ అందరి కళ్ళలో దుమ్మునే నింపింది. తాము కన్న కలలు ముళ్ళ చెట్టుకు తగులుకొన్న అవ్వ చీరచెరగులాగ పటపటా కొట్టుకోసాగాయి. ఆటలలో మునిగిన పిల్లల బొమ్మలు ఎండిన ఆకుల్లాగ పైకి ఎగిరిపోసాగాయి. ఆకాశంలో గిర్రునా తిరగసాగాయి. ఆకాశంలో తమ ఊహకు మీరి తిరుగుతున్న బొమ్మల్ని చూస్తున్న పోరల కళ్ళకు అవి సుడిగాలికి చిక్కి కొన్నైతే రెప్పపాటులోనే నేల ముట్టినవి. సుడిగాలి తగ్గిన వెనుకే వాన 'భర్' మంటూ కుండపోతతో కురుస్తూ మొత్తం బస్తీలోని అన్ని గుడిసెలు మునిగి పోయేంతగా కురిసి ఆ ప్రాంతాన్ని పెద్ద చెరువులాగ చేసింది. అక్కడున్నోళ్ళెవరికీ తమ గుడిసెల్ని గుర్తించుకొనేదే సాధ్యం గానట్లుగా ఆ నీరు అక్కడే నిలిచింది. తడిసిన చెంపలమీద చేతుల్ని ఉంచుకొని అక్కడుంది నా గుడిసె అనే గురుతుతో చిక్కిన గుడిసెను గుర్తించుకోవటానికి వాళ్ళు హైరానా పడుతున్నారు.

చంద్రుడ్ని, నక్షత్రాలను తమ మీదే పరచుకొని, తమ బాహువుల్లో స్త్రీలను ఇరికించుకొని,దైహిక వాంఛను ముగించుకొని, అలసి సొలసిన దేహానికి పరిసర ప్రాప్తినే ఆ రాత్రి వేళలో కలిగించకుండా, నిద్రాదేవి ఒడిలో జారి పోవటానికి ఒక ఆధారభూతమైన గుడిసెలు ఇప్పుడు నీళ్ళలో తేలాడుతున్నవి. చెరువులాగ అయిన ఆ ప్రాంతంలో దుర్మరణాన్ని పొందినోడి శవాన్ని వెతకటానికి మునిసిపాలిటి నౌకర్లు పల్లంగా ఉన్న వైపున పైపుల్ని వేసి చెత్త చెదారంతో నిండిన గలీజునీటిని బయటకు పంపించే ప్రయత్నంలో తీవ్రంగా కష్టపడసాగారు. బస్తీలోని నీరు గలీజుగా ఉండటంచేత దిగువునున్న శ్రీమంతుల పేట అయిన శివానంద పేటలోని జనం, ఆ నీరు తమ ఇళ్ళలో ప్రవేశిస్తది అని ఆ నీటిని తమ ప్రాంతానికి మళ్ళించటానికి ఒప్పుకోలేదు. అధికారులేమో ప్రతిష్ఠితులుండే ఆ శివానంద పేటకు దాసోహం అయ్యారు.



సమస్య తీవ్రతను తెలుసుకొన్న పై అధికారులు బాధిత స్థలానికి చేరుకొన్నారు. లోకల్ ఎం.ఎల్.ఏ.కూడా వచ్చాడు. బస్తీ జనం గోల అంబరాన్ని తాకింది."దీనిలో ఎవరి హస్తం లేదు. ప్రకృతి వికటాట్టహాసం చేత ఇది జరిగింది." అని ఎం.ఎల్.ఎ మరియప్ప అంటూ "పాత గవర్నమెంటోళ్ళు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని గుణమట్టం లేని పనులతో చేయించడం చేత ఇక్కడ నీరు నిలిచింది. ఇటువంటి విపత్కర పరిస్థితుల్ని జనం గుండె నిబ్బరంతో ఎదుర్కోనాలి" అంటూ తన చుట్టూ నిలబడిన పత్రికా విలేకరుల ముందు మాజి ఎం.ఎల్.ఎను, పాత సర్కారోళ్ళ మీద తన వాగ్ధాళిని నడిపించాడు ఏకపక్షంగా.

గూటిని పోగొట్టుకున్న జనం కంటిరెప్పల్ని ఆడించకుండానే ఎం.ఎల్.ఏ ఇంకే మంటాడో అని ఎం.ఎల్.ఎ ముఖాన్ని, పెదాలను చూడసాగారు. ఎన్నికల టైమ్‌లో బస్తీకి వచ్చి 'స్లం' నివాసులకు పక్కా గృహాలను కల్పించి, శౌచాలయాన్ని నిర్మాణం చేసి, ఇంకా ఇక్కడున్న పిల్లలకు ఉన్నతమైన విద్యాభ్యాసానికి సౌలభ్యాన్ని కలుగజేస్తానని ఇదే ఎం.ఎల్.ఎ ఆ రోజున వాగ్దానాలను కురిపించాడు. ఎలెక్షన్ ముందు రాత్రి జరిగిన పైపోటీల మూలాన బస్తీజనం ఓట్లు తలొక దిక్కుగా పంచుకోబడ్డాయి. అప్పుడు వచ్చిన ఈ పెద్దమనిషి చెరువుగా రూపాంతరం చెందిన తర్వాత ఇదిగో ఇప్పుడే వచ్చాడని కొంతమంది గట్టిగా ఎం.ఎల్.ఎ కు విరుద్ధంగా అనుకోసాగారు. ప్రశ్నించినోడి నోరును నొక్కటానికి చోటానాయకులు "అరె... ఊరుకోవయ్యా..." అంటూ గదరించారు. జనం మొత్తం ఆ గదిరింపుకు బెదిరి మెత్తగా అయ్యారు. వాళ్ళకు ఏమి జవాబు దొరకలేదు.

నీటిలో మునిగిన శవాల కోసం వెతుకుతూనే ఉన్నారు. అవి ఇంకా దొరకనే లేదు. అక్కడ చనిపోయినోళ్ళు ఎవరై ఉండొచ్చు అనేది గుర్తించుకోవటం లోనే బస్తీ జనంకు గందరగోళంగా ఉంది. వెతుకుతున్న జాగమీదే అందరూ చూస్తున్నారు. శవాలు దొరికేది నిధానం కావొచ్చని ఎం.ఎల్.ఎ అధికారులను పిలిచి "చనిపోయినోళ్ళ కుటుంబాలకు పదివేలు, గుడిసెల్ని పోగొట్టుకొన్నోళ్ళకు ఐదువేల పరిహారాన్ని ఇప్పించేదాన్ని చెప్పి "చప్పట్లను కొట్టించుకొని" వచ్చిన కారులోనే వెనుదిరిగాడు.

అధికారులు అక్కడున్న అంబేద్కర్ వసతి స్కూల్‌లో నిరాశ్రితులకు తాత్కాలికంగా వసతి కల్పించారు. నిరాశ్రితులు పళ్ళాలలో గంజిలో ఏమిటేమిటో నంజుకొంటూ, గడగడలాడించే చలికి ముడుసుకుపోయిన పొట్టలలోకి దాన్ని నింపుకోసాగారు.

కార్పొరేషన్ అధికారులు నిర్దాక్షిణ్యంతో మునకకు గురైన బస్తీ జనంను ఖాళీ చేయించి ఇంకెక్కడో వసతి వ్యవస్థను కల్పించేవరకూ ఎదురు చూడాల్సిందేనని మేయర్‌గారితో

చెప్పించారు. మేయర్‌గారు పిలిచిన సామాన్యసభలో నగరపాలిక సదస్యులు బస్తీ నివాసులకు అయిన నష్టంమీద సభలో కోలాహలాన్ని కలిగించారు. మేయర్‌గారి సమాధానం నుంచి సంతృప్తి చెందని కొంతమంది కౌన్సిలర్లు బల్లల్ని చరిచి మైకుల్ని విరగగొట్టారు. కొద్దిసేపు సభలో గందరగోళం నిర్మితమైంది. సభలో వెమ్మటే నష్టపరిహారాన్ని చెల్లించి, ఇళ్ళనిర్మాణానికి నాంది పలకాలి అని ఒత్తిడిని పెంచిన మెంబర్లు ధర్నా చేయటానికి ఉద్యుక్తులయ్యారు. మేయర్ ధర్నా మానండి అని మనవి చేయసాగాడు. అది విఫలం అయ్యింది. గొడవ ఇంకాస్త ఎక్కువైంది. సభలో ఎవరు ఎవర్ని దూషిస్తున్నారో, ఎవర్ని విమర్శిస్తున్నారో తెలుసుకోవటం కష్టం కాసాగింది. మేయర్ పరిస్థితిని గమనించి సభను వాయిదావేసాడు.

నిరాశ్రితుల గుంపొకటి నగర సభముందు జమైంది. మేయర్ని కలిసి వినతి పత్రాన్ని ఇవ్వాలని నిలబడింది. లంచ్‌టైమ్‌లో బయటున్న జనం గురించి మేయర్‌గారికి సమాచారం పంపబడింది. వినతిపత్రాన్ని స్వీకరించేదాన్కి ఆయనకు పురసొత్తే లేదట. బయటే వేచియున్న జనం "మేయర్‌గారికి ఎప్పుడు ఖాళీ సమయం ఉంటదో" అని అటెండర్‌ను అడిగితే "నేను వి.ఐ.పి.లతో బిజీగా ఉన్నాను. తర్వాత కలుస్తానులే. .. ఇంకొంచం టైమ్ పడుతది" అనే ఉదాసీనమైన మాటలు అటెండర్ ద్వారా చెప్పించటం అయినది. గుంపులోని అందరి ముఖాలలో విషాదం. ఆఫీసులోకి బలవంతంగా చొరబడటానికి ప్రయత్నించారు. సాధ్యంగాలేదు. బయటే ఉండిపోయారు.

మధ్యాహ్నం సభ మళ్ళీ ఆరంభమైంది. అదే విషయం. సభలో మళ్ళా గొడవే. కౌన్సిలర్లు వాకౌట్‌కు సిద్ధమయ్యారు. మేయర్ కౌన్సిలర్ల ఒత్తిడికి లొంగి, "అధికారుల్నుంచి జాగాను పరిశీలించి ఆరునెలలలోపే ఇళ్ళ నిర్మాణాలను ముగించి వాటిని బాధితులకు పంపిణీ చేస్తాను. తాత్కాలికంగా అంబేద్కర్ వసతి స్కూల్‌లోనే ఉండనీయండి" అనే నిర్ణయాన్ని సభ ద్వారా ఏకగ్రీవంగా జరిపించాడు. సభ శాంతమైంది. అందరూ కదిలారు అక్కడ్నుంచి.

సభలో కౌన్సిలర్లు టేబిళ్ళను బాదటం, లేచి నిలబడి చొక్కాల చేతుల్ని మడిచి జబ్బల్ని చరుచుకోవటం, యక్షగానంలోని పాత్రదారుల్లాగ తైతెక్కమంటూ ఎగిరేదాన్ని కిటికీల సందులనుంచి చూసిన మురికివాడల జనం "మనకి కొత్త ఇళ్ళు దొరుకుతవి" అనే కలల్ని కళ్ళలో నింపుకొంటూ "మనజన్మలో ఇంటిని కట్టుకొనేది సాధ్యం కాలేదు. మేయర్ శంక్రప్పగారు ఒప్పుకొన్నారు" అనుకొంటూ సభనుంచి నిష్క్రమిస్తున్న కౌన్సిలర్లందరికి వంగి వంగి నమస్కరించారు.



ముడతలు పడిన మరియు జిడ్డుగారుతున్న ముఖాలలో సంతోషపు అలలు ఉప్పొంగిన దాన్ని గమనించిన మేయర్ శంక్రప్ప బయటున్న 'స్లం'. జనాన్ని తన చాంబర్‌లోకి పిలిపించుకొన్నాడు. "మీ దగ్గర ఎంత జనం ఉన్నారు" అని అడిగితే "సామి.. రెండొందలకు పైబడే మా కుటుంబాలు ఉన్నవి" అనే ఘోషణం వారి నుంచి వచ్చింది. "అలాగైతే మా పార్టీ సమావేశం నడిచినప్పుడు మీరందరూ అక్కడికి రావాలి. మీకు ఇళ్ళేకాదు... ఆ తర్వాత వచ్చే సదుపాయాల్ని.... వేచి చూడండి" అనే నమ్మకాన్ని వాళ్ళలో నాటాడు. పార్టీకి జిల్లాధ్యక్షుడైన తన విరుద్ధంగా పార్టీలో అసమ్మతి వర్గం నుంచి వచ్చే దాడిని ఎదుర్కోవటానికి ఈ జనం బాగా ఉపయోగపడ్తారు అనేది ఆయన ఆలోచన.

పార్టీ సమావేశాలు భలేగా నడిచినవి. భారీసంఖ్యలో జమైన జనంలో 'స్లం' నివాసులు వేలుపిళ్ళై నేతృత్వంలో రెండొందలకు మీరి మొదటి వరసలలోనే కూర్చున్నారు. మేయర్ మరియు జిల్లాధ్యక్షుడైన శంక్రప్పగారికి జై....జై... అంటూ గొంతు చించుకొని కేకలేసారు. తర్వాత రాష్ట్ర అధ్యక్షుడికి విజ్ఞాపనా పత్రాన్ని ఇచ్చారు. రాష్ట్రాధ్యక్షుడు మురికివాడను సందర్శించి పరిస్థితిని అర్థం చేసుకొన్నాడు. "ఈ గవర్నమెంట్ పేదోళ్ళను నిర్లక్షిస్తుంది. వాళ్ళకు కరుణ అనేదే లేదు. మీనుంచి ఓట్లను దండుకొన్నేళ్ళే మిమ్మల్ని మరిచారు. ముందొచ్చే ఎన్నికలలో మాపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తే మీ అందరికీ సర్వఋతువులలో సుభద్రంగా ఉండే ఇళ్ళను కట్టించి ఇస్తాము" అని వీరావేశంతో ఉపన్యాసాన్ని దంచాడు.

వాగ్దానాల మాటలు దండిగా కురవటంచేత 'స్లం' జనానికి శంక్రప్ప గారిమీద అభిమానం పెరిగింది. సభ సమావేశాలు చక్కగా ముగించబడటం వలన శంక్రప్పగారు 'స్లం' జనం దగ్గరకొచ్చి "వేలుపిళ్ళై... తీసుకో, నీ నుంచి బాగా సహకారం దొరికింది" అంటూ నోట్లకట్టను అతని చేతిలో పెట్టాడు. ఇంత డబ్బును ఎప్పుడూ చూడని వేలుపిళ్ళై అవాక్కై నిలబడ్డాడు. "రాష్ట్రాధ్యక్షుడు మీకు ఇవ్వమని చెప్పారు. అందరూ సమంగా పంచుకోండి" అంటూ కారు ఎక్కాడు.

గాలివానకు నలిగిన 'స్లం' జనాల ముఖాలలో ఇప్పుడిప్పుడు కొత్తకాంతులు కనబడసాగాయి. అంబేద్కర్ వసతి పాఠశాల అని సూచించే నల్లటి శిలాఫలకం మీద పిల్లలు గీచిన గీతలు కనబడుతున్నవి. విరిగిన బలపాల ముక్కలతో శిలాఫలకం మీద ఏదేదో గీస్తున్నారు అక్కడి పిల్లలు. జీవన యానంలో అలిసి – సొలసిన 'స్లం' లోని అమ్మ – నాయనలు తమ పిల్లలు బలపాలను పట్టుకొని తమ మనస్సుకు నచ్చినట్లుగా గీతల్ని గీయటాన్ని చూసి తమకు పట్టరాని సంతోషంతో హి.. హీ.... హీ... అంటూ నోళ్ళను వెళ్ళబెట్టూ చూడసాగారు.

బలపాలు, చాక్‌పీసులతో తమకు నచ్చినట్లుగా గీతల్ని గీచి, మేమూ అక్షరాస్యులమే... స్కూళ్ళకు వెళ్ళే పిల్లలమే అన్నట్లుగా మాష్టారు పిల్లల్ని వరుసలలో నిలబెట్టి దండించినట్లుగా, విద్యార్థి... మాష్టారు ఆటను ఆడసాగారు. పిల్లల్ని బడులకు పంపండి అనే స్లోగన్‌ను నత్తి నత్తిగా, తప్పుగా పలుకుతూ డ్రిల్‌ను చేయసాగారు. ఒకడేమో పంతులుగారి లాగ అభినయిస్తూ గోలీల ఆట, బిళ్లంగోడు ఆట ఆడుతున్న వీధిపిల్లల్ని పట్టుకొని బడిప్రాంగణంకు ఈడ్చుకొంటూ పోయేదాన్ని చూపించుతున్నాడు. చచ్చాంరో, అమ్మో... అయ్యో... అంటూ అరుస్తున్న వాళ్ళు 'బడి అంటే భూతాల కొంప. పెద్ద పంతులు ఆ చింత బరికెతో గొడ్డును బాధినట్లు బాదుతుంటే ఉచ్చను పోసుకోవటం మొదలైన అభినయాల్ని చూపించసాగారు' ఆ పిల్లలు. మేమే అదృష్టవంతులం. మేష్టారుకు తిక్కరేగిందంటే మిరపకాయల పొగను, గోడకుర్చీని వేయించేదాన్ని ఆ పిల్లలు అక్కడ అభినయించారు.

స్కూల్‌లో తలో దిక్కున, మూల సందులలో తుప్పు పట్టిన ఇనుపరాడ్‌లలాగ కూలబడిన అమ్మ... అయ్యలు తమ బస్తీలోని పిల్లల (సంతోషమైన) ఆట పాటలలోనే మైమరిచారు. పోరలు ఎంత చక్కగా మాష్టారు – పిల్లల ఆటను ఆడుతున్నారో కదా అని తమ పక్కనోళ్ళకు ముడతలు పడిన తమ చీర కొంగుల్ని నోటి ముందుకు అడ్డంగా పెట్టుకొని నవ్వుతూ చెప్పసాగారు. పాడుబడ్డ మరియు చక్కటి ఫలితాలనే పిల్లల పరీక్షలలో తేలేని అంబేద్కర్ ప్రభుత్వ వసతి పాఠశాల, తమ మొత్తం జీవమానంలో దొరకని నెమ్మదిని ఇవ్వసాగింది ఇప్పుడు ఆ 'స్లం' వాసులకు. వాన, గాలి, ఎండలకు అంతో ఇంతో ఒకొక రీతిగా ఆశ్రయాన్ని ఇచ్చిన గుడిసెలు ఇప్పుడు వాళ్ళ మనసులనుంచి, హృదయాలనుంచి దూరంగా నెట్టబడినవి. ఆ వసతి పాఠశాల రాజగృహంలాగ కనబడని లోకాన్ని కల్పించింది. గాలిని, వానను నిలువరించి శరీరాల్ని వేడిగా నిలపటం వలన అక్కడున్న అందరికి అబ్బా అని అనిపించి, "ఇదే మన ఇల్లైతే బాగుండును కదా" అనే బంగారు కలలను కనసాగారు.

'అన్నం రెడి అయ్యింది' అని గంటను కొట్టారు హెల్త్ డిపార్టుమెంటోళ్ళు. అందరూ తమ కంచాల్ని పట్టుకొని వరుసగా నిలబడ్డారు. వేడన్నం నుంచి ఆవిర్లు వస్తున్నవి. ఆ ఆవిర్లలో కొంతమంది ముఖం తడిసినట్లైంది. వేడి సెగ ముఖానికి తగిలి చురుక్‌మంది. గంజి అన్నాన్నే తిని విసిగెత్తిన నాలికకు, పొడిపొడిగా వేడిగా ఉన్న అన్నం ఆకర్షణీయంగా ఉంది. జిహ్వా చాపల్యం ఎక్కువై, ఇంకొంచం పెట్టండి సారూ అని అడుగుతున్నారు.



ఈ జనం ఏ రకంగా ఈ మాయదారి నగరానికి వచ్చారంటే, దానికొక కథ ఉందిలే. కంట్రాక్టర్ తంగవేలు రోడ్ల రిపేరుకని పి.డబ్ల్యు.డి నుంచి నామినేషన్ వర్క్‌ల్ని పొంది, తన ఊరినుంచి రెండు లారీల జనాన్ని తీసుకొచ్చాడు. ఇట్లా వచ్చినోళ్ళు జిల్లా కేంద్రంనుంచి తాలూకా వరకు రోడ్లను రిపేరు చేయటానికి నిలిచారు. పాడైన రోడ్లలో కంకరను పరిచి, మొరంను దానిమీద వేసి, నీళ్ళను చల్లి సరి చేస్తుండేవాళ్ళు. కొన్ని ఇరుకైన దారుల్ని వెడల్పుచేయటానికి పిల్లలు, వృద్ధులు, ఆడోళ్ళు అని అనుకోకుండా పార, పలుగుల్ని పట్టుకొని పనిలో నిమగ్నులైయ్యేవాళ్ళు. రోలర్‌తో తొక్కించటం చేసిన తర్వాత, క్షవరం చేసినోడి ముఖాన్ని అందంగా ఉంచేదానికి నీళ్ళను సుతారంగా చిలకరించినట్లుగా, దూరాన ఉన్న వాగు వంకలనుంచి ట్రాక్టర్‌లతో నీళ్ళను తెచ్చి రోడ్డు బారుకూ తడిపేవారు.

రోడ్ల అంచులలో ఉన్నచెట్ల కొమ్మలకు తమచినిగిన చీరలతో ఉయ్యాలలను కట్టి, వాటిలో పాలుదాగే పసికూనలను పడుకోబెట్టేవారు. చంటోళ్ళు అక్కడున్న రోలర్ చప్పుళ్ళనే లాలిపాట, జోలపాటగా అనుకొని, జొల్లుగారుస్తూ నిద్రపోయేవాళ్ళు. బుడిబుడి అడుగుల్ని వేసే పిల్లలు ధూళునే విసురుకొంటూ, తమకు తోచినట్లుగా అవ్వ, అమ్మ, నాయన చిన్నాన్నల శ్రమలోని సర్కస్‌ను అనుకరిస్తూ కొత్తదారిని తామే నిర్మిస్తున్నట్లుగా రోలర్‌ను తొక్కించినట్లుగా తమ చిన్నపాదాలతో నేలను తొక్కుతూ రొంయ్ ... రొంయ్ అంటూ పెద్దగా నోరును తెరిచి నంగినంగిగా పలికేవారు.

తంగవేలుకు మళ్ళా మళ్ళా నామినేషన్ వర్క్‌లు వస్తుండేవి. దారులు రిపేరయ్యి వాహనాలు సరాగంగా వెళ్తుండేవి. జిల్లా మరియు తాలూకా కేంద్రాలలోని రోడ్లు రిపేరై, బిల్‌ను పొందటానికి తంగవేలు పి.డబ్ల్యు.డి. డిపార్ట్‌మెంట్ చుట్టూ తిరగసాగాడు. "ఇప్పుడు పనికి విరామ ఉంది. ముందొచ్చే పనివరకూ ఇక్కడే ఉండడి" అని నగరంలోని పాడుబడిన ప్రదేశాన్ని చూపించాడు. వాళ్ళంతా అక్కడ చిన్నచిన్న ప్లాస్టిక్ గోతాలతో గుడిసెల్ని కట్టారు. కొంతమంది తారు డబ్బాల రేకులతో గుడిసెల్ని నిర్మించుకొన్నారు. మరికొంతమంది కొబ్బరి మట్టలతో గుడిసెల్ని వేసుకొన్నారు.

డిపార్ట్‌మెంట్ నుంచి లంచం పోను మిగిలిన మొత్తం అమాయకుడైన తంగవేలుకు నష్టాన్నే ఇవ్వటం వలన మళ్ళీ పనులను చేయించటానికి వాళ్ళ దగ్గరకు రానేలేదు. ఊరిలో అంతంతమాత్రాన్నే కలిగిఉన్నోళ్ళు, "ఇప్పుడున్నదే మా ఊరు" అని ఈ భూమినే, ఈ నగరాన్నే నమ్ముకొన్నారు. వీళ్ళకు జతగా ఇంకొంతమంది లేనోళ్ళు జమ అవుతూ, చిన్న చిన్న గుడిసెల్ని కట్టుకొని "అబ్బా.... ఈ పెద్ద నగరంలో మాకూ ఒక సూరు ఉందిలే" అని భావించసాగారు. ప్రతిదినం ఆకలితో అలమటించే ఆ జనం ఆవులించితే

పొద్దు పొడిచింది అనే భావన వాళ్ళను చూస్తుంటే కలుగుతుండేది. ఆ బస్తీలో రోడ్లను ఊడ్చేవాళ్ళు, సెప్టిక్ ట్యాంక్ల్ని శుభ్రం చేసేవాళ్ళు, సూదుల్ని, దువ్వెల్ని, నల్లపూసల్ని అమ్మే పూసలోళ్ళు, పాముల్ని పట్టేటోళ్ళు, కోతుల్ని ఆడించేటోళ్ళు, వ్యర్థపదార్థాల్ని (కాగితాల్ని, ప్లాస్టిక్ కవర్లను) ఏరేటోళ్ళు, సినిమా హాళ్ళ ముందు బ్లాక్‌టికెట్లను అమ్మేటోళ్ళు ఇట్లా వివిధ నమూనాల జనం అక్కడుండేవాళ్ళు.

రాత్రివేళ ఆ బస్తీకి ఆనుకొని ఉన్న ఆ పెద్ద రహదారిలో వెళ్తుండే నాగరికులు ఒక్కొక్కసారి బెదిరిపోతుండేవాళ్ళు. మెళ్ళో చైనును, చేతిలో వాచీలను పోగొట్టుకొన్నోళ్ళు, ఆ బస్తీ జనం మీద పిర్యాదును చేసేవారు. సెల్వం, నారిపిళ్ళై గుంపులకు చెందిన యువకుల్ని పోలీసులు పదేపదే పట్టుకొనిపోయి చితకబాదేవాళ్ళు. "గాడిదకొడకా, ఎంత దోచావో చెప్పు" అంటూ గదిరించేవాళ్ళు. కంప్లైంట్ ఇచ్చినోళ్ళతో "వదిలేయండిసార్.... ఒళ్ళు చితక గొట్టాము... ఇక నిశ్చింతగా తిరగొచ్చులే" అని వాళ్ళను రాజీసూత్రంతో పంపి "పాపం నిరపరాధులు, పొట్ట నింపుకోవటానికి ఇంతకన్న ఏమి చేస్తారులే" అనే దయాపలుకుల్ని పలుకుతుండేవారు ఆ ఏరియాలోని బీట్‌కానిస్టేబిళ్ళు.

రాజకీయాలోళ్ళ తెల్లకారు వేళగాని వేళలో ఈ బస్తీకి వచ్చి పోతుండేది, అది ఏ కారణం కని తెలుసుకొనే లోపలే తెల్లారిపోతుండేది. చోటా నాయకుడు సారాయిపాకెట్లతో అక్కడ వాలాడు. అతని దగ్గరకు బస్తీవాసులు చేరారు. అతను సుదీర్ఘంగా భాషణం చేసినట్లుగా మాట్లాడాడు. "ఈ స్థలంలోనే మీకు అపార్ట్‌మెంట్స్ కట్టిస్తామని అణ్ణ వాగ్దానం చేసాడు" అని అంటుంటే వింటున్నోళ్ళు అతడ్ని ఎత్తుకొని సంతోషంతో చిందులు వేసారు. చిన్నణ్ణకు జై అంటూ జైకారాల్ని చేసారు.

ఎం.ఎల్.ఎ రాజధానికి వెళ్ళాడు. నగరసభ అధికారులు నగరానికి ఈ మురికివాడ నల్లటి మచ్చగా ఉంది. అనధికృతంగా కట్టుకొన్న గుడిసెల్ని ఖాళీ చేయించాలి అనే ఆదేశాన్ని పాస్‌చేసారు. ఆ ఆర్డర్ వచ్చిందే తడవుగా ట్రాక్టర్, బుల్‌డోజర్, హిటాచి ప్రొక్లైన్‌లు వచ్చినవి. గుర్తుకని వేసుకొన్న ఒకట్రెండు గుడిసెల్ని గురుతు దొరకదన్నట్లుగా పీకేసారు.

ఇద్దరు చోటాగాళ్ళు అణ్ణకు ఫోన్ చేశారు. అతను అధికారులతో సంప్రదింపుల్ని చేసాడు. చిత్రంగా అన్ని యంత్రాలు వెనక్కి మరలినవి. నగరసభ నోటీస్‌బోర్డ్‌లో ఇట్లారాసి అంటించారు. "బస్తీ వాసుల్ని నగరానికి ఆనుకొని ఇప్పుడు ఉదయిస్తున్న ఔటర్‌రింగ్‌రోడ్డులో నిర్మించే నూతన భవనాలకు తరలించుతాము" అని నిర్ణయాన్ని చేయటం చేత



ఇక్కడున్నోళ్ళు అక్కడికి పోవటానికి సిద్ధమవ్వాలి అనేదాన్ని విన్నవించినట్లుగా ఆ బోర్డ్‌మీద రాసారు. వానలు రెండు మూడురోజులకొకసారి కురుస్తూనే ఉన్నవి. మునిగి తేలిన గుడిసెలు మళ్ళా మళ్ళా మునుగుతూనే ఉన్నవి. నగర సభ పారిశుద్ధపోళ్ళు నిలిచిన నీటిని బయటికి పంపేదానికి కష్టపడసాగారు. చెరువుగా మారిన ఆ జాగాలో గుడిసెలు మునుగుతూ తేలుతున్న దోనెలు (పడవలు) లాగ కనబడుతున్నవి. ఆ వసతి స్కూల్లో తలదాచుకున్నోళ్ళు అక్కడినుంచే తమ ప్రాంతాన్ని చూసుకొంటుండేవాళ్ళు.

పోయిన వారం కన్నా ఈ వారం వానలు ఎక్కువగా కురవటం వలన నీరు ఖాళి అవ్వటానికి ఎక్కువ సమయమే పట్టింది. నీటి మడుగులలో ఆటల్ని ఆడుకోవడానికి పిల్లల దండు జమైంది. ఎరుపుగా ఉన్న నీళ్ళను కెలికారు. నీళ్ళు ఇంకాస్త ఎరుపెక్కినవి. కొద్దిమంది పిచ్చికాగితాలతో పడవల్ని చేసి వదిలారు. అవి అలలలో తేలుతూ పోతున్నవి. అవి ఏదిక్కునున్న ఒడ్డులకు చేరతవి అనేది ఆ పోరల ఊహలకు దొరకట్లేదు. పోరలేమో ఆ కాగితం పడవలు తేలుతూ, మునుగుతూ పోయేదాన్ని చూసి సంతోష సంభ్రమాలతో కేకల్ని పెట్టుతున్నారు. స్కూల్ గదుల కిటికీల నుంచి తమ పోరగాళ్ళ కేకల్ని విన్నజనం "వారసులకు పోగొట్టుకొన్నదానిలో చింతేలేదు. మున్నుందు తమ నేల ఎక్కడుందో అనేదే తెల్వదు కదా ఈ పోరలకు" అని అనుకోసాగారు. ఎం.ఎల్.ఎ మరియప్ప తమందరికీ ఇచ్చిన హక్కు పత్రంలోని అక్షరాలు తొందరగానే మసకబారిపోయినవి.

అధికారులు "ప్రస్తుతానికి వానలు రాకపోతే వీళ్ళను ఇక్కడ్నుంచి ఖాళీ చేయించటం సాధ్యమే అయ్యేది కాదు" అని అనటం, మరొక పై ఆఫీసర్ "వాళ్ళ అసలు అడ్రస్‌లను కనుక్కొని, వాళ్ళ వాళ్ళ ఊర్లకు పంపిస్తేపోలే" అని వక్రబుద్ధులతో మాట్లాడసాగారు.

అక్కడికి చోటా నాయకుల గుంపు ఒకటి వచ్చింది. జనం ముందు నిలిచి ప్రసంగాన్ని కురిపిస్తున్నాడు ఒకాయన. "అవునయ్యా.. మీ అంతోళ్ళు మాకు కావాల్సిందే" అంటూ చేతుల్ని తిప్పసాగాడు. ముందు వరసలో ఉన్న వేలుపిళ్ళైను పిలిచి "ఇతనే మీ తరుపున సరైనోడు. ఇకనుంచి మీ నాయకుడు ఇతనే' అని అన్నాడు. అందరూ ఒప్పుకొన్నారు. వేలుపిళ్ళైకు ఏమి అర్థంగాలేదు. చోటాగాడు "మాతో మీరందరూ రండి. మీ అందరికీ జాగాల్ని ఇప్పిస్తాను" అని అన్నాడు. సరె అని అందరూ పలికారు.

మటమట మధ్యాహ్నంలో ధర్నాలోని వరుసలలో పాల్గొని నించున్నారు. వేలుపిళ్ళై ఉత్సాహంతో తిరుగుతున్నాడు. ముడతలుపడిన ముఖం, గుంటలు పడిన కళ్ళలో పునః గుడిసెల్ని కట్టే ఆశ చిమ్ముతుంది. అయితే ధర్నా ఉద్దేశం తెల్వలేదు అతనికి. అందరూ "కావాలి.. కావాలి.. న్యాయం కావాలి!

గెలిచేవరకూ.. సాధించేవరకూ పోరాటమే" అనే నినాదాలు.

ధర్నా ఏమిటి? దేనికోసం నడుస్తున్నది అనేది ఆ 'స్లం' జనానికి అవసరమే లేదు. సంఘసంస్థలు, రాజకీయపక్షాలు జనాన్ని గుంపుగా చేర్చటంలో శ్రమ పడుతుండేవాళ్ళు. మేయర్ శంక్రప్ప చూపించి పెట్టిన దారిలోనే బస్తీకివచ్చి ధర్నాకని ఒకరోజు ముందే అడ్వాన్స్‌గా బుక్ చేసుకోసాగారు ఈ జనాన్ని. డప్పు, డోలును గిఫ్ట్‌గా ఇచ్చారు. కొత్త డప్పు, డోలు వేలుపిళ్ళె నాయకత్వంలోనే ఉంచబడినవి.

రేపు ధర్నా ఉందంటే ఈరోజు రాత్రే సారాయి పొట్లాలు మొత్తం వసతి పాఠశాలలో తలదాచుకొన్నోళ్ళకు పంచబడేవి. తాగినమత్తులో ఎవరెవరికో జేజేలు – దిక్కారాలు, కేకలగోల చుట్టుప్రక్కల ప్రతిష్ఠిత పేటల వరకూ వినబడటం చేత, రాత్రివేళ నిద్రకూ సుఖజీవనానికి భంగం కలుగుతుంది అనే కంప్లైంట్స్ పోలీసులకు ముట్టుతుండేవి. పోలీసోళ్ళు వచ్చి 'గలాటా చేస్తే ఇస్కూల్ నుంచి ఖాళీ చేయించాల్సి వస్తది' అని హెచ్చరించేవాళ్ళు. అయినా మత్తులోనే ఉన్న ఆ 'స్లం' జనం అందరినీ డోంట్‌కేర్ చేస్తుండేవాళ్ళు.

నగరంలో ధర్నాల్ని, ఊరేగింపుల్ని చేయటానికి కేంద్రస్థలం జూబిలిపార్క్. ఇక్కడ్నుంచి కలెక్టర్ ఆఫీసుకు ఊరేగింపు, తర్వాత నినాదాల జోరులతో వినతి పత్రాన్ని ఇవ్వటం ఇదొక సాంప్రదాయం. ధర్నావేళకు బస్తీ మహిళలు మహిళా సంఘంలో జేరేవాళ్ళు. పురుషులు ధర్నాలో పాల్గొంటూ డోలు, డప్పుల్ని కొట్టుకొంటూ మేన్‌రోడ్డులో చిందులేస్తూ, కేకల్ని పెట్టూ ఒళ్ళు హూనం చేసుకొనేవాళ్ళు.

"మహాజనులారా... ఈరోజు ఏమైందంటే.. ." అనేది సంభాషణ ప్రారంభవాక్యాలు, విమర్శ వివరాలు వాళ్ళ చెవులకు ఎప్పుడూ సోకేవికావు. అంతా అయిన మీదట, కళకళలాడే ఏభై రూపాయల నోట్లమీద ఆ బస్తీ జనం దృష్టి ఉండేది.

శంక్రప్ప అధ్యక్షతలో పునఃనగరసభ అధికారులు సభను పిలిచారు. స్వపక్షం వాళ్ళు, విరోధి పక్షం వాళ్ళతో పరోక్షంగా చేతుల్ని కలిపి,శంక్రప్పను అధికారం నుంచి దించటానికి తంత్రాల్ని పన్నారు. ప్రస్తుతం సభలో కౌన్సిలర్లు గైర్ హాజరు మూలాన కోరం దృష్టిలో కొరత ఏర్పడి సభ నిరవధికంగా వాయిదా పడింది.

వేలుపిళ్ళె బస్తీ జనంకు నాయకుడైన తర్వాత, తమకొక సుస్థిరమైన నేలను పొందటానికి ఎం.ఎల్.ఎ మరియప్పను, మేయరైన శంక్రప్పను కలిసి ఎన్నో సార్లు విజ్ఞప్తిని చేయటం, అందరూ సూక్తరీతిలోనే తప్పకుండా ఇళ్ళను నిర్మించి ఇస్తామనే చెప్పేటోళ్ళు.



అయినా ఆ మాటలు ఫలితాన్నే ఇవ్వలేదు ఇప్పటిదాకా. వేలుపిళ్ళె ఒకరోజు అంబేద్కర్ వసతి పాఠశాలలో తలదాచుకొన్న జనం అందరికీ తాము సామూహికంగా ఎదుర్కొనే సమస్యను చెప్పాడు. "ఇలాగే ఉంటే మనం బజారు పాలవ్వాల్సిందే" అని అన్నాడు. చోటా మోటాగాళ్ళు వేలుపిళ్ళెతో 'నాయకులు, సంఘ సంస్కరణ మేధావులు' ఇచ్చిన వాగ్దానాలను గురుతుచేసారు అతనికి. వాళ్ళ అహంకార మాటలతో ఏకీభవించని వేలుపిళ్ళె "ఇక్కడేదో జరగబోతుంది. మనల్ని వెళ్ళగొట్టేది ఖాయం" అని చెప్పితే అక్కడున్నోళ్ళకు ఆ మాటలు రుచించలేదు. వాళ్ళంతా రేపు నడిచే ధర్నాకు బుక్ అయినదాన్ని గుర్తుకు తెచ్చుకొనే దానిలోనే మునిగారు.

వేలుపిళ్ళె ఒంటరోడైయ్యాడు. రాత్రంతా నేలను పోగొట్టుకొన్నోడిలాగ కలల్ని కన్నాడు. తెల్లారిన తర్వాత ఇస్కూల్ పిల్లల్ని కలిసి ఒక అర్జీని రాపించుకొని కలెక్టర్‌కు ఆ వినతి పత్రాన్ని ఇచ్చి, సరైన చర్యల్ని తీసుకోకపోతే ధర్నాను చేస్తాము అని చెప్పాడు. ధర్నాలే అన్నిటికి పరిహారం కాదు కొంచం కాలం ఆగండి అని కలెక్టర్ వేలుపిళ్ళెకు చెప్పారు.

కలెక్టర్ ఆఫీసునుంచి వసతి పాఠశాలకు వేలుపిళ్ళె తిరిగివస్తే, తన వాళ్ళంతా ధర్నాకని జూబిలిపార్క్‌కు వెళ్ళారు. వంటరిగా ఉన్న వేలుపిళ్ళె రగిలి పోసాగాడు. "ఇక నిధానిస్తే కుదరదు" అని అనుకొన్నాడు. తనవాళ్ళు తన నుంచి దూరమయ్యారు అని అన్పించింది అతనికి. వాననీరు తాముండే ఆ బస్తీలో ఇంకా నిలిచే ఉంది. పూర్వీకుల అస్థిపంజరాలు అన్నట్లుగా గుడిసెలు నేల సమాధిలో ఉన్నవి. వాటి కప్పులు, రేకులు ఎక్కడెక్కడో చెల్లా చెదురై పడియున్నవి. "ఇక రాజకీయ నాయకుల్ని నమ్మితే కుదరదు నేను పునఃగుడిసెను నిర్మించుకొంటే మా వాళ్ళు నావెనుకే తప్పక వస్తారు" అని అనుకొంటూ రేకుల్ని, కొట్టుకుపోయిన గుడిసెల పైకప్పుల్ని తెచ్చి, సగం సగంగా కరిగి మిగిలిపోయిన గోడల మధ్య నిలబడిన కట్టెల మీద వాటిని పేర్చాడు పెద్ద ఆర్కిటెక్ట్‌లాగ. గుడిసెకు కొద్దిగా రూపాన్ని కలగజేసి, "నా ఇల్లు" అంటూ నించొన్న చోటే సంతోషపడి, తర్వాత వసతి పాఠశాలకు చేరాడు.

ధర్నా నుంచి అలసి వచ్చారు అందరు. ఇంకా నీరు ఇంకిపోని ఆ చెరువు లాంటి స్థలంలో, గుడిసె ఒకటి మళ్ళీ నిర్మాణం అయినదాన్ని చూచి కేకల్ని పెట్టి నవ్వారు. మళ్ళీ ఎం.ఎల్.ఎ నే భరవస ఇచ్చి ఉండొచ్చు. వేలుపిళ్ళెకు చేయటానికి పనేలేదు అని నవ్వారు. కొంతమంది గుర్తుకైనా మనదొక గుడిసె ఉండాల్సిందే అక్కడ అని అనుకొంటూ మిగిలిపోయిన రేకులు, షీట్లను సంగ్రహించేదానికి రాసాగారు.

నీరే ఇంకని ఆ జాగాలో గుడిసెలు మళ్ళీ తలెత్తిన దాన్ని విన్న ఎం.ఎల్.ఏ మరియప్పుడు ఆ ప్రాంతానికి వచ్చాడు. ఆయనతో కాంట్రాక్టర్ ఉన్నదాన్ని చూసిన వేలుపిళ్ళైతో సహా అందరూ సంతోషపడుతూ ఎమ్.ఎల్.ఎకు జేజేలు పలికారు. ఇంజనీర్లతో కూడిన ప్రొక్లైన్‌లు, బుల్‌డోజర్లు, ట్రాక్టర్ల్ వచ్చినవి. పత్రికోళ్ళు, టి.వి.వాళ్ళు కెమెరాలతో అక్కడికి వచ్చారు. ఎం.ఎల్.ఏ పలుగు పట్టి మట్టిని తోడాడు. పారను పట్టుకొని ఫోటో దిగాడు.

మొత్తం చెరువులో ఉన్న గుడిసెల అవశేషాల్ని నేలమట్టం చేసి, ఎగుడు దిగుడుగా ఉన్న దాన్ని సమతలం చేస్తూ, పొద్దుపోయేవరకూ మట్టిపనిని పగలు – రాత్రి అనేదే లేకుండా చేయసాగారు.

వేలుపిళ్ళైకు నిద్రపట్టలేదు. యంత్రాల సప్పుళ్ళు కర్కశప్రాయంగా ఉంది. మెలిబెట్టినట్లుగా యంత్రాలు వచ్చి అందర్నీ మోసుకుపోయినట్లుగా కలనుకని, కిటికీల సువ్వల వెనక నిలబడి ఆశ్చర్యపడసాగాడు. "మా కోసం అయితే చిన్నచిన్న ఇళ్ళకు ఇంత భారీప్రమాణంలో పని జరిగేది అవసరమేనా? ఇంత భారీ కార్యం అగత్యం ఇక్కడెందుకు ఉంది?" అని అనుకోసాగాడు. లోతైన గుంతల్ని త్రవ్వి ఐరన్ రాడ్స్‌ను అక్కడ పాతటం చూచాడు. ఇది మా ఇళ్ళకోసం కాదు అని అనుకొంటూ అప్పటికప్పుడే ఎదిరించాలి, ఇవి మా కోసం కట్టే ఇళ్ళు కానేకావు అని భావించాడు. "ఎక్కడో మోసపోయాము" అని వణకసాగాడు. మాయైన నిద్రాదేవి అతడ్ని తన ఒడిలోకి లాక్కొంది.

యంత్రాలు విరామం లేకుండా పనిచేస్తున్నవి. చెరువు స్వరూపమే మారిపోయింది. క్రొత్త విద్యాసంవత్సరం ఆరంభమైంది. విద్యార్థులు రావటంచేత, ఇక్కడ తాత్కాలికంగా తలదాచుకొన్నోళ్ళను వేరే చోటకు పంపించే (నెట్టే) ఏర్పాట్లలో అధికారులు ప్లాన్‌లను వేయసాగారు.

తెల్లారింది... స్కూల్‌ను ఊడ్చటానికి ఆయమ్మలు వచ్చారు. ఇంకా నిద్రమత్తులోనే ఉన్నవాళ్ళను మేల్కొలిపి, సామాన్లంతా తీయండి అని కేకలేసారు. వేలుపిళ్ళై గాభరాపడ్డాడు. ఉన్న విషయాన్ని అధికారులతో మాట్లాడతానని ఆయమ్మలను వెనక్కి పంపాడు.

అందరూ మేల్కొనేలోపే వేలుపిళ్ళై బయటకొచ్చి నిలబడితే చోటా రాజకీయ నాయకుడొకడు అక్కడ ప్రత్యక్షమై వెకిలినవ్వులతో "ఏమిటి వేలుపిళ్ళై" అని పలకరించాడు. "చెప్పండి చామీ... మా పాడు ఇంతేనా" అని అడిగాడు వేలుపిళ్ళై. "ఇళ్ళ నిర్మాణం అవుతుంది. ఒకట్రెండు నెలల్లో పూర్తి అవ్వొచ్చు" అన్నాడు అతను. ఇంకా వేలుపిళ్ళైను బాధించాలి అనే శాడిస్ట్ భావాలతో నవ్వుతూ "నీ కట్టడం కూలిపోయింది" అని అన్నాడు. "ఏ కట్టడం?" అని వేలుపిళ్ళై అమాయకంగా అడిగితే "నీకోసం కట్టుకొన్నావు కదా. ఆ గుడిసె కట్టడం నేలమట్టం అయ్యింది రాత్రి" అని అన్నాడు అతను. "ఓ .. అదా... పోతే పోనీయండి. ఇప్పుడు క్రొత్త ఇళ్ళు అవుతున్నవి కదా" అని వేలుపిళ్ళై అంటుంటే "ఇది ఎం.ఎల్.ఏ గారి కోసం ఈ బృహత్ బంగళా నిర్మాణం. ఆయనదేనట ఈభూమి తెలిసిందా..." అని నర్మగర్భంతో చెప్పి ముందుకు సాగిపోయాడు ఆ చోటానాయకుడు. వేలుపిళ్ళై హతాశుడై గుండెపోటుకు గురైయ్యాడు ఆమాటల్ని విన్న తర్వాత.

(కన్నడభాషలో 'కెంపునీరు' అనే పేరుతో ఈ కథను రచించినవారు సంతె కసలగెరె ప్రకాశ్‌గారు. 18-06-2006 న తెలుగు పాఠకులని అనువదించినాను)

❀ ❀ ❀